సీతారామరావు, ముడియం

పరిశ్రామిక హిందూదేశము

రాజమహేంద్రవరము, 1914

Record no 253

Sītārāmarāvu, Mudiyam

Pariśrāmika Hindūdēśamu

Rājamahēndravaramu, 1914

Record no. 253

Bibliographic Record Target

సీతారామరావు, ముడియం.

పరిశ్రామిక హిందూదేశము / ఇది గ్లిన్ బార్లోగారి ఇండస్ట్రియల్ ఇండియా అను గ్రంథమునకు భాషాంతరీకరణము ముడియం సీతారామరావుచే చేయబడినది.- 1. కూర్పు.- రాజమహేంద్రవరము : బ్రౌన్ ఇండస్ట్రియల్ మిషన్ ముద్రాక్షరశాల, 1914.

10, 166, 2, 8 p. ;18 cm.

Record no. 253

Sītārāmarāvu, Muḍiyam.

Pariśrāmika Hindūdēśamu / idi Glin Bārlōgāri imdastriyal imdiyā anu granthamunaku bhāṣāntarīkaranamu muḍiyam sītārāmarāvucē cēyabadinadi.- 1. kūrpu.- Rājamahēndravaramu : Braun imdastriyal miṣan Mudrāksarasāla, 1914.

10, 166, 2, 8 p. ;18 cm.

Record no. 253

Ramachandra Series

7

పరిశ్రామిక

PARISRAMIKA HINDUDESAMU.

హిందూదేశము.

M. SITARAMA RAU, B. A., L. T.

PRESS OPINIONS.

PHYSICAL GEOGRAPHY IN TELUGU.

Mr. M. Sitarama Rau of Rajahmundry, is to be congratulated on his Manual of Physical Geography in Telugu. The work which is illustrated by diagrams and plates is fit to be introduced into every school where vernacular is the medium of instruction in scientific subjects. Wherever necessary the ordinary English words, expressive of scientific meaning, are given so that the Telugu may be made more readily understandable.—*The Madras Mail.*

We have received a copy of Physical Geography in Telugu by Mr. M. Sitarama Rau, B. A., L. T. The book gives a clear knowledge of the physical conditions of the world. The book contains many striking illustrations and it is hoped it will supply a long-felt want. It is priced Rs. 1-12-0.—*The Hindu, 19-6-12.*

Your other book is indeed a standard work on the subject of Physical Geography. It is ably written, well illustrated, finely got up and moderately priced. The Telugu world is indebted to you for explaining to them in their musical tongue the myriad marvels associated with our planet. This book should be used as a text book in all Training Schools and every School Library should at once have a copy of the book.

(Sd.) G. SOMANNA, B. A., L. T.,
Cuddapah. *Sub-Asst. Inspector of Schools.*

...amachendra Series.

పరిశ్రామిక హిందూదేశము.

గ్లిన్ బార్లోగారి ఇండస్ట్రియల్ ఇండియా

అను గ్రంథమునకు భాషాంతరీకరణము.

ముడియం సీతారామరావు, బి. ఏ., ఎల్. టి. చే

చేయబడినది.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము.

బ్రౌన్ ఇండస్ట్రియల్ మిషన్ ముద్రాక్షరశాల.

రిజిస్టర్డు కాపిరైట్.] [వెల రు. 0-8-0.

1914.

ఆ. జరయు మృతియు లేని జనునట్లు ప్రాజ్ఞుండు
ధనము విద్య గూర్ప దలపవలయు
ధర్మమాచరింపదగు మృత్యుచే దల
పట్టి ఈడ్వ బడినవాడు బోలె.

శా. ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్న విహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు జుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్ — భర్తృహరి.

పీఠిక.

జీ. ఏ. నటేశన్ అండు కంపెనీ (G. A. Natesan & Co.) వారి పుస్తకముల క్రయపట్టికను చూచినపుడు ఈ క్రింది యభిప్రాయములు కాన్పించినవి.

Select Press Opinions.

"THE MADRAS MAIL"—Throughout the book there is a cheery note of optimism which ought to be encouraging to those who are exerting themselves to bring about improvements.

"THE INDIAN SPECTATOR."—Every young man in India ought to read Mr. Glyn Barlow's book.

"UNITED INDIA."—Mr. Barlow's book contains valuable hints as to the right ways and methods of Indian producers and sellers necessary to make their business a success.

"THE THEOSOPHICAL REVIEW."—An admirable little manual, according to the views of those who would like to see India do as Japan has done—boldly break with the unprofitable virtues of old times and shape herself consciously and with resolution for victory in the modern European "struggle for life."

"THE CHRISTIAN PATRIOT."—We have read this little book with much interest. It is full of eminently practical suggestions and the high standard of commercial and industrial morality which it pleads for makes it a very welcome addition to the literature on the subject.

భూగోళశాస్త్రమునందు కొంచెము భిరుచి కలవాఁడనై యుండుటచేతను వణిగ్భూగోళమునందు కొద్దిగా పరిచయముండుటచేతను బార్లోగారి ఇండస్ట్రియల్ ఇండియాను (Barlow's Industrial India) ప్రతియువజనుడు చదువదగినదని అభిప్రాయమివ్వబడియుండుటచేతను, గ్రంథకర్తగారు విద్యాశాఖయందే పనిచేయుచుండిన వారగుటచేతను గ్రంథమున నెట్టి నూతన విషయములున్నవో చూతమను ఆశ పుట్టి దీనిని సాంతముగ జదివితిని.

ఇందలి విషయములు క్రొత్తవికాకపోయినను జనులు వీని నెరుగుట మంచిదని నాకు తోఁచి ఆంధ్రభాషయందు ఇందలి ముఖ్యాభిప్రాయములు తెలుపవలయునను కుతూహలము చేత దీనిని భాషాంతరీకరింప బూనుకొని గ్లిన్ బార్లోగారికి జాబు వ్రాయగా భాషాంతరీకరణ విషయమున తమకేమియు నాతంకము లేదనియు గ్రంథప్రకాశకుల నన్నిటిని ప్రచురపరిచిన నటేశన్‌కంపెనీవారికిచ్చితిమనియు దయతో వ్రాసిరి. అనంతరము ప్రచురించినవారి అనుజ్ఞగొని నాకు తోఁచినమట్టుకు సులభశైలిని ముఖ్యాభిప్రాయముల 1912 వ జూన్ నెలలోనే భాషాంతరీకరించితిని కాని ప్రచురించుట కింతకాలము పట్టినది. కారణములనేకములుండెను.

భాషాంతరీకరణమును చేయుటయందు మాతృకయందలి చమత్కారాది రసములను పోసియ్యలేదని సాహసించి చెప్పజాలను. శాస్త్రీయ విషయమగుటచేత పారిభాషికపదములకు మంచి పదములు ప్రయోగించితినని కూడ చెప్పజాలను. నేను వాడిన పదములు మంచివి కాకపో

వచ్చును. నేను అల్లిన వాక్యములు మాతృకయొక్క మాధుర్యమును చూపకపోవచ్చును. ఇట్టివిషయములందు చదువరులు సరియైనపదములు సూచించి యుక్తయుక్తముగనుండు సలహాల నిచ్చినయెడల రెండవ కూర్పునందు లోపములను సవరింపజాలుదును.

ఇక మనదేశపు పరిశ్రామిక ఆర్థికస్థితులనుగురించి కొంచెము ఆలోచింతము. బ్రిటిషువారు మనదేశమును చేరకమునుపు మనదేశంబున రోడ్లుకాని ఇనుపదారులుకాని, యుండలేదు. ఉండిన కొన్నియును రాకపోకలకు పనికివచ్చునంత మంచిస్థితియందుండినవి కావు. కాశికిపోయినవాడు కాటికిపోయినవాడు ఒకటియేనను సామెత ఆకాలమున పుట్టినదియే. మఱియు జనసంఖ్యకూడ ఆకాలమున తక్కువగానుండియే యుండును. ఇందుచేత ఎక్కడిపంట అక్కడనే ఉపయోగించుకొనుచుండిరి. ఒకవేళ పంటలు అధికముగా పండినయెడల ఆపదార్థములను కొనువారు లేకపోవుటచే ఎట్లయినను అమ్మివేయవలయునని మిక్కిలి చౌకధరల కమ్ముచుండిరి. పంటలు పండనిచోట క్షామబాధచేత జనులు వేలకొలది చనిపోవుట సామాన్యమైయుండెను. మొత్తముమీద ధాన్యము మొదలగు తినుబండారములు అపుడు మిక్కిలి చౌకగ నుండినవి.

తినుబండారముల విషయమిట్లుండగా పరిశ్రమలుకూడ మంచిదశయందుండినవి. తినుటకు కావలశిన పదార్థములు చౌకగ దొరుకుటచేతను, జనుల వాంఛలు తక్కువగ నుండుటచేతను, ప్రత్తిపంట యథేచ్ఛముగనుండుటచేతను, సాలెవారు వారి ఇండ్లయందే నేతపని చేయుచు ఆయాభాగములకు కావలశిన బట్ట

లను తయారుచేసి అమ్మకమునకు తెచ్చుచుండిరి. ఢక్కా కాశీ మొదలగు పట్టణములందు మిక్కిలినయమైన బట్టలు తయారయి విదేశములకుకూడ ఎగుమతి యగుచుండినవి. ఇట్లుండగా ఆంగ్లేయులు మన దేశమున చేరిరి. వారు ప్రకృతిశాస్త్రజ్ఞులగుటచేతను, ఉద్యమాశక్తులగుటచేతను మనదేశమున గిరాకీయుండు పదార్థములను కనిపెట్టి యంత్రసాయమువలన వానిని తమదేశమునందే మిక్కిలిచౌకగా తయారుచేసి మనదేశమున అమ్మ మొదలుపెట్టిరి. ఈ సరుకులు మనదేశపువానికంటె చౌకగా నుండుటచేత వానిని జనులు కొనుటకారంభించిరి. కాలక్రమము మనదేశపుసరుకులకు గిరాకితక్కువయ్యెను. పనివారు చౌకధరలకు తమ సరుకులను అమ్ముచుఘుదకు కూలికూడ గిట్టకపోవుటచేత వారి వారి కులవృత్తులను వదలి క్రొత్తవృత్తిదొరకక కష్టపడుచుండిరి. నేతపరిశ్రమయందుమాత్రమే కాక చక్కెర తయారుచేయుట నూనె తీయుట, గాజు చేయుట, మొదలగు పరిశ్రమలందు కూడ ఈ మార్పులు కలిగినవి.

ఇట్లు చిరకాలము నుండి యుండిన స్వదేశపరిశ్రములు అడుగంటుటచేత కర్మకరులు వేలకొలది పనిలేకపోయిరి కదా వీరికొరకు కొన్ని క్రొత్తపరిశ్రమలు ఇపుడు బయలుదేరినవి. కర్మకరులు కావలసినంతమందియున్నారు. కాని వీరందరికిని పని దొరుకుట కష్టము. ఏమన వీరికి కౌశల్యము తక్కువ. తెలివి తేటలుగలవారికి గిరాకియున్నదికాని తాము పుట్టినస్థలము వదలిపోవుటకు ఇష్టములేక చాలమంది శ్రమపడుచున్నారు. కొందరు విదేశములకు పోవుచున్నారు. కాని ఏమై

నను మనదేశపు పరిశ్రమలను నిలువబెట్టినయెడల కొంత మేలు కలుగునని కొందరు మహనీయులు శ్రమపడుచున్నారు.

పరిశ్రమలకు పేరొందిన ఇంగ్లాండు జర్మనీదేశములందు పరిశ్రామిక జీవనమంత మంచిదని చెప్పుకొనుటలేదు. ఏమనగా పట్టణములందు పరిశ్రమలు జరుగుచుండుటచేత కర్మకరులేమి, తనిఖీదారులేమి, పరిశ్రమలకు సంబంధించిన వారేమి మొదలుగాగల జనులెందరో సమావేశమగుచున్నారు. ఇందు ధనవంతులు కొందరుమాత్రమే దూరమున నివసించుచున్నారు. మిగతవారందరు పట్టణమునందే నివసించవలసియున్నది. కావున ఇండ్లకు గిరాకియెక్కువగుటచేత ఎక్కువ అద్దెలను (బాడుగను) ఇచ్చుకొనజాలక చిన్న చిన్న ఇండ్లయందు అనేకులు నివసించుట తటస్థించుచున్నది. తినుబండారములకు ధరలెక్కుట నిశ్చయము. అందుచేత వర్తకులు అప్పటమైనసరకులను అమ్మక వానిలో ఇతరపదార్థములను కలిపి లాభమువచ్చు త్రోవలను వెదకుచుందురు. ఇది ఇట్లుండ వాయువైనను పరిశుద్ధముగ నుండుటలేదు. ఫ్యాక్టరీల పొగచేతను, బండ్లవలని దుమ్ముచేతను, మురుగుకాలువలనుండి వెలువడు దుర్గంధవాయుకములచేతను నిండియుండు వాయువు దేహారోగ్యకరముగ నుండదుకదా. కావున పట్టణవాసులకు జబ్బులు మెండు. ధనసాహాయ్యములేని బీదవారలకు మరికొంచెమెక్కువకాన వీరురోగములచే బాధపడుచు పట్టణములను వదలజాలక శ్రమపడుచున్నారు. ధనవంతులు వ్యాపారముచేసి ఎక్కువ ధనికులగుచున్నారు. ధనములేనివారు జబ్బులచేతను ఎక్కువధరలచేతను శుష్కదరిద్రుల

గుచున్నారు. ఒకవైపున ధనమధికమగుటచేత సర్వవిధముల సుఖమనుభవించుచు క్రిందు మీదు లెరుగక సుఖసముద్రమున నోలలాడుచుండు ధనవంతులును మరియొకవైపున శుష్కదరిద్రులై తిన తిండిలేక చేయునదేమియులేక పొట్టకొరకై అవినీతికార్యములకుకూడ లోనయి అటులనైనను జీవనము జరుపుకొనజాలక వానివలని బాధలను మాత్రమనుభవించు కర్మకరులున్నారు. వీనింజూచి పరిశ్రమలవలన నష్టమున్నదనియు పరిశ్రమలను వదలి పొలములకు వెళ్ళి అచట పనిచేసి అంతధనవంతులుకాకపోయినను సుఖజీవనముచేయుట ఉత్తమమని పరిశ్రమలకు ప్రసిద్ధిచెందిన ఇంగ్లండు జర్మనీ దేశములందు చెప్పుకొనుచుండగా అట్టిబాధలులేని హిందూదేశమున పరిశ్రమలకొరకై నిరర్థకమైనశ్రమపడి లేనిపోని చిక్కులను తెచ్చిపెట్టుకొననేల? ఇది అటుండ పారిశ్రామిక కార్యములలో ఆరితేరిన పాశ్చాత్యుల యెదుట ఏమియునెరుగని మనదేశమువ్వారా పోటీకి పనిచేయువారు? ఇట్టిపోటీవల్ల నేమైన లాభముకలదా? లాభము కలుగుటకు ఎన్నిసంవత్సరములు నష్టపడి పనిచేయగలరు? ఈ నష్టభారమును నిర్వహింపగలవారెవ్వరు? మూలధనమెద్ది? కౌశల్యముగల కర్మకరు లెక్కడ? వీరిని సమావేశముచేసి పరిశ్రమలను నడిపింపగల పారిశ్రామికానుభవముగల ధీరులేరి? ఇట్టిలోపములుండ పరిశ్రమలు పరిశ్రమలు అని కలువరించుట భ్రమకదా! కాబట్టి పరిశ్రమల మాటవిడిచి కర్షకులు పోగయి వ్యవసాయముచేసి పంటలను పండించి పారిశ్రామికదేశములకు కావలశిన పచ్చిపదార్థములను సప్లయిచేసి లాభమును పొందకూడదా యని కొందరనుచున్నారు.

ఇందు కొంతసత్యమున్నదని చెప్పకతప్పదు. మనదేశమందు నూటికి 80 మంది వ్యవసాయము చేయువారనుట నిజము. పైగా మనదేశమునపండు పదార్థములు అంతశ్రేష్ఠమైనవికాకుండుటయు నిజమే. ఎట్లనగా మనదేశమున ఉత్పత్తియగు చెరుకునుండి రావలసినంతరసము వచ్చుటలేదు. మనదేశమున పండు ప్రత్తి నాజూకుబట్టలకు తగినదికాదు. మనదేశములోని పొగాకు అంతశ్రేష్ఠమైనదికాదు. కావున ఈ విషయములందు తగినకృషిచేసి పంటల నాణ్యమును బాగుచేసి ఒకశేరు ధాన్యము పండుచోట నాలుగుశేర్లు ధాన్యము పండునటుల చేయుట నిశ్చయముగా మంచిది. ఇందుచేత విదేశములకు కావలశిన పచ్చిపదార్థములు సప్లయిచేయుటయేగాక మనదేశపువాడుకకుకూడ తోడుపడి ప్రజలకు చౌకగ అమ్మగలుగుదుము. కాని ఈ పని సరియైనవిధమున చేసినయెడల ఇంతమంది కర్మకరులక్కరలేదు, యంత్రజ్ఞానము సంపాదించుకొని పొడిమిచేయు పద్ధతుల తెలిసికొని యంత్రములచేత పనులు చేయించగలిగినపుడు ఇందరు కర్మకరులెందుకు?

జనులవాంఛ లెక్కువ యగుచున్నవి. ప్రజలు గ్రామములలో నిరంతరముండుట కియ్యకొనుట కిష్టపడకున్నారు. కొంచెము విద్య నేర్చుకొనిన వారియందు నూతనాభిప్రాయములు నూతనవాంఛలు జనించి గ్రామములందుండుట కిష్టపడక జనులెందరో పురనగరములకు వెళ్ళుచున్నారు. ఇది మంచిదైనను కాకపోయినను గమనింపవలశిన విషయములలో నొకటి. ప్రజలకు గ్రామజీవనము మీది ఆశ కల్గించుటెట్లు? గ్రామపరిశ్రమలు ఇందుకు కొంత సాయము చేయునుకదా! యోచింపుము.

మఱియొకవిషయము. మనదేశమున వర్షపాతమును నమ్ముకొనియుండుటకు వీలులేదుకదా. ఒకసంవత్సరము కురిసినను మరుసటిసంవత్సరము కావలసినంత వర్షముకురియుననుట నమ్మకములేదు. అట్టికాలములందు వ్యవసాయమునే నమ్ముకొనియుండువారి గతియేమి? ఇందరుజనులు వ్యవసాయమునే నమ్ముకొనియుండుటచేత కరువుకాలములందు చనిపోవువారిసంఖ్య యెక్కువగుచున్నదని చెప్పుచున్నారుకదా. దీనికేమియోచన? పరిశ్రమలేకదా ఇందుకు తగినదారి చూపునవి.

ఇంకొకవిషయము. ఏటేటను దేశమునపండు పచ్చిపదార్థముల నెగుమతిచేయుచుండుటచేత భూమిసారము తగ్గకుండునాయని కూడ ఆలోచనచేయవలయును. మనదేశము చమురవిత్తులను వేలకొలది టన్నులు ఎగుమతిచేయుచున్నది. ఇందుకుబదులు నూనె మనదేశమునకు వచ్చుచున్నది. కాని గానుగపిండి యంతయు విదేశములోనె ఖర్చగుచున్నది. ఈ గానుగపిండి పశువులకెత్తిన యాహారము భూములకు శ్రేష్ఠమైన యెరువు. ఇంతటి అత్యంతోపయోగకరమైన. గానుగపిండి దేశము విడిచిపోవుట లాభమా? ఇటుగాక ఆ విత్తులను శాస్త్రప్రకారము మనదేశమునందే గానుగాడినయెడల పిండి మిగులుటయు నూనె చౌకగుటయేగాక కర్మకరులకు పని కల్పించి సబ్బు పరిశ్రమకు కూడ ఆస్పదము కల్పించినవారమగుదుముగా అవును. ఈ పరిశ్రమ జయప్రదముగా జరిగినకదా పైలాభములు వచ్చును. యంత్రజ్ఞానము ఎక్కువ యనుభవముకల పశ్చిమదేశీయులతో నుట మనవిద్యాపరిశ్రమలు జయప్రదముగా జరుపగలమా? ఇందుకొరకు కావలసిన మూలధనమెక్కడ? యంత్రజ్ఞానమెక్కడ?

ఈ విషయమున దొరతనమువారి సాయమే ముఖ్యము. విదేశములనుండి నిపుణులను తెప్పించి వారిచేత పరిశ్రమలు నడిపించుచు కావలసిన మూలధనమును సాధ్యమైనంతవరకు సహకారసంఘముల స్థాపించి యుత్పత్తి చేయుచు తోడుపడినగాని దేశమభ్యున్నతికి రాదు. కాని దొరతనమువారికికూడ నొక చిక్కున్నది. ఏమన హైందవపరిశ్రామికాభివృద్ధి ఇంగ్లండులోని పరిశ్రామికులకు భయోత్పాతకారణము కాన వారిని మెప్పించి ఇండియాకు మేలుచేయుట మిక్కిలి కష్టమైనపనియే అయినను దొరతనమువారు కొంతసాయము చేయుచున్నారనుట నిశ్చయము. కాన ఇందుకుతోడు జనులు పాటుపడి సహకారసంఘము లేర్పరచి అన్యాయమునకు దిగక తమకును, ఇతరులకును లాభము కలుగవలయునను పూనికతో పనిచేయుట మిక్కిలి ఆవశ్యకవిషయము.

ఇక గ్రంథవిషయమాలోచింతము. పైవిషయముల నన్నిటిని బాగుగ నెఱిగియున్న బార్లోగారు ప్రప్రథమమున దేశాభిమానమునుగూర్చి ముచ్చటించుచు తన్నుపాలిన ధర్మములనుగురించి చెప్పక తనకును తనదేశమునకును లాభములిచ్చు దేశాభిమానముగూర్చి సవిస్తరముగా చెప్పి, ఒక్కడుగా నేపనినైనను చేయజాలడను విషయము నొక్కి చెప్పుచు సహకారసంఘీభావములవల్లనే పరిశ్రామిక కార్యములు కొనసాగగలవనియు ఈ విషయమున మనయందుండు లోపము లేవియనియు మొదటి రెండు ప్రకరణములలో చెప్పియున్నారు; మూడవప్రకరణమున స్వదేశ [illegible] గూర్చి చెప్పుచు అందేమియు లో డుము లేదనియు ఇందుకు దొరతనమువారు తోడుపడుచున్నా

రనియు, ఇది జయప్రదముగ జరుగవలసినయెడల కొనువారి యందేకాక అమ్మువారియందును ఉత్పత్తి చేయువారియందును కూడ స్వదేశప్రేమ యుండిననే గాని కేవలము చిత్తవృత్తిగా (Sentiment) నుండు స్వదేశమతము మేలు చేయుటకు బదులు కీడు చేయునని నొక్కి చెప్పియున్నారు. పరిశ్రమలయందు జనుల కుత్సాహము కలిగించుటకు ప్రదర్శనములు వస్తుపాఠములు కాన నాల్గవ ప్రకరణమునందు పరిశ్రామిక ప్రదర్శనములు వానినడుపు పద్ధతులను వాని ఉపయోగములను సూచింపుచు 5, 6 ప్రకరణములందు మనలో సహజముగనుండు లోపములను కొన్నిటిని చూపియున్నారు. ఏడవ ప్రకరణమున హైందవకళా కౌశల్యమును గూర్చి చెప్పి తయారైన సరుకుల నమ్ముటకు తగినపూపు లుండవలయుననియు హైందవసరుకులను కొనుటకు గ్రాహకులు వలసినంతమందియున్నారనియు చెప్పుచు పరిశ్రామికవిషయము లందు జయముపొంద వలయునన్న కొంత యోపికయు మూలధన ముండవలయునని సూచించి జయమునకు <u>సత్యము, న్యాయప్రవర్తనము, సహకారభావము, పరిశ్రామికజ్ఞానము</u> ముఖ్యావశ్యకములనియు పొంగవేషములు పనికిరావనియు నొక్కి చెప్పుచు గ్రంథకర్తగారు గ్రంథమును పూర్తి చేసియున్నారు.

నా వ్రాతప్రతులను ముద్రాశాలకు పంపుటకుముందు నా మిత్రులగు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారివద్ద చదివి వారి సలహాలనుగొని వానిని పుస్తకమునం దిమిడ్చితిని. వారిశ్రమకోర్చి తప్పులు దిద్దినందులకును, సలహాల నిచ్చినందులకును అనేక వందనము లర్పించుచున్నాడను.

పరిశ్రామిక హిందూదేశము

1 వ ప్రకరణము.

వాణిజ్యమునందలి దేశాభిమానము.

పూర్వము మొగలాయి చక్రవర్తులు ఉండిరనియు, హిందూ రాజులుండిరనియు వారు గొప్ప గొప్ప రాజ్యముల నేలుచుండిరనియు చెప్పుట వినియున్నాము. చరిత్రములందు చదివియున్నాము. కాని ఆ చక్రవర్తులెట్టివారో ఆరాజ్యము లెట్లుండినవో మనకంతగా తెలియదు. మన ఆంగ్లహైందవ రాజ్య మట్టిదికాదు. ఇది నిశ్చయముగాను నిలుకడగాను పాదుకొని యుండుట ప్రత్యక్షవిషయము. పూర్వపురాజ్యము లెట్లుండినవో కాని ఇప్పటి బ్రిటిషు హైందవ రాజ్యము అనన్య సామాన్యముగనున్నది. ఇది మిక్కిలి గొప్పదగుటచేతను, అత్యద్భుతముగ నుండునదగుటచేతను ఇది యిట్టిదని వర్ణించి క్రొత్తవారికి చెప్పుట కష్టము. క్రొత్తవారిమాట యటుండగా మన హైందవరాజ్యములో నివసించుచుండు సామాన్యజనులకైనను మన దేశమిట్టిదనియు, విరివియందింత పెద్దదనియు తెలియుట లేదు. ఏ భాగమున నివసించువారు ఆభాగమునే ఇండియా యని భావించుచున్నారు. దక్షిణదేశపు మైదానములనుండు రయితు, ఇండియాదేశమనిన ఎడతెగని వేసవికాలము గలిగినదనియు అందుచేత నచటివారలకు బట్టలు అవశ్యకములు కాక కేవలము మానసంరక్షణమునకు మాత్రమే కావలసినవనియు,

ఇంధనము [కట్టెపుల్లలు మొదలగునవి] (fuel) వంటకుమాత్రమే యావశ్యకమనియు తలచును. హిమాలయపర్వత ప్రదేశములనుండు పహారీ వానికి ఇండియాయనిన మరియొకటి తోచును. ఇతడుండు ప్రదేశమున చలి అధికమగుటచేత నీరు పేరుకొనిపోయి యుండును. కాబట్టి తాను తిండికుపయోగించు రొట్టె (atta) తనకెంత యావశ్యకమో తాను కప్పుకొను కంబడియు, తాను వేయుచలిమంటయు, అంత యావశ్యకములే యనియనుకొనును. నిరంతరము వర్షముగలిగి తేమగానుండు అస్సాములోని కాసీకొండల (Khasi Hills) సమీపమున నుండు కూలివాండ్రు ఇండియాయనిన విస్తారము వర్షముకురియు దేశమనియు, దానినాపుటకు తగినంత దళసరిగల కప్పు ప్రతియింటికిని ఉండవలయుననియు, అనుకొందురు. పడమటిభాగపు ఎడారులందునివశించు రసపుత్రుడు ఇండియాయనిన వర్షములేని దేశమనియు అచటనుండు ఇండ్లు అత్యుష్ణపవనముల నుండియు, రేగుచుండు తుపానులనుండియు, జనులను కాపాడుటకేయనియు, అనుకొనును. ఇట్లు ఇండియాదేశమనిన ఒకనికి ఉప్పు పండు దేశమనియు మరియొకనికి నేలబొగ్గుదేశమనియు, ఇంకొకనికి ప్రత్తి పండు భూమియనియు, నాల్గవవానికి ఉన్నినిచ్చు గొర్రెలు గల దేశమనియు తోచుచుండును. కాని ఇండియాయనిన వివిధ శీతోష్ణస్థితులు కలిగి రకరకపుపంటల నిచ్చుచు, పలుతెగల జనులకాటపట్టయిన దేశరాజమని సామాన్యజనులకు తెలియదుకదా!

స్వభావసృష్టియందు మనదేశమునందు ఎన్ని భేదములు కనబడుచున్నవో రాజకీయవిషయమునందుకూడ అన్ని భేదము

లు కనబడుచున్నవి. ఈ దేశమందుండు మూడుకోట్ల జనులు జాతి మతాచార భేదములు కలిగి బీరకాయపీచువలె శాఖోపశాఖలుగానున్నారు. వీరిలో చాలమంది సరిగా ఆంగ్లప్రభుత్వమునకు లోనై యున్నవారు. మిగిలినవారు ఆంగ్లదొరతనమువారికి సామంతులయిన కిరీటాధిపతులగు రాజకోటికి లోనైయున్నారు. మహారాజులు, గాయక్‌వారులు, నైజాములు, నవాబులు, రాజులు, రాజకుమారులు ఎందరో ఉన్నారు!

ఇవన్నియు మన దేశమున నున్నవని చెప్పుకొనుటవలననేమైన ప్రయోజనమున్నదా? దేశమెంతవిస్తారమైన నేమి? జనులెన్ని కోట్లుండిననేమి? కిరీటాధిపతుల వైభవమెంతయైననేమి? వీరందరుకలిసి దేశక్షేమమునకై పాటుపడినకదా దేశమునకు విముక్తి కలుగును! ఎవరికైనను విముక్తి రావలయుననిన ఇతరులవలన ఎన్నటికిని రాజాలదు. ఇది తనయొక్క కార్యములచేతను తనలోనుండి బయలుదేరు సదుద్దేశములచేతను రావలయును. ఇట్లే మనదేశమునకు కూడ మేలు కలుగవలయునెడల ఇందుండు జనులనుండియు, రాజాధిరాజులనుండియు, దీనిపాలించువారినుండియు, విముక్తి రావలయునే కాని యేయొకరి ప్రయత్నములచేతగాని దేశమునకు మేలు రాజాలదు.

ఇక మనదేశమెట్టిదో యోచింతము. ఇది అసమానసంపద గల దేశమనుట నిర్వివాదాంశము. మనకు కావలసిన పదార్థములన్నియు ఇందు దొరకుట సత్యము.

ప్రతివిధమైన శీతోష్ణస్థితియు ప్రతివిధమైన నేలయు ఈ గొప్ప దేశమందున్నది. ఇందుత్పత్తియగు పదార్థముల అమ్మకమునకుగాను మరియొక దేశమునకు వెళ్ళపనిలేదు. మరియొక దేశము

నుండి అచటిసరుకులతో నొకవర్తకుని రారమ్మని పిలువవలశిన యక్కరయు లేదు. దేవుడిచ్చిన స్వభావసంపదచేతను, చౌకబత్తెములకు పనిచేయు పనివాండ్రచేతను విదేశపుపోటీని లక్ష్యముచేయక మనదేశము తనజనుల జీవనావశ్యకములనే గాక భోగపదార్థములన్నిటినికూడ తనయందే ఉత్పత్తిచేయగలదు.

ఇదంతయు కలలోనివార్తగా తలపకూడదు. కాని ఇందుకై రాజులు యువరాజులు ప్రజలు మొదలుగాగల వారందరు పనిచేయవలయును. లేనియెడల వణిగ్విషయమున మనదేశముయొక్కసామ్రాజ్యము పడిపోవును. పూర్వము రోమకసామ్రాజ్యము క్షీణించుటకు కారణమేమి? గాత్తులయొక్కయు హూణులయొక్కయు దండయాత్రలే కదా? ఇపుడు మనదేశముయొక్క వణిగ్ సామ్రాజ్యము పోగొట్టుటకు విదేశవస్తురూపమున గాత్తులు (Goths) హూణులు (Huns) గుంపులు గుంపులుగా వచ్చుచున్నారు. ఇపుడైనను మనము మేల్కొని దండువెడలిన విదేశవస్తువులను పారదోలి మనదేశమున నుత్పత్తియగు స్వదేశవస్తువుల ప్రభుత్వమును బలపరుచుకొనుట ఎంతయు శ్రేయస్కరమగును.

ఇండియాయొక్క వాణిజ్యపరిశ్రమలను వృద్ధిచేయుట దేశాభిమానముగల ప్రతి హైందవునకును కర్తవ్యము. వర్తకము చేసికాని మ్యానుఫాక్చరుచేసికాని లాభము సంపాదించుటయందుకూడ దేశాభిమానము చూపవచ్చునను సంగతి ప్రతివర్తకుడును ప్రతిమ్యానుఫాక్సరుదారుడు (manufacturer) ఎరిగియుండెనేని ఆతనికిది గొప్ప యుత్సాహకారణమగును. మనకిది కొంతవింతగా కనపడవచ్చును. మనదేశమున ధనార్జనచేయువారి

యందు దేశాభిమానము సాధారణముగ కనబడుటలేదు. ఎట్లన తగవులేనిచోట తగవుపెట్టి అమాయకుడగు తన దేశీయుని మెడకు ద్రవ్యనష్టమును కలుగజేయు నొకచట్టపుటభియోగము (lawsuit) కట్టిపెట్టితినని ఆంతరంగిక సంతోషముతో విఱ్ఱవీగు న్యాయవాది ధనమార్జించుటయందు దేశాభిమానమును మిళితముచేయుట లేదు. సాధారణముగా తనవల్లను తనసహచరులవల్లను కలిగిన కరువునకు మనస్సులో సంతసించుచు ఆకలిచేత బాధపడు కూలివారలకు, నూటికి నూరులాభము వచ్చునటుల, అమ్మునప్పుడు కూడ తప్పుతూనిక తూచుధాన్యవర్తకుడు ధనార్జనతో దేశాభిమానమును మిళితముచేయుటలేదు. నిరుపేదయగు రయితునకు సంతకముచేయుమని అడమానపుపత్రము (తనఖాపత్రము) నిచ్చి, తానుకట్టిన యెక్కువ వడ్డిచేతను, పత్రములోని కుయుక్తులచేతను ఆరైతుయొక్క వరిపొలము త్వరలో తనదగునని సంతసించు షాహుకారుడు ధనార్జనమునందు దేశాభిమానము చూపుటలేదు. ఇట్టిధనార్జనయందు చట్టవిరుద్ధమేదియు లేకుండవచ్చును. కాని ఇది బొత్తుగా అసహ్యకరము. ఇందు దేశాభిమానము కొంచమైనను లేదు. ఇటుగాక తనలాభము కొరకును దేశక్షేమము కొరకును ఒక పరిశ్రమ నొకడు స్థాపించినాడనికాని స్థాపించుటకు తగిన ప్రయత్నముచేసి సాయపడినాడనికాని అనుకొందము. ఇందుచేత ఆప్రదేశమున లోటుగానుండు సరకు సరఫరాచేసి, పనిలేని పనివాండ్రకు పనికల్పించి వారలకు భత్యము లెక్కువచేసి దేశగౌరవమును స్థాపించినవాడగును. ఇట్టివారికిని పైవారలకును సామ్యమేమయిన కలదా? ఇతడు రాజునకంటె నెక్కువ

ధనవంతుడు కావచ్చును. తాను దేశమునకై పాటుపడుచున్నాడని సుగర్వముతో తన వ్యాపారము నడుపుచు సంతోషపడవచ్చును.

కావున చట్టపు టభియోగములు, కరువులు, దివాలాదారులు మొదలగువానిని ఉత్పత్తి చేయుట యొకటి; ఉపయోగకరమైన పదార్థములను తయారుచేయుట మరియొకటి. ఇట్లనుటచేత న్యాయవాది, ధాన్యపువర్తకుడు, సాహుకారు, దేశమునకు మేలుచేయలేరని అభిప్రాయపడకూడదు. వారు వారి వారి నిర్ణీతకార్యములందు దేశాభిమానము చూపవచ్చును. వకీలుయొక్కవృత్తి మిక్కిలి యుత్కృష్టమైనది. (ennobling) దేశాభిమానమైనది. వాది అనుభవించిన నష్టమును చక్కదీయుటయు ప్రతివాదియొక్క చర్యసరియైనదని స్థాపించుటయు వకీలునకు ధర్మములు. కాని ఇంతకంటెను యెక్కువైన ధర్మము దేశసేవ. అతని స్థితినిబట్టియు అతని ధనమునుబట్టియు వకీలు జనులకు మార్గదర్శియనుట అందరొప్పుకొనవలసిన విషయము. కావున కోర్టువెలుపల నుండునపుడు పరిశ్రామిక కార్యములందు శ్రద్ధవహించి తనకును తన దేశమునకును ఇతడు సహకారిగా నుండవచ్చును. ధాన్యపువర్తకుడు హిందూదేశముయొక్క యార్థికవిషయమున (economics) ముఖ్యమైనవాడు. అతడు కేవలము స్వార్థపరత్వపుటాసలు వదలి, అన్యాయమునకు దూరుడై, దేశముయొక్క నైజసంపదను వర్తకమును అభివృద్ధిచేయుటయందు సాయపడెనేని, అతడు సంపాదించుకొనుచుండినను దేశాభిమానియగును. సాహుకారన్ననో ఇతడేకదా కష్టకాలమునందు సహాయము చేయువాడు? ఈతడేకదా ఉద్యమాయత్త చిత్తులప్రయత్నముల కొనసాగించుటయందు తోడుపడువాడు! ఇతడు దుష్ప్రవర్తనకు లోనుగాక న్యాయమగు లాభమునకు పనిచేయుచు, తెలివిలేమిచే కలుగు దుర్వ్యయములకు తోడుపడక యుండెనేని ఈతని వృత్తికూడ దేశక్షేమమునకేయగును. ఇందుకుతోడుగా తనకుమిగులు లాభములో కొంతపాలు పరిశ్రామికోద్యమములందితడు వినియోగించెనేని సాహుకారుడుకూడ దేశాభిమానియే యగును.

పరిశ్రామిక వ్యవస్థలందు (Industrial scheme) దొంగదేశాభిమాన మెంతమాత్రము కూడదు. దేశాభిమానము వ్యవహారము చేయువాని హృదయమున నుండవలయును కాని పైమాటలయందును నటనయందును ఉండుటవల్ల నేమియు లాభముండదు. ఒక పరిశ్రమ దాని గుణాగుణములను బట్టి వృద్ధిక్షయములు పొందును కాని మన దేశమున చేయబడ్డవన్న కారణముచేత పాడువస్తువులను కొనమని ప్రజలను దైన్యముతో ప్రార్థింపకూడదు. ఇట్టిదైన్యపు ప్రార్థనలు మనమెరుగనివికావు. కాని ఈ సరుకులు ఇండియాదేశమున చేయబడ్డవని చాటి చెప్పుటయందేమియు హానిలేదు. జాతీయ వణిగ్యుద్ధమునందు (National trade warfare) బహిరంగముగా మన జండాను విప్పియుంచుటయే మంచిది. రహస్యము ఎంతమాత్రము ఆవశ్యకము కాదు. దేశాభిమానియగు పరిశ్రామికుడు డబ్బులాగు దొంగవేషములు దీక్షతో మానివేసి తనపరిశ్రమను ఋజుమార్గమున మిక్కిలి ప్రేమతో పెంచవలయును. ఇందువలన తనకును తన దేశమునకును లాభము తప్పక కలుగగలదు.

పరిశ్రామిక దేశాభిమాని తానుత్పత్తి చేసిన సరకుల నాణెము మంచిదిగా నుండునటుల చూడవలయును. అట్లుగాక 'ఇండియాలో తయారయిన' దని చెప్పబడు పదార్థములు కొనువారికి తృప్తికరముకానియెడల ఆపరిశ్రామికుడు దేశాభివృద్ధికి శత్రుడగుచున్నాడు కాని మిత్రుడెన్నటికిని కాడు. ఇండియాలో చేయబడిన అగ్గిపుల్లలు మండవనికాని అక్కడిలక్క కరుగదనికాని, తయారైనకత్తులు తెగవనికాని, తాళములు సులభముగా నూడివచ్చుననికాని, చిమ్నీలు పెళుసైనవనికాని, అనుభవమునల్ల ప్రజలు అభిప్రాయపడిరేని, కేవలము సరుకులు చేసినవారి లాభముకొరకు, కొనువారంత ఓపికతో దేశాభిమానమును వహించి పనికిరాని సరకులను కొనుచుందురని తలంప వీలులేదు. <u>మ్యానుఫాక్చరు</u> దారుడు తానుండుట వారి మేలుకే యని యెరుంగవలయునే కాని తన వ్యాపారమువల్ల తా నెంతలాభముపొందినను తనకొరకు కొనువారున్నారని ఎన్నటికిని అనుకొనకూడదు.

మనదేశమందు నాణ్యమైన సరకులు తయారుచేయవచ్చుననుటకు కావలసిన నిదర్శనములున్నవి. ఈసరకుల నాణెమునుబట్టియే మన దేశపుయొక్క భవిష్య దౌన్నత్యముండుననుట నిశ్చయము. ఆర్థిక శాస్త్రసమ్మతముగను విదేశపుపోటీని సరకుచేయని తక్కువధరలకును మంచినాణెమైన పదార్థములు తయారుచేసి నేడో రేపో తనకు తప్పకవచ్చు ఆదాయమునకై తొందరపడక కొంచమోపికతో వేచియుండెనేని అట్టిమ్యానుఫాక్చరుదారుడు తనయొక్కయు తనదేశముయొక్కయు జయమునకు పనిచేసినవాడగును. అటుగాక త్వరలో లాభము

పొందవలయునను కక్కుఱితికి లోబడి ముతకవియు తుక్కువియు నగు సరుకులను అమ్మకమునకు తెచ్చెనేని మానుఫాక్చరుదారుడు సహకారియగుటకు బదులు మన దేశాభివృద్ధికొక గుదికఱ్ఱయగును. వాడైనను బాగుపడడు. కాబట్టి తన దేశమునకును తనకును జయము కలుగవలయునేని మంచి నాణెమైన సరుకులను తయారుచేయించుటయే ప్రతిదేశాభిమాన పరిశ్రామికునకును కర్తవ్యము.

దేశాభిమానము ఉండవలసినది ఒక ఉత్పత్తిదారునకే కాదు. కొనువారలకుకూడ నుండవలసినదే. దురదృష్టవశమున మనదేశమునం దొకమాదిరి కొనువారున్నారు. వీరు వస్తువులు మంచివా చెడ్డవా అను పరీక్షయైనను చేయక స్వదేశవస్తువులందు నిష్కారణమైన ద్వేషమును వహించి, విదేశవస్తువులన్న వాటికై పడిచత్తురు. తనప్రేమకు పాత్రురాలగు దేశమాతయొక్క హక్కులను కొంచెమైనను లక్ష్యపెట్టక బజారు పేరెత్తినంతనే తమ యసూయను చూపి, విదేశవస్తువులుండు గొప్పషాపులకు వెళ్లుచు వానినికొనుటయందు దుర్గర్వమును చూపుచున్నారు. ఇట్లు చేయుట ఎందుకు? నవనాగరికుడనియు, రసికాగ్రేసరుడనియు పేరువచ్చునను ఆసయే ఇందుకు కారణము. ఇట్లనుటచేత స్వదేశవస్తువులనే కొనుమని చెప్పుటలేదు. స్వదేశవస్తువులు విదేశవస్తువులకంటె నాణ్యము కానప్పుడును వానికంటె చౌకగా నుండనప్పుడును స్వదేశవస్తువునే కొనవలయునని దేశాభిమానమెవరిని ప్రోత్సాహము చేయనక్కరలేదు. చేయకూడదు. ఇట్టి అశాస్త్రీయపు (non-economic) కొనుగోలువల్ల వర్తకము తప్పక క్షీణదశకు వచ్చును కాని స్వదేశవస్తు

వులు విదేశవస్తువులతో సరితూగగలిగియుండిన యెడల స్వదేశవస్తువులనేల కొనకూడదు? ఇట్లుచేయుటయందు స్వార్థత్యాగము చేయక తనకును తనదేశమునకును న్యాయముమాత్రము చేసినవాడగును.

కావున ఉత్పత్తి చేయువాడును కొనువాడును ఏకమైతమకొరకును దేశముకొరకును ఒకటిగాకలిసి పనిచేసిరేని మనదేశపువాణిజ్యము ఉన్నతపదవినంది ప్రపంచములోని పరిశ్రామికదేశములలో నిదియును ఒకటియగును. వాణిజ్యమందలి దేశాభిమానమొక గొప్పవిషయము. దీనినిగురించి విశేషముగ వ్రాయవచ్చునుకాని ప్రతిమనుజుడును అతని వృత్తి యేదియైనను అతనివ్యాపార మేదియైనను, తనకులభించు దేశాభిమాన సమయములను సద్వినియోగ పరచుచుండవలయును. పోగొట్టుకొనకూడదు. ఏమానవుడు ప్రతిదినాంతమున ,,నాయనంతరమున పెండ్లాము బిడ్డలకును, నా ముసలితనమునను, ఇక్కట్టు కాలములోను, నాకు సాయపడుటకు తగునట్టు నేడు కష్టపడితిని. అయినను దేశమాతను మరువక ఆమెఅభివృద్ధికి కూడ కొంతపాటుపడితిని'' అని రొమ్ముమీద చేయివేసికొని యెవడనుకొనగలడో అట్టివాడే యుత్తముడు. అతడే ధన్యుడు.

రెండవ ప్రకరణము.

సహకారము.

మనదేశమున వ్యాపారము బాగుగా వృద్ధికావలయునేని వ్యాపారమునకు ముఖ్యావశ్యకమగు జాయింట్ స్టాక్ కంపెనీ పద్ధతివాడుకలోకి రావలయును. ఎందుకన ఏకార్యమునైనను

సాధించుటకు మూలధనము కావలసియుండును. అందును ఒక ఘనకార్యము తలపెట్టబడిన యెడల దాని నిర్వహించుటకు తగిన మూలధనము పెట్టుట యే యొక సాహుకారికైనను సాధ్యపడదు. ఒక ఫరమైనను(firm) తన మీద వేసికొని కార్యమును నిర్వహింపజాలదు. కావున నిట్టివిషయములందు మనము పోగై జాయింటు స్టాక్ కంపెనీ నొకదాని నేర్పాటు చేసి అందు పెట్టుబడి పెట్టుటకు నేర్చుకొన వలయును. ఇందుకొక యుదాహరణమును గమనింతము. రైలుగాని రోడ్లుగాని లేని ప్రదేశము లిప్పటికిని మనదేశమున నున్నవి. అక్కడిగ్రామములందు పరిశ్రమలను జయప్రదముగా జరుపుటకు తగినసామాగ్రియుండవచ్చును. కాని యీసామాగ్రిని పోగుచేయుటకును, దానిని తయారుచేయు సాధనములు కూర్చుటకును ధనము కావలసియుండును. ఈ ధనము నొకడుగా నిచ్చుట కెవ్వడైనను సాహసించునా? సాహసించినచో కావలసినంత ద్రవ్యమాతని యొద్దయుండుట తటస్థింపదు కదా! ఇట్టి స్థితిలో చేయవలసిన దేమి? చందాలువేసి మూలధనము పోగుచేసి కార్యనిర్వాహక సంఘము నొకదాని నేర్పరచి దానిచేత నొక మేనేజరును నియమింపచేసి పరిశ్రమాభివృద్ధి యెట్లెట్లు జరుగునో చూచుచు లాభముయెంతవచ్చునో గమనించుచు ఉండుట గ్రామవాసులు నేర్చుకొనవలసిన యంశము.

ఒక గ్రామవాసులననేల? పట్టణవాసులుకూడ దీని నేర్చుకొనవలసిన వారలె. పట్టణములలోని విద్యావంతులు సయితము జాయింటుస్టాక్ కంపెనీల యందు (Joint Stock Companies) పెట్టుబడి పెట్టుటకు వెనుదీయుచునే యున్నారు. వ్యా

పారలక్షణములు (Commercial instincts) పట్టుబడిన బొంబాయి కలకత్తానగరములలోను వానిచుట్టుపట్లను తప్ప మిగతపట్టణములందు హైందవుల ప్రోత్సాహముచే నేర్పడినవిగాని, హైందవ భాగస్తులెక్కువగా నుండునవిగాని, జాయింటు స్టాక్ కంపెనీలు మిక్కిలి అరుదుగా నున్నవి. ఇట్టి వెనుకబాటు (backwardness) మన యందుండునంత కాలము హైందవపరిశ్రామికోద్యమములు స్వంత ఫరములయందును (firms) లేదా యొకని చేతులలోను ఉండక తప్పదు. ఇట్లుండునంత కాలము పెద్ద పెద్ద పరిశ్రామిక వ్యవస్థలు (schemes) అభివృద్ధిచెందజాలవు. ఇంతకాలము ప్రజలకు పరిశ్రామికానుభవము కాని పరిశ్రామికజ్ఞానము గాని యబ్బదు. జాయింటుస్టాకు కంపెనీలు మనలో నుండకుండుటకు కారణములున్నవి. కొన్నిటినిట వివరింతము.

(1) మనదేశమున ప్రత్యక్ష ధనమునందు(tangible wealth) ఆస అధికముగా నుండుట మొదటి కారణము. ప్రత్యక్షధనమనగా స్వంతదారునకు రొక్కముగానొ ఇల్లుగానో, భూమిగానొ, అగుపడుచుండు ఆస్తి. ఈ యాస అనాదినుండి వచ్చినది కాని ఇటీవల వచ్చినదికాదు. ఆకాలమున పరిశ్రామిక సంయోగమనిన జనులకు తెలియనే తెలియదు. దేశమునందు బందిపోటుగాండ్లు, థగ్గులు, పిండారీలు మొదలగు దొంగలు విచ్చలవిడిగా తిరుగుచుండిరి. వీరికితోడు స్థానాధికారులుకూడ తమ దుర్గమునుండి కొల్లకొట్టుటకు అప్పుడప్పుడు వెడలుచుండిరి. చట్టముల భయము లేని యాకాలమునందు జనులు థగ్గులకుగాని బందిపోటుగాండ్లకుగాని అలవికాని భూరూపమున ధనమునుంచుకొనుటయందేమి వింతయున్నది? రొక్కముగాని సొమ్ములుగాని యుండినపుడు రొక్కము నొక గుంతలోగాని గోడలోగాని పాతిపెట్టి, సొమ్ములను ఇంటనుండు భార్యనంటికి తగిలించుట స్వాభావికమేకదా? పరిశ్రామిక సంయోగము (Industrial combination) అంకురింపని ఈ కాలమునందు కూడ పూర్వపుసంతతివారమగు మనము అవశ్యం పితురాచారమనునట్లు మనచేతిలోనుండు డబ్బును భూములరూపమునగాని మరియొకవిధమైన ప్రత్యక్షరూపమునగాని దాచిపెట్టుచునే యున్నాము. పూర్వకాలమునందు రాకపోకలకు అనుకూలములుండలేదు. ఉండినకొన్నిరోడ్లుకూడ యాత్రీకులకును మూటలవర్తకులకును బందిపోట్లకును యెక్కువపనికి వచ్చుచుండినవి. ఇందుచేతజనులకు పరస్పరసంబంధమంతగా నుండలేదు. కాబట్టి ప్రతివాడును చెట్టునీడనే నివసించి తన భూములనే దున్నియార్జితము చేసికొనుచుమిగత ప్రపంచముతో నెట్టిజోక్యముకలుగ జేసికొనక ఆ ప్రపంచమును దానికే వదలిపెట్టియుండెను. పూర్వమిది బాగుగానేయుండెను కాని ఇప్పుడది సరికాదు. కాలములు మారిపోయినవి. రాకపోకలకు సదుపాయము లేర్పడినవి. చోరుల భయము వదలినది. పరిశ్రామిక సంయోగకాలమాసన్నమయినది. ఈ మార్పుల నందరు గమనింపవలయును. ముఖ్యముగా విద్యావంతులీ అదును పోగొట్టుకొనక కేవలము ప్రత్యక్షరూపముననుండు ధనమునే అపేక్షింపకూడదు. భూమి యిప్పుడైనను మంచిఆస్తియేకాని పూర్వకాలమందుండినట్టు అంత మంచిఆస్తికాదు. ఎందుకనగా (1) తర తరములనుండి

ఫలింపుచున్న భూమియందు సత్తువ తగ్గిపోయినది. ఆసత్తువ మరలభూమిలో పడునట్లుచేసి సేద్యముచేయు కృషీవలులంతగా లేరు. వీరికి ప్రకృతిశాస్త్రజ్ఞానము లేకపోవుటయు మూలధనముండకపోవుటయు గొప్పలోపములు. మూలధనము లేని కారణముచేత రయితులెప్పుడును ఋణములపాలగుచు శ్రమపడుచుందురు. ఇట్టివారికి తక్కువవడ్డీకి అప్పిచ్చు వ్యవసాయపు బ్యాంకులా లేవు. ఇవిచాలక వర్షము కురియకపోవుటకూడ పదే పదే తటస్థించుచుండును. కాబట్టి ఇన్ని అనానుకూలములుగల వ్యవసాయమునే నమ్ముకొనియుండుట మంచిదికాదు. మనమందరము కడపటికి భూమియందుత్పత్తియగు పదార్థములనే నమ్ముకొనియుండువారమయినను కేవలము భూమినేఆస్తిగాచేసికొనుట మంచిదికాదు. మనకును మన దేశమునకును లాభదాయకమగు పరిశ్రమల యందుకూడ పని చేయుచుండవలయును.

(2) సహకారభావము మనయందు లేకుండుటకు మరియొక కారణమున్నది. ఇదేదన వడ్డీకి అప్పులిచ్చువ్యాపారము ప్రత్యేకముగా సాహుకార్లే చేయుచుండుట. భూస్వాములు గుమాస్తాలు,షావుదారులు,వర్తకులు, ఉపాధ్యాయులు, మొదలగువారలలో ప్రతివారును ఇంటనుండునపుడు అప్పిచ్చువారుగానుండుట అరుదుకాదు. ఈ పని కొంచెమెచ్చుతక్కువ అంతర్యమున పత్రములమీదుగా జరుగుచున్నది. గౌరవనీయమగు వృత్తులనిపించుకొన్నట్టి వృత్తులుగలవారు కూడ ఇంటనుండునపుడు తాకట్టువర్తకము చేయుట అరుదుకాదు. 11 గంటలకు న్యాయస్థానమునందు తన వాగ్ధాటిని చూపుటకై నిలుచునట్టి వకీలు అరగంటకుముందు ఒక స్త్రీయొక్క పాదసరమును తూచి దానితాకట్టుమీద నెలకు నాలుగణాల వడ్డీప్రకారము 10 రూపాయలు అప్పుఇచ్చినాడనిన నమ్ముట కష్టమేకాని యదినిశ్చయము. 10 రూపాయలకు నెలకు నాలుగణాల వడ్డీప్రకారము సంవత్సరముకు 100 కి 30 రూపాయలగును. ఇదియు వెండిపాదసరము తాకట్టుమీద! ఇట్టిలాభకరమగు వ్యాపారమందరు కోరదగినదికాదా! తప్పక కోరదగినదే. అయిన నిది పరిశ్రామికాభివృద్ధి కొకగొప్పయాటంకము. ఎట్లనగా చరాస్తి తనకామీద (తాకట్టు అడమానము) నూటికి 30 రూపాయిలువడ్డీ సంపాదించువాడు నూటికి 10 లాభ భాగము వచ్చుటె కష్టమగునట్టియు, మొదటి డివిడెండు (భాగస్థుల ఆదాయము) రాకమునుపే దివాలా తీయునేమోయని సందేహముండునట్టియు పరిశ్రామిక కార్యములందు పెట్టుబడి పెట్టుటకు ఎవడైన నిష్టపడునా? ఇట్టి వడ్డీ వ్యాపారము తప్పని చెప్పుటవల్ల ప్రయోజనము లేదు. కాని వడ్డీ యెక్కువనిపించుకొను ఈ తాకట్టు వ్యాపారమునందుకూడ పైకగుపడునంతటి గొప్పలాభము నిజముగా లేదు. ఎందుకనగా ఇతనివద్దకు గాహకులు (Customers) ఒకమారు రారు. వచ్చుచు పోవుచునుందురు. అందుచేత అతని ధనములో నెక్కువ భాగము వీరికొరకు కాచుకొనియుండ వలయును. ఇందుచేత నూటికి ముప్పది వంతున తనఖామీద అప్పువచ్చినను గాహకుల సంఖ్యనుబట్టి తన మొత్తపు మూలధనము మీద నికరముగా గిట్టునట్టివడ్డీ చాలతక్కువగానే యుండును. ఒకొకప్పుడు ఇరువది, పదునైదు, పది, మాత్రమే గిట్టుచుండును. పరిశ్రామిక పనులందిటుకాదు (1) పెట్టుబడిలో కొంచెమైనను మూల

పడియుండక అంతయు పనిచేయుచుండును. (2) భాగస్తులకు పదేపదే తనిఖీచేయు బాధయుండదు. తనబిడ్డ కాలిగోలును తాకట్టుమీద అప్పుతీసికొనుటకొక స్త్రీవచ్చి ఇంటివాకిట కాచియున్నదను వార్తవలని తొందరలేకయే వకీలు తన వ్యాజ్యపు సంగ్రహమును (Brief) చదువుకోవచ్చును, (3) అప్పిచ్చువాని మూలధనముయొక్క నిజమైనవిలువ మారకుండును గాని పరిశ్రమయందలి పెట్టుబడియొక్క విలువ యెక్కువగు చుండును. ఇందుచేత వడ్డిలాభముమాత్రమేగాక మూలధనముయొక్క విలువ హెచ్చుటయుకూడ లాభమే యగును. ఎట్లన ఒకడొక కొత్తపరిశ్రమయందు నూరురూపాయలు పెట్టుబడి పెట్టినాడనుకొందము. ఆ పరిశ్రమ బాగుగా జరిగెనేని మొదటి సంవత్సరమున నూటికి 8 వంతున లాభము వచ్చును. అప్పుడాతనిభాగముయొక్క విలువ నూటినుండి నూట యిరువది కావచ్చును. అందుచేత అతనికి నిజముగా గిట్టు వడ్డి నూటికి 8 కాదు 28 యే యగును.

పరిశ్రమలయందు పెట్టుబడిదారులకు లాభము ఒకొకప్పుడు అపరిమితముగానుండును. జరిగిన 10, 12 సంవత్సరములలో పెట్టుబడిదారులకు మంచి లాభములిచ్చిన హైందవపరిశ్రమలలో కొన్నిటిని గురించి యోచింతము. హైందవ పరిశ్రమలంటిమి ఇట్లనుటకుబదులు ఇండియాలోని పరిశ్రమలనుట యెక్కువయుక్తముగా నుండును కాబోలు. ఎందుకనగా నిన్నటివరకు హైందవులగు మనము పారిశ్రామిక కార్యములందు వెనుకపడియుండుటచేత ఐరోపావారే పెద్ద పెద్ద పబ్లిక్ కంపెనీలు (జనసంఘములు) స్థాపించి వానిచేత ముఖ్యమైన పరిశ్రమల నేర్పాటు చేసి వానిని నడిపించుచున్నారు. ఈ కంపెనీలయందలి భాగస్థులు విదేశపువారగుటచేత లాభమంతయు వారికే వెళ్ళుచున్నది సరేకదా, పరిశ్రమానుభవముగాని పారిశ్రామికజ్ఞానముగాని మనకబ్బుటలేదు. మనకు మిగులునది గుమస్తాకిచ్చిన జీతము, పనివారలకిచ్చిన కూలియు మాత్రమే. మొదట బంగాళములోని నేలబొగ్గు పరిశ్రమనుగూర్చి యోచింతము. అందు ముఖ్యమైన (Khatras Jerria mine) ఖాత్రాసు జరియా గనినిగూర్చి చెప్పెదము. 12 సంవత్సరముల క్రిందట ఈ కంపెనీలో పదిరూపాయల వాటాలు పదిరూపాయలకే దొరుకుచుండినవి. ఇట్లుండ ఇండియాలో నేలబొగ్గుకు గిరాకి యెక్కువాయెను. అందుచేత 10రూపాయల వాటాలు 42 రూపాయలకు కొనుగోలు విక్రయములు జరుగుచుండెను. వాటాదారులకు నూటికి 40 వంతున డివిడెండు పంచిపెట్టుచుండిరి. ఇంతేకాదు. ఈ కంపెనీవారి నేలబొగ్గుపొలములు చాల పెద్దవగుటచేత అన్నిటిలోను పనిచేయజాలక అందులో కొంతభాగము సిబ్పూరు నేలబొగ్గుకంపెనీ (Seebpore Coal Mining Company) అను నొక కొత్తసంఘమునకు అమ్మగా రెండవ కంపెనీవారు మొదటి కంపెనీలోని ప్రతి వాటాదారునకును ప్రతి ఐదేశి వాటాలను ఉచితముగా రెండవ కంపెనీలో నిచ్చిరి. ఈ కొత్తకంపెనీలలోని వాటాల ఖరీదెక్కువగుటచేత ఒకొక 5 రూపాయిలవాటా 14 రూపాయిలకు కొనుగోలు విక్రయములగుచుండెను. నూరు రూపాయలుపెట్టి మొదటికంపెనీలో 10 వాటాలు కొనినవాని యొక్క లాభము నించుక ఆలోచింతము. మొదటి కంపెనీలోని 10 రూపాయిల వాటా నలుబది రెండు రూపాయలగుటచేత

అతడు కొన్న 10 వాటాలకు 420 రూపాయిలయినవి. అనగా మొదటి నూరు రూపాయిలు 420 రూపాలయినవి. ఇది యిట్లుండగా 40 రూపాయల డివిడెండు వచ్చినది. పైగా క్రొత్త కంపెనీలో 14 రూపాయల ధరగల వాటాలు యెనిమిది వచ్చుటచేత 112 రూపాయల విలువగల వాటా వచ్చినది. కాబట్టి మొదటి నూరు రూపాయలు 572 రూపాయలయినవి. ఈ కథ యింతటితో ముగియలేదు. ధరలంతకంతకు ఎక్కువగుటచేత మొదటికంపెనీలోని 10 రూపాయల వాటా నూరు రూపాయలకు తక్కువ దొరకకుండెను. ధర హెచ్చుట ‘తగ్గుకొరకే’ అనునట్లు తరువాత ధరలు పడిపోయెను కాని మొదటి కంపెనీలోని వాటాలిప్పటికిని 70 రూపాయల కమ్ముచున్నవి. అసలు ధరలకు సంపాదించగలిగిన ప్రతివానికిని మొదటి కంపెనీలోని వాటాలు అద్భుతమైన ఆస్తి యయినవి. జయప్రదముగా జరిగిన కంపెనీలలో నిది యెక్కువ జయప్రదముగా జరిగినది.

బంగాళములోని నేలబొగ్గు పరిశ్రమకు తరువాత నేర్పడి లాభము నిచ్చినది బర్మా కిరసనాయల్ పరిశ్రమ (Burmah Oil Company). ఈ కంపెనీలోని వాటాలధరలు పదిసంవత్సరముల నాటికంటె ఇపుడు 10 రెట్లెక్కువగా నున్నవి. వాటాదారులకు మంచి డివిడెండు యివ్వబడినది. ఈ పరిశ్రమ తరువాత స్థాపించబడి జయప్రదముగా జరిగినది రబ్బరు పరిశ్రమ. ఈ కంపెనీలయందు కొన్నిటిలో వచ్చిన లాభము కలలోనైనను చూడము. పెరియారు కంపెనీలోని పది రూపాయల వాటాలు 150 రూపాయలయ్యెను. కొచ్చిన్ కంపెనీలోని 10 రూపాయల

వాటాలు 25 రూపాయలనుండి ఒకనెలలో 75 రూపాయలకెక్కెను. గ్లిన్‌బార్లో దొరగారి పరిచయస్థుడును కాఫీతోటల యజమానుడును అగు నొకదొర కాఫీచెట్లకు రోగము తగులుటచేతను కాఫీగింజల ధరతగ్గుటచేతను కొంచెము హెచ్చుతక్కువగా తన యాస్తినంతయు పోగొట్టుకొని దివాలాకు తయారైయుండి ఒక కొండక్రింద కొంత బీడునేలను బహుస్వల్పధరకు కొని రబ్బరువిత్తనము కొంతసంపాదించి కూలివాండ్ల నేర్పరచి రబ్బరు విత్తించెను. పోయిన సంవత్సర మాతడు ఈ తోటను మూడులక్షల రూపాయిలకు లండనులో నొక కంపెనీకి అమ్మివేసెను! ఎంతలాభమో చూడుడు! ఇట్టి వ్యాపారము అందరు ఆశించ తగినదే కాని ప్రతివానికిని ఈలాటివి తటస్థించవు. రబ్బరుమొక్కలు 5 సంవత్సరము లెదిగిన కాని రబ్బరునియ్యవు. కాబట్టి రబ్బరుమొక్కలు నాటుట నిపుడెవరైన నారంభించిరేని అవి యెదిగి రబ్బరు నిచ్చుటకు మొదలుపెట్టులోపున ప్రపంచములోని రబ్బరుత్పత్తి దానికుండు గిరాకికంటె యెక్కువగా కావచ్చును. ఇందుచేత రబ్బరుపంట వరిపంటకంటె లాభకారి కాకపోవచ్చును. అనగా రబ్బరువేసి మంచిలాభము సంపాదించు కాలము దాటిపోయి యుండవచ్చును. కావున అదును యెరిగి ముందుగా పంటవేశిన వారే లాభమొందిరని తేలుచున్నది. ఈ రబ్బరు పరిశ్రమయొక్క కథవల్ల ప్రతిపరిశ్రామికుడొక విషయము తెలిసికొనవలయును. ఏమనగా ప్రపంచమునందు నిరంతరము మార్పులు కలుగుచుండును. ప్రాతవస్తువులకు గిరాకి వచ్చుచుండును. క్రొత్త క్రొత్తవస్తువులకు గిరాకి తగులుచుండును. అందుచేత పరిశ్రామికుడు అదును కనిపెట్టి కేవలము

ప్రాత పరిశ్రమలనే నమ్ముకొనక ముందాలోచనకలిగి క్రొత్త క్రొత్త పరిశ్రమలను వృద్ధిచేసి మహా భాగ్యము సంపాదించవచ్చును.

పరిశ్రమలవల్ల అందరికిని ఇట్టి మహాభాగ్యము కలుగునని ఆశపడకూడదు. ప్రతి పెట్టుబడిదారునకును మంచిలాభము కలుగునని ఆశపడవచ్చును కాని ప్రతిదినము గొప్పభాగ్యమునిచ్చు పెట్టుబడులు దొరకునని మాత్రము తలపకూడదు. అపరిమితమైన లాభమువచ్చునని పైకి చాటించెడి పెట్టుబళ్ళు సాధారణముగా నేమియు నియ్యకపోవుట సామాన్యము. కాబట్టి పెట్టుబడిదారుడు జాగ్రత్తగా నుండవలయును. పైని చెప్పబడిన పరిశ్రమలెందు కంతలాభము నిచ్చినవందురేమో వినుడు. బోయర్ యుద్ధమువల్ల ఉన్నట్టుండి ఇండియా నేలబొగ్గునకు గిరాకి తగిలినది. ఇండియానుండి తక్షణము ఆఫ్రికాకు వెళ్ళవలసిన స్టీమరులు ఇండియా బొగ్గును ఉపయోగించక తప్పదయ్యెను. ఆ సమయమున యుద్ధనావల వాడుకకును యుద్ధసామాగ్రి తయారుచేయుటకును ఇంగ్లాండు దేశమునందే బొగ్గు కావలశియుండుటచేత ఇండియాకు బొగ్గుగుమతి తక్కువయ్యెను. ఇందుచేత ఇంగ్లీషు బొగ్గును వాడుచుండిన రైళ్ళు యంత్రశాలలు ఇండియాలోని బొగ్గునే నమ్ముకొనవలసివచ్చెను. ఇట్లేర్పడిన గిరాకి యుద్ధమైన తరువాత తగ్గిపోయి లాభము నాశించుకొని యుండువారలలో చాలమంది దివాలాతీసి యుండవలసినదే కాని అట్లు జరుగలేదు. ఎందుకనగా దక్షిణ ఆఫ్రికాలోని అమ్మకము ఇండియాలోని బొగ్గునకు అద్భుతమైన ప్రకటనమాయెను. ఇండియా బొగ్గు ఇట్టిదని ఇదివరకెరుగ

ని రైళ్ళు యంత్రశాలలు దాని నాణెమెరుగుట తటస్థించినందున దానినే వాడుకచేయుచుండిరి. రష్యా జపాను యుద్ధము జరుగుచుండుటచేత రష్యానుండి నూనె యెగుమతి తక్కువయ్యెను. అందువల్ల బర్మానూనెకు గిరాకి అధికమాయెను. ఇదేప్రకారము విద్యుత్పరిశ్రమయు, రబ్బరుపట్టాలు కావలసిన మోటారుబండి పరిశ్రమయు, నెక్కువగుటచేత రబ్బరుకుకూడ గిరాకి యెక్కువయ్యెను. అందువల్ల రబ్బరుపంట వేసినవారికి లాభము విశేషము కలిగెను. కావున ఇట్టి అద్భుతలాభదాయకములగు పెట్టుబడులు యెల్లప్పుడును దొరకవు. ఇట్టివి పరిశ్రామిక ఫలవనములందు కతాచితుగా దొరకు సత్ఫలములు గాని ప్రతిదినము దొరకునవికావు. కాబట్టి ఈ ప్రకరణమువల్ల తెలిసికొనదగిన యంశమెద్ది? తన మూలధనమెంత కొంచెమైనను బాగుగ నేర్పాటుచేయబడి మంచిత్రోవను నడచు పరిశ్రమలో పెట్టుబడిపెట్టి లాభమునకు వేచియుండవలయునేకాని వివేచనలేని వ్యాపారపుజూదమునకు దిగకూడదు. బాగుగ నాలోచించినయెడల జూదపు టెత్తులచేత లాభము సంపాదించినవారు మిక్కిలి అరుదు. అట్టి ప్రతియొకనికిని ఇప్పుడో అప్పుడో, మరొకప్పుడో దివాలాతీసి ఉన్నదంతయు పోగొట్టుకొనినవారు ఇరువదిమందియైనను ఉందురు. తనవార్ధక్యమునందును, తనయనంతరము తన్ను నమ్ముకొనియుండు తన భార్యకును తండ్రికిని తన బిడ్డలకును నిరాధారముగా నుండవలవలసిన స్వల్పసంపాదనంతయు నొక పిచ్చికంపెనీలో పెట్టి సర్వము పోగొట్టుకొని గొల్లు గొల్లుమని ఇరువది సంసారములు యేడ్చుచుండగా యెవరినో యొకరిని బాగుచేసెనేని ఈ పు

స్తకము కీడు చేసినదే యగును. ఒడలు తెలియక పెట్టుబడి పెట్టినది యొకటి: వివేచనాపూర్వకమైన పెట్టుబడి మరియొకటి. సరియైన దారిని నడుచు పరిశ్రామిక కార్యములందు సహకారము చూపుటచేత హైందవ పరిశ్రమాభివృద్ధియందు సాయపడుటయే గాక, ఆ పరిశ్రమలు తెచ్చు సంపదలో భాగస్థుడు కావచ్చునని సలహా చెప్పుటయే ఈ ప్రకరణముయొక్క ముఖ్యోద్దేశము.

(3) పరిశ్రామిక సంయోగమింతకాలము వెనుక పడియుండుటకు కారణము మరియొకటి యున్నది. మనము స్వభావసిద్ధముగా పెట్టుబడి విషయములందు పిరికితనము కలవారము. పూర్వము జాయింట్ స్టాక్ కంపెనీలయందు దెబ్బ తినినవారనేకు లుండుటచేత ఈ నైజమైన పిరికితనము మరింత హెచ్చినది. ఒకమారు చురుక్కుమనిన మరల సమీపింపము కదా. ఈ విషయమై బంగాళములో జరిగిన బంగారు గని కథను కొంత ఆలోచింతము. 1890వ సంవత్సరమున బంగాళములో నొక జిల్లాయందు బంగారు అపరిమితముగానున్నదను వార్త అంతట నల్లుకొనెను. కంపెనీ ప్రమోటర్లు (Company promoters) అచట మూగిరి. బంగారు గనుల కంపెనీల నేర్పరిచిరి. గనులందు బంగారపరిమితముగా దొరుకునని ప్రమోటర్లు చెప్పి బంగారు కొడుపులను కలకత్తాలో ప్రదర్శించిరి. అందుచేత ఈ కంపెనీలలోని వాటాలకు గిరాకి అధికమాయెను. ధర లెక్కిపోయెను. ధనముగల రాజులు నవాబులు మొదలైనవారందరు ప్రోత్సాహముచేత నెక్కువ వాటాలు కొనిరి. తరువాత నిజము బయలుపడెను. బంగారు గనులందు బంగారు

లేదయ్యెను. వాటాల ధరలు తగ్గిపోవుటచేత వాని నడుగువారే లేకపోయిరి. కొనువారు అంతకు ముందే కొనరైరి. ఎవరో కొందరు బాగుపడిరి కాని రాజులు నవాబులు మొదలగు వాటాదారులందరు గొల్లుమనిరి.

1882, 1883వ సంవత్సరములందు వయనాడు (Wyanad) బంగారు గనుల పని పూనినప్పుడుకూడ నిట్టి అనర్థమే సంభవించెను. ఇచ్చట గనులందు బంగారుండుట బూటకమనుటకు వీలు లేదు. మొదట మన పూర్వులు గనులందు పైపైన నుండు బంగారును తీసియుండిరి. తగిన సాధన సామాగ్రిలేమిచేత ఎక్కువ లోతునకు త్రవ్వజాలక పోయిరని తలంచి నూతన యంత్రసాహాయ్యమువలన లోతుగా త్రవ్వి మంచి లాభము పొందుదమని ఆశపడిరి. ఈ యాలోచన యుక్తియుక్తముగా నుండుటచేత పని త్వరితముగా జరుగుచువచ్చెను. బంగాళాలు గుడిశెలు బయలుదేరెను. యూరోపునుండి ఖనికులు వచ్చిరి. ఇంగ్లాండునుండి బరువైనట్టియు విలువైనట్టియు యంత్రములు తెప్పించిరి కాని వానిని కొండలమీదుగా గనులవద్దకు సాగించుటకు మిక్కిలి కష్టముగనుండెను. ఈ సామాను మెల్ల మెల్లగ పైకి పోవుచుండగానే త్రవ్వుట మొదలుపెట్టి గనులుత్తవని తెలిసికొని యెక్కడి సామానక్కడనే వదలి ఆ పరిశ్రమ మానివేసిరి. ఈ యంత్రసామగ్రి త్రుప్పుపట్టి పడియుండుట చూచి ఆ కొండలమీద తిరుగువారు చోటుకాని చోటునకివి యెందుకు వచ్చినవా యని ఇప్పటికిని ఆశ్చర్యపడుచుందురు. ఇవి 27 సంవత్సరముల క్రింద దివాలా తీసిన జాయింట్ స్టాక్ కంపెనీని జ్ఞాపకముచేయు

భయంకరమగు సూచకము లేకదా! ఈ కంపెనీ వాటాదారు లందరు యూరోపియనులే యగుటచేత నష్టమంతయు వారికే వచ్చినది కాని ఈ కంపెని దివాలా తీసినదని ఇండియాకంత యు తెలిసెను.

ఐరోపా వారి ప్రయత్నము లిట్లుండగా హిందువులు ఏర్పాటుచేసిన జాయింట్ స్టాకు కంపెనీలకుకూడ ఈ గతియే పట్టియుండెను. హైందవులు పెట్టిన గాజు, కాకితము, అగ్గిపుల్లలు మొదలగు వానిని చేయు యంత్రశాలలు యెన్ని పుట్టి గిట్టినవో యెవరు చెప్పగలరు? ఇట్టి యనుభవము ఒక వైపున బాధించుచుండగా జాయింట్ స్టాకు కంపెనీలయందు పెట్టుబడి పెట్టుట కెవరు సాహసింతురు? వీరు పాలిపెట్టుటకుగాని సొమ్ముల తనఖామీద నూటికి 30 వంతున వడ్డీకి అప్పు యిచ్చుటకుగాని తీర్మానించుకొనుట స్వాభావికమే కదా?

పై విషయములను గురించి సరియైన జవాబు చెప్పవలయునేని ఈ పరిశ్రమ లెందుకు చెడిపోయినవో చర్చించుటయే మంచిది. ఇటీవల చెడిపోయిన పరిశ్రమలలో ముఖ్యమైనదగు బంగారు పరిశ్రమయందు పెట్టుబడిదారులు కంపెనీ ప్రమోటర్ల దుర్బోధనలు విని చెడిపోయిరనుట నిక్కము. ఎంతటి యనుకూలపు స్థితియందుకూడ బంగారు పరిశ్రమ జూదమువంటిది. బంగారు విలువయైనదే కాని ఇనుము నేల బొగ్గువలె అంత యుపయోగకరమయినదికాదు. కావున మన దేశపు పెట్టుబడి దారునకు సిఫారసుచేయుటకు బంగారు పరిశ్రమ తగినది కాదు. ఇది జూదమువంటిదనుటచేత యర్థమేమి? జూదమునందువలె లాభము వచ్చెనా బాగుగా

వచ్చును. రాక పోయెనా మరల తిరుగే లేదు. [illegible] గనులలో బంగారుండునది లేనిది నమ్మకముగా చెప్పుటకు వీలులేదు. ఈ లోహము గనులందు ముద్దలుగా నుండక సన్నని చారల వెంబడి యుండును. ఈ చార లెటు వెళ్లునదియు చెప్పుటకు వీలులేదు. బంగారధికముగ నిచ్చుచార హఠాత్తుగా నిలిచిపోయినను పోవచ్చును. కాబట్టి బంగారు త్రవ్వకము జూదమువంటిదనుట యందు అతిశయోక్తి యేమియులేదు. నేల బొగ్గువిషయ మటుకాదు. ఇది గనులందు పొరలు పొరలుగా వ్యాపించి యుండుటచేత ఎన్నిలక్షల టన్నుల బొగ్గుండునదియు ముందుగా లెక్కింపవచ్చును. బంగారు త్రవ్వకపు పరిశ్రమయందు ఇట్టి జూదపు లక్షణముండుట, మైసూరునందొక్క జిల్లాయందుండు గనులధరలు విమర్శించినట్లయిన, బాగుగా విశదమగును. కొన్నిగనులు వాటాదారుల కధికలాభము నిచ్చినవి. కొన్ని నష్టము కలిగించినవి. ఇందుకుదాహరణములు. (Mysore Gold Mining Company) మైసూరు బంగారు త్రవ్వకపు కంపెనీలో $7\frac{1}{2}$ రూపాయల వాటా 75 రూపాయలయినది. పాలఘాటు కంపెనీలో 15 రూపాయల వాటాలు రూ 5-1-0 అయినవి, క్రొత్త కెంపిన్ కోటుకంపెనీ యందు $3\frac{3}{4}$ రూపాయిల వాటా అరణాలకు దిగిపోయినది. కాబట్టి బంగారు పరిశ్రమలవంటి జూదపు పరిశ్రమలను విడిచి నమ్మకమైనవానియందు ప్రతి హైందవుడు శ్రద్ధ తీసికొని పనిచేయుట మంచిదని యెరుగవలయును.

మరియొక విషయము. బంగారు పరిశ్రమ జూదమువంటిదని చెప్పితిమికదా. మిగిలిన పరిశ్రమ లన్నియు తగిన

యని భావింపకూడదు. సాధారణముగా బయలుదేరు ప్రతి జాయింట్ స్టాక్ కంపెనీ విషయమునను వానిని వృద్ధి చేయుటకై ఏజంట్లు (Agents) యేర్పడియుందురు. వారిలో కొందరు కంపెనీవల్ల రాబోవు లాభమును నోరూరునట్లు ప్రకటించుచు వాటాదారులను పోగుచేయు మాటలరాయండ్లు. వీరి విషయమున జనులు జాగ్రతగా నుండవలయును. ఇట్లనుటచేత కంపెనీ ప్రమోటర్లందరు చెడ్డవారని తలంపకూడదు. సజ్జనులిందు కూడ నున్నారు. కాన బయలుదేరే కంపెనీ నమ్మకరమైనదనియు, దాని డైరెక్టర్లు ఆస్తియు పలుకబడియు కలవారై సుప్రసిద్ధులుగా నుండుటయే గాక ఆ పరిశ్రమయందు కొంత పరిచయముకూడ కలిగి, దానిని శ్రద్ధగా తమ యధీనములో నుంచుకొని నడుపువారనియు, పెట్టుబడిదారునికి తోచి, ఆ పరిశ్రమ జయప్రదముగా జరుగగలదని నమ్మకము కలిగెనేని అట్టి దానియందు పెట్టుబడి పెట్టుట మంచిది. తరువాతివిషయము దైవాధీనము. ఇంతేకాని యోచించక మంచిచెడ్డలరయక కేవలము కంపెనీ ప్రమోటర్ల మాటలే విని, డంబపు ప్రకటనల విశ్వసించి ఇట్టిపనులకు పూనుకొనరాదు. పూనుకొనుటచేత తాము నష్టపడుటయేగాక కంపెనీలయందు అపనమ్మకము కలిగించి దేశ పరిశ్రమాభివృద్ధికి హానిచేశిన వారగుదురు

మన దేశమున స్త్రీవిద్య ఇపు డిపుడు వృద్ధియగుచున్నది. కావున విద్యావంతులగు స్త్రీలందరు నిరూర్జితమగు సొమ్ములందలి దురభిలాషమాని తమకును తమ దేశమునకును లాభదాయకములగు పరిశ్రమలందు పెట్టుబడిపెట్టునటుల తమ పురుషుల ప్రోత్సాహము చేతురుగాక. స్త్రీలు అబలులనుటయు భీరు

వులనుటయు భౌతికాపాయ విషయములందే నిజముకాని మనోధైర్యమునందు పురుషులకు వెనుతీయువారు కారు. విద్యావంతులయి ప్రపంచస్థితు లెరిగిరేని, ఇట్టి కార్యములందు మన యువతీలలామలు తమ సాహసమును చూపుదురనుట సత్యము. ఈ సాహసముమాత్రము అరయమివల్ల నెప్పటికిని కలుగకూడదు. ఎంతకాలమిది వివేచనతో కూడియుండునో అంతకాలమది మనకు మేలునే చేయునుకాన నో హైందవ యువతీమణులారా! విద్యాధనము సంపాదించి నిరూర్జితములగు సొమ్ములయందే కేవల మాసయుంచక దేశలాభమునకును స్వలాభమునకును దోడుపడు పరిశ్రామిక కార్యములందు కొంత ధనము పెట్టునటుల పురుషుల కుత్సాహము గలిగించి పుణ్యము కట్టుకొందురుగాక.

అద్దములు అగ్గిపుల్లలుచేయు చిన్న యంత్రశాలలు పడిపోవుటకు మూడు కారణములున్నవి. (1) పరిశ్రమ జయప్రదముగా జరుగుటకుండవలశిన స్థితిగతులుండనిదే పరిశ్రమారంభము చేయుట (2) పనిచేయువారి కుండవలశిన కళాజ్ఞానము కళా కౌశలము (Technical skill) ఉండకుండుట (3) పరిశ్రమ మొదట అనుభవించు చిక్కులనుండి తప్పించుకొని జయముకాంచువరకు కావలసిన మూలధన ముండకుండుట. ఒక చిన్న చీకటిగది ఆఫీసుగాను, అందు సగముశరీరము మీద బట్టవేసికొని కాలు విరిగిన బల్లయెదుట కుంటి కుర్చీమీద కూర్చునియుండు గుమాస్తా కంపెనీ యుద్యోగస్థుడుగాను నేలమీద చతికిలబడి యుండు ముగ్గురు నలుగురు మనుష్యులు యంత్రశాలలో పనివారుగాను, ఉండు యంత్రశాల షే

మాత్రము బాగుపడగలదు బాగుపడుటకు గొప్ప ఆఫీసులు ఆవిరి యంత్రములే కావలయునని చెప్పుటలేదు. కాని యంత్రశాల చూచుటకైనను బాగుండవలయును. లేనియెడల అవి నమ్మకము పుట్టింపజాలవు. కాబట్టి ఇట్టి సౌకర్యము లేవియు లేక పుట్టగొడుగులవలె పుట్టి గిట్టు ఇట్టి చిన్న కంపెనీలనుబట్టి పరిశ్రామి కోద్యమములు తగవని చెప్పకూడదు.

(4) పరిశ్రామికోద్యమములు జయప్రదముగా జరుపుటకు తగిన తెలివితేటలు, చొరవ, చురుకుతనము, మొదలగు సులక్షణములు పరిశ్రమాధికారి కుండకపోవుటవల్ల హైందవ పరిశ్రామి కోద్యమములు పాడగుచున్నవి. తెలివితేటలు లేని పుత్రుడే పరిశ్రామిక జీవనమున కేర్పడినవాడని యెంతకాలము మనము తలంచుచుందుమో అంతకాలము ఈ యసమర్థత మన పరిశ్రామికు నందుండక తప్పదు. మన కుటుంబములో తెలివితక్కువ వానినే పరిశ్రామికవిద్యకొరకు మనము విదేశములకు పంపుచున్నామని చాటర్టనుదొరగారు (Mr. Chatterton) పలుమారు చెప్పియున్నారు. ఇది యంతయు సత్యము. ఇట్టి స్థితియందు ఆ తెలివి తక్కువవాడు విదేశమునుండి మన దేశమునకు వచ్చినతరువాత చేయునదేమి? అతడు తలపెట్టిన పరిశ్రామిక కార్యములంత బాగుగ నెరవేరనియెడల యేమివింత? దీనిని చూచి పరిశ్రమమన కెన్నటికిని జీవనోపాయము కాజాలదని జనులు నమ్మిరేని ఇందేమి యాశ్చర్యమున్నది?

సింఘ్ తహసిల్దారగు రామస్వామయ్యరుగారు తమ పొరిగింటివారితో ఇట్లనుచున్నాడు "నా పెద్దకుమారుడు శివరాముడు నన్ను పోలియున్నాడు. వానికి మంచి తెలివితేటలు

కలవు. కాలేజీలో బాగుగా చదువుకుంటున్నాడు. వానిన్ని ల[illegible] చదువుకొనుటకు పంపుదును. పాపము మా వైద్యనాథము తల్లిని పోలియున్నాడు. వాడేమియు నేర్చుకొనలేడు. వాడు మొద్దన్న కావడమేగాక సోమరితనముకూడ వానియందున్నది. వాడు పుస్తకము పట్టుకొని పట్టుమని ఒక గంట యైనను కూర్చొనలేడు. వీడు యేదైన పరిశ్రమలో బాగుపడునేమో! కాబట్టి వీనిని కాగితముచేత నేర్చుకొనుటకు జపానుదేశమునకంపెదను." శివరాముడు నిశ్చయముగా తెలివిగలవాడే యగును. అతడు త్వరలో బి. యల్. పరీక్షయందు కడతేరును. కాని చిన్నపట్టణమందుండు వకీళ్ళపోటీకి తాళజాలకయే చిన్న పట్టణములోనో వకాల్తా మొదలుపెట్టి అచట మంచి ఆదాయమును సంపాదించును. కొంతకాలమునకు మ్యునిసిపల్ కౌన్సిలులో నొకసభికుడుకూడ నగును. అటుతరువాత చిన్నపట్టణం వకీళ్ళలో సింహమనియు అచటి పౌరులలో మొదటివాడనియు కూడ ననిపించుకొనును. కాని ఆ చిన్నపట్టణము దాటిన తరువాత శివరాముడెవరైనది ఎవరికిని తెలియకుండును. వైద్యనాథము నిజముగా తెలివితక్కువవాడు. ఇతడు జపానుకు వెళ్ళి కాకితముచేత నేర్చుకొనుచున్నానని అనుకొనుచుండును. ఇతడు మనదేశము వచ్చినతరువాత తన తండ్రియిచ్చిన వేయిరూపాయలు పెట్టి కాకితముల యంత్రశాల స్థాపించును. కాని కాకితము మంచిదికాక వ్రాసినప్పుడు సిరా అంతటను అల్లుకొనును. లేదా కలమునకు చిన్నచిన్న గడ్డినలుసులు అంటుకొనును. అందుచేత ఆ కాగితము యెవరికిని పనికిరాదు. ఒకవేళ మంచి నాణెమైన కాకితమే తయారయ్యెనా ననుకొంద

ఘు. వైద్యనాథము తెలివితక్కువవాడగుటచేత దానికి తగిన అమ్మకము సంపాదించగలడా? అందుచేత కొంతకాలమునకు యంత్రశాల సాగకపోవును. ఉండిన యిద్దరుకూలీలను తీసివేసి మామయిచ్చిన స్త్రీధనముమీద జీవనముచేయ మొదలుపెట్టును. దీనిని చూచి ఇతని యిరుగుపొరుగువారలు తమ పుత్రులు పారిశ్రామిక విషయములందు యెంత యభిరుచి కలవారైనను వారిని న్యాయశాస్త్రమె చదువుమని నిర్బంధించుట తటస్థించును. స్వామినాధమును పంపుటకుబదులు శివరామునే కాకితపుచేతకు జపానుకు పంపియుండినట్లయిన అతడు వకీలుపని కంటె కాకితపుచేత యెక్కువ జయప్రదముగా జరిపియుండును. తన తెలివితేటలుపయోగించి మొదటిరకపు కాగితములనే తయారుచేసి తండ్రివద్ద వేయిరూపాయిలకంటె యెక్కువగాధనము తీసికొని పెద్ద పరిశ్రమ నొకటి యేర్పాటుచేసి శివరామయ్యర్సు గణేశా ఫూల్సుక్యాపు కాగితమన్న సింలాలోని సెక్రిటేరీ యట్ ఆఫీసుమొదలు తూతుకుడి లోని టవున్ సబ్ మేజస్ట్రీటు కోర్టువరకు అంతటను వాడుకలోనుండునట్లు చేసియుండును. కాని కుటుంబములోకెల్ల తెలివితక్కువవాడుగదా పరిశ్రామిక జీవనమున కేర్పరుపబడినవాడు. అట్టివాడేమిచేయగలడు? ఈయనర్థమునకంతకు కారణమేమి? పారిశ్రామికత్వము కూలిపనియు నొకటియేయని మనము తప్పభిప్రాయపడుటయే కదా. పారిశ్రామికత్వమునందు కూలిపనివాడు ముఖ్యుడే యైనను, ఒక గొప్ప దేశమును పాలించుటకెంత తెలివితేటలుండవలయునో అంతటి తెలివితేటలు చాకచక్యము ఏ గొప్పపరిశ్రమనయినను సరియైన మార్గముననడుపు ప్రతివానికిని యుం

డవలయును. ఎంతటి తెలివి తక్కువవాడైనను పరిశ్రామికోద్యమములను జయప్రదముగా జరుపుకొనుట నిస్సందేహముగాను నిర్వివాదముగాను తప్పనిమ్మార్రు నొక్కిచెప్పవలసియున్నది.

ఇక స్వదేశీ స్టీం నావిగేషన్ కంపెనీని గురించి యొక మాట చెప్పెదము. ఇది పడిపోవుట మిక్కిలి చింత్యము. విదేశపు నావలయందు పనిచేయువారందరు హైందవులే యగుటచేత మనదేశపు సరుకుల మోతవ్యాపారము (Carrying trade of India) నందు కొంతయైనను మనకుండవలయునని మనముకోరుట న్యాయమైనది. ఈ కంపెనీ మిక్కిలి మంచి తరుణముననే బయలుదేరినది. పరిపాలనముకూడ బాగుండినది. కాని ఇంతకుమునుపే బయలుదేరి పనిచేయుచుండిన కంపెనీ బలవంతమైనదగుటచేత, దానితో పోటీకి పనిచేయు స్వదేశీకంపెనీకి నష్టముగనుండుట వాస్తవమేకాని కాలక్రమమున ఈ బాధలుపోయి రెండుకంపెనీలు స్నేహభావముతో పనిచేసియుండును. అయితే దురదృష్టవశమున వ్యాపారవిషయములు రాజకీయ విషయములతో సమ్మేళనమాయెను. రాజకీయవిషయములు అతిఉగ్రముగా నుండెడివి. అందుచేత రాజకీయవిషయముల గూర్చి మాట్లాడువాడు తాననుకున్నదానికంటె యెక్కువగా చెప్పుట కాస్పదముండెను. దొరతనమువారు స్వదేశమతమును బోధించువారల మాటలను చులకనగా చూడకుండిరి. ఏమైననేమి కంపెనీ పడిపోయినది. ఇక ముందైనను ఇండియాయొక్క సరుకుల మోతవ్యాపారములో చాలభాగము హైందవులచేతిలో నుండుగాకయని కోరుదము.

(5) సహాకారభావము లేకుండుటకు మరియొక గొప్పకారణమున్నది. ఇదేదన ఇండియాయందు సాధారణముగా ఒకరి నొకరు నమ్మకుండుట. ఇది మిక్కిలి విచారకరము కాని సాధారణముగా నిది అందరియందును ఉన్నదనుట నిర్వివాదాంశము. ఉత్తమకులముల మాట యేమైనను తక్కినజాతులందుండు ఈ అపనమ్మకమునకు కారణము లేకుండలేదు. ఇండియాదేశమున వంటవాడు బజారులో వస్తువులను కొని నిజమైన ధరలపట్టినిచ్చుట తెలివితక్కువే యనుకొనును. గోడకట్టుటకు నిజముగా నైనఖర్చుపట్టీని తన ఇంజనీరుకిచ్చి తానేమియు తెలితక్కువవాడు కాడనుకొను తాబేదారునికి దొరతనమువారు సి. ఐ. ఇ. బిరుదు నియ్యవచ్చును. ఇవన్నియు చూచి జాయింటుస్టాకు కంపెనీ మేనేజరు కంపెనీ డైరెక్టర్లకు జమాఖర్చుపట్టి తయారుచేయునపుడు సరియైనలెక్క చెప్పనేనితానుకూడ తెలివితక్కువవాడేనని యెందు కనుకొనకూడదు?" అని పెట్టుబడిదారుడు ఏల తలపకూడదు? కంపెనీ డైరెక్టర్ల విషయమునకూడ అట్టిమాటయే అనుకొనవచ్చును. దేవాలయపు ధర్మకర్తలు దేవాలయపు ధనమపహరించుచున్నారని పేరుపడియున్నారుకదా? తన గ్రామ దేవాలయపు ధర్మకర్తలు కూడ దేవాలయపు ధనము నపహరించిరని నమ్మియుండువాడు కంపెనీ డైరెక్టర్లుకూడ కంపెనీయొక్క ధనమపహరింతురను భయముచేత కంపెనీలయందు పెట్టుబడి పెట్టుటకు జంకెనేని ఇందేమి ఆశ్చర్యమున్నది! ఇందుచేత హైందవులందరుమోసగాండ్రనవచ్చునా? ఇండియా యందు విశ్వాసపాత్రులగు మహాజనులు లేరా? అనేకులున్నారనియే చెప్పవలయును. అయినను

ఈ యపనమ్మకము మాత్రము సాధారణముగా జనులయందున్నది. ఈ సందర్భమున పెట్టుబడిదారుడు చేయవలసినదేమి? (1) తాను బాగుగా కన్నులు తెరచియుండుట. (2) తన తోడి జనులందు న్యాయమైననమ్మకముంచుట. (3) మంచియేర్పాటుగల కంపెనీయందు మోసము సాధ్యముకాదని నమ్ముట. జాయింటుస్టాకు కంపెనీయొక్క మూలధన పాలనకును దేవాలయపు ధనపాలనకును వ్యత్యాసమున్నది. పనివారు సమర్థులుగానుండి, అనుభవముగలిగి పేరుపొందిన మేనేజరుండి, పలుకుబడిగల డైరెక్టర్ల సంఖ్య తగినట్టుగానుండి, లెక్కలు తనికీ చేయుటకు తగిన ఆడిటర్ ఉండి, వీరందరూ వారి వారి నియమితకార్యములను బాగుగా చేయుచుండిరేని మోస ప్రయత్నములు చిక్కుపడకుండుట మిక్కిలి యసాధ్యము. ఇదిగాక భాగస్వాములకు ఆదాయనష్టపు పట్టీలు క్రమముగా వచ్చుచుండును. సాంవత్సరీక అర్ధసాంవత్సరీక సభలయందు వాటాదారుడు తనకిష్టము వచ్చినట్టు డైరక్టర్లను మందలించవచ్చును. ఇదియేకాక నడుమ నడుమ భాగస్వామి ఆఫీసునకు వెళ్ళి మేనేజరును కఠినముగా తనికీచేయుచుండవచ్చును.

(6) పరిశ్రామిక విషయములందు అపనమ్మకముండుటకు మరియొక కారణమున్నది. ఇది మన ప్రతికొనుగోలు విక్రయమునందును కనపడు బేరమాడువాడుక. ఇందుచేత కొనువాడు అమ్మువానిని మోసముచేయ యత్నించును. అమ్మువాడు కొనువానిని వంచింపచూచును. అంగడివాడొక వస్తువుయొక్క ధర యిరువది రూపాయలని చెప్పి కడపట 15 రూపాయలకే యిచ్చినయెడల కొనువాడితనియందు నమ్మకముంచు

నా? కొనువాడమాయకుడై అడిగినంత ధనము యిచ్చెనేని కొం చెమైనను అన్యాయమని తలంచక యంగడివాడు డబ్బు జేబులో వేసికొనునుకదా! కొనువాడు కూడ ఈ మోసకృత్యమందు భాగస్తుడు కాకపోవుట లేదు. "అది బాగులేదు. ఇది బాగు లేదు" అని చెప్పుచు దూరము పోయి మెచ్చుకొనుచుండును. అమ్మువాడు యింతకుముందు కొన్నవానికంటె యితనివద్ద నాలుగణాలు యెక్కువ తీసుకున్నానని సంతోషించుచుండును. ఈ బేరపుపద్ధతి చిన్న చిన్న దుకాణములందే కాక పెద్ద పెద్ద షాపులయందు కూడ వాడుకలోనున్నది. ఇందుచేత వ్యాపారమునందు అపనమ్మకము పుట్టక తప్పదు. ఈ చెడు పద్ధతియుండు అన్నిచోట్లను మోసపు ప్రయత్నములుండక మానవు. ఇంగ్లండునందు కట్టసామాను మొదలగునవి వేలము వేయుచోట్లను అమ్మకపు గుత్తముల లాయములందును ఇట్టి బేరము జరుగుచుండును. కనుకనే మోసమునకివి పేరు పొందినవి. అదృష్టవశమున మనదేశమున యిప్పుడిప్పుడు 'ఖరాధరల' పద్ధతి వాడుకలోనికి వచ్చుచున్నది. ఇది సాధారణమాయెనేని వ్యాపారపునమ్మకము బలమగును. మనదేశమున ఇటీవల నొక ధనవిప్లవము సంభవించినది. ఇది మద్రాసులోనుండు ఆర్బతునాటు కంపెనీ దివాలాతీయుట. దీనివల్ల పెట్టుబడిదారునకు యెక్కువ అపనమ్మకము కలిగించి తనధనమును భూమిలో పాతిపెట్టుటయే మంచిదనిపించునట్లు చేసినది. ఈ కంపెనీపేరు అన్ని యిండ్లలోను వాడుకపదముగా నుండి ధనమును నమ్మకమును సూచించుచుండెను. ఇదెప్పుడు బయలుదేరినది ఈ కాలపువారికి తెలియదు. ఇది మద్రాసులో సముద్రతీరమున

నొకగొప్ప హర్మ్యమునందుండెను. దాని యధికారి చెన్నపురిలోని ముఖ్యపౌరులలో నొకడుగానుండెను. చెన్నపురిలోనే కాక ఇతరభాగములందు కూడ ఈకంపెనీ యేజంట్లు వీరితరఫున పనిచేయువారును ఉండిరి. వడ్డివర్తకపుశాఖ, యెగుమతి దిగుమతి వర్తకము, పరిశ్రామికపు పనులు, కాఫీతోటలు మొదలయిన అన్నిరకముల పనులు ఈ కంపెనీ చేయుచుండినది. భాగ్యమునకును నమ్మకమునకు పేరెత్తినకంపెనీ ఇదియేనని జనులనుకొనుచుండిరి. ఇట్లుండగా 1906 వ సంవత్సరమున చడిచప్పుడు లేక నొకదినమున ఆర్బతునాటు కంపెనీ దివాలాతీసినదన్న వార్త బయలుదేరెను. నమ్మకముగ నిన్ని సంవత్సరములనుండి యుండుకంపెనీ దివాలాతీసిదన్న వార్త జనులు నమ్మరైరి. కాని వార్త నిశ్చయమయ్యెను, లక్షోపలక్షుల జనులచే నియ్యబడిన ధనమంతయు వెనుక ముందెరుగని జూదమువంటి వ్యాపారమునందు పాడయ్యెను. దేశమంతయు కలతచెందెను. భాగ్యవంతులు నిరుపేదలయిరి. ముసలివారున్నదంతయు పోగొట్టుకొని మరల తిండికొరకు కష్టపడ మొదలుపెట్టిరి. విధవరాండ్రకును, తండ్రిలేని బిడ్డలకును ముష్టియే శరణమాయెను. ఇట్లు దేశమంతయు గొల్లుమనసాగెను. మించిపోయినతరువాత అందరు వివేకులగుట సులభమేకాని ఆలోచించి చూడగా ఆర్బతునాటు కంపెనీవంటిదానిలో డబ్బు దాచిపెట్టుట యెంతయు అవివేక కార్యమని తోచకమానదు. మొదట యిది ఒకని స్వంతకంపెనీ. ఇది యెప్పుడైనను జమాఖర్చుపట్టీని ప్రకటించినది లేదు. అందుచేత దానిస్థితిగతులు యెవరికిని తెలియవు. "మీడబ్బు మాచేతికియ్యండి. మేము జాగ్ర

తపెట్టుతాము. మేమేమి చేయునది మీకు అవశ్యకములేదు. మాయందు మీరు నమ్మకముంచండి" అనే పద్ధతిమీద లావాదేవీ జరుగుచుండినది. అందుచేత నమ్మకముగల జనులు ఆర్బతునాటు కంపెనీ పెట్టెకు పైనుండు కన్నములో డబ్బును వేసి లోపల యేముండునది చూడక అంతయు సరిగా నున్నదనుకొనుచుండిరి. ఈ కంపెనీ పెట్టెకు పైనే గాక లోపలకూడ నొక కన్నమున్నదని జను లెరుగరైరి. పైదెంతపని చేయుచుండెనో లోపలిదికూడ అంతపని చేయుచునేయుండెను. 1906 వ సంవత్సరమున ఆ పెట్టె పగిలినప్పుడు పెట్టెడుత్తదని ప్రజలు చూచిరి. కాని చేయునదేమియు లేదయ్యెను. ఈ గుడ్డి నమ్మకమువల్లనే జనులు తమధనమును ఆర్బతునాటు చేతిలో పోసి పాడైనది. కాబట్టి పెట్టుబడిదారులందరు ఈ విప్లవమువల్ల ఒక విషయము గట్టిగ నేర్చుకొనవలయును. ప్రతిసంవత్సరము ఒకమారుగాని రెండుమారులుగాని తగిన గణితశోధకుని (Auditor) చేత కతాయింపబడిన జమాకర్చు పట్టీలను ప్రచురపరచు కంపెనీలయందే నమ్మకముంచి వానిలోనె పెట్టుబడి పెట్టవలయును. స్వంతకంపెనీలందు ఈ దివాలావల్ల అపనమ్మకము కలుగుట సహజము కాని పూరుపేరుగల ప్రజల కంపెనీలయందు పెట్టుబడి పెట్టుట కెన్నటికి అపనమ్మకమిది కలిగింపకూడదు.

ఈ ఆర్బతునాటు దివాలాయందు కూడ పరిశ్రామికత్వమందు నమ్మకముపుట్టించు యంశ మొకటియున్నది. ఈ కంపెనీ దివాలాతీసిన తరువాత నిలిచినది ఆర్ బతునాటు ఇండస్ట్రియల్స్ (పరిశ్రమలు). ఈ పరిశ్రమలు ఆర్ బతునాటు కంపెనీచే నే

ర్పరుపబడినవి. ఇందు సిమెంటు, ఇటుక, పెంకు, చక్కెర, ఇనుము మొదలగు యంత్రశాలలు పనిచేయుచుండినవి. ఇవిమాత్రము ఆర్ బతునాటు దివాలాతో పోయినవికావు. ఈ పరిశ్రమలు మారు పేరుతో (దక్షిణ ఇండియా పరిశ్రమలు) నూతనపాలనక్రింద పనిచేయుచున్నవి. కాన ఇవి బాగుపడునని తోచుచున్నవి. ఆర్ బతునాటు దివాలా తీసినపుడు నూరు రూపాయల ప్రిఫరెన్సువాటాల నడుగువారే లేరు. తరువాత ఇది మంచివ్యాపారమగుటచేత త్వరలో నూరు రూపాయిలవాటా 50 రూపాయలయినది. 1910 సంవత్సరము మే నెలలో వాటాయొక్క ధర 75 రూపాయలకెక్కినది. ఇక కొంతకాలములో అసలుధరను మించుననుట నిశ్చయము. కాబట్టి అర్బతునాటు దివాలా పరిశ్రామికపు పెట్టుబళ్ళయందు అపనమ్మకము పుట్టించుటకు బదులు సరియైన పరిశ్రామిక కార్యములందు భయమేమియు లేదనుటకు గొప్పనిదర్శనమైనది.

వారివారి కుటుంబములకొరకు ధనమునార్జించు నిష్టయేకాక ఆ యార్జనయందు దేశసంపదనుకూడ వృద్ధిచేయు దేశాభిమానపుటాసకలిగి పనిచేయునట్టి దేశీయుల పరిశ్రామిక సమాజములు (Industrial Companies) పట్టణములందును పల్లెలయందును బయలుదేరెనేని మనదేశము పరిశ్రామికవిషయము నందు మహోన్నత దశకు వచ్చుననుట నిశ్చయము.

సర్వవిషయములకును సహకారము అవశ్యకమగుటచేతను ఈ సహకారభావము మనదేశములందు అంతగా నుండకుండుటచేతను దీని ప్రాముఖ్యమును గూర్చియు దాని యుపయోగమునుగూర్చియు బాపట్లలోని రెవరెండు జి. యస్. థామ్సన్

(Rev. G. N. Thomssen) గారు మదరాసు మైల్ పత్రికకు 1912 సం॥ మే 20 తేదీన నొక వ్యాసము వ్రాశియున్నారు. దానిసారాంశమిందు పొందుపరచుచున్నాము. సహకారచర్య (movement) మనదేశమున అవశ్యకమైనట్లు యేదేశమునకును ఆవశ్యకముకాదు. పది సంవత్సరములనుండి ఆహారపదార్థముల ధరలు యెక్కువగుటచేత మన దేశమున పనివాండ్రు మరింత బీదవారగుచున్నారు. సహకారమువలన ప్రజలకుకలుగులాభములను నిరూపించుటకు మనదేశముతప్ప ఇతరదేశమేదియు అంతతగినదికాదు. ఆహారపదార్థములింతలో చౌక అగునట్లు తోపదు. ఎందుకనిన వానికి గిరాకీ యెక్కువగుచున్నదేకాని తగ్గుటలేదు. ఇందుకు తోడుగా మంచిరస్తాలు, ఇనుపదారులు మొదలగు రాకపోకల సాధనములు అధికములగుటచేత పదార్థములు సులభముగా దూరదేశములకు పోవుచున్నవి. పూర్వకాలమున కాలువలుగాని ఇనుపదారులుగాని ఇన్నియుండలేదు. ఉండిన కొన్నిరస్తాలు వానకాలములో దిగబడిపోవుటవల్ల పనికిరాకుండినవి. ఇందుచేత యెక్కడపండిన పంట అక్కడనే వాడుకలోనుండవలశి యుండెను. ఇప్పుడీ ప్రయాణసౌకర్యములు యెంత యద్భుతముగా వృద్ధియయినవో కడచిన 30, 40 సంవత్సరములలో దేశాభివృద్ధిని గమనించినవారు తెలిసికొనగలరు. ఇందుచేత జీవనముయొక్క విలువ యెక్కువయినది. 30 సంవత్సరముల క్రింద పావలాబియ్యము ఆలుమొగనికి వారమురోజులు వచ్చుచుండినవి. ఇప్పుడు పావలాబియ్యము రెండురోజులకేచాలవు. పనివారల భత్యముకూడ కొంత యెక్కువయినదికాని అది మిక్కిలి కొంచెము. ఇట్టి

స్థితిలో బీదవారికెట్లు జీవనము జరుగునో ఇది ఆశ్చర్యవిషయము. వీరిగతి ఇట్లుండగా కొందరు భూస్వాములు అధికభాగ్యవంతులగుచున్నారు. భూమిగలవారు పూర్వముకంటె కొంత భాగ్యవంతులయినారనుట ఇప్పటి సంగతులనుబట్టి చూడగా నిశ్చయమని దోచుచున్నది.

భాగ్యవంతులకు భాగ్యమధికమగుచున్నది. బీదవారు మిక్కిలి బీదలగుచున్నారు. ఇది పూర్తిగా నిజము కాకపోయినను ఇందు కొంత సత్యమున్నది. మొత్తముమీద జనులకు తొందర యెక్కువగానున్నది. జనాభాను బట్టిచూడగా పూమడాంబరములుండినను మనదేశమందు జనసంఖ్య యెక్కువగుచున్నదని తెలియుచున్నది. ఇక్కడినుండి ఒకమారు పదికోట్లజనమును ఇతరదేశమునకు పంపగలిగితిమేని మనల పీడించుచున్న చిక్కులన్నియు తేలిపోవును కాని ఇది సాధ్యముకానిపని. ఇట్లుచేయుటవల్ల ఆ దేశముల కెంతయో మహోపకారమగును. ఉత్తర ఆస్ట్రేలియాలోను పసిఫిక్ దీవులలోను జనులులేక బీడుపడియుండు సారవంతమైన భూములందు ఈ పదికోట్లజనులు సులభముగా నివసింపగలరు. ఇండియాయందు అత్యధికజనసంఖ్య యుండునపుడు ఇట్టి దేశాంతరగమనము తప్పక జరుగునుకాని ఆ కాలమిప్పటికి రాలేదు. ఇప్పుడైనను ఈ మహాదేశముయొక్క అద్భుతమైన స్వభావ సంపదను అభివృద్ధిచేయగలిగితిమేని ఇంకను అనేకకోట్ల జనసంఖ్యను మనదేశమే పోషింపగలదు. ఇట్టి అభివృద్ధిచేయుటకు మూలధనము కావలయును. దీనినెటుల ఉత్పత్తిచేయవలయును? ఎటుల భద్రముచేయవలయును? ఈ అద్భుత సంపదయెట్లు అభివృద్ధికాంచగల

డు? బీదవారినెట్లు దీనదశనుండి లేవదీయవచ్చును? మ్యాను
ఫాక్చరయిన పదార్థములెట్లు అమ్మకమునకు తేవచ్చును?
యంత్రములు స్థాపించు టెట్లు? ఇత్యాది ప్రశ్నలకన్నిటికిని ప్ర
త్యుత్తరము సహకారము, సహకారము, సహకారమే.

సహకార ఋణచర్య (Co-operative credit movement) మ
న దేశమున పుట్టినదికాని ఇప్పటికిని ఇది శైశవదశయందే యు
న్నది. నమ్మకమే మూలధనము అను సిద్ధాంతమునుబట్టి ఈ సహ
కారఋణపద్ధతి ఏర్పడవలయును. ఈ గొప్ప సిద్ధాంతమును బ
ట్టియే జర్మనుదేశపు మహోపకారియగు రఫ్ఫైసన్‌గారు వ్యవ
సాయదారులయొక్క ఆర్థికసమస్యలను సాధించిరి. దీనినిబట్టి
యే జర్మనుదేశపు పట్టణవాసులయొక్క ఆర్థికస్థితిని గూర్చి
కొందరు తగినయేర్పాటు చేసినది.

మన దేశమునందు రైతుకు జీవనాధారము సంవత్సరాంత
మున పండిన ఫలమే. పట్టణములలో నుండువారలకు సరుకులు
త్వరగా నగదుకు అమ్ముడుపోవును గనుక పట్టణములలోని చి
న్నవర్తకులకంటె రయితునకు యెక్కువ మూలధన సహాయ
ము కావలసియుండును కదా! గ్రామవాసియగు రయితునకును
పట్టణవాసియగు వర్తకునకును వారి వారి వృత్తివల్ల లాభ
ము కలుగవలయునేని, ధనసాహాయ్య మత్యావశ్యకము. నమ్మ
కమైన ప్రతివానికిని సహకారఋణపు బ్యాంకిమాత్రమే ఈ సా
హాయ్యము చేయగలదు. ఈ బ్యాంకులు బాగుగా పనిచేయు
టకు ధనవంతులిందుచేరి బీదలకు సాయము చేయవలయును.
ఎందుకనిన అప్పులు అందరికి పూచీమీదగాని యియ్యబడవు.
ఈవిషయమై మనదేశమున యెక్కువపని జరుగవలసియున్నది.

నమ్మకముగల బీదవానికి భాగ్యవంతుని సాయముదొరికినయెడ
ల బీదవాడు త్వరలో జరుగుబాటుగలవాడగును. ఇట్టి గొప్పవి
షయమై సంఘసంస్కర్తలెన్ని యుపన్యాసములైనను ఇయ్య
వచ్చును. ఎంతపనిచేయుటకైనను ఆస్పదమున్నది. సహకారపు
బ్యాంకు లేర్పాటుచేయుటయందు బీదవారును భాగ్యవంతులు
ను యెక్కువగా తోడుపడినయెడల కావలసినంత మూలధన
మేర్పడి గ్రామచర్యలలో (rural movement) ప్రతిదానిని జరుపు
టకు తగినంత ద్రవ్యముండును.

సహకారము ప్రజల కెంతమేలు చేయగలదో దానిని
బాపట్ల సహకారసంఘము నిరూపించి చూపినది. మూలధన
మేమియు లేక దాని జయమునైనను కోరువారులేక కొంచ
మునేలతో ఈ సంఘము తనసహకార ప్రయోగమును (Co-
operative experiment) చేసి చూపుట కారంభించినది. ధనాధి
కులలో చాలమంది ఈ ప్రయోగమును ఉపేక్షతో చూచుచుండి
రికాని కొంచమైనను తోడుపడరైరి. దొరతనమువారు మాత్ర
ము సాయముచేసిరి. వీరి సాయమే లేనియెడల ఈ ప్రయోగము
తప్పిపోయి యుండునేమో. వీరు సాధ్యమైనంతవరకు ప్రజలకున
ష్టము రాకుండునట్లు అన్నివిధముల చూచుచుండిరి. ఒకపెద్ద
మురుగుకాలవయు ఒకపంటకాలువయు ఇంజనీరింగు డిపార్టుమెం
టువారు త్రవ్వుటవలన పెరుగుచుండు పైరునకు నీరు సమృద్ధిగా
పారి యెక్కువైన నీరు మురుగుకాలువగుండా పోవుటచేత నేల
యందు నీరు నిలువకుండెను. దొరతనమువారు ఆయూరి పెంట
నంతయు ఈ సంఘమువారికి అమ్ముచుండిరి. సంఘమువారీపెం
టను గోతులలో వేసి ప్రజల దేహారోగ్యమున కేమియు అపాయ

ము లేకుండునట్లు దానినుండి శాస్త్రీయముగా (Scientifically మంచియెరువును తయారుచేసిరి. కాని ఉపేక్షచేతను దురభిమానముచేతను ఈ యెరువును బండ్లతో పొలములకు తోలుటకు సాగుబడిచేయు రైతులు నిరాకరించుట చేత ఈ సంఘమువారే ఆ పనిని చేయించిరి. ఈ సంవత్సరము పంట నాలుగురెట్లు పండినది. శాస్త్రీయపద్ధతిప్రకారము తయారైన యెరువువలని లాభము అనుభవపూర్వకముగా రైతులకు చూపుటకై సంఘమువారి భూమిలో నొకభాగమున రయితుల దొడ్లలోని యెరువును వేసి దాని సమీపభాగమున సంఘమువారి యెరువునువేసి పంటవేసిరి. రెండవదానియందు మూడురెట్లుపంట పండెను. ఇందుకు కారణమేమి? దొడ్లలోని యెరువు సూర్యుని వేడిమికి యెండిపోవుటచేత దాని సత్తువ చచ్చినదని అనుభవరీత్యా రయితులకు చూపిరి.

ఈ సంఘమువారి ప్రోద్బలము చేత పశువుల పెంచు పద్ధతులుకూడ బాగుపడుచున్నవి. ఇప్పుడిప్పుడు మూలధనము నుత్పత్తిచేయుచున్నారు. త్వరలో మంచిలాభము భాగస్వాము కియ్యగలరని తోచుచున్నది. భారతీయుల ఆర్థిక సమశ్యలనెట్లు సాధించవలయునో ఈ సంఘమువారు అనుభవసిద్ధముగా కొంతవరకు చూపించియున్నారు.

ఇప్పుడు మన దేశముననుండు జనహిత పరాయణులగువారు బయలుదేరి సహకారవిషయమును శ్రద్ధతో చదివి అది బాగుగ పనిచేయునట్లు తగిన యేర్పాటులు చేయవలయును. ఈ విషయమై యొకవార్తాపత్రికా సంపాదకుడొక డిట్లు దైన్యముతో వ్రాయుచున్నాడు. "మనదేశమునందంతటను మూఢత్వ

ము రాజ్యముచేయుచున్నది. దీనిని పొగొట్టుటకు వేలకొలది జనులు పనిచేయవలయును. కాని మన దురదృష్టముకొలది శ్రద్ధగా పనిచేయువారు మనదేశములో మిక్కిలి తక్కువగ నున్నారు. మనకాలోచన లెక్కువయే కాని కార్యములు మిక్కిలి తక్కువ. ఈ యుదాశీనభావమే మనయైహిక నైతికాభివృద్ధుల కడ్డగింపుచున్నది."

ఈ లోపములు మనదేశమునందే కాదు అన్నిదేశములందును ఉండును. ప్రతిదేశమునందును శ్రద్ధగలిగి స్వార్థత్యాగపరాయణులై పనిచేయు వారరుదుగనేయుందురు. మనదేశమున ఉదాసీన భావములేక శ్రద్ధతో పనిచేయువారు కొందరైనను ఉన్నారనుట శుభశూచకమే. వీరు నిలిచి పనిచేశిరేని తమ భక్తిశ్రద్ధల చేతను మనోనైర్మల్యముచేతను దయారసపూరితములగు వాక్యములచేతను ఇతరులయం దుత్సాహము కలిగించి దేశోపకారులగుదురు. దేశసంపద యెక్కువగును. బీదలెట్లు కరువుకాలములలో జీవింపగలుగునది సహకారము వెల్లడిజేయును.

మూడవ ప్రకరణము.

స్వదేశీయ మతము.

'స్వదేశీజం' (Swadesism) అనుపదము ఇటీవల వాడుకలోనికివచ్చినమాట. దీనికర్థము స్వదేశాభిమానమనియు, స్వదేశీమతమనియు చెప్పవచ్చును. అనగా స్వదేశమున నుత్పత్తియయినట్టియు స్వదేశమున తయారుచేయబడినట్టియు పదార్థములను కొని తమ దేశాభిమానము చూపవలయునను మత

మే స్వదేశీయమతము. కాని స్వదేశీయనుటచేత అరాజకుడని యర్థము లేదు.

స్వదేశీయ మతబోధకులవల్లనేమి, స్వదేశీయ కరపత్రములవల్లనేమి చదువువచ్చిన ప్రతివానికిని స్వదేశమతమన నేమియో తెలిసియేయున్నది. ఈ గొప్ప విషయమునందలి ముఖ్యాంశములు అందరెరిగియుండినను దీనినిగూర్చి కొన్ని విషయములు చర్చించుట యుక్తమని తోచుచున్నది.

ఇతరమతములవలె స్వదేశీయమతము వట్టిమాటలతో ముగియకుండుట కొంత తృప్తికరము. స్వదేశీయ మతబోధకుల మాటలు అరణ్యరోదనము లయినవి కావు. వానిని "మేమేమో చెప్పితిమి కాని జనులు విని యూరకుండిరి. మేమేమిచేయవచ్చును" అనివక్తలు వగచుట కవకాశము లేదు. ఏలయనగా వినినజనులందరు స్వదేశీయమతము తమకు సమ్మతమని కరతాళధ్వనులతో వక్తల సంతసింపచేసి వట్టిధ్వనితో అంత్యము చేయక తమ కార్యములవల్ల అనగా విదేశవస్తువులకు బదులు స్వదేశవస్తువుల పరిగ్రహించుటవల్ల స్వదేశీయమతమందు తమకుండు నమ్మకమును వెల్లడిచేసిరి.

అప్పుడప్పుడు ఈ కాలమున జరుగుచుండు జనచర్య (Public movement) లలోనెల్ల స్వదేశీయ మతచర్య యెక్కువ నిజమైనదనుటకు ప్రజలకార్యములే నిదర్శనములు. ఒక మహాజనుడు గతించినపుడు అతనిని పొగడి అతని జ్ఞాపకార్థమై ఏదేని నొకదానిని స్థాపించుట కొక తీర్మానమును సభికులందురు ఏకకంఠ్యముగ చేయుదురు. చందాలపట్టి తిరుగునపుడు సభలోని సంఖ్య మిక్కిలి స్వల్పమగును. ఈ కొద్దిచందాలు

కూడ కేవలము వాగ్దానములకు దిగి కడపట వసూలుకాని చందాల పట్టియె ఆ మహాజనునకు (Memorial) జ్ఞాపకమగుచున్నది. సంఘసంస్కరణ చర్యయందుకూడ నిట్లులే. సంఘసంస్కరణసమాజముతరఫున నియ్యబడిన ప్రసంగము, ఉత్సాహమును అంగీకారమును చూపు కరతాళధ్వనులతో అంత్యమగునేకాని ఇట్లుత్సాహము చూపినవారలలో నొకడు వారమురోజులలోపల బాలవితంతువగు తనకోడలి తల గొరిగించుటకు మంగలిని పిలువనంపుచుండును. మరియొకడు యిరుగుపొరుగు వారల మెప్పుకొరకై తన పెద్దకొమార్తెయొక్క పెండ్లి మిక్కిలి వైభవముతో జరిపి తన సంసారమును గుల్లచేసి ముష్టిదశకు తెచ్చుచుండును. మూడవ వాడు కొంచము విస్కి (Whisky) సోడాల త్రాగుట ప్రారంభించి ఆనందించుచుండును. కాని స్వదేశీయ మతబోధకుల నుగ్గడించిన వారట్టుకాదు. వారు చప్పట్లుకొట్టినపుడు వారి చేతులుమాత్రమే ధ్వనిచేసినవి కావు. వారి హృదయములుకూడ ఉత్సాహముతో కొట్టుకొనినవి. దేశీయ పదార్థములను కొనుటయందు తమధనమును వినియోగించుటచేత దేశమాతయందు తమకుండు దయాగౌరవములను కార్యములచేత వెల్లడిచేసిన వారైరి. కావున యిట్లు కార్యశూరులై తమ దేశాభిమానమును అత్యద్భుతముగ చూపి తమమేలు నెరిగిన వారివలె మెలగినట్టి పుత్రుల బడసిన దేశమాత నెంతయు బహూకరించవలయును కదా!

స్వదేశమతమునందు తప్పేమైన కలదా? ఎవరైనను స్వదేశవస్తువులనేగాని విదేశవస్తువుల వాడుటలేదని తీర్మానించుకొనిరేని ఇందేమైనను నేరమున్నదా? ఇట్లే ఒక జాతీయులు తమ

జాతీయ పదార్థముల యమ్మకములే ప్రోత్సాహపంచిరేని ఇందేమియు నేరముమోపుట కాస్పదముండదుకదా! ఇందుకుదాహరణము. మన బ్రిటిషు సామ్రాజ్యమునందిట్టి యేర్పాటొక్కటి కనబడుచున్నది. బ్రిటిషుసామ్రాజ్యములో తయారైయున సరుకుల యమ్మకమునకు ప్రోత్సాహము కలిగించి ఉత్పత్తిదారులకును మ్యానుఫాక్చరు దారులకును వారిమూలమున సామ్రాజ్యమునకును మేలుచేయవలయునని యుండువారు కొందరు మహాజనులు కలరు. వీరికి సామ్రాజ్య సంరక్షకులని పేరు. (Imperial Protectionists) వీరు చేయునదేమి? ,,మన సామ్రాజ్యములో నుత్పత్తియగు పదార్థములుండగా, మన సామ్రాజ్యములో పరిశ్రమలు జరుగుచుండగా, ఇతర సామ్రాజ్యములందు తయారైన సరుకుల నేల వాడుకజేయవలయును? మన సామ్రాజ్యములోని పదార్థములకే వాడుక యెక్కువ చేసినయెడల ఉత్పత్తిదారులకేమి పరిశ్రామికులకేమి మేలుచేశినవారమగుదుముకదా! ఇందువల్ల దేశసంపద యెక్కువగును కదా! పనివారలకు జీవనోపాయము లభించునుగదా!'' యని వీరు వాదించుచు ఎన్నియో ప్రయత్నములు చేయుచున్నారు. ఇందొక్కటి 'All British Shopping Week' అను గొప్పసంత జరుపుట. అనగా వారమురోజులు జరుగు నీ సంతయందు బ్రిటిషుదేశములో తయారైన సరకులనే ప్రదర్శించునటుల తీర్మానము చేసికొనుట. దీని యభిప్రాయమేమి? దుకాణదారులందరు దేశాభిమానులై స్వదేశపుసరుకులు తప్ప విదేశపుసరుకులీ సంతయందు అమ్మకుండుటయు, కొనువారందరు దేశాభిమానులై తమకు కావలశిన యన్నిపదార్థములను ముందుగానే

కొనునట్లు ఏర్పాటుచేశికొనుటయు ముఖ్యవిషయములు. దీనివల్ల తేలునదేమి? జనులందరు వారమురోజులైనను దేశాభిమానముగలవారై యుండవలయుననికదా?

మరియొక విషయ మాలోచింతము. 'వర్తకపుగుర్తుల చట్టము (Trade Marks Act) ప్రకారము ప్రతివస్తువు ఎచట తయారైనదియు ఆవస్తువుమీద కనుపరచవలయును. అనగా జర్మనీలో చేయబడినదనిగాని' 'ఆస్ట్రియాలో చేయబడినదని'కాని ప్రతివస్తువుమీదను ముద్ర యుండవలయునని ఈ చట్టము విధించుచున్నది. దీని యర్థమేమి? కొనువారికిది విదేశపుసరుకనియు ఇది స్వదేశపుదనియు భేదము చూపవలయుననియే కదా ఈ చట్టముయొక్క యభిప్రాయము. ఇది స్వదేశమత నియమముల (Swadeshi Principles) ననుసరించి యున్నది కదా? వీనినిబట్టిచూడ ఆంగ్లప్రభుత్వమువారియందు స్వదేశమతప్రయత్న మున్నదనుట నిస్సందేహము, కావున హైందవులు కూడ స్వదేశమతమనవలంబించుట యందేమియు తప్పులేదు. కాని కొన్ని విషయములు మాత్రము గమనింపవలయును.

స్వదేశప్రతిజ్ఞవల్ల లాభ నష్టముల నాలోచింతము. స్వదేశప్రతిజ్ఞయనగా స్వదేశవస్తువులనే కొనుట. స్వదేశపతిజ్ఞ యొకవిధమైన సంరక్షణము. సంరక్షణ మనగా నేమియో చూతము. మన దేశమునకు జపానునుండి గడియారములు యెగుమతియగుచున్నవనుకొందము. వీరు యంత్రసహాయముననో మరియే కారణముచేతనో సులభధరలకు గడియారములు చేసి మన దేశమున అమ్ముచుండుటచేత మనదేశమందు గడియారములు చేయువారలు ఆచౌక ధరలకు గడియారముల నమ్మి లాభము

సంపాదించలేక గడియారములు చేయుట మానివేయవలసి వచ్చును. అనగా జపానువారి పోటీవల్ల మనదేశపు గడియారపు పరిశ్రమ అడుగంటినదగును. ఇట్టి స్థితియందు దొరతనము వారొకపని చేయవచ్చును. ఏమనగా జపానునుండి దిగుమతియగు గడియారములమీద నూటికింతయని సుంకముకట్టుదురు. జపాను గడియారము మనదేశమున 10 రూపాయలకమ్ముచుండినదనుకొందము. ఈ సుంకముండు నంతకాలము జపానువారు 10 రూపాయలకే అమ్మలేని వారికి లాభము గిట్టదు. కావున వారు గడియారముఖరీదు యెక్కువచేయవలసియుండును. ఎంతయెక్కువ చేయునదియు సుంకమునుబట్టి యుండును. సుంకము నూటికి నూరనుకొందము. ఇట్టిస్థితిలో జపాను గడియారములయొక్క వెల సుమారు 18 రూపాయిలు కావచ్చును. మనదేశములో తయారయిన గడియారములు జపానుగడియారములంత మంచివయి 15 రూపాయలకే విక్రయమగుచుండెనేని మనదేశపు గడియారములకే గిరాకీ యెక్కువగును. అందుచేత గడియారపు పరిశ్రామికులు విశేషలాభమును సంపాదించుకొనకపోయినను నష్టము పొందక, వచ్చిన లాభముతో మంచి యంత్రములను కొనిగాని, యెక్కువ సమర్థతగల పనివాండ్ర నుద్యోగించిగాని ఉత్పత్తి యెక్కువచేసి తక్కువధరలకే అమ్ముస్థితికి రాగలిగిన తరువాత దొరతనమువారు జపానుదేశపుగడియారముల దిగుమతిమీది సుంకమును తీసివేయుదురు. అటుపిమ్మట మనదేశపు వర్తకులు జపానువారితో సరిసమానముగా పనిచేయవలసియుండును. ఇందు దొరతనమువారు చేసినసాయమునకు సంరక్షణ మనిపేరు (Protection) పైనిచెప్పి

న విధముగా విదేశవస్తువులమీద సుంకము వేయుటకు బదులు బోనసులు లేక బౌంటీలు (Bonuses and Bounties) అను పేరున కొంత విరాళము దొరతనమువారు పరిశ్రామికుల కియ్యవచ్చును. ఈ ధన సహాయముచేత విదేశపు పోటీయున్నను మంచిపనివారల నుద్యోగించి కొంతకాలములో చౌకధరలకు సరుకులను తయారుచేసి పరిశ్రమను జయప్రదముగా జరుపుటకు వీలుండును కావున నిదియుకూడ నొకవిధమైన సంరక్షణమే యగును. మొదటిపద్ధతి ప్రకారము దొరతనమువారే నష్టమును పెట్టుకొందురు.

ఇటుగాక విదేశవస్తువులు చౌకగా నుండినను స్వదేశవస్తువులమీద ప్రేమచేత జనులు విదేశవస్తువులను మాని స్వదేశపువానినే కొనుచుండినయెడల స్వదేశపుపరిశ్రమలు వృద్ధియయి కొంతకాలమునకు విదేశవస్తువులంత చౌకగా స్వదేశవస్తువులు కూడ తయారగును. అప్పుడు స్వదేశవస్తువులు విదేశవస్తువుల పోటీకి భయపడవలసిన పనియుండదు. కాన స్వదేశప్రతిజ్ఞ కూడ నొకవిధమైన సంరక్షణమేయగును. అనగా దొరతనమువారిచే విధింపబడిన సుంకములు బౌంటీలు పరిశ్రమల కెంత సంరక్షణమిచ్చునో స్వదేశప్రతిజ్ఞయు కూడనంత సంరక్షణ మిచ్చుననుట స్పష్టము. ఫలితమునందు దొరతనమువారి సంరక్షణయు ప్రజల స్వదేశప్రతిజ్ఞయుఒకటియే యైనను ఈ రెంటికి కొంతభేదము కనబడుచున్నది. రెండవపద్ధతి జనులేర్పరుచుకున్నదే కనుక వారు మనఃపూర్వకముగా నెక్కువ ధరలిచ్చి తమ దేశాభిమానమును చూపుచున్నారు. దొరతనమువారి సం

రక్షణముచేత ధరలందరికిని ఎక్కువగనుండును కనుక బీదవారల కిది కొంత కష్టముగ నుండకమానదు.

స్వదేశప్రతిజ్ఞ ఉచితమా? అనుచితమా? ఈ ప్రశ్నకు జవాబు చెప్పుట స్వేచ్ఛావ్యాపారము (Free Trade) మంచిదా! సంరక్షణము (Protection) మంచిదా! యను ప్రశ్నలకు జవాబిచ్చుటయేగనుక సంరక్షణ ముచితమయ్యెనేని స్వదేశప్రతిజ్ఞకూడ యుచితమేయగును. ముఖ్యముగా మన దేశముననుండు పరిశ్రమలలో దాదాపుగా నన్నియును శైశవదశయందుండి శైశవబాధలతో చిక్కులు పడుచున్నవి. ఈ దశదాటి బ్రతుకగలిగెనేని పరిశ్రమలన్నియు ఆరోగ్యదశయందుండుననుట నిశ్చయమె. కాని ఈ శైశవదశయందు సంరక్షణరూపమున నేదోయొకపుష్టికరమైన ఆహారముండక తప్పదు. ఇది సత్యమని ఆర్థికశాస్త్రవేత్తయగు జాన్ స్టూవర్టు మిల్లుదొరగారే కాక (John Stuart Mill) స్వేచ్ఛావ్యాపార పరాయణులలో (Free Traders) ననేకులుకూడ అభిప్రాయపడియున్నారు. ఇట్టి సంరక్షణము నిచ్చు స్వదేశప్రతిజ్ఞ మన పరిశ్రామికత్వమున కెంతయు తగినదనియే చెప్పవలయును.

ఈ విషయమును బాగుగా నాలోచింతము. శైశవదశయందుండు భారతపరిశ్రమలకు ఏదోవిధమైన సంరక్షణము లేనిదే అవి కౌమారదశకు రాజాలవని చెప్పితిమి. ఇందుకుదాహరణముగా గాజు పరిశ్రమ నాలోచింతము. గాజుపరిశ్రమకు కావలశినపదార్థములన్నియు మన దేశమునందున్నవి. కాని ఆస్ట్రియాదేశము చాలకాలమునుండి పనిచేయుటచేత, అచటి పనివారలు ఎక్కువ యనుభవముగలవారై, గాజువర్తకము నంతయు తమ గుత్త

గా చేసికొని యున్నారు. పెద్ద యంత్రశాలలచేతను పనివారల నైపుణ్యముచేతను వేలకొలది నాణ్యమైన గాజు లోటాలను తయారుచేసి మిక్కిలి చౌకధరలకు మన దేశమునందు వారమ్మగలిగియున్నారు. ఈ ధరలకు మనదేశపు పరిశ్రామికులమ్మ యత్నించిరేని శీఘ్రకాలములో దివాలా తప్పదు. ఇట్టిస్థితియందు దొరతనమువారు ముందుకు వచ్చి కొంతకాలము (10సంవత్సరములు) వరకు కర్చగు గాజుసామానులమీద కొంత బోనసు (Bonus) యిచ్చెదమని యొక చట్టము నేర్పాటుచేసిరేని ఇండియాయొక్క గాజుపరిశ్రమకు మంచి ఆరంభదశనిచ్చిన (Start) వారగుదురు. పది సంవత్సరముల తరువాత మన దేశమునందు గాజు పరిశ్రమ నిలకడగా పాదుకొనును. లేదా అది మనదేశమునకు తగదనియైనను తేటపడును. ఎటులైనను పది సంవత్సరములతరువాత దొరతనమువారు 'సంరక్షణమును' మానివేయవచ్చును. కాని దొరతనమువారింతలో ఇట్టి 'సంరక్షణము' యిత్తురని తోపదు. ఏమనగా స్టేటుసెక్రెటరీగారు మద్రాసు దొరతనమువారికి పంపిన ఉత్తరువులో దొరతనమువారి ఖర్చుమీద ప్రకృతము పరిశ్రమలవృద్ధి చేయకూడదని నొక్కివక్కాణించియున్నారు. కాబట్టి ఇట్టి స్థితియందు స్వార్థత్యాగమును బోధించు స్వదేశమతము కొంత మేలు చేయవచ్చును. స్వదేశమతమను పేర జరిగిన కొనుబడులయందియ్యబడు యెక్కువధరలలో బోనసు కూడ చేరియున్నది. బోనసు రూపమున దొరతనమువారు పరిశ్రామికులకిచ్చు విరాళములకు బదులు దేశాభిమానులగు ప్రజలు తమ స్వంతధనమును యెక్కువధరల రూ

పమున బోనసుగా పరిశ్రామికుల కిచ్చుచున్నారని విశదము కాగలదు.

మరియొక ముఖ్యవిషయము.

ఈ స్వదేశమతమును గురించి చెప్పవారొక విషయము ముఖ్యముగా గమనింపవలయును. భూమిలోపండు పంటగాని యంత్రములందు తయారగు సరుకులుగాని విదేశపదార్థము లన్నంతమాత్రముననే వానిని విసర్జించవలయునను అభిప్రాయము మిక్కిలి తప్పైనదని ముప్పాటికి చెప్పవలయును. ఇట్లు విసర్జించుట ఆర్థికశాస్త్రి సమ్మతముకాదు. కేవలముతప్పు స్వదేశమతమని చెప్పకతప్పదు. ఏలయన సృష్టియందు అన్ని దేశములు ఏకరీతిగా నుండుటలేదు. కొన్ని దేశములందు కొన్ని పంటలు మాత్రముపండును. కొన్నిటియందు కొన్ని పదార్థములు పండవు. ఇందుచేత ఆయాదేశములందు పుష్కలముగాపండు పదార్థముల నభివృద్ధిచేసి వానిని విదేశములకు పంపి వాటికిబదులు మనదేశమునలేని పదార్థముల తెచ్చుకొనుట అర్థశాస్త్రిసమ్మతము; ఇంగితజ్ఞానసూచకము; జాతీయ కర్తవ్యము. "మనదేశము చిన్న దేశము కాదు. ఇందనేక దేశములున్నవి. వివిధములైన సీతోష్ణస్థితులందుండి రకరకమైనపంటల నిచ్చుచున్నది" అని జ్ఞాపకము తెచ్చుకొని స్వదేశప్రతిజ్ఞ మనదేశమున నేల జరుపరాదని జనులనుకొనవచ్చును. ఇందు కొంత నిశ్చయము లేకపోలేదు. మనదేశమునందు అసమానమైన నైసర్గిక సంపదయున్నదనుట వాస్తవ్యము. ఇందుచేత స్వదేశప్రతిజ్ఞ కొనసాగుటకు వీలున్నదని చెప్పవలశినదేకాని మనదేశమున పదార్థములు చౌకగా దొరకుచున్నవా యను విషయ మాలోచింపవలయు

ను. ఇందుకొక యుదాహరణ మాలోచింతము. మన దేశమున ఇనుప ఓరు (Iron ore) కావలశినంత యున్నది. కావున మనదేశమున తయారగు ఇనుపసామాగ్రినే మనముపయోగింపవలయుననుకొనుట గొప్పతప్పుకదా. నైజసంపద యుండినను దానిని ఉపయోగమునకు తగిన పదార్థములుగా చేసికొనుటయందు కొంతశ్రమాయున్నది. వీని నెవరు చౌకగా చేయగిలరో వారివద్ద కొనుట మంచిదికాని కేవలము స్వదేశీయమతముపేర వానిని విసర్జింపుట కానిపని. కాబట్టి ముఖ్యావశ్యకములగు పదార్థములను మన దేశముననే చౌకధరలకు తయారుచేసి మనదేశములోని జనులందరికిని పంపగలుగు నంతవంకును విదేశవస్తువులన్నంత మాత్రము వానిని విసర్జన చేయుటతగదు.

శైశవయందుండు పరిశ్రమలకు సంరక్షణ మూవశ్యకమని చెప్పితిమి. స్వేచ్ఛావ్యాపార నియమముల ననుసరింపక సంరక్షణనియమము ననుసరించుటవల్ల ఎల్లప్పటికిని మేలే కలుగునని చెప్పవీలులేదు. ప్రాణుల కన్నిటికిని శైశవదశయందు సంరక్షణమూవశ్యకమేగాని కొంతకాల మయినతరువాత ఈ సంరక్షణము మేలు చేయుటకు బదులు కీడు చేయును. స్వబుద్ధియు, స్వశక్తియు, స్వయంసహాయమును పోయి నరుడు సూత్రధారుని చేతిలోని బొమ్మవలె నాడుచుండునుకాని కష్టసమయములందు స్వశక్తిని వినియోగించి తానుగా పనిచేయచాలకుండును. పరిశ్రమలయందుకూడ సంరక్షణము హద్దు దాటినతరువాత మేలుచేయుటకు బదులు కీడే ప్రాసగించును. ఎట్లనగా ఒక గాజు పరిశ్రమను స్థాపించితి మనుకొందము. ఈ పరిశ్రమ శైశవయందుండుటచేత సంరక్షణ మూవశ్యకముగ నుండును. దీనంజేశి

స్వదేశపు గాజుసామానులకు గిరాకి యధికమై ఫాక్టరీలు బయలుదేరును. పనివాండ్రెక్కువగుదురు. పరిశ్రమ బాగుగ జరుగుచునుండును. కాని సంరక్షణ మెంతకాలముండును? సంరక్షణ యుండు కాలముననే విదేశపుపోటీకి తగినట్టు పనిచేయు సత్వము సంపాదింపనియెడల సంరక్షణముడుగగానే సరుకులధర లెక్కువయి గిరాకి తక్కువగును. ఫాక్టరీలు మూయబడును. వేలకొలది పనివాండ్రు గొల్లుమందురు. పరిశ్రమలు వెనుకపడిపోవును.

ఇట్టులే ఉన్నట్టుండి బయలుదేరు స్వదేశమతోత్సాహము కూడ ననర్థము కలిగింపవచ్చును. ఈ యుత్సాహ ముడుగగానే స్వదేశవస్థువులకు గిరాకీ తగ్గిపోయి పరిశ్రామికులకు నష్టము కలిగించును. ఇట్టి చిక్కులు కొన్ని చోట్ల కలిగినను మిగతభాగములందు స్వదేశాభిమానమిచ్చిన మీటువలన స్వదేశవస్తువులు విదేశవస్తువులంత మంచివేయని స్థిరపడినదని తలంతము.

స్వదేశమతము కేవలము ఒకచిత్తవృత్తియని (Sentiment) యెరుగుట మిక్కిలి ముఖ్యమయినవిషయము. ఇది యెంతకాలముండునది యెవరు చెప్పగలరు? మన జీవనముమిథ్యకాదు. ఎంతశ్రమపడినకదా జీవనము గౌరవముగాజరుగుట. ఇట్టి స్థితియందు వట్టిచిత్తవృత్తి యెంతకాలము పనిచేయును! తిండికిచాలక జీవనోపాయముకొరకై పలుకడగండ్లు పడుచుండువారు చౌకగాదొరకు విదేశపదార్థములను వదలి కేవలము చిత్తవృద్ధియగు స్వదేశమతమునకై యెక్కువధరలనిచ్చి స్వదేశవస్తువులను కొందురా? ఇప్పుడిప్పుడు కనులు విప్పుచుండు పరిశ్రమాభివృద్ధికొరకుమహోత్కృష్టమైన చిత్తవృత్తియగు దేశాభిమానము తోడుపడవలసినదే కాని యెంతకాల మీచిత్తవృత్తి పేరున డబ్బుకర్చుచేయనగును? ఈ ప్రపంచమున జీవనమునకై యిడుములు పడుచుండు వారలు చిత్తవృత్తికై యెక్కువధనము వెచ్చపెట్టుట కష్టముకదా. కాబట్టి స్వదేశమతమువల్ల దేశాభివృద్ధి కావలయునేని స్వదేశవస్తువులు విదేశవస్తువులవలె నాణ్యముగానుండుటయేగాక యెక్కువ చౌకగాకూడ నుండవలయును. లేదా సమానవెలకైనను దొరకుచుండవలయును. లేకుండినయెడలమనదేశపు పరిశ్రామికత్వము అపసమ్మ్రకస్థితిలోనికి దిగునని వేరుగా చెప్ప పనిలేదు.

మరియొకవిషయము గమనింపవలయును. ఇటీవల స్వదేశీయ మహోత్సాహము వెల్లడియైనపుడు స్వదేశమతబోధకులు, కొనువారికి దేశాభిమాన ముండవలయునని మొరపెట్టిరి కాని అమ్మువారలకును మ్యానుఫాక్చరు చేయువారికిని దేశాభిమానముండవలయునని చెప్పరైరి. స్వదేశమత మనోరథమీడేరుటకు ఇదియొక ఆలశ్యకారణమైనది. ఎందుకనగా స్వదేశమతోత్సాహమెక్కువగా నుండు కాలమున కొనువారు స్వదేశవస్తువులనే గ్రహించుచుండిరి. ఆ సమయము కనిపెట్టి చిన్న చిన్న మ్యానుఫాక్చరుదారులేమి, వర్తకులేమి దురన్యాయమైన లాభమును సంపాదింప నెంచి స్వదేశవస్తువులని పేరుపెట్టి పనికిరాని వస్తువులకుకూడ ధర హెచ్చించిరి. విదేశవస్తువులను తెచ్చి స్వదేశవస్తువులని అమ్మిరి. స్వదేశీయనుమాట వార్తాపత్రికాప్రకటనలందుపయోగించి యెక్కువడబ్బు లాగుటకు ప్రయత్నించిరి. ఇట్టి అనుచితకార్యములవల్ల స్వదేశీయను పదమునకు పనికిమాలినది అను అర్థము వాడుకలోనికి వచ్చినది. ఈ గతికికారణమేమి? అమ్మువానికి దేశాభిమాన ముండకుండుటయేకదా!

తమ లాభమునుమాత్రమె కోరి దేశమునకును, వాని మంచిపేరునకును మహాపచారము చేసినవారైరి. అందుచేత ప్రజలకు నమ్మకముపోయి స్వదేశీసాపులను జనులు చూడరైరి. ప్రతియూరను పుట్టగొడుగులవలె బయలుదేరిన స్వదేశీషాపులు గిట్టెను, లేదా అవి విదేశవుసరుకుల షాపులాయెను. అటుగాక స్వదేశవస్తువుల కొనుటయందు దేశాభిమానము చూపుచున్నాననియేగాక తానిచ్చిన వెలకు తగినట్టుగా మంచి నాణ్యమైన సరుకులు వచ్చునను నమ్మకముకూడ కొనువానియందు కలుగచేయుట అమ్మువానికి కర్తవ్యముకదా. ఇపుడిండియాయందుతయారగు సరుకులలో ననేకములు మంచినాణ్యమైనవి. ఇచటి పరిశ్రమలు కొన్ని వృద్ధిపొందుచున్నవి. ఇట్టిసమయమునందు స్వదేశిఅనుపదము మంచినాణ్యమును చౌకదనమును సూచించినట్టయిన మనదేశముయొక్క పరిశ్రామికత్వమెంత బాగుపడియుండును. ఇక ముందైనను ఇట్టి స్థితి మనకు సమకూరునుగాక!

ఈ ప్రకరణమునందు చెప్పబడినవానినిబట్టి ఏర్పడు అంశములివి. స్వదేశమతమవలంబించుట యందు నేరమేదియు లేదు. ఈ మతము శైశవదశయందుండు మన పరిశ్రమలకు కొంతసంరక్షణమిచ్చునేకాని ఇది ఎల్లప్పుడు ఉండజాలదు. ఉండినను ఆర్థికవిషయమునుబట్టి చూడ నిది దేశమునకు మేలుచేయదు. ఎట్లన సంరక్షణకాలములో మ్యానుఫాక్చరుదారులు తగిన శ్రద్ధతీసుకొని పనిచేసి సరకుల నాణెము హెచ్చించి ధరలు తగ్గించినగాని తయారైన సరుకులు జనసామాన్యములు గావు. అయినను వాటికి గిరాకి కొలదికాలములో తగ్గిపోవును. ఇట్లు తగ్గి

పోక ఎక్కువధరకే ప్రజలు కొనుచుండిరేని విదేశవు పోటీలేక పోవుటచేత పరిశ్రమదారులకు సోమరితన మెచ్చి పరిశ్రమలందు చేయవలశినంత పని చేయకుందురు. ఇందుచేత పరిశ్రామిక కార్యములందు దేశము వెనుకపడును. ఈ దేశాభిమానముతో చౌకదనమును నాణెమును మిళితముచేసితిమేని అర్థశాస్త్రప్రకారము నిజమైన స్వదేశమత మేర్పడును. పరిశ్రమలు బాగుపడును. దేశమునకు గౌరవమధికమగును.

నాలుగవ ప్రకరణము.

పరిశ్రామిక ప్రదర్శనములు.

మన గ్రామవాసులు సాధారణముగా ప్రపంచము నెరుగనివారుకదా! ఇట్టివారికి పరిశ్రమలగురించి ప్రసంగముచేసిన నేమిలాభము? "మీరు శ్రద్ధతీసుకొని పరిశ్రామిక కార్యములను నెరవేర్చుట మీ విధి" యని బోధించుటవల్ల నేమైన ప్రయోజనమున్నదా? వారి తాత ముత్తాతలనాటినుండి జరుగు పరిశ్రమలమాత్రమే వీరెరుగుదురు. నేలదున్ని, కపిలె (మోట) తోలి నీరుకట్టి పంట పండినతరువాత కటామణిచేయుట వీరికి తెలియును. ఆడవాండ్రు వడ్లు దంపుదురు. పిల్లవాండ్రు కాకులను తోలుదురు. గాండ్ల (తెలికులవారి) వీధియందు గానుగ కిఱ్ఱు కిఱ్ఱు మనుచుండును. దొడ్లయందు వడ్రంగులు కలప కోసి కట్టెలు చెక్కి ద్వారబంధములను ఎడ్లబండ్లను చేయుచుందురు. చీనారేకుపనివాడు అరుగుమీద కూర్చుని కిరసనాయల్ డబ్బారేకులను చెవులు బద్దలగునట్లు కొట్టి లాంతరులు గిన్నెలు మొదలగు రేకుసామాను తయారుచేయుచుండును. దీనినంత

ను చూచి ‘‘పరిశ్రామికత్వమా! ఇంతకంటె నెక్కువగా పరిశ్రమలేవి కావలయును? ఇంకను పరిశ్రమలకేమైన ఎడమున్నదా’’ అని గ్రామపరిశ్రామికు డాశ్చర్యముతో నడుగును. నిజముగా నితడంతకంటె వేరుపరిశ్రమలున్నవని వినియైన నెరుగడుకదా! ఇట్టిస్థితిలో చదువరి చేయవలశినదేమి? ప్రపంచమే ఎరుగని ఈ గ్రామవాసిని పరిశ్రామిక ప్రదర్శనముల చూడబోవునట్లు పురికొల్పుటయే తగిన పని. నిజమాలోచించి చూడ మంచిఏర్పాటుగల ప్రదర్శనముకంటె, శ్రేష్ఠమైన వస్తుపాఠము మరియొకటి దొరుకుననుట దుర్లభముకదా! ఏమనగా తనగ్రామమెంత యున్నదో అంతకొద్ది స్థలములోనే దేశములోని ప్రతిపరిశ్రమయు ఇమిడియుండుటచేత పరిశ్రమలిట్టివియని మన గ్రామవాసి సులభముగా తెలిసికొనగలడు. ఈ విషయమునందు భారత జాతీయమహాసభ (Indian National Congress) గొప్పయుపకారము చేసినది. దీని కార్యక్రమపట్టికయందుండక పోయినను ఇటీవల యేఏటను ఒక పరిశ్రామిక ప్రదర్శనము ఈ మహాసభతోపాటు జరుగుచుండుట వాడుకైనది. ఈ మహాసభకు సంబంధములేని ప్రదర్శనములు అక్కడక్కడ జరుగుచుండుటచేతను, వీనిని చూచుటకు వచ్చిన వేలకొలది జనులు తామెరుగని సంగతులు తెలిసికొని మానసవికాసము నొందుచుండుటచేతను ఈ ప్రదర్శనములనుగురించి కొంచెము చర్చచేయుటమంచిది.

మున్ముందు పరిశ్రామిక ప్రదర్శన చరిత్రమొకింతయాలోచింతము. తొలుత తూర్పుఇండియా కంపెనీవారి హయాములో కడపటిభాగమునందు పరిశ్రామిక ప్రదర్శనములు జరుగుచుండె

డివి. ఇండియాలోని పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటుకు (Public Works) తండ్రియనదగు శ్రీడాల్‌హౌసి ప్రభువుగారు గవర్నరుజనరలుగా నుండునపుడు అనేకప్రదర్శనములు జయప్రదముగా జరిగినవి. 1853 వ సంవత్సరమున ఇండియాలోని మొట్టమొదటి యినుపదారి బొంబాయినుండి టానాకు సముద్రతీరమున నడువ మొదలుపెట్టెను. 1854 వ సంవత్సరమున పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు స్థాపింపబడెను. ఆ సంవత్సరమునందే అద్భుతమగు గంగకాలువగుండ నావలు నడువనారంభించెను. 1855 సంవత్సరమున చెన్నపట్టణమునకును కలకత్తాకును రైలుబండి పోవజొచ్చెను. రాకపోకలకిట్టి అనుకూలము లేర్పడిన కారణముచేత 1855 సంవత్సరమునందు పరిశ్రామిక ప్రదర్శనములు రాజధానినగరములలో జరుప నిశ్చయించి ఇందుకొరకు ప్రతిరాజధానియందును స్థానికసంఘముల (Local Committees) నేర్పరచి వీనిని జయప్రదముగా జరుగుటకు తగిన యేర్పాటులు దొరతనమువారు చేసిరి. ప్రదర్శకు (Exhibitors) లనేకులు వచ్చిరి. ప్రదర్శితముల (ప్రదర్శింపబడిన వస్తువులు) ను ఆయా తరగతులుగా విభజించుటకు నిపుణులగువారలను దర్శసభలలో నేర్పరచిరి (Jury of experts) . ప్రదర్శకులకు బహుమానములు, పతకములు వీరిచ్చుటయేగాక అన్నితరగతుల ప్రదర్శితములను గురించి వివరణపత్రికలు వ్రాయవలసియుండెను. అప్పటి పత్రికలిప్పటికిని యున్నవి. ఏబదిసంవత్సరములనాటివైనను వానివల్ల మనమెరుగవలశిన విషయములనేకములున్నవి. ఈ వివరణపత్రములవల్ల (Reports) 60 సంవత్సరములక్రిందట మనదేశములోని పరిశ్రమలెటుండినవో తెలియ

నగును. కళాజ్ఞానమునందు యేబది సంవత్సరములనాటి మన తాత ముత్తాతలకంటె మనమందర మధికులము కాకపోయిన పూర్వీకులకంటె యెక్కువ కళాజ్ఞానముకలవారిప్పు డక్కడక్కడ కనబడుచున్నట్లు ఆ వివరణపత్రములవల్ల తెలియవచ్చుచున్నది. అప్పటి ప్రదర్శనములకు మన దేశములో తయారగుచుండిన ఇత్తడి మట్టి సామానులు, చేతితోనే యబడిన నక్షీగుడ్డలు మొదలగునవి మాత్రమే పంపబడుచుండినవి కాని యే ప్రదర్శకుడైనను యంత్రపు (Machinery) ప్రదర్శితముల పంపియుండలేదు. ప్రదర్శితములన్నియుమంచివేకాని అన్నియును ఒకే రకమువిగా నుండినవి. ఇటీవల కాంగ్రెసుతరఫున జరుగు ప్రదర్శనములందిటు కాదు. అభ్రకముతో నింపబడి, కన్నపు దొంగలకైనను తెరుచుట కలవిగాని బరువైన పెద్ద పెద్ద యినుపపెట్టెలు మొదలు, పట్టుతాపడముకలిగి నొక్కితే తెరుచుకొను నాజూకైన సొమ్ముపెట్టెల వరకును, అద్భుతమైన సార్టుబండ్లు మొదలు ఆట యెడ్లబండ్లవరకును, మధురస్వరమునిచ్చు హార్మోనియములు మొదలు కిర్రుకిర్రుమను మగ్గములవరకును, దివ్యమైన పరిమళపు పెట్టెలు మొదలు మునిసిపల్ పెంటబండ్లవరకును, మీగడ వెన్న పాత్రలు మొదలు నల్లసిరాబుడ్ల వరకునుగల సమస్తవస్తువులు ప్రదర్శనమునకు వచ్చుచున్నవి.

1855 సంవత్సరమున చెన్నపట్టణములో జరిగిన ప్రదర్శనమునందు యాంత్రికప్రదర్శితములకై యేర్పడిన ధర్మసభలో చెన్నపురి ఇనుపదారి ఇంజనీరులు చాలమందియుండిరి. యాంత్రిక ప్రదర్శితములు బొత్తుగా లేకుండుట చూచి, పూర్వము తాము వాడుచుండిన పనిముట్లనే పనివారు వాడుదురనియు అంతకంటె మంచిపనిముట్లకు గిరాకీ లేదనియు, ఇందుకు దురభిమానము ముఖ్యకారణమనియు; విద్యవల్లను ధైర్యముగల మార్గదర్శియొక్క చొరవవల్లను క్రొత్త పనిముట్లు క్రమముగా వాడుకలోకి రాగలవనియు వివరణపత్రికయందు వీరు వ్రాసిరి.

1855 సంవత్సరముజరిగిన ప్రదర్శనములవలన చాలమేలు కలిగినది. ఉత్తరఇండియాలో పెద్ద పితూరి బయలుదేరుటకు మూడు నెలలకుముందు, చెన్నపట్టణమున 1857 సంవత్సరమున జరిగిన ప్రదర్శనమందు యంత్రప్రదర్శితములు చాల బాగుండెనని చెప్పుటకు వివరణపత్రికయందిట్లు వ్రాయబడినది.

“మదరాసునందును, యూరోపియనులు పనిచేయుచుండు చోట్లచుట్టుపట్లను, వారి నైపుణ్య ప్రకృతిశాస్త్రజ్ఞానముల చూపునట్టి నయమైన పనిముట్ల (Improved) విషయమై స్వదేశీయులకుండు దురభిమానము అంతరించుచున్నది. నిశ్చయమనుట స్వదేశీయుల ప్రదర్శితములే చాటుచున్నవి. స్వదేశీయులు యూరోపియనుల పని నమూనాలు నకలుతీయుటయందు కొంతవరకు జయముపొందిరి. అయినను వారి సాధనములుగాని వాటినుపయోగించు పద్ధతులుగాని అంతమంచివికావు. కాని తగిన ప్రోత్సాహము కలిగి వీరు యూరోపియనుల సాధన సామాగ్రి నుపయోగించిరేని ఉపయుక్తమగు ఈ యంత్రనిర్మాణకళ (Mechanical art) (అనగా యంత్రములను పనిముట్లనుచేయు) స్వదేశీయులచేతులందు బాగుగానభివృద్ధి నొందుననుట నిస్సందేహము.”

పూర్వపుప్రదర్శనములందు పనిచేసిన ధర్మసభికులందరు జీవించియుండరు. కాని వీరెవరైనను ఈ కాలపు ప్రదర్శనములకు వెళ్ళి చూచిరేని తాము అనుకున్నట్టు ప్రతిచోటను లేకపో

యినను పెద్దపట్టణములందైనను పరిశ్రమాభివృద్ధి అగుపడుచున్నదని తప్పక తలంతురు. కాబట్టి యిపుడు కనపడు ఈ స్వల్ప అభివృద్ధికిని పూర్వపు ప్రదర్శనములే కారణములని వేరుగా జెప్పబని లేదు.

ఇవిగాక పలుమారు వ్యవసాయ ప్రదర్శనములు పూర్వము కొన్ని జరుగుచుండినవి. కాని వీరికి ఖర్చు ఎక్కువగుచుండుటచేత వీని జరుపుట కలెక్టర్లకు (District Collectors) మిక్కిలి తొందరగానుండెను. ఇందుకు తోడుగా డాల్‌హౌసీ ప్రభువుగారితరువాత వచ్చిన రాజప్రతినిధులలో (Viceroy) కొందరు ఆతని పరిశ్రామిక వ్యవస్థల (Schemes) నభివృద్ధిచేసిరికాని వారెవరికిని డాల్‌హౌసీగారి యుత్సాహముండినదికాదు. ఇందుచేత ప్రదర్శనములు నిలిచిపోయినవి. కడపటి ప్రదర్శనము జరిగి 20 సంవత్సరములైనవి. 1860-1869 సంవత్సరములందు ల్యాంకషైరు (ఇంగ్లండు)లోని దూదివర్తకము పడిపోవుటచేత బొంబాయిలోని ప్రత్తిపరిశ్రమయు దానికి సంబంధించియుండు ఇతరపరిశ్రమలును ఉన్నట్టుండి అభివృద్ధిపొందినపుడు బొంబాయివారు అంతర్‌జాతీయ (International) ప్రదర్శనముపెట్టుటకు అధికోత్సాహముతో ఆలోచించిరికాని వాణిజ్యాభివృద్ధి అనుకున్నంత అధికముగా నుండకుండుటచేత ప్రతిఘాతము (Reaction) సంభవించినది. ఎట్లన పార్సీ కోటీశ్వరుడగు బైరాంజీ కామాగారు 45,000,000 రూపాయలకు దివాలాతీసిరి. దీనికితర దివాలాలు వెంబడించినవి. జనుల దురవస్థ యెక్కువాయెను. ప్రదర్శనము నిలిచిపోయెను. 1884 సంవత్సరమున అధికజయప్రదముగా నొక అంతర్‌జాతీయ (International) ప్రదర్శనము

కలకత్తాలో జరిగినది. 1903 వ సంవత్సరమున ఢిల్లీదర్బారువెంబడి మరియొక ప్రదర్శనము జరిగినది.

ఈ ప్రదర్శనములన్నియు దేశమున కెంతయో మేలుచేసినవి. అన్నిటికంటెను కాంగ్రెసువెంబడి జరుగు ప్రదర్శనములే యెక్కువనుకరములని చెప్పవలసియున్నది. ఎందుకనిన ఇవి మన దేశస్థులచేతనే స్థాపింపబడినవగుటచేత ఇందు దొరతనము వారి ఉద్యోగస్థులు సూత్రధారులుగా నుండి లేనిపోని చైతన్య మాప్రదర్శనములకు కనపడునట్లు చేయుటలేదు. భారతీయులు స్వశక్తితోను స్వయం సహాయముతోను స్వయంకృషితోను యెంతవరకు ఇట్టికార్యముల నిర్వహించగలరో దానిని ఈ ప్రదర్శనములు నిజముగా చూపుచున్నవి. ఈ ప్రదర్శనములలో మొదటిది కలకత్తాలోను 1901 వ సంవత్సరమున జరిగినది. రెండవది 1902 వ సంవత్సరము డిశంబరు నెలలో అహమదాబాద్నందును మూడవది 1903 వ సంవత్సరమున మదరాసునందును జరిగినవి. ఈమూడు ప్రదర్శనములలో కడపటిది యెక్కువ బాగుండుటచేత ప్రదర్శనము లేటేటను వృద్ధిపొందుచున్నవనియది సూచించుచున్నది. కాంగ్రెసువెంబడి ప్రతిసంవత్సరము జరుగుచుండు ఈప్రదర్శనములు మన దేశమునకు మేలుచేయుగాక.

ప్రదర్శనముల విషయమున ఈ క్రింద చెప్పబోవు సంగతులు చెన్నపురియందు 1903 వ సంవత్సరమున జరిగిన ప్రదర్శనమునకే సంబంధించినను ఇవి అన్నిప్రదర్శనములకును అన్వయించును గనుక వీనిని శ్రద్ధతో గమనింతురుగాక.

ప్రతిప్రదర్శనమునకును మూడంగములు కలవు. (A వ్యవ

స్థాపకులు (Organisers) (B) ప్రదర్శకులు (Exhibitors) (C) చూపరులు.

A. <u>వ్యవస్థాపకులు</u> (1) ప్రదర్శనము జరుపుట నిశ్చయమైన తోడనె సాధ్యమైనంత త్వరలో తగినయేర్పాటులు ప్రారంభముకావలయును. కడపటివరకును సామానులమూటలు వచ్చుచుండినయెడల యెంతశ్రమకలుగునో యెంత గలిబిలిగానుండునో ప్రదర్శనములనడిపిన వారికే తెలియును కాని ఇతరులకు తెలియకపోవచ్చును. క్రమమైన యేర్పాటులు లేని ప్రదర్శనము మనోహరముగానుండదు. దానివల్ల ఉపయోగము లేదు. ప్రదర్శనప్రారంభము వరకును యేర్పాటులు సిద్రిపోవుచుండెనేసి అంతయు చెడిపోవును. కాబట్టి శీఘ్రముగా పనులు మొదలుపెట్టుట ఆవశ్యకమని మండల వ్యవస్థాపకులు (District organisers) ముఖ్యముగా నెరుగవలయును. వీరుప్రదర్శితముల తయారుచేయువారితో సంబంధముండువారు గనుక యెక్కువ జాగ్రతగా నుండవలయును. సకాలమున ప్రదర్శనము జరుగునని యు, దానికి అందరు మంచిప్రదర్శితముల తయారుచేసి పంపవలయునని యు పదేపదే ప్రోత్సాహము చేయుచుండ వలయును. లేనియెడల కొన్ని ప్రదర్శితములు వృధాయగును. ఎట్లనన పనివాండ్రు ప్రదర్శనమున తమనైపుణ్యమును చూపగోరి ఆలశ్యముగా పని ప్రారంభించినవారు యెంతత్వరగా పనిచేసినను తుదకు ప్రదర్శితములను కాలమునకు ఎదిగించలేకపోదురు. అందుచేత నివి వృధాయగును. ఈ కారణముచేత 1851వ సంవత్సరమున లండనులో జరిగిన గొప్ప ప్రదర్శనమునకు 1849వ సంవత్సరముననే ఏర్పాటులు చేయబడినవి. 1850 జనవరినెల

3 వ తేదీని చందాలపట్టి బయలుదేరినది. ప్రదర్శనము 1851 వ సంవత్సరము మే నెలలో మొదలుపెట్టిరి. అనగా ప్రదర్శనము ప్రారంభించుటకు ముందు సుమారు రెండు సంవత్సరముల నుండి పనిచేసిరి. ఈ ప్రదర్శనము 6 మాసములు నిలిచియుండినందున మొదటి కొన్ని రోజులలో కనబడిన లోపములను సవరించుకొనుటకు తగిన వ్యవధియుండెను. ఇండియాలో జరుగు ప్రదర్శనములు కొన్ని రోజులు మాత్రమె ఉండునవి గనుక మొదటిరోజునకే సర్వము సిద్ధముగా నుండునట్లు చేయవలయును. లేకున్న ప్రదర్శనము చెడిపోవును.

(2) చూపరులకు సులభముగా నుండునటుల తగినయేర్పాటులు జరుగవలయును. మొదట ఇంగ్లీషునందును దేశభాషయందును పెద్ద అక్షరములలో గుర్తుబల్లలు తయారుచేసి చూపరులు తమఇష్టమువచ్చినచోటికి పోవునటుల సదుపాయము చేయవలయును. నేతబట్టలు అనియొక బల్లమీదను, యంత్రములు అని రెండవదానిమీదను, ఫర్నిచరు అని మరియొకదానిమీదను వ్రాసి అచ్చట గుర్తుబల్లలు కట్టి ప్రదర్శితములను వేరువేరు తరగతులుగా చూపవలయును. ప్రదర్శితములయొక్క అచ్చుధరలపట్టి తెలియ చెప్పునదిగాను (informing) గమనింపవలసిన అంశముల సూచన లచ్చటచ్చట కలిగి అంత పెద్దపుస్తకముకాక సామాన్యముగా నుండవలయును. బాగుగా నేర్పాటుచేయబడ్డ చెన్నపురి ప్రదర్శనపు (1903-1904)

ధరలపట్టిలో ఈ క్రింద సమూదుచేయబడిన అంశములు 27 వ పుటయందుండినవి.

రిజిస్టరు నెంబరు.	పంపువారి పేరు.	వస్తువులవివరము.	వరుస నెంబరు.
467	ఇండియనుస్టోర్లు కలకత్తా.	1 జతస్టాకింగులు	2884.
467	ఇండియనుస్టోరు కలకత్తా.	1 స్వెటరు (ఉన్ని)	2885.
467	ఇండియనుస్టోర్లు కలకత్తా.	6 జర్సీలు (ఉన్ని)	28867.
467	ఇండియనుస్టోర్లు కలకత్తా.	జాలక్లవా టోపీలు (ఉన్ని)	2888.
467	ఇండియనుస్టోర్లు కలకత్తా.	2 జతల ఉన్ని చేతితిత్తులు.	2889.

ఈ ప్రకారము ఈ యొక కంపెనీయొక్క జాబితా మూడు పుటలు పట్టినవి. నేతబట్టలపట్టి యంతయు 12 పేజీలు పట్టినది. ఈ పట్టీని చదువువారలకిది బట్టలవర్తకుని ధరలపట్టియని కాని వేలముదారుని ధరలపట్టియనికాని కనబడునేగాని తగినఅంశముల చెప్పు ప్రదర్శకపుపట్టియని తోచదు. ఈ కంపెనియొక్క ప్రదర్శకముల నీక్రింది విధమున చూపినయెడల యెంతయు తగి యుండును.

రిజిస్టరు నెంబరు	పంపినవారి పేరు.	వస్తువివరణము.	నెంబర్లు
467	ఇండియనుస్టోర్లు కలకత్తా	ధారణకుతగినబట్టలు	2884-4'11

ఇటుపట్టీని క్లుప్తముచేయుటవల్ల తగిన రిమార్కులకు యెడముండును. ప్రతివస్తువునకును చీటీనంటించి దానిమీదపేరును

నెంబరును విడివిడిగా వ్రాసియుండవలయును. వస్తువుపట్టి ప దెపదె చూచుకొనక్కర లేకుండ ఏదైన వింతవిషయ ముండెనేని దానిని సంక్షేపముగా వ్రాయవచ్చును. అమ్మకమునకుగాను ప్రతి ప్రదర్శకమునుగూర్చియు వ్యవహారపుపట్టి (Official) యొకటితయారుచేయవలసినదే కాని ప్రజలకిచ్చునది వ్యవహారపుపట్టీకి నకలుగా నుండనక్కర లేదు. వ్యవస్థాపకులు గమనింపవలసినది మరియొకటి. పనికిమాలిన ప్రదర్శితముల నిందు చేరనియ్యకుండుట. ప్రదర్శితములు ఉత్కృష్టముగానుండి మార్గదర్శకములు కానియెడల ప్రజలకు అట్టి ప్రదర్శనములవల్ల లాభముండదు. అవి యెంతమంచివిగా నుండెనేని జనులకంత ఉత్సాహముయెక్కువ చేయును. ఇటుల మంచి ప్రదర్శితముల నేరికొనుటయందు కొంచముజాగ్రతగా నుండవలయును. పదర్శకుల నిరుత్సాహుల చేయకుండు నట్లుగా సామాన్యమైనవానిని కూడ గ్రహించవలసి యుండును, ఇట్లనుటచేత పరిశ్రామిక ప్రదర్శనములంతగా తెలియని ప్రదేశములందు అంతశ్రేష్ఠమైన వాని కొరకే కాచుకొనియుండక సామాన్యమైనవానినైనను గ్రహించవలయు ననియర్థము కాని ఇట్టిస్థితియందైనను బొత్తుగాపనికిమాలిన ప్రదర్శితములను గ్రహించకూడదు. సాధారణముగా ప్రదర్శనకై వచ్చినవాడు తెచ్చినదానిని ప్రదర్శనములోనుంచ వలయునని కమిటీవారు చూతురు. తన ప్రదర్శితములను కమిటీవారంగీకరించుట గౌరవమనియు, అట్టి గౌరవమునకు పాత్రమగుటకు ప్రదర్శితములందు కొన్నియైనను సులక్షణము లుండితీరవలయుననియు ప్రతిపరిశ్రామికపు పనివాడును బాగుగా నెరుగునట్టు కమిటీవారు చేయవలయును.

(3) ప్రదర్శనముయొక్క ముఖ్యోద్దేశము ప్రజలను తర్ఫీతుచేయుటకనుక సాధ్యమైనంతమంది చూపరుల నాకర్షించవలయును. చూపరులు కేవలము నేర్చుకొనుటకు రారు. నేర్చుకొనుటయున చాలమందికి తలనొప్పిగా నుండును. కాబట్టి చూపరుల నాకర్షించుటకు తగినన్ని వినోదకారణము లుండవలయును. ఆవరణముచుట్టున నుండు జండాలు తమాషాలు మొదలగు వినోదములకును ప్రత్తివిత్తనపు యంత్రములు, నీరెత్తుసాధనములు మొదలగు వానికిని సంబంధము లేదుకాని వేడుక చూచుటకై ప్రదర్శనమునకు వచ్చిన చూపరులు యంత్రముల పరీక్షించుటకై నిలిచిన నిలువవచ్చును.

(4) బోధపరుచుటకు పనికిరాని ప్రదర్శితములను యేప్రకారముగా కమిటీవారు అంగీకారము చేయకూడదో అదేప్రకారముగా నెక్కువ వెలగల ప్రదర్శితములనుకూడ అంగీకరింపకూడదు. వీనిని ప్రదర్శనశాలలో నుంచు భారము మిక్కిలి గొప్పదని యేర్పాటుకర్త లెరిగి తగిన ఇంజనీరు కాపని నప్పగించి నీటిబొట్టు పడకుండునట్లు పదిలముగా ప్రదర్శనశాలను వేయించవలయును. ఇటు చేయనియెడల వర్షము హఠాత్తుగావచ్చి వర్షధాటికి నిలువని కారణముచేత నాజూకైన మజ్లిన్‌లు, తాప్తాలు నున్నితమైన ఫర్నిచరు మొదలైనవాటికి బదులు చీకిపోయిన బట్టలు మెత్తగా నానిన కట్టెలు, త్రుప్పుపట్టిన లోహపుసామానులు మొదలగువానితో ప్రదర్శనములంత్యమగును. చూపరుల విలువదుస్తులు పాడగుటయేగాక ప్రదర్శితములు పాడయినందుకు ప్రదర్శకులు గోలపెట్టుదురు. కాబట్టి ప్రదర్శనశాలయందు

వాన కురియకుండుటయేగాక నిప్పువలని భయము లేకుండునటులకూడ చెయ్యవలయును.

ప్రదర్శనవిషయమై తగినసభ యుండవలయును. సభికులలో చాలమంది చందాలిచ్చిన వారగుటచేత సాధారణసభయందు ఎందరున్నను సరియే కాని కార్యనిర్వాహక సంఘము (Executive Committee) పనికితగినట్టు యెంతచిన్నదయిన అంతమంచిది. ఈ సభవారు నిరంకుశాధికారము ఒకరికిచ్చి మిగతవారందరు ఆయన ఉత్తరువును సిరసావహించి పనిచేయుచుండవలసినది. ప్రదర్శన మిట్లొకని చేతిలో నుండుటవలన నది బాగుగాజరుగును. ఎందుకనిన ప్రదర్శనపురోజు సమీపించినకొలది తొందర యధికమగును. కొన్నికొన్ని విషయములు ఉన్నట్టుండి యేర్పాటు చేయవలసియుండును. ఇతరులతో ఆలోచనచేయుటకు వ్యవధియుండదు. ఇట్టిసమయమునందు ఒకరు ఒకటి చెప్పి మరియొకడు మరియొకదానిని చెప్పుటచేత పనులు కొనసాగవు. కాన నీభారమంతయు ఒకడే వహించెనేని కార్యము క్రమముగా జరుగగలదు. అయినను ఈ సర్వాధికారి అంతను తన నెత్తినవేసికొనక ప్రదర్శన కార్యములను భాగములుగా విడదీసి ఒకొక భాగమునకు ఒకొక సభ్యుని ఉపాధికారిగా నుంచుట మంచిది. ప్రదర్శనములు జరుపుట గొప్పవిషయముకనుక అట్టివాని నిర్వహించి పనిచేసినవారు అనుభవశాలురగుదురు. వీరితరులకు మార్గదర్శకు (Leaders) లగుదురు కనుక ప్రదర్శనములు మిక్కిలి యుపయోగకరములే యగును.

(B) ప్రదర్శకు లొకవిషయము నెరుగవలయును. ప్రదర్శనములు యేర్పడుట ప్రదర్శకులయొక్క సరుకులను ఎక్కువధరలక

మ్ముటకు కాదు. మనదేశములో తయారైన వస్తువు లెంత చౌకగాను, ఎంతమంచివిగాను ఉన్నవో ప్రజలకు చూపుటకే ప్రదర్శనము లేర్పాటుచేయబడినవి. ప్రదర్శనములకు అనేక పదార్థములు వచ్చునుకాని ప్రదర్శకుడు తక్కువ వెలకు పోవు వస్తువుల ప్రకటనమునే గమనించవలయును కాని కొన్ని వస్తువుల నెక్కువధరకు అమ్ముటకుమాత్రమే ప్రదర్శకులు రాకూడదు. ఈ విషయమును మరచిపోకూడదు. చూపరులలో ననేకులు కొనుటకు వచ్చిన వారుండరు. అందుచేత వస్తువులు నాణ్యమైనవనియు ధరలు సరసముగా నున్నవనియు చూపరులకు అభిప్రాయము కలుగునట్లు ప్రదర్శకులు జాగ్రత పుచ్చుకొనవలయును. (2) వింతవస్తువు లెవ్వియైన యుండెనేని వాటిమీద తగిన రిమార్కులు వ్రాయుట ప్రదర్శకులకు శ్రేయస్కరము. ఎట్లన 'అడవిపంట' (Forest produce) క్రింద నొక కఱ్ఱముక్క అగుపడెనేని దానినెవరును చూడరు. అటుగాక 'చుట్టుకొలత 25 అడుగులు 2 అంగుళములుగల చెట్టుయొక్క పటము' అని రిమార్కు ఉండినట్టైన 'ఎంతపెద్దచెట్టని' యాశ్చర్యపడుచు గుంపులు గుంపులుగా చూచుటకు జనులు నిలుచుందురు. (3) ప్రదర్శకుడుకూడ జనులలోనుండి వారు చేయు రిమార్కులను వినుట మంచిది. ఒకొకసమయమున వారి రిమార్కులు సహించుట కష్టముగానుండిన నుండునుకాని వారికి దురుద్దేశముండదు కనుక అట్టిమాటలను లక్ష్యముచేయుట యెంతవరకు న్యాయమో అంతవరకే గమనించవలయును.

(C) చూపరులు. వీరిలో చాలమందిని పాటింప నక్కరలేదు. 1903 వ సంవత్సరమునందు మదరాసునందు జరిగిన ప్రదర్శనమునకు పిచ్చివారి శరణాలయములోని వాడొకడు ఒక బ్రాహ్మణ బిచ్చగానియొక్కయు అతనిభార్యయొక్కయు బొమ్మలు మనిషియెత్తున చేసి పంపెను. అదేమి చిత్రమోకాని గుంపులు గుంపులుగ విరగబడి జనులు దీనిని చూచుచుండిరి. ప్రత్తిగింజల యంత్రము చూడువారు లేకపోవచ్చును. మురికి నీటిని బాగుచేయు యంత్రమువద్ద నిలువక ముక్కు మూసికొనిపోవచ్చును, దివ్యమైన సాట్టుబండిని చూచి ఆనందించువారు లేకపోవచ్చును. కాని ఈ పిచ్చివాని ప్రదర్శితములవద్ద రాత్రి పగళ్ళు జనులు మూగుచుండిరి. ఇది చూడ చూపరుల రసజ్ఞత వేళాకోళములోకి దిగినట్టగుపడినది. అయినను ఈ ప్రదర్శనమందరికిని ఒక మంచి వస్తుపాఠమాయెను. ఏదియు కాబట్టక కేవలము తమాషా కొరకే విలువగుస్తులతో వచ్చిన స్త్రీలకుకూడ వారి గృహములు వదలి నిరాటంకముగా గుంపులవెంబడి తోసికొనిపోవుచు యెఱ్ఱని జరీపట్టుతాప్తాల నిగనిగలకును, రాజుల సాట్టుబండ్ల వైభవమునకును, ఇత్తడి దంతపుపనుల నాజూకునకును అచ్చెరువందుచు, పిచ్చివాని బొమ్మల కభినందించి ముచ్చటలాడుచు స్వేచ్ఛగా విహరించుట యెంతయు గొప్ప యనుభవముగా నుండెను. మన చదువరి పురికొల్పి పంపగా వెళ్ళిన గ్రామవాసి కేవల మిట్టిదానితో తృప్తిపొందకూడదు. తన యాడువాండ్ర వెంబడి ప్రదర్శనము నంతయు చుట్టుతిరిగి వారితో కలసి ఆనందింపవచ్చును కాని అంతటితో నిలువక వ్యవసాయ పరిశ్రామిక ప్రదర్శితముల నించుక శ్రద్ధతో పరీక్షచేసి తనజిల్లాయొక్క అభివృద్ధికి ఈ యంత్రము బాగుండునా? ఆయంత్రము బాగుండునా? ఈ పరిశ్రమతగినదా?

ఆ పరిశ్రమతగినదా? యని చర్చించుచు “నేనిచటికి కేవలము తమాషాకొఱకు వచ్చినవాడను కాను. కేవలము నాస్వంతజ్ఞానాభివృద్ధికిని రాలేదు. నా గ్రామమునకు మేలుచేసి తన్మూలమున దేశమునకు సేవ చేయవచ్చినాడను” అని మనసులో ననుకొనుస్థితిలో నుండవలయును.

ఐదవ ప్రకరణము.

విమర్శనాబుద్ధి (**Inquiring Spirit**).

సాధారణముగా భారతీయులగు మనము పనికిమాలిన ప్రశ్నలను వేయువారము కాని. విమర్శనాబుద్ధికలవారము కాము. అనగా మనము అనావశ్యకమైన జిజ్ఞాసకలవారమై (inquisitive) నిరుపయోగమగు ప్రశ్నలు వేయుదుము కాని, ఎందుకు? ఏమని? ప్రశ్నలువేసి కార్య కారణములకు గల పరస్పర సంబంధములను తెలిసికొను కుతూహలము చూపకుందుము. క్రొత్తవాడు వచ్చెనేని వాని ముఖము మొగాదిగా చూచి యెంతో పరిచయము కలిగినవానివలె స్వంతవిషయముల గూర్చి ప్రశ్నలనేకములడుగుటచేత తానెవడో అనుమానము కలిగించినవాడనియు, తన్ను ప్రశ్నలు వేయువాడు మారువేసము వేసికొనిన పోలీసువాడనియు క్రొత్తవాడు తప్పక తలచునట్లు చేతుము. ఈ ప్రశ్నలన్నియు నుద్దేశములేక అడిగిన ప్రశ్నలు కాని ఉపయోగ విషయములను తెలిసికొను నాసతో నడిగినవికావు. ఇట్టిస్వభావము అన్నికులములందును కనబడుచున్నది. క్రొత్తగా నిల్లుచేరిన దాది ఒక యరగంటలో ఇంటి యజమానుడు

యజమానురాలు వారిబిడ్డలు వారింటికి వచ్చువారు మొదలుగాగల విషయములను వంటవానివల్ల తెలిసికొనుటయే గాక యజమానులు రహస్యములనుకునే సంగతులుకూడ నెఱిగియుండును. అగ్రవర్ణములందు కూడ నిట్టి స్వభావ మగుపడుచున్నది. యూరోపియనులతో పరిచయము లేనివాడొకడు మదరాసుకు పోవువానినిచూచి మదరాసుకు యెందుకు వచ్చినావనియు, గడియారముయొక్క వెల యెంతయనియు కొంచమైనను సంకోచింపక యడుగును. ఒక దొరసాని మన స్త్రీలయొద్దకు వెళ్ళెనేని ఆమెకు వేయు ప్రశ్నలు ఆ దొరసాని స్వభావమును పట్టి తమాషాగానైనను కష్టముగానైనను ఉండును.

స్త్రీలయందీస్వభావము యెంతవరకు పోవునది ఈ క్రింది కథ చూపుచున్నది. ఈమధ్య దండునకు సీపాయిల నేరుకొనుటకై ఒక ఇంగ్లీషు ఉద్యోగస్థుడు పల్లెటూళ్ళకు పంపబడెను. అచట హోటల్ గాని బంగాళాగాని లేకపోవుటచేత కలెక్టరుగారు పూర్వసువాసినియగు నొక రాణిగారికి వ్రాసి ఆమె నగరిలో నొక ఇంటియందు బసయిప్పించిరి. ఈ యుద్యోగస్తుడుండిన వారమురోజులు రాణిగారు అతనికి కావలసినవాటి నన్నిటిని పంపి తగు మర్యాదతో చూచుచుండిరి. ఆరాణిగారికి ఇంగ్లీషు చదువుకున్న కుమారుడు 15, 16 యేండ్లవాడు ఒకడుండెను. అతని ద్వారా ఈ యుద్యోగస్థుడు రాణిగారి దర్శనముచేసి తాను వెళ్ళిపోవునపుడు ఆమె చూపినదయకు వందనములు చేసి ఆమె శలవుతీసికొని, దేహపరిశ్రమయందిష్టము గలవాడై నందున నగరమునుండి రైల్ స్టేషనుకు కాలినడకన సగము

దూరము వెళ్ళుసరికి రాణిగారి కుమారుడు పరుగెత్తుచు అతనిని కలుసుకొనెను. తనను మర్యాదతో సాగనంపుటకు రాణిగారికుమారుని పంపినారని దొరగారనుకొని ఆ బాలుని ప్రక్కన నడుచుచు అతని మనసులో నేమో యుండుట కనిపెట్టి ఆ సంగతి చెప్పుమని అడుగగా ఆ బాలుడు వగర్చుకొనుచు „మీకు జీతము యెంత యని మాతల్లిగారు అడిగి రమ్మన్నారు" అనెను. ఈ కథ కల్పితము కాదు. ఈ యుద్యోగస్థుడె ఈ గ్రంథము నింగ్లీషు భాషలో రచించిన బార్లోగారికి సంగతి స్వయముగా చెప్పెనట. వెళ్ళిపోవు ఉద్యోగస్థుని వెనుక కొడుకును పరుగెత్తించి జీతమెంతని యడిగించుట ఈ రాణిగారికొకరికె వాడుకయయి యుండవచ్చును కాని మన దేశమునందు సరియైన విమర్శనాబుద్ధి లేకపోవుట యెల్లరకు సామాన్యమే యనుట కొకనిదర్శనమిదియగుచున్నది.

విమర్శనాబుద్ధిని—అనగా ప్రతివస్తువునుగురించి గాని ప్రతివిషయమును గురించిగాని ఇది యేమి? ఇది యెందుకు? అని అడుగు స్వభావమునకును నిరుపయోగమగు ప్రశ్నలువేయు అధిక ప్రసంగమునకును (inquisitiveness) సంబంధములేదు. ఈలోటు మనలోనుండుట చింత్యము. ఒక యుదాహరణము నాలోచింతము. ట్రాంబండ్లు మదరాసులో నెన్ని సంవత్సరములనుండి పరుగెత్తుచుండినను, ప్రకృతిశాస్త్రములు చదువువారికి తప్ప మన దేశీయులలో వెయ్యింటికి ఒకరైనను ట్రాంబండ్లు యెట్లునడుచునదియు కొంచెమైనను తెలిసినట్లు మాట్లాడువారు లేరు. ఇంగ్లీషువారు కాని యూరోపియనులు కాని ఇట్లుండరు. వారు ప్రతిదానికిని కారణము వెతకుచుందురు. మొదటిసారి స్టీమరులో ప్రయాణము చేయునపుడు ఎంజిన్ గదిలోనికి దిగి దానిని పరీక్షచేయుదురు. రైలు బడిలో ప్రయాణముచేయుచుండగా నడుమబండి నిలిచిపోయెనేని వాడు పాతజోళ్ళు మరమ్మతు చేయువాడైనను యంజను మరమ్మతు చేయువానివలె బండి నిలిచినందుకు కారణములు తప్సీలుగా నడుగును.

ప్రతి విషయమును గూర్చి దీనిలోపల విచారింపుము. (Enquire within upon everything) అను ప్రసిద్ధ గ్రంథము తయారుచేసిన బ్రిటిషువాడు తనజాతి స్వభావమైన విమర్శనాబుద్ధి నెరింగినవాడు. మనుష్యులెరిగినదంతయు నున్నదని ప్రకటింపబడిన టైమ్సు' వారి సర్వసంగ్రహ నిఘంటువు (Time's Encylopaedia) బాగుగాకర్చగుట, విమర్శనాబుద్ధి ఇంగ్లీషువారియందు జనసామాన్యమని సూచింపుచున్నది. ఈ విమర్శనాబుద్ధి ఇంగ్లీషువారియందు శైశవమునందే కనబడుచున్నది. ఇంగ్లీషుబాలుని చేతికొక చిన్న ఆటగడియారము నిచ్చితిమేని వాడు త్వరలో దానినిపగులగొట్టి లోపల ఏముండునది గడియారము ఎట్లు నడుచునది తెలిసికొనుటకై యత్నించును. ఈ బుద్ధివలన పిల్లవాండ్రుయెడతెగని ప్రశ్నలు వేశి పెద్దవాండ్లను విసిగించుచుందురు. దీనిని చిన్న నాటకముగా వ్రాయుదము.

రంగము. ఒక గది—(తండ్రి తన పడకకుర్చీమీద కూర్చొని చలికాచుకొనుచు వార్తాపత్రిక నొకదానిని చదువుచున్నాడు. అతనియెదుట నొక చిన్న పిల్లవాడు బొమ్మలపుస్తకము ముందువేసికొని బొమ్మలను చూడక గడియారమును చూచుచు కూర్చున్నాడు.)

పిల్ల—(కొంతశేపు నిశ్శబ్దముగానుండి) నానా!

తండ్రి—(డబ్బునుగురించిన విలేఖనము చదువుటలో మునిగి యుండి మోమున చిరాకు కనపడుచుండగ చుట్టుతిరిగి) మంచిది! ఏమి?

పిల్ల—నానా, గడియారము యేలాగు గుండ్రముగా తిరుగును

తండ్రి—(ఓర్పుతో బాలునికి తెలియఁజేయుటకై మిక్కిలి తొందరగా) ఎందుకు? చూడు. దానిని తిప్పునపుడు స్ప్రింగుకు బిర్రెక్కును. తరువాత చక్రము తిరుగును (పత్రిక చదువ మొదలుపెట్టును.)

పిల్ల—(కొంత సేపయిన తరువాత) నానా!

తండ్రి—(మిక్కిలి చిరాకుతో) మంచిది. యేమిసంగతి?

పిల్ల—స్ప్రింగు ఏమిటి?

తండ్రి—(మిక్కిలి ఓర్పు నభినయించి, నిట్టూర్పు నిగుడించి, పత్రికను ఆవల నుంచి, గడియారము క్రిందికి దించి, దానిని విప్పి, స్ప్రింగు యేలాగు పనిచేయునది చూపి ఎప్పటివలె అన్నిటిని పెట్టి మరలపత్రిక చదువ మొదలుపెట్టును.)

పిల్ల—(కొంత సేపయినతరువాత) నానా!

తండ్రి—(పండ్లు కొరుకుచు) నీకు యిప్పుడేమి కావలయును?

పిల్ల—ఆపక్కనుండి ఈ పక్కకు ఊగులాడు బంగారుగుండు మాట యేమీ చెప్పలేదే!

తండ్రి—(కోపముతో లేచి) ఓ దేవుడా! ఇది...(కోపము నాపుకొని) నీవు పడుకునే వేళ అయినది. ఆచిన్న బంగారు గుండును గురించి ఇంకొకసారి చెప్పెదను (అనుచు దాదికొరకు గంటకొట్టి) పిల్లవానిని పంపివేయును.

ఇట్లు గడియారము గురించి తెలుసుకొమ్మని పిల్లవానిని పురికొల్పు స్వభావమే తరువాత అతనిని నక్షత్రముల గూర్చి తెలిసికొనునట్లు చేసినపుడు అతడు గొప్పజ్యోతిష శాస్త్రవేత్త యగును. భూపటలములో జరుగు మార్పులగురించి తెలిసికొనునట్లు అది చేసినపుడు అతడు గొప్ప భూగర్భశాస్త్రజ్ఞుడు కాని గనుల యంజనీరుకాని అగును. అటుగాక అతడుద్రవ వాయుకముల గూర్చి నేర్చుకొనునేని గొప్ప రసాయనశాస్త్రవేత్తయగును. ఇదియుగాక యంత్రములగూర్చి తెలిసికొనునేని అతడు నూతనయంత్రముల కనిపెట్టువాడగును.

ఇట్టి విమర్శనాబుద్ధి మనయందంతగా నుండకుండుట విచారకరము. ఇది పుట్టుకతో మనకు లేకుండినదికాదు. మనము దానికి తగిన పరిశ్రమ నియ్యకపోవుటచేత ఆశక్తి మనకు తగ్గినది. కావున ప్రతి భారతీయునకును ప్రతిభారతీయ విద్యార్థికిని ఈ విమర్శనాశక్తిని అభివృద్ధిచేసికొనుట కర్తవ్యము. లేనియెడల ఈ కాలమునకు తగక వెనుకపడిపోదుము.

ఇది మనయందంత అరుదగుటకు కారణముల చర్చించుట వల్ల మనకు లాభము కలుగవచ్చును.

(1) మనదేశమునందు ఆదినుండియు బ్రాహ్మణులే మార్గదర్శకులుగనుండిరి కదా! వీరి మతము వీరిని యెల్లపుడు తత్వవిచారములనే పురికొల్పుచుండుటచేత వీరు అనాత్మికములగు జడవిషయములందు శ్రద్ధ తీసికొనక యుండిరి. అందుచేత జనులకు కూడ వీనియందు శ్రద్ధలేకపోయెను. వేదాంతమతప్రకారము జడపదార్థము లన్నియు అనిశ్చయము; కేవలముమాయ. సర్వాంతర్యామియగు పరబ్రహ్మమొకటె నిశ్చయము. ఇందు

చేత బ్రాహ్మణుడు అనాత్మీయవిద్యయందు ఇష్టములేక దానిని గురించి కొంచెమైనను యోచింపకుండుటయే గాక నిష్టగల ప్రతి బ్రాహ్మణుడును ప్రపంచమును బొత్తుగా వదలి హేయమగు ప్రపంచవిషయమేదియు కనులబడకుండునట్లు గంటలకొలది కన్నులు మూసికొని యోగాభ్యాసము చేయుచు తన తపోబలముచేత భూమినుండి స్వర్గమునకు పోవలయునను ఆతురతకలవాడై యుండెను. పరమాత్మతో ఐక్యము కావలయునని కోరుట మహోత్కృష్టమయినదనుట నిశ్చయమే. అనాత్మీకములకంటె తక్కువైనవనుటయు నిశ్చయమే. కాని మానవుడు కేవల మాత్మస్వరూపుడు కాడు. ఇతని ఆత్మకొక దేహమున్నది. కాన జడపదార్థము లెంత అస్థిరములైనను వానిని పూర్తిగా వదలుకొనుటకు వీలులేదు. దేహము అస్థిరము కావచ్చును కాని అది యుండువరకును దానివలని బాధలు మన మనుభవించుచునే యున్నాము. ఆకలిదప్పులు, కరువు బీదరికములు, జాతీయనష్టము (National loss) జాతీయ భ్రష్టత్వము (National degeneration) మొదలగునవన్నియు మన మనుభవించుచుండునవి కావున ఇరుగు పొరుగువారల ప్రేమించువాడును, తన దేశీయులయందు వాత్సల్యముకలవాడును వారి మేలుకొరకు కొంతైనను సాహాయ్యముచేయక తప్పదు.

ఇట్లనుటచేత బ్రాహ్మణులు తమ మతాభిప్రాయములను నమ్మకములను లవలేశమైనను పోగొట్టుకొనుమని చెప్పుటలేదు. ఈ ప్రపంచవస్తువులన్నియు అస్థిరములనియె వీరను కొనవచ్చును కాని ఇవి ఆవశ్యకములగు అస్థిరములు కనుక వీనిని మార్గదర్శకులు కొంచెము గమనించిరేని దేశమునకు లాభ

ము చేసినవారగుదురు. బ్రాహ్మణుల తత్వజ్ఞానము మిగుల ఆనందదాయకమని యొప్పుకొనక తప్పదు. కాని కాలమానము కొంచెమాలోచించ వలయును. ఇండియాకు ఇపుడు క్రొత్తదశవచ్చినది. నేలబొగ్గుయంత్రములు వాడుకలోకి రావలశినదశ. ఈ దశయందు మానవుడు కేవలము తత్వజ్ఞానమువలననే జీవింపచాలడు. కేవలము అధ్యాత్మిక విషయములనె చర్చించియే జాతియువృద్ధి పొందినది లేదు. మధ్య యుగములందు (Middle age) యూరోపులో విద్యయంతము మఠములలోని సన్యాసుల చేతులలోనుండెను. వారు అధ్యాత్మికవిషయములనే చర్చించు ప్రకృతి శాస్త్రములను బొత్తుగా వదలిపెట్టి యుండిరి. అపుడు జాతీయాభివృద్ధి వెనుకబడియుండెను. 16, 17వ శతాబ్దములందు దీనికి ప్రతిఘాతము (Reaction) సంభవించినది. ప్రకృతిశాస్త్రీ యాంత్రికయుగము స్థిరపడెను. జనులు అతిత్వరగా ప్రకృతిశాస్త్రజ్ఞానాధికు లగుటచేత తమ విషయములు చక్కచేసి ఇతరదేశములమీద కూడ అధికారము సంపాదించిరి. ఇట్టి ప్రతిఘాతము ఇండియాకు వచ్చుట చాల ఆలశ్యమైనది. కాని రానేమొ వచ్చినది. ఇకనైనను దేశీయులయోచన ప్రపంచపదార్థములవంక నొకింత తిరిగెనేని దేశాభివృద్ధి ఒక్కపెట్టున యెక్కువగును.

(2) రెండవకారణ మాలోచింతము. మనదేశపువారి ఆవశ్యకములు మిక్కిలి తక్కువ (అనగా మనకు కావలశిన పదార్థములు మిక్కిలి తక్కువ) యగుటచేత యంత్రము లభివృద్ధిచేయుటకై పూనుకొనవలశిన యావశ్యకము యెవరికిని లేకపోయినది. (a) మన దేశములో చాలభాగము ఉష్ణమండలమునం

దున్నది. అందుచేత బట్టలు మానసంరక్షణమునకు మాత్రమే కావలశివచ్చినవిగాని చలిదేశములందువలె దేహసంరక్షణమునకు ఆవశ్యకములు కావు కనుక నేతపనికి చేతిపనియే సరిపోవుచుండినది. చేతిమగ్గములమీాద అభివృద్ధిచేయుటకు ఇంగ్లండులోనుండునట్టి ప్రోత్సాహకారణము లేకపోవుటచేత మన మగ్గములింకను పూర్వమునందున్నట్టుగానే యున్నవి. (b) మనదేశమున వర్షాతపములు మెండగుటచేతను, మనకు కావలశిన జీవనావశ్యకములు కొన్నియె యగుటవల్లను అవి యన్నియు ఆయాప్రదేశములందే పండుచుండినవి. ఎక్కడిబట్టలకు కావలసిన నారపదార్థమక్కడనే దొరుకుచుండినది. ఎక్కడి తినుబండారములు అక్కడనే యుత్పత్తియగుచుండినవి. ఎక్కడి ఇండ్లకు కావలశిన మన్ను అక్కడనే దొరుకుచుండినది. ఇందుచేత ఇతర భాగములనుండి యెగుమతికాని అక్కడినుండి దిగుమతికాని చేయవలసిన యావశ్యకమంతగా లేకుండెను. ఇట్టి స్థితిలో కావలసిన వర్తకపు సరుకు మిక్కిలి తక్కువగానుండును. దానిమోతకు మూటమనిషి, కంచరగాడిద, యెద్దుబండి చాలియుండెను. కతాచితుగా ప్రయాణము చేయువారు నడువలేక పోయినయెడల వారు బండితోగాని పల్లకీతోగాని తృప్తిపొందుచుండిరి. కాబట్టి ప్రయాణీకులయొక్కయు సరుకులయొక్కయు రాకపోకల సౌకర్యములను పరుగిడు కోచీబండినుండి పొగబండివరకు యూరోపునందు అభివృద్ధి చేసినట్టులు మన దేశమున అభివృద్ధిచేయుటకు తగిన ఆవశ్యకముండలేదు. విమర్శనాబుద్ధి పనిచేయుటకు తగిన యవసరముండలేదు. ఇవుడు విదేశీయులు రకరకములైన యంత్రములు

మన దేశమునకు తెచ్చియున్నారు. ఈ యంత్రములు మన దేశమునందుండుటవలన ప్రజల సౌఖ్యము పూర్వకాలమునందుండినట్టులు ఉండకపోవచ్చును. అందుచేత యంత్రములు మనదేశమునకు వద్దని చెప్పినను అవి పోవు. మన దేశమునందు అవి తప్పక నిలుచుటకే వచ్చియున్నవి. అనగా పరిశ్రామికదశ ఇండియాకు ఆసన్నమయినదని అర్థము. కనుక యేది యెట్లున్నను జనులు ఇకనైనను మేలుకొని నూతనస్థితుల కనుగుణ్యముగా నడుచుకొనవలయును లేదా పాడైపోవలయును. తరతరములనుండి యుద్ధమునందు విండ్లమ్ములను మాత్రమె ఉపయోగించునట్టి తెగవారు తుపాకులను ఉపయోగించు తెగయెదుట నిలిచి బ్రతుకగలరా? ఆ విధముగా విండ్లంబులకు సరిపోల్పదగిన మోటుపనిముట్లు వాడుకొను మనము తుపాకులవంటి నూతనయంత్రములచే పనిచేయు విదేశీయుల యెదుట వాణిజ్యయుద్ధమున నిలువగలమా? మనము నూతనయంత్రములనుపయోగించుట నేర్చుకొనవలయును కాదా! అనగా మన దేశీయులు విమర్శనాబుద్ధిని అభివృద్ధిచేసికొని క్రొత్తక్రొత్త పద్ధతు లెచట ఫలించునో కనిపెట్టిననేగాని మన దేశమునకెన్నటికైనను మేలు కలుగగలదా!

(3) మూడవకారణము జనులకుండు అజేయమైన యోర్పు (indomitable patience). తెల్లవారుజామునుండి యర్థరాత్రివరకు తానును తన తమ్ముడును కలిసి విసుగనునది లేక గూడతో పొలమునకు నీరు తోడువాడా క్రొత్త నీటియెత్తమును కనిపెట్టువాడు! నాడెను అటునిటు వేయుచు పేకను (Woof) కట్టెలో కొట్టుచు తెల్లవారుజాము మొదలు అర్థరాత్రివరకును

మగ్గమువద్ద వినుగులేక కూర్చొనియుంటువాడా యంత్రములన భివృద్ధిచేయువాడు! ఎంతమూరమైనను ఎద్దుబండిమీద వినుగులేక ప్రయాణము చేయగలవాడా మోటారుబండిని కనిపెట్టువాడు! ఇట్లనుటచేత ఓర్పు తగదని చెప్పుటలేదు. ఓర్పుమంచిది నిజమేకాని ఇది యన్నివిషయములందును తగదు. జోబు (Job) యొక్క ఓర్పు మంచి సుగుణమని లోకప్రసిద్ధి చెందినది. జోబు ఒకడేగాక ఓర్పుగల జంతువు మరియొకటి కలదు. ఇది 'ఓర్పుగల గాడిద'. ఇందుచేత ఓర్పు రెండురకములని తేలుచున్నది. నిజమైన దైవభక్తి కలిగి యెట్టికష్టములు వచ్చినను జోబువలె ధైర్యముతో ననుభవించునట్టి యోర్పుఒకటి. చేతకాక చేయునదేమియు లేక చాకలగాడిదవలెనూ రకపడియుండుఓర్పు రెండవది. ఈ రెండవ యోర్పు మనకిపుడు తగదు.

ఇతరదేశీయు లీవిషయమునం దెట్లున్నారో ఆలోచింతము. ఇంగ్లీషువారు ఓర్పు లేనివారు. అందుచేత వారి బ్రతుకంతయు తొందరయే. వీరు నియమితకాలమునందు ఒకసారికంటెను నొకసారి యెక్కువపని చేయవలయునని తొందరపడుచుందురు అందుచేత వారు నిరంతరము క్రొత్తసంగతులు కనిపెట్టుటయందధిక ఇచ్ఛగలవారై కాలానుగుణ్యముగ త్వరత్వరగా ప్రవర్తించుచుందురు. అమెరికా దేశమువారి కింతకంటెను ఓర్పుతక్కువ కాన వారిబ్రతుకు మిక్కిలి తొందరబ్రతుకు. అందుచేత వారు మరింతయెక్కువగా నూతనవిషయములను కనిపెట్టుచుందురు. మనకన్ననో తాలిమి యెక్కువ గనుక తొందరలేదు. నూతనవస్తువుల కనిపెట్టుటలేదు. తాలిమియుంట మంచిదేకాని దానివల్ల నష్టము కలిగినపుడు అది తగదని మన

మెరుగము. అదృష్టవశమున నిప్పుడిప్పుడు మన దేశమున జీవనము తొందర యగుచున్నది. కావున మనము తొందరపడుట నేర్చుకొని క్రొత్త వస్తువుల కనిపెట్టి కాలానుగుణ్యముగా వెనుకపడకుండ ముందునకే నడువ నెత్నించవలయును. ఇందుకు ప్రకృతిశాస్త్రజ్ఞాన మత్యావశ్యకము. దీనివల్ల మూఢవిశ్వాసములు పోయి ప్రకృతిశక్తుల కనుగుణ్యముగా పనులు చేయుట కలవాటుపడుదుము.

(4) ఈ విమర్శనాబుద్ధి యభివృద్ధిచెందకుండుటకు మనకుండు యథాస్థితిపరాయణత్వము (conservatism) నాల్గవకారణము. ఇది మనయందు బాగుగ నాటుకొని ముదిరియున్నది. పూర్వపు మగ్గములందు కాని, కుమ్మరి సాలెయందు కాని యంత్ర...[illegible]పాయముచేయుటవల్ల నేమైనను మార్పు రాగలిగెనేని యది మహాపాతకమని నిన్నటివరకు సామాన్యజను లనుకొనుచుండిరి కదా. కావ్యసౌందర్యమెరుగని జనులనడుమ కవి పనికివచ్చునా! సానుభూతిలేని (Unsympathetic) మూకయెదుట కవి తన పద్యములు చదివెనేని యవి వారికి రుచించునా? అతని పిచ్చివాడందురుకదా. అలాగుననే కల్పనావిజ్ఞానములేని మన పూర్వీకులయెదుట భారతీయకల్పకు (Inventor డొకడు వచ్చెనేని అతడేమి?)... వచ్చెనెక్కునా? స్వకల్పితమగు క్రొత్త మగ్గమునుగూర్చి యతడు వర్ణింపజొచ్చెనేని అతని వెఱ్ఱివాడని తలచియుందురుకదా!

ఈ యథాస్థితి పరాయణత్వము (Conservatism) ఇప్పటికైనను పూర్తిగా పోయినది కాదు. కాని జాతినీతి బాహ్యములగు మద్యపానము సిగరెట్లు కాల్చుట, పాడుపుస్తకములు చదువుట మొదలగు దురభ్యాసములందు మనము తగసి ధారా

శము చూపుచునే యున్నాము. అయిన నిది ప్రస్తుత ప్రశంశకు దూరము. మనము ముఖ్యముగా గమనింపవలశిన విషయమేమనగా మనకుండు యథాస్థితి పరాయణత్వము మన జాతీయాభివృద్ధి కొక గొప్ప యాటంకమనియు, మన జాతీయజీవనములో (National life) లేశమయినను వదలుకొనవలశినది లేదనియు, మనకభివృద్ధికరమగు మార్పులనుమాత్రమే సంతోషపూర్వకముగ గ్రహించుట కికముందైనను సిద్ధముగానుండవలయుననియు మనమెరుగవలయును.

ఇపైని చెప్పవలశిన దానికంతయు నొక విచారకరమగు సంగతి చేర్పవలయును. విద్యాశాఖవారి యుద్దేశము యెంత మంచిగానున్నను నిజస్థితినిబట్టి చూడగా నిప్పటివిద్య భారతీయుల విమర్శనాశక్తిని వృద్ధిచేయుట లేదు. ఇందుకుబదులు కాలేజీలనుండియు, పాఠశాలలనుండియు బయలుదేరు విద్యార్థులయందు అదివరకుండిన విమర్శనాశక్తి కూడ తగ్గిపోవుచున్నట్లు కనపడుచున్నది. ఎట్లనగా మన విద్యార్థిముందర కఠినమైన పరీక్షలెన్నియోయున్నవి. అందుచేత విద్య నేర్చుకొను కాలమునందు పరీక్ష ముఖ్యాంశములపట్టికయందు లేనిదేదియు తనకవశ్యకము లేదని యాతడనుకొనును. ఆంగ్లబాలుర కటుకాదు. పబ్లికుపరీక్షలోని యోగ్యతాపత్రిక యాతని విద్యార్థి దశకు (School career) సామ్మువంటిది. అదియొక విజ్ఞానచిహ్నము. అందుచేత పరీక్షలకు చదువునప్పుడు కూడ కావలశినంత విరామము కల్పించుకొని యుక్తములైన అభీష్ట మనోరథములందు (Hobbies) కాలము గడుపుదురు. మన మటుకాదు. మనకు యోగ్యతాపత్రికయే ముఖ్యమైనది. దీనియొక్క ప్రాముఖ్య

మింతయని చెప్పుటకు వీలులేదు. దీనిని సంపాదించుకొనకపోయెనేని మంచి సంబంధము తప్పిపోవుటయేగాక జీవనోపాయముకూడ లేకపోవును. ఇందుచేత పరీక్షకు చదువునప్పుడు విద్యార్థి తన సర్వశక్తులను వినియోగించి పరీక్షకులు అడుగుదురన్న యంశముల నన్నిటిని శ్రద్ధగా నేర్చుకొనును. ఇతనికి విజ్ఞాన (culture) మక్కరలేదు. నవాన్వేషణము Reseacrh) కాలహరణము. రేడియం (Redium) వింతయైన లోహము కావచ్చును. దీని పేరు రసాయన శాస్త్రముఖ్యాంశపట్టికయందు లేనియెడల దాని సహజగుణములను (Properties) గురించి తెలిసికొనుట కాలహరణమని ఆతడనుకొనును. పరీక్షవిషయమునన్నో ఇటుకాదు. ప్రతిపాఠమునందును కావలశినంతమాత్రము నేర్చుకొనుట యత్యావశ్యకమని గట్టిగా ననుకొనును. ఇంగ్లీషుభాషా పఠనీయ గ్రంథములందు ఇతని నవాన్వేషణము "స్మిత్ సర్ గారి టిప్పణము — గ్రంథము టిప్పణసహితము పూర్తిగా—అణాలు 8" తో ముగియును. రేఖాగణితమునందును బీజగణితమునందును పుస్తకములో నున్న దానినే (Book work) నమ్ముకొనును. ఇట్టి చదువుతో పరీక్షకును జీవనమునకును బాలుడు తయారగును! వాంగ్మయమునందును చరిత్రయందును ప్రకృతిశాస్త్రములందును అచ్చటచ్చట వచ్చి, విమర్శనాబుద్ధిగల విద్యార్థిని నవాన్వేషణమునకై పుస్తకభాండాగారమునకు పంపు నప్రస్తుతవిషయములు (side issues) ఇతనికి రుచింపవు. ఇతనికి కావలశిన దంతయు పరీక్షలో తేరినవారి పట్టికలో తన నంబరుండుటయే. ఇట్టిచదువుచేత తన విమర్శనా శక్తిని కృశింపచేసి తన జ్ఞాపకశక్తిని మాత్రము వృద్ధిపొందించినవాడగును.

ఇతరులు చెప్పినది నేర్చుకొనగలిగెను. కాని తనకై తాను నేర్చుకొను శక్తి సంపాదింపడయ్యెను. ఇతరుల సాహాయ్యమే కావలసినవాడు కాని స్వయంసహాయశక్తిని పోగొట్టుకొనెను.

పరీక్షలలో సులభముగా ఉత్తీర్ణులగుటకై చేయు ఉపాయములలో ఇంటియందు బాలురకు పాఠములు చెప్పించుట (Private tuition) యొకటి. పాఠశాలయందు చేయబడు బోధన చాలదనియు దానికితోడు ఇంటియందు పాఠము చెప్పించుట మంచిదనియు తలచి కొంత జీతమిచ్చి ఇంటివద్ద పాఠములు చెప్పింతురు. ఇట్టిది యావశ్యకమనితోపదు. తరగతికి తగినవాడైనపక్షమున పాఠశాలలందు బోధచేయు సంగతులు తెలిసికొని పరీక్షలయందు తేరగలుగును. ఇందుకు బదులు పాఠశాలయందొక బోధకుడును ఇంటియందొక బోధకుడును ఉండుటచేత ఆలోచన యంతయును బోధకులే చేయుట తటస్థించుచున్నది. ఇట్టివారు స్వశక్తులను కోలుపోయి అనంతర జీవనములో పరులనే నమ్ముకొనియుండవలసి వచ్చును. అనంతర జీవనమననేల విద్యార్థిగా నుండునపుడే పైతరగతులలోకి వెళ్ళినపుడు అట్టి బాలురు పడు చిక్కులు అనుభవనీయులకే తెలియును. ఇట్లనుటచేత నింటివద్ద బోధకులుండుటవల్ల బొత్తుగా లాభములేదని చెప్పజాలము. ఒకరిద్దరిబాలురకు తెలియునటు చెప్పుచు వారియొక్క జ్ఞానతేజస్సును వికసింపజేయ నెత్నించుట గొప్పవిషయముకాని పాఠశాలయందుండు విధమున 10, 14 బాలురనుంచుకొని వారికి విద్యంగరపుదురన్న మాట వట్టి బూటకమనియె తలపవలయును. మొత్తముమీద నిది యనావశ్యకమనియు స్వయంసహాయశక్తికి వేరుపురుగనియు చెప్పకతప్పదు.

ఇప్పుడు చేయవలసినదేమి? ప్రతితల్లిదండ్రియు చిన్నిప్పటి నుండియు పిల్లవాండ్రనాలోచించునట్లు చేయవలయును. వింత వస్తువులను చూపి ఆవస్తువులగురించి ప్రశ్నలడిగి వారిని మరల మరల ప్రశ్నలడుగునట్లు చేయవలయును. గోడమీది సాలెపురుగు, పొలములోని పుష్పము, నదిలోని రాళ్ళు మొదలగువానినన్నిటిని చూపి ఈ వస్తువునుగురించియు ఆ వస్తువునుగురించియు వింతసంగతులు కనిపెట్టించుచు వారివిమర్శనాశక్తిని అభివృద్ధిచేయవలయును. ఈవిధముగా పెరిగిన బిడ్డ ఇతర బిడ్డలకంటె మంచిస్థితియందుండును. మనదేశమందు తలిదండ్రులు బాలురు నాటి పాఠములు చదివి నాటి కాపీలు వ్రాసినంతమాత్రముననె తృప్తిపడక వారి అవగాహన శక్తిని బలపరుచుచుండవలయును. ఇట్లు చేయుటచేత విమర్శనాబుద్ధి స్థిరపడెనేని సామాన్యపు తప్పుబోధనయు (Educational stiffening) హానినడపజాలదు. విమర్శనా శక్తిని వికసింపజేయు కిండర్ గార్డన్ బోధనాపద్ధతి మనదేశమునందభివృద్ధి యగుట దేశమునకు శ్రేయస్కరము. ఈపద్ధతిప్రకారము బోధించు బోధకులు దొరకుట దుర్లభము. ఇండియా గవర్నమెంటు వారివలన అమలులోకి తేబడిన నూతనపద్ధతి ప్రకారము ప్రతిపెద్దవిద్యార్థికిని నవాన్వేషణాభ్యాసము (habits of research) కొంచెము కలుగవచ్చును. కాని పిన్నవయసునందే యిట్టిపద్ధతులు అలవడలేని పెద్దవయస్సునందు యెంత శ్రమమీదకాని అలవడుట దుస్తరము. కాబట్టి పిల్లవాండ్ర విషయమై యొక్కువశ్రద్ధతీసికొనవలయును. 'చెట్టయి వంగనిది మానై వంగదు' అను సామెత ప్రకారము

“పిల్లలవిషయము శ్రద్ధతీసుకొంటిమేని పెద్దలు వారంతనే శ్రద్ధతీసుకొందురనుట” నిక్కము.

ఆఱవ ప్రకరణము.

పరిశోధన (**Investigation**.)

సద్బోధనచేత మన గ్రామవాసియందు విమర్శనాభావము పుట్టి ప్రదర్శనశాలయందు పారిశ్రామిక ప్రదర్శితముల (Industrial exhibits) చూచుటచేత నూతనభావములు (ideas) కలిగి, పారిశ్రామికోద్యోగ మనస్కుడై యున్నవాడనుకొందము. ఇతడు వాణిజ్యపరిశ్రమాభివృద్ధి చేయుట దేశాభిమానమని తెలిసికొని తనకును తన దేశమునకును మేలుచేయు కుతూహలము కలవాడై యున్నాడనుకొందము.

వెనుకటిప్రకరణమున ‘విమర్శన’ ‘పరిశీలన’ అనుపదములను వాడితిమి. ఈ ప్రకరణమునందు ‘పరిశోధన’ యనుపదము వచ్చినది. పదములను యేయర్థమునందు ప్రయోగింపబడినది చెప్పుట చదువరులకు కొంతసహాయముగా నుండును. మనమొకయూర నొక పరిశ్రమ పెట్టవలయునని తీర్మానించు కొంటిమనుకొందము. అప్పుడు మనమాయూరికివెళ్ళి అచటనుండు పదార్థములు, రాకపోకల కానుకూల్యములు, జనులు, వారివృత్తులు, వారి నిపుణత మొదలగువాని ముందు తెలిసికొందుము. ఈపని చేయుటకు మనము కన్నులు తెరచి చెవులు మూసికొనక సమస్తము నవలోకించవలయును. లేని యెడల కొన్ని సంగతులు జారిపోవును. ఇట్లతిజాగ్రతగా సంగతులు సేకరించుటను, ‘విమర్శనము,’ ‘పరిశీలనము’ అనిపేరు. వీనినన్నిటిని యోచించి ఇది అనుకూలము ఇదిప్రతికూలము, ఇది మంచిది ఇది చెడ్డదియని నిర్ధారణచేయుటను ‘పరిశోధన’మని పేరు, [illegible] ఉదాహరణము. ఓక గ్రామమునందు [illegible] అనుకొందము. ఆ

ఇట్టి సదుద్యమమునందు తనతోటి గ్రామవాసులను సహాయపడునట్లు ఒప్పించగలిగెనేని; తానొకడే పూనుకొని చేయగల పనికంటె గొప్పదియు నెక్కువ లాభకారియునగు నొకఘనకార్యము నెరవేర్పగలుగుదునను గట్టినమ్మకము కలిగి, పలుకుబడి గలవారిని తన మతమునకు త్రిప్పనెత్నించుచు, గ్రామచావడియెదుటి మఱ్ఱిచెట్టుక్రింది తిన్నెమీద కూర్చొని దేశాభివృద్ధి యెటుచేయనగునా యని మనగ్రామవాసి దీర్ఘాలోచన చేయుచుండును. ఇతని జీవితకాలమునందంతయు ఇట్టి మహోత్కృష్టమైన క్షణము మరియొకటి యుండునా! ఈ క్షణమందితడు భగవత్ప్రేరితమునకై వేచియుండు దీర్ఘదర్శియో (prophet) మతబోధకుడో (Preacher) అవతారపురుషుడో యనదగియున్నవాడు. ఈ క్షణమునందితని హృదయమును త్వరపడచేయునది దేశమును ప్రజలను బాగుచేయు ఆలోచనయేకదా! ఇతడుధ్యానము చేయుచుండినదేది? పొరుగువారి పొలమునకు పారవలసిననీటిని తన భూమికి పారునటుల కాలువకడ్డముగా కట్ట

క్షణమె పోలీసువారు విచారణకు వెళ్ళుదురు. శవము పడియుండు స్థితిగతులను కనుగొందురు. చచ్చినవానికి విరోధులు ఎవరో, విరోధకారణములెట్టివియో తెలిసికొని శవమును పరీక్షకుపంపి మరణకారణములను శస్త్రవైద్యునివల్ల తెలిసికొని ఈసంగతులన్నియు న్యాయాధికారియెదుట పెట్టుదురు. దీనినే ‘పరిశీలనము’ ‘విమర్శనము,’ అనిచెప్పవచ్చును. తరువాత న్యాయాధికారి ఈసంగతులన్నిటిని విని సాక్షులను తర్కించి నిశ్చయమిదియని తెలిసికొని తీర్పుచెప్పును. ఇదియే ‘పరిశోధనము.’ పరిశీలన బాగుగాజరిగినేని పరిశోధన బాగుగాజరుగగలదు. పరిశీలనమువల్ల సంగతులసేకరించుట; పరిశోధనవల్ల ఈసంగతులను జల్లించి నిజస్థితిని తెలిసికొనుట.

వేయవలయుననియా? పొరుగువారి భూమిని అపహరించుటకై వ్యాజ్యము దాఖలుచేయవలయుననియా! కాదు కాదు. తనను పొరుగువారిని ఉమ్మడిగా భాగ్యవంతులను చేసి పేరు ప్రతిష్ట లేని తన పల్లెటూరిని పట్టణవాసముగా చేయునట్టి పరిశ్రామికోద్యమమును స్థాపించుటయే ఇతని ముఖ్యాభిమతము. కాని అట్టి పరిశ్రామికోద్యమ మెద్ది?

మన గ్రామవాసికి ధనసంపాదనయే ముఖ్యమయినయెడల డబ్బుదొరుకు పరిశ్రమను చూపుట అంతకష్టముకాదు. ఈ ప్రయోగమిందుకు (experiment) పనికివచ్చును. ఒక పాలు నెయ్యి రెండు పాళ్ళు కూరపొడిని తీసికొని ఈ రెంటిని బాగుగా కలిపి శెనగగింజలంత మాత్రలు చేసి 'శక్తివర్ధకపు మాత్రలు' అను పేర 50 మాత్రల పెట్టెను 2 రూపాయల కమ్ముటవల్ల డబ్బు రాగలదు. కాని ఇందుకు దేశాభిమాన మేమైనకలదా! ఇట్టి మన గ్రామవాసి కెంతమాత్రము తగదు. ఇట్టివి లాభకరములు కావా యేమి? ఇట్టి యుద్యమములు నిశ్చయముగా లాభకరములేయనుట కొక నిదర్శనమున్నది. ఏమన మనశక్తివర్ధకమువంటి మందులకు అమ్మకముండనియెడల, ప్రకటనలు అచ్చువేయ నొప్పుకొను ప్రతిభారత వార్తాపత్రికయందును అంత పెద్ద పెద్ద ప్రకటనలుండజాలునా? దీనిని చూడగా రెండు విచారవిషయములు తెలుచున్నవి. (1) మనదేశమునందు 'శక్తివర్ధకము' రకముల మందులకంత గిరాకియుండుట యొకటి (2) అట్టి అనుమానాస్పదమగు మందులు ప్రకటనకెక్కుట మఱియొకటి.

మన గ్రామవాసి తన స్వలాభమునే ఆలోచింపడుకాన, త

నకును తన సహచరులకును గౌరవము కలిగించు ఉద్యమము మొదలుపెట్ట కృతనిశ్చయుడై యున్నాడని యనుకొందము. ఇతడు ఏపరిశ్రమ మొదలుపెట్టవలయునో మనము చెప్పజాలము. గ్రామవాసి తన పరిశీలనాబుద్ధిని ఉపయోగించ నిర్ధారణ చేయవలయును. ఎందుకనిన సమయ సందర్భములను స్థితిగతులను బాగుగా నాలోచించినంగాని యిట్టిపని తెగనేరదు. అందునకై ఇట్టి ప్రశ్నలు వేశి చూచుకొనవలయును.

గ్రామమునకును ప్రపంచమునకును ఉండు సంబంధము యెక్కువచేయుట కేమైన సదుపాయములున్నవా? ఈ గ్రామము ముఖ్యముగా సరఫరాచేయగల వస్తువులలో నెద్దియైనను ప్రపంచమునకు కావలశియున్నదా? దీనిసమీపపు కొండలయందును అరణ్యములందును మైదానములందును, అభివృద్ధి చేసిన యెడల లాభమునిచ్చు ఉద్భిజ్జ జంతు, ఖనిజ, పదార్థము లెవ్వియైన కలవా? ప్రకృతము దీనదశయందుండి తగిన సాయముచేత నభివృద్ధికాగల స్థానిక పరిశ్రమ లేమైనకలవా? ఉత్పత్తి చేయు శ్రమను (labour of production) తగ్గించి ఫలితము (Productive out-turn) నధికముచేయు సదుపాయము లెవ్వియైనను గ్రామములోనికి తేగలుగుదుమా? అనుప్రశ్న లెన్నియైనను తోచును. పైవానికన్నిటికిని జవాబులిచ్చుట ఈ పుస్తకముయొక్క యుద్దేశముకాదు. పరిశ్రామికోద్యమమును అభివృద్ధిచేయ దలచువాడు పరిశోధించి ఆలోచన చేయవలశిన యంశములను సూచించుటయే దీని ముఖ్యోద్దేశము.

(1) ప్రదర్శనశాలయందు పరిశ్రామిక మనస్కుడగు మన గ్రామవాసి, చుట్టి చుట్టితిరుగు ట్రాంబడిని చూచియుండవచ్చు

ను. ఈతని గ్రామము రైలుదారికి 10, 11 మైళ్ళదూరమున జనసమ్మర్దమగు ప్రదేశములోనుండు గ్రామమంజరిలో నొకటియై యుండవచ్చును. ఈ గ్రామమునకును రైలుస్టేషనుకును నడుమ 7గ్రామములుండుటచేత ప్రయాణీకులు విధి విరుగడలేక తిరుగుచుండవచ్చును. మూటలు నెత్తిన వేసికొని నడుచు పురుషులు రొండిన బిడ్డలనెత్తికొని పోవుస్త్రీలును, నడుచుటచేత పుళపుళ పొక్కిన పాదములుగల పిల్లవాండ్రును, దారిని కనబడుచుందురు. వాహనమేదైన దొరికెనేని వీరు రెండణాలిచ్చి సంతోషముగ దాని నెక్కిపోదురుకదా! ఈ ప్రయాణీకులేగాక బరువైన సరుకుమూటలు వేసికొని వానిని స్టేషనుకు తీసుకపోవుటయే గొప్పపనిగా తిరుగుచుండు సరుకుబండ్లనేకములుండును. ఇట్టిస్థితియందు ఒక తేలికట్రాంబండి (Tramway) దారినినడుచుచుండెనేని యెంత లాభకరముగానుండును! ఇనుపదారికిది సహకారియు (feeder) ప్రయాణీకులకు మహోపకారియునయి వాణిజ్యవృద్ధికి కారణమగునుగదా! ట్రాంబండిదారి వేసినవారికి అధికలాభముకూడవచ్చును. ఇనుపపట్టాలు వేయుటకంత ధనము వ్యయముకాదు. గుఱ్ఱములుకాని యెద్దులుకాని లాగు 'ఒంటికమ్మి ట్రాంబళ్లు' (monorail tram cars) మొదట, కొంచమెక్కువ ఖరీదయినను మొత్తముమీద చవుకగనుండి ఆవిరియంత్రముతోకాని, విద్యుద్యంత్రముతోకాని లాగబడు తేలికపొగబండ్ల (Light Railways) వరకును యెన్నిరకములబండ్లయినను కలవు. ఇట్టి సందర్భమున ధనముకలవారు కొంచమెచ్చుతక్కువగ నందరును కలిసి ఒక సంఘముస్థాపించిరేని ఈ పనిత్వరగా నెఱవేరవచ్చును. అప్పుడీగ్రామము

లెట్లుమారునో యోచింతము (1) పొగబండివలన నీగ్రామమునకు ప్రపంచముతోటి సాంగత్య మెక్కువయగును. ఫల ధాన్యములు ప్రపంచపు మార్కెట్లు (Markets) లకు సులభముగాను త్వరగాను పోవును. అంతకుముందు నేలమీద నిరుపయోగముగ పడి అడ్డుగానుండిన కలప సులభముగా సాగిపోగలుగుటచేత మంచిఆస్తియగును.

(2) అటుగాక జనసమ్మర్దముకలిగి ధాన్యసంపత్తియుండి వాహకసౌకర్యము (transport conveniences) లేకపోవుటచేత నిరుపయోగముగ పడియుండు కలపనుగలిగిన ఈ గ్రామమంజరి రైలునకు అతిదూరమున నున్నదనుకొందము. నావయాత్రకు యోగ్యమైనట్టి నది యొకటి దీనికి సమీపమున నుండెనేని దానినుండి వచ్చుకాలువ ఈ గ్రామములనన్నిటిని ప్రపంచముతో కలుపును. ఈ కాలువకు కర్చుఅంతగా పనిలేదు. ఒక పడవకు తగినంత వెడల్పుగలిగి రెండేసి ఫర్లాంగులకొకచోట యెదుటిపడవలు దాటుటకు తగినంత వెడల్పుగా నుండునటుల కాలువ మొదట త్రవ్విన చాలును. ఈ పని యొక్క చిన్న జాయింటు స్టాక్ కంపెనీకి సాధ్యముకాకపోదు. దారియందు అరణ్యములుండెనేని కాలువద్వారా కలపను దూలములను నీట తేలాడుచు సముద్రమునకుచేర పంపవచ్చును. ఈ నదీముఖద్వారమున పట్టణమేదియు లేకుండినట్టయిన ఈ గ్రామవాసులొక గ్రామరేవు నేర్పాటుచేయవచ్చును. అదిత్వరలో గొప్ప పట్టణమై సముద్రపునావలు నిలుచు రేవగును.

(3) ఇట్టి వ్యవస్థలు గ్రామవాసికి కొంచెము పెద్దవిగా నుండవచ్చును కాని పారిశ్రామికోద్యమము గల స్వల్పధనికులకు

తగిన చిన్న పరిశ్రమలు కూడకలవు. ప్రదర్శనశాలయందు నీరెత్తుయంత్రమును మన గ్రామవాసి చూచియుండవచ్చును. దీని విషయమంత శ్రద్ధపుచ్చుకోవలసిన తొందర లేకయే పగలంతయు పనిచేసి పైనుండి మంచినీటిధారను ఈ యంత్రమిచ్చుచుండినదిగదా! దీనికిని ముందుకును వెనుకకును ఊగుచు నడుచుచుండు మోటమొద్దకును, యేమి సంబంధమున్నది? ఈ యంత్రమువల్ల వచ్చునీటికిని యేతపునీటికిని సంబంధము బొత్తుగా నుండదుకదా! కాన మన గ్రామవాసియు అతని స్నేహితులును కలిసి ఒకటి రెండు యంత్రములచేత ఎంతమేలు చేయవచ్చును! వీరికి మంచిఊట దొరికెనేని సహకారసంఘము నేర్పాటుచేసి ఒక పంటకాలువ త్రవ్వి దానిచేత ఎక్కువ వైశాల్యమునకు నీటిసరఫరా చేయవీలుండును, ఎడ్లకొనుట ప్రియము. వానిని ప్రతిదినము చూచుకొనుచుండవలయును. వీటి తిండి ఖరీదు యంత్రమునకు వేయు బొగ్గునకు చాలును. ఏలాగైనను కొందరు తెలివితేటలుగలవారు కలిసి కొంచెము మూలధనముగల సహకారసంఘము నేర్పర్చినయెడల నీటిపారుదల పద్ధతి యిప్పటిదానికంటె మంచిస్థితియందుండకపోదు.

(4) వింటిరా! కిఱ్ఱు కిఱ్ఱు మని గానుగశబ్దము వినవచ్చుచున్నది. గిత్తలు చుట్టిచుట్టి నిమ్మళముగా తిరుగుచున్నవి. పిల్లవాడు రాయిప్రక్కన తిరుగుడుకఱ్ఱమీద కూర్చొని గిత్తల తోలుచున్నాడు. గానుగలోని విత్తనములు మెదిగి నూనె మెల్లగా కారుచున్నది. పూర్వకాలమున కీ పురాతనయంత్రము తగియుండెనుకాని ఈ కాలమునకదితగదు. వీనికంటె త్వరగాను తేలికగాను పనిచేయు గానుగలు పెద్ద పట్టణములలోను

చెరసాలలయందును చూడవచ్చును. వీనివలన పని తేలికగా జరుగుటయేగాక నూనెయెక్కువగా నుత్పత్తియగును. ఇట్టి యంత్రమును సంపాదించి పనిచేయుటకు మూలధనము కొంచెమేచాలును. కావున నొక చిన్నసహకార సంఘమేర్పడి గాండ్లపనిని (తెలుకులపని) మంచి పరిశ్రమక్రింద అభివృద్ధిచేయవచ్చును.

(5) ఆవీధియందు సాలెవారు కుంచెలతో పడుగులు సాగదీయుచు శ్రమపడుచున్నారు. తరువాత యీ పడుగులను పురాతనపు మగ్గముల మీదికెత్తి నేతమొదలుపెట్టుదురు. కూలివారు తక్కువకూలికి పనిచేయుచున్నారు. వీరికిచ్చుకూలి వీరితిండికేచాలదు. కూలి యింత చౌకయయినను ప్రత్తి సమీపపుపొలములలో పండుచుండినను ఆగ్రామయువతి మాంచస్టర్ బట్ట కట్టుకొనియున్నదే! ఇదెందుకు? సాలెవారు కాలమునకు తగినవారు కాక వెనుకపడియుండుటయె కదా ముఖ్యకారణము. ఇటుగాక తెలివితేటలు ఉద్యమాసక్తియు కలవారు పనిచేసిరేని, ఆయాస్థలములందు నేతపరిశ్రమను కాలానుగుణ్యముగ మరల క్రమపరచి విదేశపుపోటీని లక్ష్యము చేయకుండునటుల కావలసిన సరుకును సరఫరా చేసియుందురుకదా! ఇట్టివారెక్కడ దొరకగలరు!

(6) పశువు లపరిమితముగా నుండు జిల్లాలయందు తోళ్ళ ఉత్పత్తి అధికముగనుండును. ఇప్పుడీతోళ్ళన్నియు విదేశములకువెళ్ళి లాభమంతయు వారికే ఇచ్చుచున్నవి. ఇట్లెందుకు జరుగవలయును? తోళ్ళుతీయు జిల్లాలయందే వానిని పదును చేసి మనకెక్కువగు చర్మముల నేల యెగుమతి చేయరాదు?

మంచితోళ్ళ కారుఖానావల్లను, చర్మపుసరుకులు తయారుచేయుటవల్లను లాభము తప్పక వచ్చునుకదా! కాబట్టి ఒక సహకారసంఘమేర్పడి తోళ్ళ నన్నిటిసికొని మంచి పద్ధతిప్రకారము పదునుచేసి చర్మపుసరుకులను తయారుచేయుటకు తగినసాధనసామాగ్రిని సంపాదించి మాదిగవాండ్రను కొందరిని సరియైన తనిఖీక్రింద నేర్పాటుచేసి, ఆయా భాగములకు కావలశిన చర్మపుసరుకులనేగాక, ఇతరభాగములకును ఇతరదేశములకును సప్లయిచేయుటకుగాను నాణ్యమైన సరుకులను తయారుచేసెనేని ఈ సంఘమునకు యెంతయైనను లాభమువచ్చును. ఆజిల్లాకిది మహోపకారము చేసినదగును.

(7) బర్మాలోని ఆవిరి రంపపు యంత్రములకు మంచిలాభమువచ్చుచున్నది. మన దేశమునందు ఇప్పటికిని చేతిరంపములే పనిచేయుచున్నవి. నిస్సందేహముగా చౌకయేగాని కలప సప్లయి యెక్కువగనుండి దానిని సాగించుటకు తగిన సౌలభ్యములుండుచోట ఆవిరి రంపపు యంత్రములే యెక్కువచౌకగానుండును. ఇంతేగాక కోతబల్లలను సులభముగా యెత్తి పెట్టి కట్టలుకట్టవచ్చును గనుక వాని యెగుమతిచేయుట సులభము. కాబట్టి గ్రామసమీపమున అరణ్యములుండి సాగించుటకుతగిన సౌకర్యము (వాహన సౌకర్యములు) లుండెనేని మన గ్రామవాసి సహకారసంఘమొకదానిని యేర్పాటుచేసి ఆవిరి రంపపుయంత్రములచేత పని చేయించినయెడల ఆతను యెక్కువకలప యెగుమతిచేసి మంచిలాభము సంపాదించినవాడగును.

(8) ఇంతవరకును అచ్చపు పరిశ్రామికోద్యమముల గురించి చెప్పితిమి. మనగ్రామవాసి తనకును తన దేశమునకును

లాభమునిచ్చి మేలుచేయునట్టి మరియొక రకపు జాయంటుస్టాకు కంపినీలను యేర్పాటుచేయవచ్చును. ఇదియే గ్రామబ్యాంకును యేర్పాటుచేయుట. ఇట్టిది బ్యాంకియొకటి యుండి సరియయిన పద్ధతిప్రకారము జరుగుండినట్లయిన అది మంచి లాభదాయకమగుటయెగాక జిల్లాలో నుండువారినందరిని దురన్యాయమగు వడ్డీవ్యాపారపు ఆపదలనుండి రక్షింపజాలును. ఇట్టిబ్యాంకునకె అప్పుతీసుకొను వారందరు వత్తురు. దుర్వ్యయము చేయువారను కారణముచేత ఈ బ్యాంకు యెవరికి అప్పుయియ్యకూడదు. అట్టివారలు మాత్రమే సాహుకారులవద్ద అప్పుతీసికొనుటకు వెళ్లుదురు. ఈ బ్యాంకులు ఇతరదేశములందెంతపని చేయుచున్నవో వినినవారలకె తెలియును.

ఇంతవరకును పరిశ్రామికాభివృద్ధియందు యెట్టిసులభసాధ్యములున్నవో వానిని గురించి తప్సీళ్ళలోకి దిగకుండ పైపైన కొన్ని ముఖ్యాంశములను చెప్పితిమి. మరికొన్ని విషయముల నాలోచింతము. గ్రామము వెనుక కనబడు కొండలయందు రాగిగాని ఇనుముగాని నేలబొగ్గుగాని మరియె ఇతరఖనిజ పదార్థములు [illegible] మనకు తెలియకయుండవచ్చును. అట్టి స్వభావ సంపదను బయటికి తెచ్చుటకు మంచి తెలివితేటలు గల నైపుణ్యులు కావలయును. ఇతడెక్కడ దొరకగలడు? ఈ విషయమునకూడ మన గ్రామవాసి దేశమునకు మేలు చేయవచ్చును. తన కుమారుని కచ్చేరియుద్యోగమునకు గాని వకీలుపనికిగాని పంపుటకు బదులు ప్రకృతిశాస్త్రజ్ఞానము కలిగించి భూమియందు దాగియుండు స్వభావసంపదను వెతుక బంపవచ్చును. నేలబొగ్గుగనికి సమీపమున ఇనుపగనిని కనిపెట్టినవాడు దొర

ఉత్తమునకు యెక్కువ శివిల్యాధికారి తెచ్చిన యుద్యోగస్థుని కంటెను, ఉన్నత న్యాయస్థానమునందు మంచి వక్తయను పేరుపొందిన వకీలుకంటెను దేశమునకు యెక్కువ మేలుచేసిన వాడగును. మనగ్రామవాసియొక్క కుమారుడు తెలివితేటలు గలవాడనుకొందము. వీనిని మనదేశమున ప్రకృతిశాస్త్రవిద్యయందు బి. యస్. సి. (B. Sc.) వరకు చదివించుటకును, అటుతరువాత అతనిని విదేశములకు పంపి అచట ఖనిజశాస్త్రము (Mineralogy) ఎలక్ట్రికల్ యింజనీరింగు (Electrical Engineering) నేర్పించుటకును కావలసిన ద్రవ్యమును మనస్థైర్యము మాగ్రామవాసికి ఉండినయెడల ఆచిన్నవాడు మనదేశమునకు వచ్చి తనకును తన దేశమునకును లాభమునిచ్చు ఘనకార్యము నొకదానిని చేయుట అంత అసాధ్యము కాదు.

అదృష్టవశమున ఇట్టి విద్యార్థులకు సాయము లేకుండలేదు. మనదేశమునుండి యూరోపునకు వెళ్ళి యెద్దియైన నొకపరిశ్రామికవిద్యను నేర్చుకొనుటకై యేటేటను ఒక విద్యార్థివేతనము ఇండియా గవర్నమెంటు వారు ఇచ్చుచున్నారు. కడచిన అయిదు సంవత్సరములందు విద్యార్థివేతన దారులు (1) నేత, (2) చర్మపు పరిశ్రమ, (3) రంగులువేయుట, తెలుపుచేయుట, ఛీటీగుడ్డలు తయారుచేయుట మొదలగువానికి సంబంధించిన రసాయనశాస్త్రము (4) సబ్బుచేయుట (5) లోహశోధనశాస్త్రము (Metallurgy) అను 5 పరిశ్రామిక విద్యలను చదివిరి.

దొరతనమువారు యేటేట నిచ్చు నొక విద్యార్థివేతనము 33 కోట్ల భారతీయుల పరిశ్రామికత్వమునకు చాలదుకాన

దేశాభిమానముగల కొన్ని సంఘములు ఈ పనికి తోడుపడుటయెంతయు తగియున్నది. ఇందుకుతోడు విద్యార్థులై విదేశములకు వెళ్ళి వారలకు ప్రతిఫలము కోరకయే సాయముచేయు యుదార మహానుభావులుకూడ కొందరిపుడు బయలుదేరుచున్నారు.

ఇట్టి సంఘములలో ముఖ్యమైనది హైందవులయొక్క శాస్త్రీయ పరిశ్రామిక విద్యాభివృద్ధి సంఘము (Association for the advancement of scientific and industrial education of Indians). దీని కార్యస్థానము కలకత్తాలోనున్నది. ఇది సంవత్సరమునకు సుమారు 40 మందిని ఇంగ్లండు, జపాను, అమెరికా, ఫ్రాన్సు, జర్మని, స్వీడన్ మొదలగు దేశములకు పంపుచున్నది. ఇది 1904 సంవత్సరమున స్థాపింపబడినది. దీనికి అనేకమంది పెద్దమనుష్యులు పోషకులు. గవర్నమెంటు ఉద్యోగస్థులు సాయముచేయుదురు. బెంగాల్ గవర్నమెంటువారు సంవత్సరమునకు 5000 రూపాయలు విరాళమిచ్చుచున్నారు. తగిన విద్యార్థులను యూరోపు అమెరికా జపాన్ మొదలగు విదేశములకు పంపి శాస్త్రీయ కళావిద్యల నభ్యసించుటకు కావలసినసాయము వారికి చేయుటయే దీని ముఖ్యోద్దేశము. విద్యార్థివేతనముల వితరణయందు ఈ సంఘము జాతి మత వివక్షత చేయుటలేదు. మొదటి సంవత్సరమున పంపిన ఆరుగురిలో నొకడు బంగాళీ మహమ్మదీయుడు, ఒకడు బెహారీ మహమ్మదీయుడు, ఒకడు స్వదేశక్రైస్తవుడు, ముగ్గురితర జిల్లాలనుండి వచ్చిన భారతీయులు. ఈ విద్యార్థివేతనమున కర్హుడగుటకు యఫ్. ఏ. (F. A.) పరీక్షయందు తేరియుండవలయును. లేదా కనీసము

మూడు సంవత్సరములైనను సిబ్‌పూరు ఎంజనీరుంగు కాలేజీ యొక్క (Sibpur Engineering) ఉమేదువారీశాఖ (apprentice department) యందుండి యుండవలయును. పరిశ్రామిక విద్యార్థులు అమెరికా యూరోపులందుండు కాలమున నెలకు 100 రూపాయిల వేతనమిత్తురు. జపానుకు వెళ్ళినవారలకు ఖర్చు తక్కువగనుక 50 రూపాయిలు మాత్రమే యిత్తురు. ప్రకృతిశాస్త్రవిద్యార్థులకు ఇంతకంటె యెక్కువ వేతనములు దొరకును. 1911 వ సంవత్సరము మార్చినెలతో అంత్యమైన వివరణపు పట్టిక చదువుట కెంతో ముచ్చటగనున్నది. (1) దీనిని బట్టి చూడ ఈ సంఘము యేటేటను విద్యార్థులను విదేశములకు పంపుటయేగాక మనదేశమునందు వ్యవసాయపు ప్రయోగముల నెన్నియో చేయుచున్నది. దేవఘుర్ (Deoghar) వద్ద వ్యవసాయపు సెటల్‌మెంటు (Agricultural Settlement) ఒకటి స్థాపింపబడినది. ఇక్కడ 40000 బైగాల భూమిని 300 వాటాదారులు సాగుబడి చేయుచున్నారు. రస్తాలు వేయబడుచున్నవి. వంతెనలు ఇండ్లు కట్టుచున్నారు. ఒక పెద్ద తోటనువేసి అనేక హర్మ్యములను కట్టియున్నారు. వ్యవసాయకళాశాల (Agricultural College) నొకదానిని కట్టదలచి యున్నారు. ఇచ్చట తరిబీతయిన విద్యార్థులు గొప్ప సాగుబడిపనులను నిర్వహింతురని ఆశపడుచున్నారు. (2) ఇదిగాక పెన్సళ్ళు, గుండీలు, గొడుగులు మొదలగు వానిని తయారుచేయుటకు లఘుపరిశ్రమాభివృద్ధి సంఘము (Small Industries Development Company) అనుపేర నొక కంపెని యేర్పాటు చేశియున్నారు. దీనికి కావలసిన కట్టడములు పూర్తియయినవి. యంత్రములు

పెట్టి పనులు ప్రారంభించినారు. ఈ సంఘపు టుద్యోగస్థుల యందుండు నిపుణులొక కమిటీగ నేర్పడి ఈ క్రింది పరిశ్రమలను పరిశ్రామికులకు సిఫారసుచేశి యున్నారు. అగ్గిపుల్లలు, గుండుసూదులు, పారలు, గొడుగుచట్రములు, కత్తులు, కత్తెరలు, మొదలగు ఇనుపసామానులు, సబ్బులు, గుండీలు, కొమ్ముదువ్వెనలు, గాజు సామానులు, ఎనామల్, పింగానిసామాను, పెన్సళ్ళు, చర్మము, రంగు, ద్రావకములు మొదలయినవి. (3) ఈ సంఘమునారొక గొప్ప టెక్నికల్ కాలేజిని (Technical College) స్థాపింపదలచి దొరతనమువారికి వారి అభిప్రాయములను తస్సీలుపట్టికతోసహా పంపగా వారియుద్యమములను అంగీకరించి తగిన చర్యనుపుచ్చుకున్నారు. (4) అన్నివిషయములకంటెను విదేశములనుండి తిరిగి మనదేశములకు వచ్చినవారి చరిత్ర మిక్కిలి ముచ్చటైనది. విదేశమునకు వెళ్లివచ్చినవారు మన దేశమున నిరుపయోగులుగ నున్నారని రెండవ ప్రకరణమునందు చెప్పితిమి. ఈ సంఘమువారివలన పంపబడినవారటు కాదు. వీరి నేరికొనుటయందు సంఘమువా రెక్కువగజాగ్రతనున్నారనుట స్పష్టము. ఎఫ్. ఏ. పరీక్ష యయినవారికిని కనీసము మూడు సంవత్సరములు సిబ్‌పూరు ఎంజనీరుంగు కాలేజిలో చదివినవారికి మాత్రమే వేతనములిచ్చుటచేత పనికిరానివారిక్కడనే నిలిచిపోవుచున్నారు. ఈ సంఘపు కార్యదర్శిగారు వ్రాశిన యుత్తరమునుబట్టి చూడగా అరువదియైదుగురిలో నలువదిమందికి 150 మొదలు 550 రూపాయలవరకు జీతముగల మంచి యుద్యోగములు దొరికినవని తెలియుచున్నది. వీరి

లో కొందరు బెంగాల్ ఒరిస్సాలోని తోళ్ల కారుఖానాలను (tanneries) పెద్ద పెద్ద సబ్బుయంత్రశాలలను నడుపుచున్నారు. కొందరిని దొరతనమువారు పట్టుపురుగు పెంపకము (Sericulture) వ్యవసాయము పారిశ్రామిక రసాయనశాస్త్రము (Agricultural chemistry) మొదలగువానియందు నియోగించియున్నారు. మెకానికల్ యింజనీరులు గాను (Mechanical engineers) ఎలెక్ట్రికల్ ఎంజనీరులు గాను కొందరున్నారు. మరికొందరు బెంగాల్ టెక్నికల్ స్కూలునందు (Bengal Technical Institution) ఉన్నతోపాధ్యాయులుగ నున్నారు. మిగిలినవారు స్వంతముగా నేదోయొక పరిశ్రమయందు పనిచేయుచున్నారు.

ఈ విధముగా పనిచేయునది బంగాళాదేశపు సంఘమొకటియే (Bengal Association) కాదు. మదరాసులోని జాతీయధన పారిశ్రామిక సంఘము (National Fund and Industrial Association Madras) ఇట్టిపని కొద్దిగా చేయుచున్నది. ఇండియాయందుండు దొరతనమువారి యింజనీరింగు కాలేజీలోను, బొంబాయి విక్టోరియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూటులోను మంచి కళావిద్య (Technical education) నేర్పుచున్నారు. కాని ఇక కొన్ని సంవత్సరములవరకు నూతన పద్ధతుల ప్రకారము వర్తకమును మ్యానుఫ్యాక్చర్లను (Trade and manufactures) నేర్చుకొనుటకు మన దేశీయులు విదేశములకు వెళ్ళకతప్పదు. దీనికంతయు ధనము ముఖ్యావశ్యకము. ఇప్పుడు మిక్కిలి అల్పసంఖ్యాకులు మాత్రమే వారియొక్క ధారాళమును చూపియున్నారు. ఇంకను యెంతమందియో ధారాళము చూపినంగాని ఇట్టిపనులు కొనసాగవు. ఈ విషయమై బెంగాల్ సంఘము కార్యదర్శిగారు

పరిశ్రమస్థాపనవిషయమై మన దేశీయులు విముఖత్వము చూపుచున్నారని యతృప్తిపడుచున్నారు. కాని యిట్టియేకాగ్రచిత్తులగువారికి (Earnest minded men) అతృప్తి కలుగకపోదు. అయిన నీ యల్పసంఖ్యాకులు చేసినదానిఁబట్టియే పరిశ్రమాభివృద్ధివిషయమున మన ఇండియాను బహూకరించవలసియున్నది. ఈ యల్పారంభములను వృద్ధిచేసి ప్రతిజిల్లాయొక్క స్వాభావిక సంపదను జయప్రదముగా పెంపొందచేయుటకు చిన్నవయస్కులగు భారతీయులు శీఘ్రకాలములో బయలుదేరుదురుగాక.

ఇపుడొక హెచ్చరిక చేయవలసియున్నది. వెనుకటి ప్రకరణమునందు ప్రతిపారిశ్రామిక దేశాభిమానికి పారిశ్రామికోద్యమములందు పిరికితనము తగదని చెప్పితిమి కాని ఇప్పుడు దుడుకుతనము కూడదని చెప్పవలసియున్నది. ఒక పరిశ్రమ బాగుగా జరుగునని వట్టి నమ్మకముమీద జాయింటుస్టాకు కంపెనీ యేర్పాటుచేయకూడదు. ఏమనిన ఆపని చెడిపోయి వాటాదారులకును తనకును నష్టమువచ్చునేని ఈ దేశాభిమాని తనజిల్లాకు మహాపకారము చేసినవాడగును. ఒకవేళ ద్రవ్యనష్టమంతయు తనకే వచ్చినను పరిశ్రమలందు నిరుత్సాహము కలిగించుటకు ఒక పారిశ్రామికోద్యమము చెడిపోయినదన్నమాటయే చాలును. ఇతరులధనముకూడ పెట్టుబడిలోనున్నప్పుడు పరిశ్రమలవిషయమున నతిజాగ్రతగా నుండవలయునని వేరుగా చెప్పపనిలేదు. ప్రతి యుద్యమమునందును అపాయము కొంతయుండక తప్పదు. ఎందుకనిన మన మనుకొనని కష్టములు తలచనిచిక్కులు వచ్చుచునేయుండును. కాని సబబైన నష్టము

నకు సంసిద్ధులగుట యొకటి. జూదమువంటిపనికి పూనుకొనుట మరియొకటి. అన్ని దేశములందును పరిశ్రామికత్వము మేల్కాంచునపుడు అతిలాభపు పిచ్చిపట్టినవారు కొందరు బయలుదేరి వెఱ్ఱి వెఱ్ఱి పన్నాగములు పన్నువారుండకతప్పదు. 1720 సంవత్సరమున సౌతుసీస్కీము (South Sea Scheme) బయలుదేరినకాలమున ఇంగ్లండునందు సీసమునుండి వెండితీయుట, స్పైన్ దేశమునుండి గాడిదల నెగుమతి చేయుట, మొదలైనట్టి వెఱ్ఱిపరిశ్రమలు బయలుదేరి నష్టముకలిగించినవి. కాబట్టి మన పరిశ్రామికులు జాగ్రతగ నుండవలయుననుట స్పష్టము. తనకును తన దేశమునకును లాభమునిచ్చు వ్యవస్థ అతనికి తోచెనేని తనతో చేరిన వారందరితోను పలుమారు యోచనచేసి తానును తప్సీలుగా దాని నాలోచించి, ఉచితమైనయెడల యొకనిపుణుని (expert) సలహా తీసికొని, ఉద్యమమును నెరవేర్పు దారి కనపడెనేని తరువాత దాని నారంభించి, తప్పక జయప్రదము కావలయునను దృఢచిత్తముతో పనిచేయవలయును.

ఇంతవరకు చెప్పినదానినిబట్టి చూడ పరిశ్రామిక కార్యములన్నియు పల్లెటూరి వారలకేగాని పురనగరవాసుల కావశ్యకము కాదని చదువరు లర్థముచేయవచ్చును. ఇది నిజము కాదు. గ్రామములందు జనులకు సాధారణముగా ప్రపంచమే తెలియదు. వీరి ప్రపంచజ్ఞానమంతయు తమ గ్రామముతోను అదియుండు తాలూకాతోను ముగియును. ఒకవేళ జిల్లా ముఖ్యపట్టణమును దాటినా అది మిక్కిలి అరుదైనవిషయము. కావున గ్రామవాసులకు యేది యెక్కడయుండునదియు తెలియదు కనుక ఈ సంగతులన్నియు కేవలము గ్రామవాసులకే అన్వ

యమగునట్లు చెప్పబడియున్నది. మన దేశములోని కొన్నినగరములందిప్పటికే పరిశ్రామికపుపనులు బాగుగ జరుగుచున్నవి. పరిశ్రామిక ముఖ్యస్థానములగు పశ్చిమదేశమునుండి యయినను నూతనముగా నొకడు హుగ్లీనదిమీద కలకత్తాకు ప్రయాణముచేసెనేని నదికిరుప్రక్కలనుండు పొగగొట్టములగుండ మబ్బువలె నల్లగవచ్చుపొగను చూచి పరిశ్రామికౌన్నత్య మీనగరమునకు కలిగినదని తప్పక తలచును. ఇటులే పడమటిభాగమునసుండు బొంబాయియందును దానిసమీప పట్టణము లందును పరిశ్రామికౌన్నత్యము కనబడుచున్నది.

ప్రత్తి ఉన్ని మిల్లులచేతను సబ్బు చర్మపు పరిశ్రమలతోను ప్రసిద్ధిచెందిన కాన్పూరునగరము ఉత్తరభాగమున నున్నది.

పెద్ద పెద్ద పరిశ్రమలు ఇట్టి పట్టణములందే జయప్రదముగా జరుగునుగాని పల్లెలయందు జరుగవు. ఎందుకనగా విద్యావంతులిచట యెక్కువగనుందురు. జనుల జీవనప్రమాణము లేక జీవమానము (Standard of living) ఇచట ఎక్కువగ నుండును. ఇచట నైపుణ్యముగల పనివారు దొరుకుదురు. తరిబీతువల్ల వీరిని మంచి కుశాగ్రబుద్ధికలవారినిగా చేయవచ్చును. ఇచట ఇండ్లు షాపులేకాక వీధులుకూడ విదేశపువస్తువులచేత నిండియుండును. ఇట్టి అనుకూలములుగల పట్టణములందే వివేకముగల పురజనులు పరిశ్రామిక వాణిజ్య ఘనకార్యములందు భాగస్తులుగానో వ్యవస్థాపకులుగానో పనిచేసి, ఇతరజాతీయులకు సాధ్యమగుపనులు భారతీయులకుకూడ సాధ్యమగునని చూపుటకు దృఢనిశ్చయులై యుండగలరు.

గ్రామవాసులమాట యట్లుండనిత్తుము. పురవాసియొకడు

ఇంట కుర్చీమీద కూర్చొని నలువంకలు చూచినాడనుకొందము. ఇచటను, అచ్చటను, అంతటను విదేశవస్తుకపుగుర్తు లేకనబడునుకదా! అతనిపక్కనుండు దీపము జర్మనిలో చేయబడినది. దానిచిమ్ని ఆస్ట్రియాలో తయారైనది. అందులోని నూనె రష్యానుండివచ్చినది. ఈ దీపమునువెలిగించు అగ్గిపుల్లలు జపానులోనో స్వీడనులోనో చేయబడినవి. అతని బల్లమీద టిక్కు టిక్కుమను గడియారము అమెరికాలో తయారైనది. జేబులోనిది జెనీవా (Geneva) నుండివచ్చినది. అతడు వ్రాయు సిరా లండనులో చేయబడినది. పాళీలు బర్మింగుహామునుండి వచ్చినవి. అతని పెన్సిల్ బవేరియాలో చేయబడినది. వీపుమీదనుండు కోటుబట్ట యార్కుషైరులో నేయబడినది. మేజోళ్ళు జర్మనీనుండి వచ్చినవి. అతని భార్యవాడుచుండు కత్తెర షెఫీల్డులోనో జర్మనీలోనో తయారైనది. ఆమెకత్తిరించు బట్ట మాంచెస్టరునుండియు, కుట్టుసూది బర్మింగ్‌హామునుండియు, ఆమె రవికలోని పట్టు ఫ్రాన్సునుండియు వచ్చినవి. పిల్లవాడు కొరుకుచుండెడి బిస్కటు రీడింగు (Reading) లోను బిస్కట్లతట్ట స్టాఫర్డుషైరు (Stafford shire) లోను, ప్రక్కనుండు సోడానీళ్ళలోటా ఆస్ట్రియాలోను తయారైనవి. గోడకుండుపటములు జర్మనీలో తయారైనవి. దాని చట్రములోని మరమేకులు బర్మింగుహామునుండి వచ్చినవి. ఇట్టి పట్టీని యెంతయినను పెంచవచ్చును. కాని మనమెంతవరకు ఇతరదేశముల నమ్ముకొనియుండువదియు రూఢిగాచూపుట కింతమాత్రము చాలును. కావలశినయెడల మరియొక యుదాహరణ మాలోచింతము, పాఠశాలలకు విడుచుసమయమున ఛదువరి ధారిప్రక్కను

వెళ్ళుచున్నాడని యనుకొందము. ఒక్కొక బాలుని చేతిలోను వానిపుస్తక భాండాగారమంతయు నుండును. మొదటిపాఠము, లెక్కల మొదటిపుస్తకము, భూగోళపు మొదటిపుస్తకము, పలక, ఆరుపైసల యెక్సర్సైజు బుక్కు. ఈ బుక్కును పరీక్షించిచూచినయెడల అట్టమీద 'ఆస్ట్రియాలో చేయబడినద'నియుండును. బుక్కుపైన జార్జిచక్రవర్తి బొమ్మయు క్రింద 'ఆస్ట్రియాలో చేయబడిన' దనియు ఉండుట మిక్కిలి అసంగతము. మనఇండియాదేశపు స్వాభావసంపదయేమి? మనపిల్లల యెక్సర్సైజుబుక్కులు ఆస్ట్రియానుండి వచ్చుటయేమి? యెక్సర్సైజుబుక్కులు స్వల్పవిషయములు కాని మనదేశపు కాకితపుపరిశ్రమ మిక్కిలి దీనదశయందున్నదని తప్పక సూచింపుచున్నవికదా! బెంగాలునందు కాకిత పరిశ్రమ కొంత అభివృద్ధి చెందినది కాని 1903-04 సంవత్సరమున చెన్నపట్టణమునకు వచ్చిన ప్రదర్శితములనుబట్టి చూడగా బజారులో సాధారణముగాదొరకు బాదామికాకితముకంటె అవి శ్రేష్ఠమయినవికావు. మంచి కాకితపు యంత్రశాలలకు ప్రతికోస్తాయందును కావలసినంత గిరాకియున్నది. ఈ పరిశ్రమ బాగుగజరిగెనేని విదేశీయులు మనతో పోటీకి వచ్చి మనకు కాకితములు సప్లయి చేయజాలరు. ఇప్పటికీ విదేశపు యెగుమతులను చాలచెప్పియున్నాము. ఇంకను ఉదాహరములు కావలయునేని యే బజారైనను, యే యూరోపియనుల షాపైనను చివరకేవీధియైనను చూపగలదు.

కావుననిట్టిస్థితిని బాగుచేయుటకు సర్వవిధములైన సత్ప్రయత్నములు జరుగవలశియున్నవి. ఇట్టి యుద్యమముల నిర్వ

హించుటకు పురవాసులగు దేశాభిమానులు మొదలుపెట్టవలయును. క్రొత్త పదార్థముల నుత్పత్తి చేయుటకు సమకట్టవలసినవారు పురవాసులే. ఈ విషయమునందు భారతజాతీయ మహాసభ పరిశ్రామిక ప్రదర్శనముల నేర్పరుచుటయందు మిక్కిలి మంచిపనిచేసినది. దీని సభ్యులలో కొందరు ఇంతటితో నిలువక క్రొత్త పరిశ్రమల నిండియాలోనికి తెచ్చువిషయమున వానియందు భాగస్థులై స్వయముగా పనిచేయుట యుత్తమోత్తమమని తోచుచున్నది. ఎందుకనిన ఇండియాకు సరుకులు దిగుమతిచేయుట లాభమైనయెడల సరియైన ఆర్థికశాస్త్రపద్ధతుల ప్రకారము (Under truly economic conditions) ఆ వస్తువులను మన దేశమునందే తయారుచేయుట యెక్కువ లాభకరముగానుండి తీరవలయునుకదా.

ఇంతవరకు జరిగిన పని మొత్తముమీద బాగుగనేయున్నది. ఇది ప్రారంభదశ కనుక నింతకంటె యెక్కువజరుగుట కష్టము. **1903-04** వ సంవత్సరమున మదరాసునందు జరిగిన ప్రదర్శనముచూచినవారికి పరిశ్రామికోద్యమములందు ఇండియా యింతవృద్ధినొందినదా యని యాశ్చర్యము కలిగినది. ఈ ప్రదర్శనమువల్ల ఇండియాదేశము ప్రతి పరిశ్రమయందును మంచిపదార్థముల చేయగలిగినదని స్థిరపడినది. కాని చేయవలశినదింకను చాలనున్నది. తాతా కంపెనీవారు (Tata Company) ధైర్యముతో పూనుకొనిన ఇనుము ఉక్కు పరిశ్రమ అభివృద్ధికావలయును. గాజుయంత్రముల స్థాపనకావలయును. జలపాతములను స్వాధీనపరుచుకొనవలయును. అన్నిపరిశ్రమలు మహోత్కృష్టదశకు రావలయును. అనగా మన దేశములో కావలశినపదార్థములన్నియు సాధ్యమైనంతవరకు మనదేశమునందే చేయగలిగినపుడుకదా భారతమాతకు మహోచ్ఛదశవచ్చును (Golden age). ఈ యుద్దేశము మిక్కిలియుత్కృష్టమాయినది. దీని నెరవేర్చుటయందు యెంత స్వల్ప సహాయముచేసిన పురవాసియైనను దేశమాతయొక్క మన్నన కర్హుడగును.

ఏడవ ప్రకరణము.

భారతీయ కళ (**Indian Art.**)

మన గ్రామవాసి తన గ్రామమునకెటుల పరిశ్రామికలాభము కలిగింతునా యని యోచించుచుండగా, మనము భారత కళాస్థితిని గూర్చి కొంత ప్రసంగింతము.

కళయనగా విద్య. కాని గృహనిర్మాణము, కమ్మరము, వడ్రము, చిత్రలేఖనము, మొదలుగునవి కళల యందు చేర్పబడినవి. వీనిలో నన్నిటియందును గృహనిర్మాణము లేక వస్థుశాస్త్రము ముఖ్యమైనది. ఈ కళయందు మనదేశము శతాబ్దములనుండి వన్నెకెక్కినది. ఉత్తరదేశమునందుండు మసీదులును దక్షిణభాగంబుననుండు దేవాలయములును, ప్రపంచ వైచిత్రియములలో చేరినవి. కాన వీనిం జూచుటకు విదేశీయులెందరో మనదేశమునకు వచ్చుచుందురు. ఈ కళాకౌశల మిప్పటికిని రాళ్ళను మలుచు కూలీలయందును, చిత్రకారుల యందును కనబడుచునేయున్నది. కాని పైని చెప్పబడిన దేవాలయములు కాని మసీదులుగాని దూరదేశములకు సాగిపోవు సామాగ్రులుకావు. కావున నివి ఎంత మంచివైనను దూరదేశములందమ్మకమగునవికావు. కాబట్టి ప్రస్తుతాంశమగు వాణిజ్యవిషయమున

కివికొంచెమైనను పనికిరావు. ప్రకృతవిషయము చర్చించుటయందు కళను రెండు భాగముల క్రింద ఆలోచించవలసియుండును. బొమ్మలు చిత్తరువులు మొదలగు అచ్చుపుకళ మొదటిది. కలప చెక్కుట దంతము చెక్కుట, లోహపాత్రలమీదను బట్టలమీదను నక్షీపనిమొదలగు వానిచే చూపబడుకళ (అనగా పరిశ్రమలమీద చూపబడుకళ (Industrial art) పరిశ్రామిక కళ). రెండవది: పరిశ్రామికపదార్థములమీద అలంకారముగా చిత్రించుట విషయమునందు భారతీయకళ ఉన్నతస్థితియందున్నది కాని బొమ్మలను చిత్రలేఖనములనుబట్టి చూడ భారతీయకళ దీనదశయందున్నట్లు విశదముకాకమానదు.

మొదట చిత్రకళ (Pictorial art) నుగూర్చి యోచింతము. ఇండియాయందు చిత్తరువులు వ్రాయుటయే జీవనోపాయముగా గల చిత్రకారులందరు సామాన్యముగా మనుష్యుల ప్రతిమలనే (Portraits) వ్రాయువారు. తమ పూర్వీకులు కట్టినఇండ్ల గోడలమీద తమ పటములను చూడవలయునను ఇష్టముకలవారైన రాజులయొక్కయు జమీందారుల యొక్కయు పటములు వ్రాసి ఈ చిత్రకారులు తిండికి సంపాదించుకొనుచుండిరి. ఇట్టి పటములు సాధారణముగా కళా కార్యములలో (Works of art) చేరవు. ఎందుకనగా ముఖవర్చస్సు లేక చెక్కబొమ్మలవలె కళావిహీనమై యుండినవి. ఈ పటములందు ఆమనుజుని పోలికయుండి ఆ రుమాల ఆ జల్తారుకోటు డాబుగా పటములందు కనపడెనేని ఇదియే చాలునని పటములనుగ్రహించి గోడలమీద వ్రేలాడ గట్టుచుండిరి. కళాకౌశలముగల చిత్రకారుడెచటనైన నుండిన నుండవచ్చు

నుకాని ప్రదర్శనములకు వచ్చు బొమ్మలను, నాటకపు తెరమీది ప్రతిమలను, హైందవుల షాపులలోని పటములను మన ఇండ్లలోని పటములను చూచినవారికి మన దేశపు చిత్రకళ(Indian Pictorial art) మెప్పువడయుటకేమాత్రము తగినదికాదని తప్పక తోచును. పది సంవత్సరముల నాటికంటె నిప్పుడీకళ కొంచమభివృద్ధిచెందినది. కొన్ని సంవత్సరముల క్రిందట భారతీయ ప్రదర్శితము లన్నియు నవ్వుపుట్టించు హాస్యపు బొమ్మలుగా నుండినవి. ఇప్పుడైనను అట్టివి ఎక్కువగా నున్నవి కాని హైందవచిత్రకారులు వ్రాసిన మంచిప్రతిమలు కూడకొన్ని కనబడుచున్నవి. ఈ నూతన చిత్రకారులలో పేరుపొందినవారు తిరువాన్కూరులోని రవివర్మగారు. (ఇతడు 1908 సంవత్సరమున గతించెను). ఈతని ప్రతిమలు అంతటను మెప్పుపొందతగినవి. ఇతడు భారతీయజీవనమును (Indian life) భారతీయకథలను చిత్రించి దేశమునకు మహోపకారము చేసినవాడు. భారతీయ కథారంగములను చూపు బొమ్మలను తన యూహ ప్రకారము చిత్రించుటచేత కేవలము మనుష్యులప్రతిమలు వ్రాయుట దాటిపోయి నిజమైన కళా కార్యమునకు (artistic work) పూనినవాడాయెను. ఇందుచేత ఇతడు నూతన చిత్రకళా పాఠశాలను (New school of art) స్థాపించినవాడని చెప్పవచ్చును. ఇతడు వ్యాపారముచేయు స్వభావముగలవాడగుటచేత (commercial interest) రంగుబొమ్మల వ్రాయుయంత్రశాల (oleographic factory) నేర్పాటుచేసి సులభధరలకు పటములను అమ్మకమునకు తెచ్చుటచేత వీనిని వేలకొలది జనులు కొనిరి. ఇందుచేత రవివర్మగారికంత పేరు వచ్చినది. ఇట్ల

నుటచేత అతని చిత్తరువు వ్రాతలు యోగ్యములు కావని చెప్పుటలేదు. అతని కాలమునందు చిత్రకళయుండిన స్థితినిబట్టిచూచినయెడల ఇతని చిత్తరవులు ప్రసిద్ధికెంతయు తగియున్నవనుట నిశ్చయమని తోచకమానదు. ఇతనితరువాత—ఈతని కొడుకు కూడ నొకడు— నిపుణులగు హైందవచిత్రకారులనేకులు బయలుదేరియున్నారు. బొంబాయియందు పార్శీవారిలో మంచిపనివారున్నారు. కలకత్తాయందుకూడ కొందరు ప్రశిద్ధికెక్కినవారున్నారు. వీరిలో మొదటి వరుసయందు నిలిచియుండు గంగూలీ గారు 1903 - 1904 సంవత్సరమున చెన్నపట్టణపు ప్రదర్శనమునకు ఒక ముచ్చటయైన ప్రతిమ నంపియుండిరి. ఆ బొమ్మ స్నానఘట్టమును చూపుచుండినది. దానియొక్క సామాన్యకల్పనబట్టి (General design) చూచినను, అందు నీటిని ఆకాశమును విశదముగాచూపి వాయు జలభేదములగుపడునటుల చేయుటచూడ వానియొక్క ప్రజ్ఞ తెలియుచున్నది. 1911 మే నెల మాడరన్ రెవ్యూ (Modern Review) లో వేయబడ్డ (గంగూలీ గారి) చిత్తరువుయొక్క పునరుత్పత్తిపటమును (Reproduction) చూడగా అసలు చిత్తరువు నిజమైన కళాకార్యముగా నుండవలయునని తోచుచున్నది (a real work of art). దీనిపేరు ఆనాటిపాటునకు ఫలము(His days reward). ఇందు పొలముపనివాడు కనుచీకటిలో తనకాడిగిత్తలను తోలుకొనివచ్చుటయు అపుడాతనిభార్య యెదురుగవచ్చి చిన్నబిడ్డను చేతికిచ్చుటయు ఆబిడ్డ తండ్రికౌగిట చేరుటకై చేతులు చాచియుండుటయు చూపబడియున్నది. ఈచిత్రకారుడు కొన్ని సంవత్సర

ములక్రింద యూరోపుఖండపు చిత్రాగారము(continental studios) లందు పనిచేయునప్పుడు కొంత మెప్పుపొందెనుకాని ఇటీవల అతనిపేరు యేకారణముచేతనో బయటికి వచ్చినదికాదు. ఇట్లుచిత్రకారుల నెందరి పేర్లయినను చెప్పవచ్చును కాని ఇటీవలజరిగిన అభివృద్ధియే ఇకముందుకూడ నుండెనేని హైందవచిత్రకళ ప్రపంచముయొక్క మెప్పునకు అర్హమగుననుట నిస్సంశయము.

ఇంతకాలను మనదేశమున చిత్రకళ (Pictoral art) దీనదశయందుండుటకు అనేక కారణములున్నవి. చైనా జపాను మొదలగు తూర్పుదేశములవలె మొన్నటివరకును మనదేశముకూడ పడమటిదేశములందు వృద్ధియై వన్నెకెక్కిన కళాశైలి (Style of art) తో సంబంధమే లేకయుండినది. మొదట అన్నిదేశములందును కళ ఒక్కతీరుననే యుండినది. తరువాత స్వభావసిద్ధముగా కళాజ్ఞానముగల పూర్వపు గ్రీకులయందు ఈ కళాశైలి (Style of art) నానాటికి వృద్ధియయినది. ఇతర పశ్చిమదేశీయులకు వీరితోటి సంబంధము కలిగిన పిమ్మట వారి కళాశైలి వీరికికూడ లభించినది. మన తూర్పుదేశముల కీసంబంధము కలుగలేదు. కనుక 4000 సంవత్సరముల నాడుండిన కళాశైలియే ఇపుడు కొంత క్షీణించియున్నది. ఇందుచేత చిత్రకారుడిపుడు గుడిగోడమీదవ్రాయు విగ్రహముల కాళ్ళుచేతులు మనుష్యులకుండినట్లుండవు. ముఖవర్చస్సునందు దేవత్వమేమియు కనపడదు. ఈ ప్రతిములు గుమిగూడియుండు వైఖరిని చూచితిమా చిత్రకారునకు చిత్రకళా నిబంధనలు (perspective laws) బొత్తుగా తెలియవని స్థిరపడును. చిన్న చిన్న పట్టణములం

దు నాటకపు తెరలకు రంగువేయువాడు, ప్రక్కతెరలమీఁద, ఎఱ్ఱని కోటువేసికొనిన ఇంగ్లీషుసిపాయిని చిత్రించియుండును కాని ఆ ప్రతిమయొక్క అంగవిన్యాసము (Posture) కవాతుచెప్పు సార్జెంటు చూచినయెడల అతనికి తప్పక పిచ్చెత్తును. కాబట్టి యూరోపునందుండునట్టుల వంశపరంపరగా వచ్చు కళాజ్ఞానములేక మనబాలురు జీవన మారంభించుటచేత దేశమునందు కళాభిరుచి తక్కువగుటకు కారణమయినది. పూర్వకాలపుమాట యటుండనిత్తము. ఈ కాలమునందుకూడ కళాభివృద్ధికింత యాలశ్యమెందుకు? కళాభివృద్ధిని కలుగజేయు బొమ్మలను మనదేశపుబిడ్డలు చూచుటలేదు. సామాన్యపు జరుగుబాటుగల ఇంగ్లీషువారి బిడ్డలు తమయింటను తమస్నేహితుల యింటను మంచి మంచి బొమ్మలను చూచుచుందురు. ఇదిగాక వారు తల్లివెంబడిగాని దాదివెంబడిగాని బయట షికారువెళ్ళినపుడు బొమ్మలంగళ్ళ కిటికీలనద్ద నిలుచుండి బొమ్మలను చూచి కళాభిరుచుల కొద్ది కొద్దిగా లోనికి గొనుచుండి కొంచెము పెద్దవారయినతరువాత బొమ్మల గ్యాలరీలకును (Picture galleries) రాయల్ అకాడెమి (Royal Academy) వారి సాంవత్సరిక ప్రదర్శనములకును తీసికొనిపోబడుచుందురు. దీనికిని మన దేశమున బొమ్మలులేని యెడారిబ్రతుకునకును ఎంత భేదమున్నదో చూడుడు. మనదేశమునందు బొమ్మలనిన యేమియభిప్రాయమో చూతము? కలలో కనపడు దయ్యములు అభినయముచేయు మృగములు, పెద్దచేయబడిన చిత్రప్రతిమలు ఫొటోగ్రాఫులు, యూరోపియను దొరసానులు జర్మనుచక్రవర్తి, స్విజ్జరులాండు చెరువులు మొదలైనవే గాని వేఱుకావు. ఇట్టి

వానివల్ల బిడ్డలకు కళాభిరుచి పుట్టకపోయినయెడల యేమి వింత? ఇతడు రంగులతో బొమ్మను వేయ చూచినపుడు ఒక రంగుపటమును ఎదుటబెట్టుకొని దానియొక ప్రతిని తీయును. ఒక బొమ్మను గీయ మొదలుపెట్టెనేని యేదోయొక ఛాయాపటమునకు నకలు వ్రాయ మొదలుపెట్టును. ఇట్లు వ్రాయుటయందు తాము వ్రాసినదానికిని అసలుదానికిని పోలిక బాగుగనుండెనేని అంతటితో తృప్తిచెందును. ప్రదర్శనములకు మనవారు పంపు ప్రదర్శితములు చూచినయెడల పైనిచెప్పిన దంతయునిశ్చయమని తప్పకతోచును. ఈ ప్రదర్శితములందన్నియు చెడ్డవికావు. మంచివానిని కొందరు యూరోపియనులును హైందవులును పంపుచునే యున్నారు. ఇట్టివి కళాభిరుచి కలిగించుటయందు సాయపడునుకాన కమిటీవారు అందముచందములేని మొరటువానిని రానియ్యకుండవలయును. క్రమక్రమముగా ఇండియాలోని ప్రతిపట్టణమునందును స్థిరముగా నొక పటముల గ్యాలరీని ఏర్పాటు చేసినయెడల దానిలోనికి మనవారిష్టము వచ్చినప్పుడు వెళ్ళి చూడ వీలుండును. అపుడుకదా బొమ్మలులేని యెడారియనుపేరు ఇండియాకు తొలగిపోవును.

చిత్రకళాభిరుచి తప్పక వృద్ధియగుచున్నదనుట కొంతతృప్తికరము. కాని దొరతనమువారు కళాభిరుచి కలిగించు సదుద్దేశముతో యేర్పాటుచేసిన పద్ధతులు అభిరుచి కలిగించుటకు మారు అందున కాటంకములుగా పరిణమించియుండుట ఆశ్చర్యముకాదు. ఇండియాయందు కళాభిరుచి తక్కువగానుండుటచూచి దొరతనమువారు ప్రవేశపరీక్షవరకు చదువు పిల్లలందఱు ఫ్రీహ్యాండు డ్రాయింగు (Free hand drawing) నేర్చుకొనవల

యునని యుత్తరువుచేసిరి. చిత్రకళకిది (Free hand drawing) ఓ. న. మాల వంటిది. ఇదియే దీని వ్యాకరణము. కాని ఈ యొక్కదానినే ప్రవేశపరీక్షవరకు బోధించుపద్ధతి, నిజమైన కళాభిరుచిని చంపివేయుచున్నది. బాలుని విద్యాదశయందంతయు ఇతడు నేర్చుకొనునది చతుర్భుజము, వృత్తము మొదలగు క్షేత్రగణితపు నమూనాలును, ప్రపంచమునందెక్కడను కానరాని పుష్పముల యాకారములే యగుచున్నవి. సాధారణముగా ఇన్‌స్పెక్టరులందరు దీనినే తనిఖీచేయుదురు. అటుగాక యే వస్తువుల విద్యార్థి చూచునో వేనిని వ్రాయుటయందు బాలునికి నిజమైనకళాభిరుచి కలుగునో అట్టివానిని, అనగా టెంకాయ తోట, పొలములో మేయు ఆవుదూడ బాగుగా షేడుచేసి (shade) వ్రాసిన యెడలవానిని, అధికప్రసంగతనము క్రింద త్రోసివేతురు. ఇట్టిపద్ధతి మంచిదని చెప్పనగునా? ఇంగ్లీషువాఙ్మయమునందభిరుచి కలిగించుటకు ఒకబోధకుడు ఈ క్రింది పద్ధతి నవలంబించినాడనుకొందము. పసిబిడ్డకు చిన్నతరగతులయందు అక్షరములు ప్రారంభించి, వర్ణక్రమము, వ్యాకరణము మొదలగువానిని స్కూలుదశయందు చదివించుచుండును. ఇతనికొక కథయైనను చెప్పియుండడు. ఒక పద్యమునైనను నేర్పియుండడు. కాని ప్రథమపరీక్షలో తేరునప్పటికి ఆబాలుడు భాషలోని ప్రతిపదమునకును వర్ణక్రమము చెప్పగలిగియుండును. ప్రతివ్యాకరణసూత్రమును నేర్చుకొనియుండును. ఇదెట్టిచదువో యోచింపుడు. ఈవిద్యార్థి నైఘంటికుడు కావచ్చును. కాని కవియెప్పటికిని కాజాలడు. ఇపుడు పాఠశాలయందలి చిత్రలేఖనావిద్యయు ఇట్టిదే. దీనివల్ల విద్యార్థి మంచి డ్రాఫ్ట్స్‌మాన్ (Draftsman)

కావచ్చును. కాని చిత్రకారుడెప్పటికిని కాజాలడు. ఇతనికన్నులు క్షేత్రగణితపు ప్రతిమలకలవాటుపడి యుండునేగాని వానికి చెట్టును చిత్రించు కౌశలముండదు. ఈ విద్య రేఖారూపమును బోధించునుకాని కళాభిరుచిని చంపును. కళాభిరుచినిఉత్పత్తి చేయవలసిన మనదేశమునకు మాత్రమే ఈ రిమార్కులు అన్వయించును. ఇంగ్లండునందు పసిపిల్లలు బొమ్మలు వ్రాయుటయందు మిక్కిలి కుతూహలము కలవారు కాన ఫ్రీహాండు డ్రాయింగు ఎక్కువగా బోధించుట అంత బాధకరముకాదు. చిత్రలేఖనపు గంటయనిన తలనొప్పివచ్చు మనదేశపు విద్యార్థులకు ఇది విషతుల్యము. మనదేశమునందు ఫ్రీహ్యాండు చిత్రలేఖనము వెంబడి, తరగతులకు తగినట్లు, చిన్న చిన్న కథలను, వ్రాతరూపమున చదువలేనికాలముననైనను, బొమ్మల రూపమున వ్రాయించుట మంచిది.

మఱ్ఱిచెట్టుక్రింద ఆలోచించుచు కూర్చున్న గ్రామవాసికి, ప్రతిబాలునియొక్కయు కళాజ్ఞానమును వృద్ధిచేయుట ఆవశ్యకమని నచ్చచెప్పి, అతనికొడుకు ఇంగ్లీషుపాఠశాలనుండి ఇంటికివచ్చినప్పుడు ఆగ్రామదేవాలయము, ఆబావివద్ద నిలుచుండిన తన చెల్లెలు, ఆగ్రామపుచెరువు, పవిత్రమగు మఱ్ఱిచెట్టు, మొదలగు స్వభావరంగములను పిల్లవానిచే వ్రాయించుట మంచిదని బోధించవలయును. ఇతడు వ్రాయుబొమ్మలంత బాగుగాలేకపోయినను, ఇవి ఫలానిదని బాలుడు చెప్పవలసియుండినను చింతలేదు. ఇట్టివానిని వ్రాయుటకు చేసినప్రయత్నమె బాలునకు సంతోషమును కలిగించును. ఈ బాలుడు చిత్రకారుడు

కాకపోయినను. స్వభావసిద్ధములైన రంగముల వ్రాయుటయందు ఇతనికికలుగు క్రమశిక్ష (discipline) యెచాలును.

పరిశ్రామికోద్యమముల గురించి ఆలోచించుచుండు మన గ్రామవాసికి పరిశ్రామికవస్తువుల నలంకరించు కళనుగూర్చి కొంత వినిపింతము. ఈ రకముకళయందు మనదేశము పేరు పొందినదని వెనుకనే చెప్పితిమి. ఇచట చెక్కడపుపని దంతపుపనులు రాగి ఇత్తడి నక్షీపాత్రలు, మట్టిపాత్రలు, అంచులబట్టలు మిక్కిలి సుందరములైనవి. అందుచేత నివి అంతటను మెప్పు పొందినవి. చెన్నపట్టణమున 1903, 1904 సంవత్సరపు ప్రదర్శనమునకువచ్చిన మంచిరకము పనులను కొన్నిటిని ముచ్చటింతము. ఫొటోగ్రాఫ్ ఆల్బము (Photo Album) ను కట్టివేయు రెండు గంధపుపలకలు, ముగ్గురు మైసూరు పనివాండ్రచేత బహుసుందరముగా చెక్కబడియుండెను. ఇందు పత్రసముదాయము అడవిమృగములు చెక్కబడి సర్వవిధముల భారతీయకళౌన్నతిని చూపుటచేత ఈప్రదర్శితమును చెన్నపట్టణపు గవర్నరుగారు 450 రూపాయిలకు కొనిరి. కొన్ని గంధపుచెక్క ప్రదర్శితములు ఇంతకంటెను రమణీయముగానుండినవి. తిరువాన్కూరి కళావిద్యాశాలనుండి (School of arts) వచ్చిన దంతపుమూతపాత్ర మిక్కిలి బాగుగనుండెను. మఱియొక దంతపుప్రదర్శితము తిరువాన్కూరుమహారాజుగారి మెరవణిఉత్సవమును చూపుచుండినది. ఈ మూతపాత్ర 500 రూపాయిలకు దొరతనమువారి మ్యూజియమునకు కొనబడినది. ఇట్టి యాపురము రాజాగారు పంపిన ఇనుప అంకుశములజత మిక్కిలి అద్భుతముగనుండినవి. గట్టిఇనుమును చెక్కి బహునాజూకైన నమూనా

క్రింద చేయుట ఆశ్చర్యముగనుండినది. నెల్లూరునుండియు మదరాసు కళావిద్యాశాలనుండియు మంచి మంచి నమూనా మట్టిపాత్రలు వచ్చినవి. ఈ ప్రదర్శనమునకు వచ్చిన సూర్తిగర మైనబట్టలు ఇండియాయందు తప్ప మరి యేదేశములందును తయారగునవి కావు.

ఇట్టి చిత్రపుపనులందు మనదేశపువారు జాగ్రతగా నుండవలయును. విదేశములందమ్మకము యేర్పాటుచేయవలయును. కాని విదేశపు గ్రాహకుల (Customers) సంపాదించుటకై పనివాడు తనపనితనమును పాడుచేసికొనుట మంచిదికాదు. తమ దేశమునకు బహుమతులుగా పంపబడుచున్న వారియొక్క పీడింపులకును వారి పేరాశనమునకును జరికి హైందవశిల్పకారుడు. తన నైజమైన హైందవశైలిని వదలి యూరోపియనుల శైలిని అనుకరించినను, చవుకసరకుల సప్లయిచేయుటకై వాని నాణ్యమును తగ్గించినను, దేశీయకళకు అధోగతితప్పదు. భారతీయుల చిత్రపుపని మంచిది. యూరోపియనుల చిత్రపుపనికూడ మంచిదే. కాని ఇదియు నదియు కానిది పనికిమాలినదేయగును. ఇట్టిసంకరజాతి కళ యెక్కువగుచున్నదనుటకు చిహ్నములు కనబడుచున్నవి. ఇందుకు ఫ్రీహాండు చిత్రలేఖనమొక కారణము కావచ్చును. పూర్వకాలమున హైందవ చిత్రకారుడు యంత్ర సాహాయ్యము గోరక కనుచూపుతో చిత్రపుపనులు చేయుచుండెడివాడు. అందుచేత అతని నమూనాలు క్రొత్తవిగను వ్యక్తిత్వము (Individuality) కలవిగను ఉండెడివి. ఇపుడిపుడు కంపాసులు రూళ్ళకఱ్ఱలు వాడుకలోనికి వచ్చుటచేత నమూనాలన్నియు ఒక లేఖనమునుబట్టి

నకలుతీయబడినట్లు ఇంచుకైనను భేదములేక ఒకేవిధముగా నుండును. కళాకౌశలముగల వారిచేత చేయబడిన ఇత్తడి తట్టలు వ్యక్తిత్వముగలిగి అందముగనుండును కాని రూళ్ళకఱ్ఱలు కంపాసులు వాడుకలోనికి వచ్చినపక్షమున ఈ తట్టలు ఇండియాయందు తయారగుటకు మారు ఇంగ్లండునందే గంటలకు వందలకొలది యంత్రసాహాయ్యమున చేయుట సులభముగ నుండును. బాగుగాతయారైన అంచుబట్టలమీద ఒక్కొక సమయమునందు జంతువులయొక్కయు మనుష్యులయొక్కయు వికారపు బొమ్మలయందు మార్పు కలిగించుటమొదలగు సర్దుబాటులు జరుగవలయును కాని హైందవ కళావ్యక్తిత్వము (Individuality)ను పోగొట్టుకొనరాదు. ఇందుకై శిల్పులనెఱిగిన ప్రతి జ్ఞానవంతుడును జాగ్రతపడవలయును. లేనియెడల కళాపరిశ్రమయంతయు అధోగతి పట్టును.

మనదేశమునందలి శిల్పకారుడు తాననుకున్న నమూనా స్వభావసిద్ధముగ నుండవలయుననుసంగతి మఱచిపోవుచుండును. 1903, 1904ల లో చెన్నపట్టణమునకొక ప్రదర్శితము వచ్చినది. అదియొక పెద్దవ్రాతబల్ల. దానికాళ్ళు చిన్న ఏనుగుల వీపుమీదనుండుటచేత ఆబల్లబరువుకు అవి నలిగిపోవుచున్నట్లు కనబడుచుండినవి. దీనిని చూచుట అందరకును కష్టముగనుండినది. బల్లయొక్క పనితనము బాగుగనుండినది. కాని ఈ లోపమువల్ల ఆపనితనము రాణించలేదు.

ఇట్టి లోపములవల్ల చెడిపోయిన చెక్కడపుసామాను లనేకములుండినవి.

మనదేశపు పనితనము అజాగ్రత సమాప్తమగుట చేత పలుమారు చెడిపోవుచున్నది. ఎగుమతులవిషయమీపొరబాటెప్పటికిని తగదు. యూరోపియనులు మెరుగుపెట్టు విషయమును ముఖ్యముగా గమనింతురు. కావున అట్టివాని నెగుమతిచేయుటవలన నష్టము కలుగవచ్చును. మదరాసుప్రదర్శనమునకు ఇట్టి ప్రదర్శితమొకటి వచ్చియుండెను. ఇది ఒక ఇత్తడిగోపురము. ఇందు చెక్కడముపని మిక్కిలి నాజూకుగా నుండినది. బొమ్మలు మిక్కిలి సొగసుగనుండినవి. కాని దీనిపీఠమువద్ద రేకును వేళ్ళతో అడ్డదిడ్డముగా వంచి దానికి మామూలుఉక్కుమరమేకులను తగిలించియుండిరి. ఈ మేకులైనను పూర్తిగా త్రిప్పియుండలేదు. ఇందుచేత పనితనము రాణించకపోయినది. పైని చెప్పినదానింబట్టిచూడ మనదేశపు పరిశ్రామిక భవిష్యత్తు బాగుండుటకు మనము పాశ్చాత్యులతో నేకీభవించి వారిపద్ధతుల నవలంబింపవలయునని తేలుచున్నది. మన పరిశ్రమాభివృద్ధికి పాశ్చాత్యుల ఆవిరియంత్రములేమి మఱి యితర పరికరములేమి తప్పక కావలసియుండును. కాని కళాభివృద్ధివిషయమున పాశ్చాత్యుల ననుసరింప పనిలేదు. అనుసరింపకూడదు. మన కళాకార్యము (art work) ఉత్కృష్టమైనదే కాని మన జీవనముమీద దీని ప్రభావమే స్థిరముగ నుండవలయునేని మన కళాకార్యకులు మూడు విషయములను తప్పక గమనించవలయును.

(1) వారు చేసినపనియందు వ్యక్తిత్వముండునటుల చూచుట (2) నమూనాలన్నియు స్వభావసిద్ధముగ నుండుట (3) చేసినప్రతివస్తువు ఉచితవిధమున సమాప్తముచేయుట.

ఎనిమిదవ ప్రకరణము.

ఇండియన్‌స్టోర్లు Indian Stores.

మన గ్రామవాసి సముద్రతీరముననుండు నొక గ్రామములో నివశించువాడనుకొందము. ఈ తీరమున చేపలు విశేషముగానున్నవి. వీనిని చెడకుండ డబ్బీలో వేయుటకు వలశిన కొబ్బరినూనె కావలశినంత దొరకుచున్నది. ఈ చేపలడబ్బాలు విశేషముగ దిగుమతియగుచుండుటచేత వీనికిగిరాకి కావలశినంతయున్నట్టు కనబడుచున్నది. కావున చేపలను డబ్బీకెత్తుటకుగాను డబ్బీకిని నూనెకును అగు కర్చుగంటె యెక్కువ కాదు. ఈ గ్రామము సముద్రతీరముననుండుటచేత ఈ చేపలడబ్బాలను విదేశములకుకూడ ఎగుమతిచేయుటకుకూడ వీలున్నది.

మన గ్రామవాసి వీనినన్నిటిని పరిశీలించి తనతోడిగ్రామవాసులతో బాగుగనాలోచించి, ఈ పరిశ్రమను బాగుగనెరిగిన నిపుణునియొక్క సాయమున డబ్బీచేపలను బాగుగతయారుచేసినాడనుకొందము. తరువాత యితడు చేయవలసినదేమి? ఇరుగుపొరుగు గ్రామములందు వీని అమ్మకము చూడవలయును కదా? ఇందుకుగాను నమ్మకమగు ఏజంట్లను ఏర్పరుపవలయును. పేరుపొందిన యూరోపియన్ పార్సీ మోదీలు (భోజనసామాగ్రిని సప్లయిచేయువారు) సరుకు మంచిచెడ్డల నెంచక స్వదేశవస్తువు లన్నంతమాత్రముననె సాధారణముగవానిని తమ షాపులలో చేరనియ్యరు. వారెందుకు చేరనియ్యవలయును? ఇటలీనుండి చేపలడబ్బీలు తెప్పించి 8 అణాలకొకదానిని అమ్ము

చు ఎక్కువలాభము సంపాదించువారు స్వదేశపుచేపల డబ్బీలను స్వల్పధరలకెందుకమ్మవలయును? ఇందుచేత మనసరుకులు సాధారణముగా ఏచిల్లర యంగడిలోనో పెట్టబడును. కావున మసీదుబజారులోనుండు మహమ్మద్ బక్సు వీనిని కొని చిల్లరసరుకులనడుమ తన యంగడి చోరుగులలో నుంచును.

మహమ్మద్ బక్సు బజారునందు అంగడిపెట్టుటయేగాక ఇల్లిల్లు తిరిగి అమ్మకముచేయువాడు కాన మరుసటిదినము ఈ చేపలడబ్బీకి యెట్టి అమ్మకముండునో చూతమని తన సంచిలో నొక డబ్బీని వేసికొని బయలుదేరెను.

“సలాము అమ్మగారూ!” అనుచు మహమ్మద్ బక్సు వసారాలోకూర్చొని కుట్టుపని చేయుచుండు దొరసాని పాదములవద్ద తన మూటను విప్పమొదలుపెట్టెను. ఇతర ఆంగ్లస్త్రీలవలె ఈమెకును కావలశిన తీరుబాటుండుటచేత కుట్టుపని తన తొడమీదనుంచుకొని తమాషా చూచుటకై ముందుకువంగి చూచుచుండెను. మహమ్మదుబక్సు మిక్కిలి నేర్పు ఓర్పులతో తన మూటలోని సరుకులను చూపమొదలుపెట్టి కాకితములు, కవర్లు, లక్కా, కత్తెరలు, కత్తులు, దారము, కాలరు గుండీలు, సబ్బు బిళ్ళలు, అగ్గిపెట్టెలు, మొదలగునవన్నియు వరుసగా తీయుచు సార్డిన్ చేపలపెట్టెకూడ తీసెను.

దొరసాని నవ్వుచు “సార్డిన్ల పెట్టె యెక్కడ దొంగిలించికొని వచ్చినావు” అని అడిగి “వేలములో కొనినడబ్బీ కాబోలునని అనుకొనుచు తమాషాకై చేయి చాచి డబ్బీనందుకొని అది క్రొత్తదిగనుండుటయు దానిపైని క్రొత్త చీటీనుండుటయు ఆచీటీమీద “స్వాడ్లు రత్నపిళ్లె అండు కో: వడలి పట్టణము” అని అచ్చువేయబడియుండుటయు చూచి తమాషాగానున్నదె యనుకొనుచు ‘ఇది యెంత’ అని నవ్వుచు నడిగెను. “మూడణాలు” అని బక్సు మిక్కిలి వినయముతో బదులుచెప్పెను. పొడుగుచేతుల కుర్చీమీదకూర్చొని ఏకాగ్రచిత్తుడై వార్తాపత్రికలు చదువుచుండు భర్తవైపునకు తిరిగి

అతని చేరబిలచి "ఇటు చూడుడు. ఇదిగో ఇండియను సార్డిన్ లు. ఈ సాయంత్రము టీతో కొన్ని యియ్యవా అనెను. "నీవు యియ్యవద్దు ఫీడో (కుక్కపేరు) కియ్యి" అని కోపముతోననెను. "అయ్యో పాపము ఫీడో" అని కుక్కనుపిలచి దానిమూతికి డబ్బీని రాచుచు దుర్మార్గుడు! నీకు విషముపెట్టవచ్చినాడు" అనుచు సార్డిన్ డబ్బి నేలపడవైచి సూదులకట్టను దారపుకండెనుకొనెను.

మహమ్మదు బస్సు సామానులన్నిటిని మూటకట్టుకొని ఇటు నాలుగైదు చోట్లచూచి ఒకమారు చుట్టితిరుగుట పూర్తికాకమునుపే సార్డిన్ల మీదవిసుగుపుట్టి ఇల్లుచేరెను.

ఈ మహమ్మదుబక్సేనా సార్డిన్ల అమ్మకమునకు తెచ్చువాడు! వీనిమాటయందెవరికి లక్ష్యముండును? ఇందుచేతగదా స్వదేశీయులచే స్థాపింపబడి జయప్రదముగా జరుగవలశిన పరిశ్రమలు పాడైపోయినవి. కొన్ని పేరునకుమాత్రము ఉన్నవి. మరియొకటాలోచింతము. స్వదేశపదార్థములను కారణముచేతనా వీనికమ్మకము లేకపోవుట? కాదు కాదు. ఏమనగా మనదేశపు తేయాకు కాఫీలు మనదేశపుచుట్టలు మొదలగునవన్నియు మనదేశమునందే ఇంగ్లీషువారిచేత తయారుచేయబడి విశేషముగా అమ్మకమగుచున్నవి. ఎందుకు? ఉత్పత్తి చేసినవాడు తమవస్తువులను పెద్ద పెద్ద షాపులలో పెట్టించి వారిచేత అమ్మించుచున్నారు. మన బిస్కట్లు, కప్పతాళములు మొదలగు వస్తువులు సాధారణముగ చిన్న చిల్లరియంగళ్ళలోనేగాని పెద్దపెద్ద షాపులందుండవు. జరుగుబాటుగలవారు ఈ చిన్నచిల్లరయంగళ్ళకు వెళ్ళనే వెళ్ళరు. అందుచేత వారికీవస్తువు లున్నట్టు కూడ తెలియదు. విక్టోరియా (Victoria) బండిలో కూర్చొని వచ్చినదొరసానియు, కోచిబండిలో కూర్చొనివచ్చిన హైందవమహాజనుడును, కావలశిన వస్తువులుకొనుటకీ చిన్న యంగళ్ళకు వెళ్ళుదురా? వస్తువులు కంటికింపుగా పేర్చబడి హాయిగా గాలి వీచుచుండు షాపులయెదుట ఠీవిగా దిగుటకిష్టపడుదురు. కావున చిల్లరయంగళ్ళకు క్రొత్తగవచ్చియుండు వస్తువులను చూచువారేయుండరు. ఎందుకనిన క్రొత్తవస్తువులను కొనువారు యెక్కువతరగతివారు. తక్కువవారల ఆవశ్యకములు కొద్దిగనుండును. పైగా నూతనవస్తువులయందు వీరికినమ్మకముండదు. అందుచేత క్రొత్తసరుకు లెప్పటికైనను ముందుగా ఎక్కువతరగతి కొనువారలకు తృప్తికలిగించవలయును. ఈకారణముచేత వానియుత్పత్తి యెక్కువయి ధరలు తగ్గినతరువాత సామాన్యజనులు కొనమొదలుపెట్టుదురు. ఇంతవరకును యెక్కువతరగతివారినే నమ్ముకొనవలశియుండును.

తినుబండారముల విషయమునకూడ స్వదేశపుసరుకులందు ఐశ్వర్యవంతులకు నిజముగా ద్వేషమేమియు లేదు. ఇందుకుదాహరణములు మదరాసునందనేకములున్నవి. మౌంటురోడ్డులో నొక స్వదేశీయుల దర్జీషాపున్నది. దీని కార్యస్థానము పరిశుభ్రముగను దీనిఆవరణము కన్నులకింపుగను ఉండుటచేత యూరోపియనులలో నాగరికశిఖామణులుకూడ ఇచటికి వచ్చుచుందురు. ఆభరణవర్తకులును నక్షీపనిచేయు పార్శీవారును మదరాసునందు మంచివ్యాపారము చేయుచున్నారు. వీరుకాక స్వదేశభక్ష్యకారుడొకడున్నాడు. ఇతనిషాపు పెద్దబజారువీధియందుండుటచేతను, పదార్థములన్నియు పరిశుద్ధముగానుండుటచేతను, మదరాసునగరములో తినుబండారములు సరఫరా

చేయు యూరోపియనులతో సరిసమానముగ అందరికిని సప్లయిచేయుచున్నాడు. ఇతని పాలు పెరుగు వెన్నలు అప్పటముగనుండుటచేతను, ఇతడు ఈపట్టణమున పెద్దలకు చాలమందికి తనసరుకులను సప్లయిచేయుటయేగాక ఇతరపట్టణములకు కూడవానిని పంపుచున్నాడు. వీనినిబట్టిచూడ యెక్కడనో దురభిమానముగల కొందరికితప్ప స్వదేశసరుకులయందు యేమాత్రము ద్వేషములేదని తేలుచున్నది. కాని పదార్థమెంత మంచిదయినను తగినవారుదానిని అమ్మకమునకు తెచ్చినగాని అది అమ్ముడుపోదుకదా! ఇక చిన్న పరిశ్రామికునకు సొగసైన ఆవరణ యెక్కడనుండి వచ్చును? ఇతడేమిచేయవలయును? దీనికొక యుపాయమున్నది. ఇదియే ఇండియన్‌స్టోర్ల నేర్పాటుచేయుట.

స్టోర్లనగా నేమియో చెప్పవలయును. స్టోర్లనగా ఒకపెద్దవిశాలమైన అమ్మకపుభవనము. ఇందొకదానినుండి మరియొకదానికి వెళ్ళుటకువీలుండు గదులనేకములుండును. ఒకగదియందు ఒకొకరకపు వస్తువులుండును. ప్రతిదానియందును సరుకులుఅమ్మకమునకు తగినట్లు ముచ్చటగా పేర్చియుందురు. ఇచట బేరమనుమాటయుండదు. ప్రతివస్తువును దానికంటించియుండు చీటిమీద ధరకేఅమ్ముదురు. ఇట్టిస్టోర్లు బాగుగా నేర్పాటుచేయబడినయెడల యేపెద్దపట్టణమునందైనను అమ్మకమువిస్తారముజరుగును. అందుచేత ధరలుతక్కువగానె యుండవచ్చును.

ఇట్టి షాపులందుకొనుట యెంతో ముచ్చటగనుండును. ఇందుతిరుగాడుటకు వీలగుదారి యుండుటచేత ఒకగదిలోనుండిమరియొక గదిలోకి పోయి అన్నిరకముల వస్తువులను చూడవచ్చును. ఇచట ఇనుపపాత్రలు, అచట మంచిజవిలీ మరియొక్కచోట పింగాణిపాత్రలు, నాల్గవస్థలమున అల్లకపుబట్టలు మొదలుగాగల శాఖలన్నియుఉండును. ఇట్టివానికె స్టోర్లనిపేరుగాని, పేరుకు రెండు మూడు పదార్థములనుపెట్టుకొనినపుడు వానిని స్టోర్లనుటతగదు. స్టోర్లనగా వివిధమైన వస్తువులు అమ్మకమునకుతయారుగనుండు పెద్దషాపు. మనదేశముననుండు పెద్ద పెద్ద యూరోపియనుషాపులు నిశ్చయముగా విదేశపుసరుకుల అమ్మకమున కేర్పడిన పెద్ద "యూరోపియను స్టోర్లే". బొంబాయి మొదలగు పెద్ద పెద్ద పట్టణములందు స్టోర్లనుపేరునని పెద్ద పెద్ద షాపులున్నవి. స్వదేశపుసరుకుల అమ్మకమునకు ఇట్టిస్టోర్లున్నయెడల చిన్న పరిశ్రామికులు 'కాబట్టినయెడల ఉంచుకునేపద్ధతిమీద' సరులను పంపుటచేత మహమ్మదుబక్సు దుకాణములో పెట్టినపుడును అతని సంచిలోనుండి ఇంటింటికి వెళ్ళినప్పుడును దొరుకునట్టి గిరాకి ఆసరుకులకీ స్టోర్లవలన కలుగును.

ఈస్టోర్లవిషయమున కొంతపని బంగాళాదేశములో జరిగినది. 1901 వ సంవత్సరమున కలకత్తాలో జరిగిన కాంగ్రెసుపరిశ్రామిక ప్రదర్శనమునకు కార్యదర్శియు అక్సుఫోర్డుకళాశాలయందు యం. ఏ. పరీక్షలో తేరి బారిస్టరుగనుండు జె. చౌధరీగారు ప్రదర్శనానంతరమున మనదేశమునందును ఇతరదేశములందును స్వదేశపుసరుకుల అమ్మకమునకుగాను ఒకఫరము (Firm) నేర్పాటుచేయవలయునని తలంచి 1902 వ సంవత్సరము జూన్ నెలలో ఇండియన్‌స్టోర్సు లిమిటెడ్ అనుపేర నొక ఫరమును రిజిష్టరుచేయించిరి. దీని డైరక్టర్లలో యిద్దరు మహారాజులు ఒకరు న్యాయసభికుడు, నలుగురు వణిజులు, ఒకరు సొలిసిటరు

లేక వకీలు, హైచాదరీగారు కార్యదర్శియు మేనేజింగు డైరక్టరుగాను ఉండిరి. దీని ఆడిటర్లుగ (Auditors సంప్రతిదారులు) యూనోసియను ఛార్టర్డు అకౌంటెంట్లను ఘరము నియమించిరి. కాబట్టి ఈకంపెని యేర్పాటయిన స్థితిని బట్టి చూడగా ఇది ప్రజలకు మిక్కిలి నమ్మకమును పుట్టించునదిగా నుండెను.

దీని యుద్దేశములు.

(1) ఇండియాలోని పంటలు ఇచటి మ్యానుఫ్యాక్చర్లు కళాపదార్థములు మొదలగువానిని పోగుచేసి వీని అమ్మకమునకు తగినసాపుల నేర్పరుచుట.

(2) ఇండియాలో యేభాగమునందైనను యేజంట్ల నేర్పాటుచేసి వైవస్తువుల కొనుగోలు విక్రయములకుతగిన సదుపాయములు నేర్పరుచుట.

(3) విదేశములకు స్వదేశసరుకుల నెగుమతిచేయుటకును, అటనుండి ఇతరపదార్థముల దిగుమతిచేయుటకును, విదేశములందు యేజంట్ల నేర్పాటు చేయుట.

(4) కంపెనీకి కావలసినటువంటి స్వదేశపుపంటలు మ్యానుఫ్యాక్చర్లు కళాపదార్థములను సంపాదించుకొరకు మనదేశపు పనివాండ్రకును శిల్పులకును మాన్యుఫాక్చరుదార్లకును సాధ్యమైనంతవరకు అన్నివిధముల సాయము చేయుట.

(5) కంపెనీవారి వ్యవహారవిషయములకు కావలసిన ఫ్యాక్టరీలను కారుకానాలను స్థాపించుట.

(6) కంపెనీయొక్కయు హైందవవ్యాపారముయొక్కయు క్షేమముకొరకు మనదేశపుపంటలయొక్కయు, మాన్యుఫాక్చర్లయొక్కయు, కళాపదార్థములయొక్కయు ఉత్పత్తిని పురికొల్పుటకును, హెచ్చుతక్కువకాకుండ సరిచేయుటకును అవశ్యకములగు కంపెనీలను సంయోగములను ప్రజాసంఘములను వృద్ధిచేయుట.

(7) కంపెనీవ్యవహారము యొక్క విరివిని అధికము చేయుటకై కళాపరిశ్రమలను వృద్ధిచేయుటకును, కొన్నిటిని స్థిరపరుచుటకును, కొన్నిటికి పునర్జీవనమునిచ్చుటకును సర్వవిధముల పనిచేయుట.

ఈ కంపెనీ రిజష్టరుఅయినపుడు లక్షరూపాయిల చందా పోగుఅయినతోడనే వ్యాపారము నారంభింప నిశ్చయించిరి. ఆమొత్తము త్వరలో చందాలరూపమున వసూలాయెను. 1902 వ సంవత్సరము సెప్టెంబరునెలలో పని ప్రారంభమాయినది. సంవత్సరాంతమున లెక్కలు సరిచూచుకొనగా మూలధనముమీద నూటికి 2 రూపాయిలవంతున లాభము నికరముగా గిట్టినది. ఈ లాభమునంతయు పంచిపెట్టుటకు బదులు రిజర్వుఫండు (Reserve Fund) క్రింద స్థాపించిరి. ఇది మిక్కిలి ఉత్తమమైనపని. ప్రారంభమునకిది మిక్కిలిమంచిది. ఈపద్ధతిప్రకారము పనులు జరుగుచుండినయెడల ఈ స్టోర్సు జయప్రదముగా నడిచితీరవలయును. ఇది యేమాత్రము జయప్రదముగా జరుగుచుండినదియు దీని సాంవత్సరీక వివరణపత్రికలను బట్టియు నిలుకుపట్టీలను (Balance sheet) బట్టియు తెలిసికొననగును.

మనదేశములోని పౌరులందరు కలిసి తమ తమ పురములందు ఇండియన్ స్టోర్ల నేర్పాటుచేసినయెడల వీరు మంచిలాభమును సంపాదించుకొనుటయే గాక తమ దేశవ్యాపారమునకు మేలుచేసినవారగుదురు. ఈ స్టోర్లు యెంత ప్రబలమైనయెడల పని అంత బాగుగాజరుగును. కాబట్టి కలకత్తాలోని కంపెనీకి పోటీగా చిన్న చిన్న కంపెనీలు పెట్టుటకుబదులు, కలకత్తా కంపెనీతోచేరి దానికి శాఖలుగా చిన్నకంపెనీల నేర్పాటుచేయుట యుత్తమమైనపని. ఇట్లుచేసినయెడల చిన్నకంపెనీలకు కొం

తసాయముండును. ఈ కంపెనీల ప్రాబల్యము మన దేశమునందేగాక వర్తక ప్రపంచమునందంతటనుకూడ తప్పక వ్యాపించును.

మహమ్మదుబక్సు తన బ్రతుకు పోయినదని వగవవచ్చునందురేమో. ఉత్పత్తి చేయు పనివాండ్రు వేలకొలది దేశమునందంతటనుండగా వారి జీవనోపాయములను వృద్ధిచేయుపనిని యెక్కువగా చూడవలయును గాని వీధులవెంటతిరిగి అమ్మువారి లాభనష్టముల నాలోచించవలసినది కాదు. ఇట్టి సదుపాయములుండినయెడల ఉత్పత్తిచేయువారల సంఖ్య యెక్కువగును. అయినను మహమ్మదు బక్సు తన జీవనముపోయినదని చింతింప పనిలేదు. మన దేశమునందు ఎండ యెక్కువగనుండును గనుక దొరసానులు వెలుపలికిరాక వారి వారి వసారాలలోనె వ్యాపారముచేయ నిష్టపడుదురు. ఇట్టి స్థితియందు మహమ్మదు బక్సు సరుకులను సంచిలోవేసికొనిపోక పైన 'ఇండియనుస్టోర్లు' అనుపేరు పెద్దఅక్షరములతోనుండు చేతిబండిలో వేసికొని ఈ కంపెనీతరఫున దానిని తోసికొనిపోవుట యెక్కువ సుకరముగనుండును. అప్పుడితని సార్డిన్లకు గౌరవమెక్కువగును. వానిని కుక్కమూతిమీద తోమరు. సూదులు దారము అమ్ముటకంటె యెక్కువలాభమితనికి వచ్చును.

ఈ విషయము నాలోచించుకొలది ఒక గొప్ప ఇండియను స్టోర్లు యేర్పాటుచేసి ప్రతినగరమునందొక కొమ్మయు, ప్రతియూరనొక రెమ్మయు ఉండునటుల చేయుట మహోత్కృష్టముగనుండునని తోచుచున్నది. ఇట్టికంపెని హైందవవ్యాపారమునకు ప్రబలమైన కారణముగనుండును. దీనివల్ల ఉత్పత్తి అధికమగును, చిన్న పరిశ్రామికులగు మన గ్రామవాసివంటి

దేశాభిమానులకు వీరు పలుకుబడిగల సలహాదారులగుదురు. వీరివలన నేయేపదార్థములకు గిరాకి యెక్కువగునో దేనికి గిరాకియుండదో తెలిసికొని చిన్న పరిశ్రామికులకు అట్టి వానిని ఉత్పత్తి చేసి, ఈ కంపెనీద్వారా త్వరగా అమ్మకమునకు తెత్తురు. భారతీయగ్రాహకుడు సొగసుగానుండు షాపునకు వెళ్ళి అచ్చట మంచినమ్మకమైన సరుకులను తక్కువధరలకు కొనగలుగును. స్టోర్లన్నియు ఒట్టుధరలకు తమ సరుకులను విదేశములకు ఎగుమతిచేయుటయే గాక ఇతర యెగుమతిదారుల వ్యాపారమునకుతగిన సరుకులనుకూడ ప్రదర్శించుచుండును.

పైవిషయములు యెనిమిదిసంవత్సరముల క్రింద ఇంగ్లీషుభాషయందు ప్రజలకు తెలుపబడినవి. ఈ సలహానందరు ఆమోదించిరి. పురనగరములందు ఇండియనుస్టోర్లు న్యాషనల్ స్టోర్లు అనుపేరుతో అంగళ్ళు అనేకము బయలుదేరినవి. కాని ఇవి యెంతవరకు స్వదేశవర్తకమును అభివృద్ధిచేసినవో చెప్పుటదుస్తరము. ఇది స్వదేశవర్తకమునకు అపకీర్తి తెచ్చినవనుట యెక్కువ నిజము. ఇందుకు కారణములున్నవి.

(1) స్వదేశపుస్టోర్లనియు జాతీయస్టోర్లనియు గుర్తుబల్లలు వేసిన అంగళ్ళు చాలవరకు నిజమైనవి కావు. కందసామి అండు కో అని బజారులోనుండిన దుకాణము స్వదేశాభిమానజ్వరము కాయుచుండగా కొనువారల నాకర్షించుటకై స్వదేశీస్టోర్లని మారినవి. మొదటనుండినషాపే ఇప్పుడీపేరుపెట్టుకొనినది. ఇందు దేశాభిమానమేమియున్నది? కేవలము డబ్బులాగుటకు వేసినబల్లగాని ఇతరము కాదుకదా? జనులకప్పుడుండిన చిత్తసంకల్పము (Sentiment) నుండి యేదోలాగైనను డబ్బులాబ

ట్టు ఉపాయమునే ఇతడాలోచించెను. ఈతని చిన్న షాపునకు ఎక్కువతరగతి కొనువారురారైరి. అతని తగ్గురకపుసరుకులు హైందవవర్తకమునకు కీర్తినితెచ్చినవికావు.

కొన్నిచోట్ల దేశాభిమానులు నిజమైన ఇండియనుస్టోర్లు యేర్పాటుచేసి పుణ్యముకట్టుకొనిరి కాని వీరు చిన్న అంగడితో తృప్తిపొందుటచేత నిజమైనజాతీయ వ్యవహారము (National business) జరుగలేదు. ఇందుకొక ఉదాహరణము. ఇండియాయొక్క వర్తకాభివృద్ధికొరకు ఒక పెద్దనగరపుమహాజనులు మార్గదర్శకులై ఒక ఇండియనుస్టోర్ల నేర్పాటుచేయనిశ్చయించి దేశాభిమానము చూప ప్రసంగములుచేసి స్టోర్లనుస్థాపనచేసినట్టు వార్తాపత్రికలందు డంబముగా ప్రచురముచేసిరి. వీనినిచదివి ఒకడు ఈ స్టోర్లను చూచుటకై వెడలెను. జాతీయకార్యమునకు తగినకట్టడమును చూతునని అనుకొనెను కాని తీరావెళ్లి చూచుసరికి యేమనిచెప్పను! ప్రక్కననుండు శిగరెట్లు కూరగాయలు చీనారేకులాంతరులు అమ్ము దుకాణమువంటిదాని మీద గుర్తుబల్లనుచూచి మిక్కిలి అసహ్యపడెను. ఈస్టోర్లుకొన్నిమాసములు లూపిరితో నుండి కడపట అందగనుకొనినట్టు పడిపోయినవి. కాబట్టి జాతీయప్రమేయము నెప్పటికిని తగినస్థితియందుంచ యెత్నించవలయును. అట్టిస్థితియందుంచుటకు తగినంత ధనముండిననేగాని ఇండియను స్టోర్లనేర్పాటుచేయకూడదు. రెండు బట్టలు నాలుగు పెట్టెలు, మొదలగు చిల్లరసామానులనుంచి ఇండియను స్టోర్లని పేరుపెట్టుట అపకీర్తిగాని లాభమేమియు లేదు. అటుగాక కొందరు కలిసి తగినభాగస్తులను పోగుచేసి కావలసినధనము వసూలయినతరువాత కంటికిం

పగుషాపునందు మంచిరకపువస్తువులను తెచ్చి ఖరాధరలకు విక్రయముచేసినేని యెంతయుపయోగకరముగనుండును. వీనివల్ల మనదేశమున ఉత్పత్తియయిన సరుకులెంతసులభముగ అమ్మకమునకు వచ్చును. ఇవి జయప్రదముగా నడుచుటకు సాధారణపు అంగళ్లకంటె అన్నివిషయములందును మంచివిగా నుండవలయును. లేకున్న నివి స్వదేశమనోరథము నీడేర్చుటకు బదులు దానికి వ్యతిరేకముగ పరిణమించును.

ఇండియను స్టోర్ల నభివృద్ధిచేయుటయేగాక యూరోపియనులషాపులందుకూడ మనదేశపదార్థముల (Indian section) నుంచుట ఏర్పాటుచేయునట్లు షాపుదారులను ఒప్పింపవలయును. యూరోపియను షాపుదారులు సాధారణముగా వ్యాపారలాభముల చూచుకొనువారు కావున దీనివలన లాభము వచ్చునని యేమాత్రము సమ్మకముకలిగినను వారు ఇండియను శాఖను పెట్టుటకు తప్పక యొప్పుకొందురు.

ఇండియనుస్టోర్లు బాగుగా నడిచెనేని ఎంతయైనను లాభము వచ్చునననుటనిశ్చయము, కాని ఏదియెట్లున్నను మనదేశపుసరుకులను సమీపముననుండు గ్రాహకులగు మనవారలకే అమ్మప్రయత్నించవలయును.

తొమ్మిదవ ప్రకరణము.

గ్రాహకులు (Customers).

వెనుకటిప్రకరణములో కడపటిభాగమున మనదేశపు సరుకులను కొనుటకు గ్రాహకు లుండవలయునని చెప్పితిమి. ఈ ప్రకరణమునందు గ్రాహకులెవ్వరైనదియు వారికి మనదేశపు సరుకుల నెట్లుపరిచయము చేయవలసినదియు వివరింపబడును.

మన దేశమున విస్తారముగను వివిధముగను ఉండు స్వాభావ సంపదనుబట్టి చూడగా సాధ్యమైనంతవరకు మనకు కావలసిన ఆవశ్యకములన్నిటిని మన దేశమునందే తయారుచేయవలయునను ప్రతిపరిశ్రామికునకును ముఖ్యోద్దేశమై యుండవలయును. ఇట్టిస్వాభావసంపద కలిగిన ఇండియా దేశము విదేశపుసరుకులనే నమ్ముకొని వానినే కొనుచుండుటమిక్కిలి గొప్పలోపము. ఇట్లనుటచేత సంరక్షణసుంకములం (Protective duties) డవలయు నని ప్రోత్సహించుటలేదు. అనిర్బంధక వ్యాపార నియమములు (Free trade principles) వాడుకలోనుండవచ్చును. ఈ నియమములుండినను మన దేశమునకుండు సంపదనుబట్టి, పరిశ్రమలు బాగుగ జరిగెనేని విదేశపుదిగుమతులు మనలను బాధింపవు. ఇండియా దేశపు ఇనుము యెప్పుడు వాడుకలోనికి వచ్చునో అప్పుడే యిండియాయొక్క వాణిజ్యస్వాతంత్రయము వచ్చినదని కొనవచ్చును.

మన దేశపు సరుకులకు ముఖ్య గ్రాహకులు మన దేశమునను ఉన్నారే. వీరి తరువాత వచ్చువారలు విదేశీయులు. మనకు కాగా మిగిలినవి వారలకు పంపవలయును. ధాన్యము, తోళ్లు, దూది నూనెవిత్తనములు, మొదలగు పదార్థములు విదేశములకు అపరిమితముగా మన దేశము ఎగుమతి చేయుచున్నది. వీనిని బట్టి చూడ మన దేశము పరిశ్రామికవిషయములందు వెనుకపడి యున్నట్లు కనబడుచున్నది. ధాన్యమెగుమతిచేయుట బాగుగ నున్నదికాని తోళ్ళకుబదులు చర్మపుసరుకులను, దూదికిబదులు బట్టలతానులను, నూనెవిత్తులకుబదులు సబ్బుబిళ్ళలను, ఎగుమతిచేయుచుండిన మొదల ఎంత బాగుగనుండును.

మన దేశమునందు గ్రాహకులను మూడు తరములుగా భాగింపవచ్చును. (1) మన దేశీయులు (2) మన దేశములోనుండు యూరోపియనులు (3) గవర్నమెంటులు, మునిసిపాలిటీలు, పబ్లీకు కంపెనీలు.

(1) పూర్వముకంటె మన దేశీయులకు ఆవశ్యకము లేకుటను యెక్కువగుచున్నవి. సుమారు నూరు సంవత్సరముల క్రిందట తూర్పుఇండియా కంపెనివారియొక్క శాశ్వతపువర్తకపుహక్కునుగురించి చర్చజరుగునపుడు కర్నల్ (తరువాత మదరాసు గవర్నర్ గారయిన సర్ థామస్ —) మన్రోదొర వారు (Col. Munro) ఇట్లువ్రాసియున్నారు.

ఏపదార్థములను వారంతటవారే చౌకగాను బాగుగాను తయారుచేసికొ నగలరో, ఆపదార్థములను యేజాతివారైనను ఇతరజాతులవారివద్ద కొనరు. ఇండియాయందు ప్రజలకుకావలసిన సరుకులలో ప్రతిదియు యూరోపులో కంటె చౌకగాను సాన్నముగాను తయారుచేయబడుచున్నవి. ప్రత్తి, పట్టు మ్యానుఫాక్చర్లు; ఇనుపఇత్తడి గృహోపకరణములు; తోళ్ళు; కాకితములు; వ్యవసాయపుపనిముట్లు మొదలయినవన్నియు ఇందు చేరినవి. వారియొక్క తుతక ఉన్నిసరుకు మంచిదికాకపోయినను మిక్కిలి చౌకయగుటచేత స్థిరముగనుండునదే. వారు తయారుచేయు కంబళ్ళు యెక్కువవేడిమి నిచ్చునవిగను యెక్కువమన్నిక గలవిగను ఉన్నవి. ఇండియాలో గాజుసామాగ్రికి గిరాకి మిక్కిలితక్కువ, భారతీయులలో ముఖ్యులగుకొందరు మాత్రమె ఈ గాజుసామాగ్రిని కొందురు. వారికైనను చూచుకొను అద్దములు లాంపులే కావలసియుండును. వీనిని కొనువారు యూరోపియనులతోటి సాంగత్యముకలవారు. వీరైనను యీగాజుసామానును తమ యుపయోగమునకు వాడుకొనుటలేదు, యూరోపియనులు యెప్పుడైనను చూడవచ్చినపుడు వారికి చూపిం

చి మిగతసమయములందు వీనినొక మూల పడవేసియుందురు. శీతోష్ణస్థితులనుబట్టియు వారి కులాచారములనుబట్టియు నేర్పడినవారి వినీతజీవనమునకు (SIMPLE mode of living) మనము ఇండ్లకును భోజనపుబల్లలకును చేయు అలంకారములుగాని మనము వాడుకొను ఫర్నిచరు (furniture) కొయ్యసామానులుగాని అవశ్యకములుకావు. తగ్గనుండు మంటిఇండ్లలో నివసించుచు వట్టినేలమీద భోజనముచేయుచు ఉండు భారతీయులకు మన ముపయోగించు వివిధవస్తువుల అక్కరయేలేదు. వీరికి బల్లలులేవు. ఇండ్లయందు ఇతరకలపసామాను ఉండదు. భాగ్యవంతుల ఇంటిలో నొకతివాసీకాని చాపలుగానియుండును. కులాచారములనుబట్టి కొందరు భారతీయులు బయలను కొందరు పందిళ్ళలోను, పళ్లెములకు బదులు విస్తళ్ళలో భుజింతురు. ఈ చెప్పినదంతయు కంపెనీవారి నిరంకుశాధికారము (monopoly) క్రింద యూరోపియనులు చేసినహింసవేత నిరుపేదలయినవారి చరిత్రయని చదువరులు తలంతురుకాబోలు. ఇది నిజముకాదు. ఇండియాదేశమందు ప్రతిచోటను ధనాధికులందు ప్రతివానియొక్క జీవనముకూడ ఇట్లేయుండును. రాజాధిరాజు గారియొద్దనుండు ప్రధానమంత్రియొక్క జీవముకూడ నిట్టిదియె. ఈతని యిల్లుగుడిసెకంటె మెరుగుగనుండదు. దానిగోడలు మట్టివి. అమట్టినేల చల్లగానుండుటకు ప్రతిదినమునను పేడనీళ్ళతో అలుకుదురు. ఇంటేమియు ఫర్నిచరు ఉండదు. ఇతడు కావలశినవారికందరకు అన్నముపెట్టుచుండును. కాని స్నేహితులకు పెద్ద పెద్ద విందులు చేయడు. ఇతడు తన మీదిబట్ట నాపల పడవైచి గొండిమీది బట్టతప్ప మరేమియులేక బయట వట్టినేలమీద యొంటరిగా కూర్చుని భుజించును."

సర్ థామస్ మన్రో (Sir Thomas Munro) దొరగారు మనుష్యులను వారినడవడికను బహుజాగ్రతగా కనిపెట్టువాడు. మొగమాటములేక విశదముగను తెగువగను వ్రాయువాడు. (clear and forcible writer). ఈవల ఇరువది సంవత్సరములకు

(లోపుగా ఇండియాకు వచ్చినవారుకూడ సర్ థామస్ గారి వ్రాతలు అప్పటిస్థితులను సరిగా వర్ణించినవేననియు ఇప్పటి సాధారణపు వ్రాతలవలె ఎగతాళికి వ్రాయబడినవి కావనియు తెలిసికొనగలరు. ఇప్పటికిని పల్లెటూళ్ళయందు జనులవాంఛలు (wants) మిక్కిలి తక్కువ. ఇప్పటికిని గ్రామాధికారి మట్టిగోడల యిండ్లలో నివసించునుకాని జమాబందికై వచ్చిన కలెక్టరుగారికిని, అప్పుడప్పుడు వచ్చు షికారీలను ఆదరించుటకై ఒక గదియందు పెద్ద పెద్ద అద్దములు లస్టర్లు గుళ్ళోబాలు సొగసుగాపెట్టియుంచును. మనదేశమువారు యథాస్థితి పరాయణులయినను విద్యాధికులుమాత్రము సర్ థామస్ మన్రోగారి కాలమునకంటె యెక్కువమార్పులు పొందినవారు. తయారైన సరుకులను కొనువిషయమున ఇప్పటియిండియా పూర్వముండినట్టులేదు. సర్ థామస్ మన్రోగారి కాలమున యూరోపులోకంటె యెక్కువ చౌకగాను బాగుగను చేయబడుచుండిన చేతినేత నూళ్ళను (hand made cottons) ల్యాంకషైరులో అభివృద్ధిచెందిన దూదిమిల్లులు తరుమగొట్టినవి. ఇంతేకాక మిల్లులలో తయారైన ఇతరపదార్థములకు పూర్వమునకంటె యెక్కువ గిరాకి తగిలినది. మన్రోగారి కాలమున గాజుసామాగ్రిని అనుగు వారేలేకుండిరి. ఇప్పుడుదానికి గిరాకియెక్కువయినది. చౌకగాదొరుకు కిరసనాయిలును,చౌకయైన గాజులాంపులు ఈ మార్పునకు కారణములు. నిరుపేదయగు కూలివాడు మినుకు మినుకుమను ప్రమిదదీపముతో తృప్తిపొందియుండవచ్చును .కాని కిరసనాయల్ లాంపు ప్రతిపట్టణమునసేగాక గ్రామములందుకూడ సాధారణమైనది. ప్రతిపెద్ద బజారు

నందును లాంపుషాపు ఒకటైనను మంచి వ్యాపారము చేయు
చుండును. లాంపు చిమ్నీలవిషయమే మనదేశమున గొప్పపరి
శ్రమకు ఆస్పదమున్నది. లాంపులు చూపుటద్దములే కాదు వా
డుకలోనుండుట. పురములలో పెరిగిన మధ్యతరగతుల భార
తీయులు సోడావాటరు—ఒకొకసమయమున విస్కీ-బ్రాండీల
తోసహా—మీద యెక్కువ మక్కువగలవారు కాన గాజులో
టాలు సోడాబుడ్లు యెన్నియైనను కావలసియున్నవి. మంచి
మంచి ఇండ్లయందు పూర్వపు కొయ్యకిటికీతలుపులకు బదులు
అద్దపుబిళ్ళలను వేయువాడుక వచ్చినది. మంచిమంచి షాపులం
దు మట్టిగూళ్ళకు బదులు అద్దపుబీరువాలు వాడుకలోనున్నవి.
మన్‌రోగారికాలమున ఇత్తడిపళ్ళెము ఇత్తడిచెంబు అరిటాకు
లే భోజన పానీయ సామాగ్రులుగా నుండినవి. ఇప్పటికైనను
విస్తళ్లకు వాడుక తక్కువకాలేదు. కానిపింగానిగిన్నెలు పింగా
నిపళ్లెములు కూడ వాడుకలోనికి వచ్చుచున్నవి. ప్రతిబజారు
నందును ఒకటి రెండు 'కాఫీ, టీ' షాపులుండును. వీనియందు
పింగాని గిన్నెలు పళ్ళెరములు బల్లమీదవరుసగ పెట్టియుందు
రు. ఇప్పటికిని నోటికిఅన్నము తెచ్చునవి చేతివ్రేళ్ళేకాని ఇంగ్లీ
షువారి ఆచారముల నవలంబించిన భారతీయులు స్పూనులను
ఫోర్కులను వాడుచున్నారు మన్‌రోగారి కాలమున వాడుక
లో నుండిన కాకితను ఇప్పుడు సరుకులను చుట్టిపెట్టుటకేగాని
వ్రాతపనులకుపయోగించుటలేదు. నోటుకాకితములు ఫూల్సు
కేపుకాకితములే కాని ముతక కాకితములు వ్రాతపనులకు సరి
పడుటలేదు. వీనినన్నిటినిచూడ మనదేశమున జీవనప్రమాణము
(Standard of living) రానురాను అధికమగుచున్నదని తెలు

చున్నది. ఇదిమనదేశమునకు మేలగునాకాదా! ఇందుచేతమన
సౌఖ్యము యెక్కువగుచున్నదా లేదా? యనువిషయము
ఇక్కడ చర్చించవలశిన ఆవశ్యకము లేదు. ప్రస్తుతవిషయము
భారతీయుల వాంఛలనుగురించి కనుక ఇవి రానురాను అధిక
మగుచున్నవనియు ఇందుచేత వ్యానుఫాక్చరయిన సరులకు
పూర్వమునకంటె గిరాకియెక్కువగుచున్నదనియు తెలియ
చెప్పుటయే ముఖ్యాభిప్రాయము.

పల్లెటూళ్ళయందు జీవనోపాయము తక్కువ అగుటచేత
కూలిదొరకునని జనులు పట్ణవాసములకు పోవుచున్నారు. కా
వునపురజనుల సంఖ్యఏటేటను ఎక్కువగుచున్నది. పురములం
దుచేరిన ప్రతికొత్తవానికిని వారితండ్రి తాతలెరుగని క్రొత్తఆ
వశ్యకములు కలుగుచున్నవి. మొదట ఇతడు తన పూర్వీకుల
కంటె యెక్కువగా బట్టలువేయును. ఇతనికి సాధారణముగా
ప్రతిరోజునను ఎక్కువ సౌఖ్యములు కావలశియుండును. ఇతడు
ఆరోజు పని పూర్తిచేసికొని వచ్చినతరువాత తన తండ్రివలె
అరుగుమీద ఆనుకొనక పొడుగుచేతుల కుర్చీమీద చేరగిలబ
డును. ఇతనితండ్రి ఒకవేళ వ్రాయగలవాడయి యుండినయెడ
ల మోకాలుమీద తాటాకు పెట్టుకొని వ్రాయుచుండెనుకా
ని ఇతనికిపుడు తెల్లకాకితములు వ్రాతబల్లలు కావలశియున్న
వి. ఇతని తండ్రి మినుకు మినుకుమను ప్రమిదదీపముల వెలు
తురులో కండ్లకు బాధనిచ్చి చదువుచుండెనుకాని ఇతడుసౌఖ్య
ముగా లాంపువెలుతురునందే చదువును. ఇతని తండ్రి నీళ్ళ
తో వంటిని తోముకొనుచుండెను కాని ఇతడిప్పుడు సబ్బువా
డుకచేయుచున్నాడు. ఈతని తండ్రి చిటికెలువేయుచు నగా

రావాయించుటకు అలవాటుపడియుండెను కాని ఇతడిప్పుడు హార్మోనియముగాని ఫిడేలుగాని వాయించుచుండును. ఇతనితండ్రి నక్షత్రములనుగాని సూర్యునిగాని చూచి పొద్దింతఅయినదని తెలిసికొనుచుండెనుకాని ఇతనికిప్పుడు గడియారము కావలశియున్నది. ఇట్లేచదువరి మిగతవిషయముల నన్నిటిని తనకుతానే యూహించుకొనవచ్చును. మనకిన్ని ఆవశ్యకములుండగా మన దేశమునందే వీనినన్నిటిని ఉత్పత్తి చేశి, విదేశపుసరుకులను దిగుమతిచేయక అన్నింటిని మనదేశమే సప్లయి చేయగలిగెనేని వీనినుపయోగించువారు మనదేశమునందే యున్నారు. దూరముపోవలశిన అక్కరయేయుండదు.

(2) అచ్చపుయూరోపియనుల జనసంఖ్య మిక్కిలి స్వల్పమేకాని వారికి జీతము లెక్కువ. వారి రసజ్ఞతను తృప్తిపరచుటకు వ్యయమెక్కువయగును. కాబట్టి వీరిని గ్రాహకులుగా సంపాదించుకొనుట మనదేశమునకు కొంతలాభకరము. ఇండియాయందుండు యూరోపియనులజీతము అదే జీవనదశయందుండు భారతీయునికంటె 10 రెట్లు యెక్కువగనుండును. మనదేశపు 'బిర్యో' 25 రూపాయిలకు సులభముగాదొరుకును కాని ఇంగ్లండులోని 'బిర్యో' ఒకవేళవచ్చినయెడల 250 రూపాయలకు తక్కువకురాడు. వర్తకపుకంపెనీలయందు మొట్టమొదట 15రూపాయిలు దొరికితేచాలునని మనదేశపువారుందురు కాని విదేశమునుండి వచ్చుయూరోపియను 150 రూపాయలకు యెక్కువగానిచ్చినగాని రాడు. మనకు 100 రూపాయలనిన పెద్దజీతములోచేరును కాని యూరోపియనునకు అధమము వేయిరూపాయ లైనను ఉండవలయును. సివిల్, మిలిటరి, పోలీసు, ఫారెస్టు, రైలుమొదలగు డిపార్టుమెంటులన్నిటిలోనుండు యూరోపియనుల జీతము కలిపినయెడల లక్షలకొలది ధనమగును. ఈ ద్రవ్యమంతయును, ఒక్కొక సమయమున ఇంతకంటె యెక్కువయును మనదేశముననే కర్చగుచున్నది. కాని మనదేశపు చేతిపనులు చేయువారికి ఇందులో కొంతైనను రాకుండుట మిక్కిలి విచారకరము.

యూరోపియను మనదేశమున ఇంతఖర్చుచేయవలశినదెందుకు? మొట్టమొదట యూరోపియనుల వాడుకప్రకారము మనదేశమున జీవించుటకు యెక్కువ ఖర్చగుచున్నది. యూరోపునందలవాటుపడిన పదార్థములు ఇండియాయందు కూడ అనుభవింపవలయునను ఆశతోనుందురు. అట్టి పదార్థములు సాధారణముగ విలువైనవి. ఇందుకొక సామ్యాపుటుదాహరణము. ఇంగ్లండునందు పొద్దుట కోడిగ్రుడ్లు పందిమాంసము తినుటకు అలవాటుపడియుండినవాడు ఇండియాయందుకూడ అట్టి భోజనమే కోరును. ఇండియాయందు కోడిగ్రుడ్లు చవుకయేగాని ఇతడిండియాలో కొను డబ్బీమాంసము తనదేశములో కొనుదానికంటె మిక్కిలి విలువయైనది. బీరు (Beer) త్రాగుటకలవాటుపడినయెడల ఇంగ్లండులో రెండణాలకొకలోటెడు దొరుకుచుండెడిది కాని ఇండియాయందు తనకుకావలసిన పానీయము సీసాలనుండి తీసికొనవలసియుండును కనుక దీనిఖరీదు కనీసము నాలుగైదు రెట్లుండును. (2) మనదేశములోని యూరోపియను ఇంగ్లండులోనివాడివలె మితవ్యయులు కారు (economic); ఇంగ్లండునందు జీతపుదినమువచ్చినప్పుడు తనకు ముందురాబోవు కర్చులను లెక్కపెట్టుకొను

చు బ్యాంకులో తనపేర ఎంతపైకము వేయవలయునాయని యోచించుచుండును. మనదేశమున వీరికెక్కువ జీతము వచ్చినను ప్రాతఖర్చులను లెక్కపెట్టుచు బ్యాంకులో తనకెంత అప్పుయగునో లెక్కించుచుండును. (3) ఇండియాలోని స్థితులు యూరోపియనులను మితవ్యయులుగా నుంచునంతటివికావు. సివిల్ మిలిటరీ మొదలగు డిపార్టుమెంటులన్నిటిలోను పనిచేయు యూరోపియనులు మితవ్యయులుగా నుండవలశిన ఆవశ్యకము లేదు. ఏలయనగా తమ ముసలితనమునను, తమ భార్యాపుత్రులకును ఉపయోగముండునటుల పెంషను (వార్ధిక వేతనము) తప్పక వచ్చును. ఇది లేనిచోట్ల ఇండియాలోని యూరోపియనులు దయార్ద్రహృదయులై చందాలు వేసిపోగుచేసిన పెద్దమొత్తము బీదవారలకు సాయపడును (4) యూరోపియనుల సాంఘికజీవము (Social life) మిక్కిలి కర్చగునది. పగటిపూట తమాషాగా ప్రొద్దుపుచ్చుటకు ఇండియాయందు ఎండ అధికము కావున ఉద్యోగకాలముపోను మిగతకాలమంతయు ఖరీదైన భోజనముతోను పేకాటలతోను, గంటలకొలది క్లబ్బు (Club) లందుండుటతోను, సరిపోవుచుండును. సాధారణముగా పెద్దజీతములవారు మార్గమునుచూపుదురు. మిగతవారు వారిమార్గమవలంబింతురు. ఇదిగాక ఇంగ్లండునందుండునపుడు రసజ్ఞత (taste) యెంతయో వినీతముగ (Simple) నుండినను అతడు మన దేశమునకు వచ్చినతరువాత అంతయు మారిపోవును. డిన్నరుకుముందు ఒక లోటెడు 'షెరి' యును తరువాత ఒక గ్లాసు ఛార్ట్రూసును త్రాగుటకు నేర్చుకొనును. ఇంగ్లండునందుండునపుడు గొట్టములో పొ

గాకు కత్రింపులను వేసిత్రాగువాడు ఇండియాలో ఈజిప్టు సిగరెట్లను లెక్కలేక త్రాగును. ఇంగ్లండునందు ఆఫీసుకు ట్రాంబండిలో వెళ్ళువానికి మనదేశమున బ్రూహంబండి కావలశియుండును. ఇంగ్లండులో గ్రామతమాషాలకు ఒక షిల్లింగు చందా వేయువాడు ఇండియాయందు 20 రూపాయలకు తక్కువ వేయుటకు సిగ్గుపడును. ఇదంతయు ఇక్కడిపద్ధతి. దీనిని లక్ష్యపెట్టనివానిని మిక్కిలిధైర్యశాలియె యనవచ్చును. వీరిభార్యలుకూడ ఇట్టివారే. ముఖ్యఅవశ్యకములనుబట్టి చూడగా ఇండియాలో ఇంటిఖర్చు అతిచౌకగానున్నది. కాని డిన్నర్లు విందులు తమాషాలతో ఇంటిఖర్చు మిక్కిలి యెక్కువగుచున్నది. మనదేశమునకు వచ్చు యూరోపియనుల భార్యలలో కొందరు ఈ దేశమునకు వచ్చుటకు ముందు యెడతెగని సాంఘిక విందులకు అలవాటుపడియుందురు కాని చాలమందికీయలవాటు ఉండదు. ఉండకపోయినను ఇండియాకు వచ్చినతరువాత త్వరగా ఇది రెండవ నైజమగుచున్నది. ఇంగ్లండులో నున్నంతకాలము ఇరుగు పొరుగువారి 'టీ' పార్టీలకు వెళ్ళుటకును అప్పుడప్పుడు తన తండ్రిగారి చర్చియందు (Church) కన్ఫరము (Confirm) చేయునప్పుడు జరుగు చిన్న విందులకు పోవుటకును అలవాటుపడియుండు మతబోధకుని కూతురు ఇండియాలోనుండు తనజ్ఞాతిని పెండ్లియాడినపుడు ఆంగ్లోఇండియనుల పద్ధతులలో పుట్టి పెరిగినదానివలె ఇండియాచేరిన కొన్నివారములలోపలనె డిన్నరు లిచ్చుటకును డిన్నరులకు వెళ్ళుటకును ఆరంభించును. దీనినిబట్టిచూడ యూరోపియనుల జీవనము చౌకగా జరుగుటలేదని తెలుచున్నది కాని ఇంత ఖర్చుచేయు

యూరోపియనుల గ్రాహకత్వము మనదేశీయులు సంపాదించు కొనకుండుట మిక్కిలి విచారకరము. గుండుసూదుల కట్టలు మొదలుకొని వియానోల వరకుగల అన్ని సామానులను మంచివిగాను చౌకగాను సప్లయిచేయగలిగినయెడల ఇంగ్లీషుగృహిణి తప్పక వానినికొనును. ఏమనగా సహజముగా ఇంగ్లీషుస్త్రీ మితవ్యయము చేయునది. ఆమె ఇండియాయందు అనావశ్యకములను కొనునదైనను అట్టి పదార్థములను చౌకగాకొనుట కిష్టపడును. దుబారాఖర్చుచేయు గృహిణికూడ తనవంటివారితోను తినుబండారము లమ్మువారితోను బేరము యెక్కువగా పెట్టుకొనును. ఈగుణమును కనిపెట్టియే యూరోపియనుల బట్టలవాడు "వెల సులభము ఫలమధికము. కారుచౌక. మిక్కిలి సులభధరలు" అని పలుమారు ప్రకటించుచుండును. ఇదేవిధముగా మనదేశపు మ్యానుఫాక్చరు దారులుకూడ క్రొత్త సరుకులు తయారుచేసి మంచిబేరములు కలుగజేసినయెడల వారికి లాభముతప్పక వచ్చును. ఇండియాలో యూరోపియను లెంత కొనునదియు, యూరోపియను ఎంపోరియము లేమాపుచున్నవి. వీనికి యూరోపియనులు విశేషముగ వెళ్ళుదురు. ఇవి దూరముననుండు గ్రామములతోకూడ టపాద్వారా వ్యాపారము చేయును. ఇండియను మ్యానుఫాక్చరుదారులు విదేశమునుండి దిగుమతియగు పదార్థములను ఎఱింగియేయున్నారు. కాన కాలక్రమమున ఈదిగుమతులు సన్నగిల్లి స్వదేశవస్తువుల సప్లయి యెక్కువయగునట్టు చేతురనితలంతము.

వెనుకటిప్రకరణమున ఇండియాలో తయారైన వస్తువులందు మహాజనులకెట్టి వైరము లేదని చెప్పితిమి. ఇదియొకశుభసూచకము. 1903-1904వ సంవత్సరములో చెన్నపట్టణమున ప్రదర్శింపబడిన విస్కి (whisky) ఇంగ్లండునందు వాడుకలోకి వచ్చుటకు చాలకాలముపట్టును. ఈ సారాయములు మొదలగు పానీయములమాట అటుండగా ఉద్యమముగల మన మ్యానుఫాక్చరుదారులు విదేశమునుండి మనదేశమునకు సరుకులను, దిగుమతిచేయుటకుబదులు, మనదేశమున తయారైన సరుకులను విదేశములకు పంపి అమ్మకము చేయింపవచ్చును.

వచ్చుచు పోవుచుండు ఆంగ్లోఇండియనులకు తోడుగ ఈదేశమున స్థాయముగనిలిచియుండు ఆంగ్లఇండియనులును యూరోపియనులును చాలమందియున్నారు. వీరందరు యూరోపియను సరుకులనే కొనువారుకనుక మొత్తముమీద కొనువారిసంఖ్య యెక్కువగనేయుండును. వీరికొరతలు తీర్చుటవలన మన దేశమునకు లాభము తప్పకవచ్చును.

(3) డిల్లీ గవర్నమెంటునకును పరగణాల గవర్నమెంటునకును, లోకల్‌బోర్డు, మునిసిపాలిటీలకును, రైల్‌వేలు, గనులు మొదలగువానికిని కావలసినసరుకులు అత్యధికముగ నుండునని వేరుగా చెప్పపనిలేదు. పూర్వపు స్టేటుసెక్రిటరీల కాలమున వారంత దయార్ద్రహృదయులు కాకుండుటచేతనో మరి యేరాజకీయకారణములచేతనో మనము చెప్పజాలము కాని ఇండియాలోని గవర్నమెంటు ఆఫీసులకు సరుకులు సప్లయిచేయునపుడు స్వదేశపుసరుకులను తృణీకరించి కావలశినవాని నన్నిటిని ఇంగ్లండునందే కొని సంపుచుండిరి. అదృష్టవశమున ఇదంతయు మారిపోయినది. తాళములు, ఇనుపపెట్టెలు, కాకితములు మొదలగుసరుకులు మనదేశమునుండియే సప్లయియగుచు

న్నవి. దండుకుకావలశిన గుఱ్ఱపుజీనులు, బూట్లు, బట్టలు, సబ్బుమొదలగువానినికూడ స్వదేశపు మ్యానుఫాక్చరుదారులకేకాకపోయినను మనదేశములోనివారికే కంట్రాక్టుయిచ్చుచున్నారు. మన దేశమునందలి రైలువే కర్మాగారములు (Railway workshops) గొప్ప టెక్నికల్ విద్యాలయములు (technical institutions) గానున్నవి. వీనియందనేకులు మనదేశీయులు పనిచేయుచు యంత్రజ్ఞానమును (Knowledge of mechanical engineering) దేశమునందంతటను అల్లుకొనజేయుచున్నారు. ఇండియాయందెపుడు ఇనుముతయారగునో అప్పుడుఇండియాకు యెన్‌జనుల నుత్పత్తిచేయుదశ పట్టును. ఆస్పత్రులవిషయమున 1903, 1904 వ సంవత్సరమున మంచిశస్త్రచికిత్సోపకరణములు కలకత్తాలోని కంపెనీయొకటి ప్రదర్శించినది. కాబట్టి ఇండియాలో మంచిసరుకులు తయారయినయెడల వానినికొనుటకు పబ్లిక్ ఆఫీసులు కావలశినన్నియున్నవి.

విదేశములకు వెళ్ళు హైందవ యెగుమతులవిషయమున స్థితులు బాగుగనన్నవనుట యెంతయు తృప్తికరము. ఆఫ్రికాయందు ఈ యెగుమతులు బాగుగనున్నవి. స్టేట్సుమాన్‌సు యియర్ బుక్కు (Statesman's year book) జాంజిబారునుగురించి వ్రాయునపుడు ఇట్లువ్రాయుచున్నది. "జాంజిబారు ద్వీపమునందు 7000 హైందవులున్నారు. జాంజిబారుయొక్కయు తూర్పు ఆఫ్రికాయొక్కయు వర్తకమంతయు ఖుద్దుగాగాని లేక వేరుమార్గమునగాని వీరిచేతులమీదుగా నడుచుచున్నది. మొంబాసాను గురించి వ్రాయునపుడు ఈ పుస్తకమిట్లు చెప్పుచున్నది. ఇప్పటికివర్తకమంతయు తూర్పుఇండియా వర్తకుల చేతులోనున్నది.

మాన్‌చస్టరు సరుకులు, బొంబాయిబట్టలు, ఇత్తడితీగెలు, పూసలు, సంబారములు ముఖ్యమైన దిగుమతులు" మాన్‌చస్టరు సరుకులు తప్ప మిగిలినవన్నియు మనదేశమునుండి పోవుచున్నవి. చెన్నపట్టణపు ప్రదర్శనా (1903-4) ప్రథమదివసమునందు తూర్పు ఆఫ్రికానుండి 5000 రూపాయిల విలువగల తివాసులు (జంబుఖానాలు) పంపవలయునని కలకత్తాలోని ఇండియనుస్టోర్లకు జట్టీ (order) వచ్చినది. ఇకముందు మనవారికి బలమైనపోటి వచ్చినను రావచ్చును. అయినను ఆఫ్రికాఖండము వ్యాపారమునకు తెరువబడినదిగనుక వర్తకమధికముగా నభివృద్ధియగును. అందుచేత యెంతమంది వర్తకులకైనను ఆస్పదముండును. మనదేశపువర్తకులు ఈ దేశమున మొదటినుండి వ్యాపారముచేయువారగుటచేతను, మనకు కృషి (labour) చౌకయగుటచేతను, మన పడమటితీరమునుండి ఆఫ్రికాయొక్క తూర్పుతీరమునకు నేరుగా సరుకులెగుమతిచేయు వీలు మనకు ఉండుట చేతను, మనదేశపు వర్తకులవ్యాపారము యెప్పటివలెనే యుండును. దక్షిణఆఫ్రికా స్ట్రైట్సుసెటిల్‌మెంటు మోరిషస్ తూర్పుఇండియాదీవులు మొదలగువానియందు మనదేశపువర్తకులనేకులున్నారు. మనదేశమునందు మానుఫాక్చర్లు అభివృద్ధియయినయెడల మరియేకారణము లేకపోయినను చౌకగ తయారైనవన్న కారణముచేత మనదేశమునందేకాక ప్రపంచమునందంతయు మనసరుకులకు అమ్మకము దొరికితీరవలయును. కావున మనదేశపు సరుకులకొరకు గ్రాహకులు మనదేశమునందేకాక ఇతరదేశములందుకూడ కాచుకొని యున్నారనియు, ఇపుడు చే

యవలసినదంతయు పారిశ్రామికాభివృద్ధియనియు చెప్పి ఈ ప్రకరణమునింతటితో ముగింతము.

పదియవ ప్రకరణము.

మూలతిరుగుట (**Turning the corner.**)

మన పారిశ్రామికుడు స్థాపనచేయ నిశ్చయించుకొన్న పరిశ్రమకు కావలసిన మూలధనము లెక్కపెట్టునపుడు ఆపరిశ్రమ మొదట చెందునష్టములకును, అది 'మూలలు తిరిగి' లాభమునియ్య మొదలుపెట్టువరకును అగు ఖర్చులకును, తగినంత మూలధనము నుంచుకొనవలయును. అట్లుండనియెడల, అనగా మొదటి నెలలందును ఒక్కొకసమయమున సంవత్సరములవరకును వచ్చుచుండు నష్టమునకు సంసిద్ధులు కాకయుండుటచేత, బాగుపడవలసిన పరిశ్రమలెన్నియో చెడిపోయినవి. మనము కావలసిన యంత్రములు ఉపకరణములు కొని పనియారంభించినది తడవుగా లాభమునకు వేచియుందుము. ఈ లాభము రాకపోయినపుడును, పెట్టిన మూలధనము అయిపోవుటచేతను ఆపరిశ్రమను విడనాడవలసివచ్చును. ఒకవేళ మూలధనమెటులనో సంపాదింపగలిగినను నష్టమువచ్చినదను భయముచేత నిరుత్సాహులమై ఆ పరిశ్రమను మనంతట మనమే ఆపివేయుదుము. ఇది గొప్ప పొరబాటు. ఏమనిన క్రొత్తవస్తువుకనబడిన తోడనే దానిని కొనువారుండరు. పారిశ్రామికుడు తన పరిశ్రమనుగూర్చి అహర్నిశాదులు యోచించుచుండినను దానిపేరు ప్రజలకు తెలియుటకెన్నియో దినములు పట్టును. దానియందు వారికి ఆదరము పుట్టుటకు మరింతకాలముపట్టును. అక్కడ నొకడు ఇక్కడ నొకడు అక్రొత్తపదార్థమును కొనిచూచి

అది బాగుగ నుండుటచేత ఒక కొరతను తీర్చినదని నమ్మినపుడుగదా వారు తమ స్నేహితులకు సిఫారసుచేతురు. అప్పుడా పదార్థమునకు గిరాకి యెక్కువయి కొంతకాలమున కాపరిశ్రమ నిలిచి లాభము నియ్య మొదలుపెట్టును. కాబట్టి లాభము వచ్చుటకుముందు తాలిమియు పట్టుదలయు యెక్కువ కావలసియుండును. తన యుద్యమము నిశ్చయముగా మంచిదని నమ్మిన ప్రతిపారిశ్రామికునకును ఈ సుగుణములు తప్పక మంచి లాభమునిచ్చును. కాబట్టి పారిశ్రామికులీ క్రిందివాక్యమును మంచి ఉపదేశముగా నెంచవలయును. "ఒక ఉద్యమము మంచిదని నమ్మకముగా తేలువరకును దానిని ప్రారంభింపకుము, ప్రారంభించినతరువాత మంచిదికాదని స్థిరపడువరకును దానిని వదలకుము."

పూర్వకాలమునందు జయప్రదముగా జరిపిన పారిశ్రామికులలో కొద్దిచరిత్రలు ఇప్పటివారలకు పట్టుదలయు ఉద్యమాశక్తియు కలుగునట్లు చేయవచ్చును. కావున యీరెంటిని ఇందు పొందుపరచెదము.

(1) ఇండియను బ్యారొనెట్టు (Indian Baronet) అగు సర్ జేమ్సు సెడ్జిజీజీభాయిగారిని గురించిన కథ మొదట చెప్పెదము. ఇతడుద్యమాశక్తులగు పార్శీలలో చేరినవాడు. ఇతడుస్వయం సహాయమున పైకివచ్చినవాడు కాన ఈతని జయమత్యద్భుతము.

ఇతడు బొంబాయిలో 1783 సంవత్సరమునందు బదదైనను మంచికుటుంబమునందు పుట్టెను. తలిదండ్రులు శైశవమునందే గతించుటచేత ఇతడుబీదరికమువలని బాధలననుభవించు

చుండెను. ఇతడింకను చిన్నపిల్లవాడుగా నుండినప్పుడే తన పొట్టపోసికొనుటకొరకు వర్తకుని ఆఫీసునందు పనిచేయవలసి వచ్చెను. కానచదువుఎక్కువగా అబ్బినది కాదు. కాని ఉత్తరములకు నకళ్ళు వ్రాయుటకును, సరుకుల జాబితాలు వ్రాయుటకును, స్థిరముగా నిలుచు స్వభావముగలవాడు కాడు. కాబట్టి 16 సంవత్సరముల వయస్సుననే స్వతంత్రజీవనముచేయ నిశ్చయించెను. ఉద్యమాసక్తుడగుటచేత ఇతడు సంచారవర్తకుడాయెను (Travelling merchant). స్నేహితుల సహాయ్యమువల్ల పోగుచేశిన ఆ కొంచెము ధనముతో పిన్నవయస్సునందే ఇతడు తాను పుట్టిన యూరిని వదలిపెట్టి కలకత్తాకు వెళ్లెను. అక్కడినుండి చిన్నచిన్న పనులమీద చైనాకువెళ్ళ మొదలుపెట్టెను. ఆకాలమునాటికిదియే మిక్కిలి సాహసకార్యము. ఏమనగా చైనాదేశము నెరిగిన వారంతగా లేరు. ఈనావయాత్రవలన కలుగు అపాయ నష్టముల కన్నిటికిని సంచారవర్తకుడే స్వయముగా పూచీదారుడు కావలశియుండెను. కాన ఇతని సాహసమునకు తగిన బహుమానమువచ్చెను. ఇతని యుద్యమము వృద్ధియయి కొద్దికాలములో ఇతడు ఇండియాకును చైనాకును నడుమ తిరుగుచు తన సరుకులను అమ్ముచుండెను.

ఇట్లుండ 1804వ సంవత్సరమున జెమ్‌సెడ్జి తన సరుకులతో నావయాత్రచేయుచుండగా, అపుడింగ్లీషువారికి విరోధులుగనుండిన ఫ్రెంచివారు ఆయోడను పట్టుకొనిరి. ఉన్నదంతను దోచుకొని గుడుహోపు అగ్రమువద్ద దింపివేశిరి. ఈభాగము డచ్చివారికి సంబంధించియుండుటచేత అచటి ధర్మ స్వభా

వులగు కొందరు డచ్చిస్త్రీలు చందావేసికొని ఇతనిని ఇండియాకు చేరపంపిరి. ఈవిపత్తువలన ఉన్నదంతను పోగొట్టుకొని 22వ సంవత్సరమునందు మరల జీవనమారంభింపవలశినవాడాయెను.

ఈ దురదృష్టమున కించుకైనను జంకక ఈ పార్సీ పిల్లవాడు చైనాకు రాకపోకలు మరల ప్రారంభించి పూర్వానుభవ సహాయమున జయప్రదముగా వ్యాపారము జరిపి మరల కొద్దికాలములోనే బొంబాయిలోని పార్సీ ధనవంతులలో నొకడాయెను. ఇంత భాగ్యవంతుడైనను తన బీదరికపు దినముల నితడు మరచినవాడు కాడు. తన జన్మపురమగు బొంబాయిలో నెన్నియో గుప్తదానములు చేసి తన ధారాళముచేత (Public munificience) పురమును వన్నెకుతెచ్చెను. ఇతడు ప్రజలకు మార్గదర్శియయి ప్రజాక్షేమమునే కోరువాడగుటచేత 1842వ సంవత్సరమున నైట్‌హుడ్ (Knighthood) బిరుదు పొంది, 1858వ సంవత్సరమున బ్యారొనట్ ఆయెను. ఇతడు 1877వ సంవత్సరమున 94వ యేట కాలధర్మమునొంది తనకును తన దేశముకొరకును శ్రమపడినవాడను యశస్సును తనవెనుక నిలిపిపోయెను.

రెండవ ఉద్యమాసక్తుడు పార్సీబ్యారొనట్ (Baronet) అగు సర్ దిన్‌షామానక్‌జీపెటిట్. పెటిట్ వంశమున కితడు మూలపురుషుడయి కడచిన శతాబ్దాంతమందు మిక్కిలి ప్రశిద్ధిచెందినవాడు.

పెటిట్ అను వంశ నామము వింతగావచ్చినది. నూరు సంవత్సరములక్రిందట ఫ్రెంచివారికిప్పటికంటెను మన దేశమున

యొక్కన ప్రాబల్యముండినది. డూప్లే (Dupleix) మహాశయున్న తదశయందుండినదియు ఫ్రెంచివారు నావ యుద్ధముచేసి మదరాసును పట్టుకొని నదియు అప్పుడే జరిగినసంగతులు. హైదరాలి మొదలగు స్వదేశ ప్రభువులసద్ద ఫ్రెంచివారు చాలమంది నౌకరీలోనుండిరి. 1810వ సంవత్సరమున బోర్బోన్ మోరీషస్ దీవులు పట్టుపడువరకును, వాని చాటుననుండి బ్రిటిషు ప్రభుత్వమును బెదరించుచు, 50 సంవత్సరముల కాలము ఇండియాతోటి వర్తకమును స్వాధీనమునను ంచుకొనియుండిరి. 1813వ సంవత్సరమున తూర్పు ఇండియాకంపెని. ఇండియాయందు శాశ్వతముగా వర్తకముచేయు హక్కును పోగొట్టుకొని నప్పుడు ఫ్రెంచి వర్తకులు మన దేశమున యెక్కువయిరి. ఇందుచేత వ్యాపారమంతయు ఫ్రెంచివారితో జరుగుచుండినది. ఆ కాలమున (మానక్‌జీనస్సర్వాన్‌జీకవాన జీబూమన్‌జి) అను పార్సీ వర్తకుడు వ్యాపారముచేయుచుండెను. ఇతడు మిగుల పొట్టివాడు. ఈతని పెద్దపేరును ఫ్రెంచివారంత ఓపికతో పలుకజాలక ఇంత పొట్టివానికింత పెద్ద పేరా యని హాస్యమునకై యతని లేపెటిట్ అని పిలువసాగిరి. 'లేపెటిట్' అనగా పొట్టివాడని యర్థము. పార్సీవారు బహు త్వరగా పేర్లను ఐక్యముచేసికొనువారు కాన 'పెటిట్' అనునది వంశపు పేరయ్యెను. బొంబాయియందు ఇట్టి పేర్లనేకములున్నవి. ఇందు రిపోర్టర్ గారు, బాటెల్‌వాలా గారు, రైటర్ గారు మొదలగునవన్నియు పూర్వీకుల వృత్తినిబట్టివచ్చిన వంశనామములు. ఈ పొట్టి పార్సీ వర్తకునుకూడ తన దేహవర్ణనా

పదమును (Personal description) ఇదే విధముగా నంగీకరించుటచేత పెటిట్ అను పదము అతని వంశనామమాయెను.

ఈ 'లేపెటిట్' గారి కుమారుడే మన సర్ డిన్‌షా మానక్‌జీ పెటిట్ గారు. ఇతడు 1823వ సంవత్సరమునందు బొంబాయినగరమునందు జన్మించెను. తనతండ్రి వలె ఇతడును వర్తకుడాయెను. ఇతడు ఒక నిమిషమైనను ఊరకుండువాడు కాడు. దీనికితోడు సమయసందర్భములను గుర్తెరిగి నడుచు ప్రజ్ఞకలవాడు. 1861వ సంవత్సరపు అమెరికన్ సివిల్ వార్ (American Civil War అమెరికనుల అంతఃకలహము) వల్ల ఏర్పడిన ప్రత్తి కరువువలన కొన్ని సంవత్సరములవరకు లాంకషైరులోని మిల్లులయజమానులు దివాలాతీయుస్థితిలో నుండుటచూచి ఇదియేసమయమని ఆ సంవత్సరమునందే, ప్రత్తిమిల్లులకొరకు బొంబాయియందు కొంతస్థలమును కొనెను. మరుసటి సంవత్సరమున మానక్‌జీ పెటిట్ కంపెనీ, అనుపేర నొక కంపెనీని స్థాపించి సాధ్యమైనంతత్వరలో దానిచేత పనిచేయించ మొదలుపెట్టెను. మొదట ఇతని వ్యాపారము అంతయుత్సాహకరముగా నుండలేదు. బొంబాయిలో బట్టలునేయుట సులభముగానుండెనుగాని యెక్కువగ ఉత్పత్తియగుచుండిన బట్టలకు అమ్మకము దొరుకుట కష్టముగనుండుటచేత చిల్లరగానులేక బేళ్ళు (Bales)గాను తానులుగాను, వచ్చినంతమాత్రమే చాలునని వేలమువేయుచు యేదోయొకవిధమున సరుకును తొలగించుచుండిరి. ఇట్టి కష్టములకు కొంచెమైనను జంకక పనిని జరుపుచుండుటచేత అది దినదిన ప్రవర్ధమానమగుచుండెను. ఆకాలమున ప్రపంచములోకెల్ల పెద్దదగు మిల్లును 1881 సంవత్సరమున కట్టుటచేత

'మానక్‌జి పెటిట్ మ్యానుఫాక్చరింగు కంపెని' మిక్కిలి ఎక్కువగా మ్యానుఫాక్చరు చేయు స్థానమాయెను. ఈ కాలమునందతడు కేవలము ధనమునే ఆర్జించక విద్యావిషయములందును దాన ధర్మవిషయములందును శ్రద్ధవుచ్చుకొని ధనమధికముగ సద్వినియోగము చేయుచుండెను. జీవితకాలమందంతయు ఇతడు గౌరవనీయుడుగా నుండినను అతని కడపటి దినములందు బిరుదు లనేకములువచ్చినవి. 1887 సంవత్సరమున 64 సంవత్సరముల వయస్సునందు బొంబాయికి షెరీఫ్, ఆయెను. అదే సంవత్సరమునం దితనికి నైటుఅను బిరుదు వచ్చెను. మరుసటిసంవత్సరము వైస్‌రాయిగారిసభలో నొక సభ్యుడాయెను. ఇట్లుండ 50 సంవత్సరములుగా తన కర్ధాంగియైన సాకర్‌బాయిగారు మృతినొందిన 1890 వ సంవత్సరమునందే వీరు 'బారోనట్టు (Baronet) పదవినందిరి. ఈ పదవికి చిహ్నములగు దుస్తులను వీరికిచ్చినపుడు వారుశ్లేషగా నిటు చెప్పిరి. పెటిట్ అనుపదము ఫ్రెంచిభాషయందు 'పొట్టి' యని అర్థమిచ్చుటయేగాక లాటిన్ భాషయందు 'అతడు వెదకుచున్నాడని అర్థమిచ్చుచున్నది. కాబట్టి 'దేనిని వెదకునో దానిని ఇతడు సంపాదించును.' అను అర్థమునిచ్చు లాటిన్ భాషలోని వాక్యము నొకదానిని వీరివంశ నీతివాక్యము (Family motto) గా నిచ్చిరి. పేటిట్‌గారివిషయమున 'వెదకుట' అనగా అడుగుట యని యర్థముకాదు. ఉద్యమాశక్తిగల సాహసమనియే (indomitable spirit) అర్థము.

జీజీభాయి పెటిట్లు లక్షలకొలది లాభముసంపాదించి మహాప్రసిద్ధికాంచినవారు. చిన్న పరిశ్రామికులకిట్టివి సాధ్యము కావు. వీటిని తలపనైనను తలపజాలరు. కాని వీరు కోట్లకొలది సంపాదించినపుడు చిన్నవారు లక్షలకొలది వేలకొలది సంపాదించగలరు. చిన్న చిన్న పరిశ్రమలను జయప్రదముగా పనిజరుపుచుండువారి నెందరినో చెప్పవచ్చునుకాని అట్లుచేయుటప్రకటనాచమత్కారములలోకి దిగును. (Tricks of advertisement) ఉదాహరణకొరకు జీవించుచుండు ఒక ముసలివాని కథను చెప్పవచ్చును. ఇతడు ఎడ్లబండి తోలువాని కొడుకు. ఇతడు కూలిపనితో ప్రారంభించెను. ఈ కూలిదశయందితడు అడవిలో కట్టెలు కొట్టి భుజముమీద మోపుపెట్టుకొని పట్టణములకు అమ్ముటకు తెచ్చుచుండెను. పిమ్మటకట్టెలు కొట్టు చిన్నకంట్రాక్టుపనులు ఆరంభించెను. తరువాతకొంత అడవిప్రదేశమును సంపాదించి రంపగాండ్లను కూలీలను యేర్పాటుచేసి పని జరుపుటచేత ఒకఇల్లును భూములను కొన్నివేలరూపాయిల రొక్కమును సంపాదించి తన ముసలితనమున సుఖముగా జీవించుచున్నాడు. ఇట్టివారింకను అనేకులున్నారు. మదరాసు ప్రదర్శనపు ప్రదర్శకులతోను వారి ఏజంట్లతోను మాటలాడుచు పచారుచేసిన ప్రతివారికిని వడ్రంగులు, తాళపుకమ్మరులు, తోలుపనివారు, సబ్బుచేయువారు మొదలుగాగల చిన్న పరిశ్రామికులకథ లెన్నియో తెలియును. వీరందరు వారి వారి పరిశ్రమలందు శ్రమపడి లాభమును సంపాదించుచుండువారే.

పరిశ్రామిక ప్రపంచమునందు ఎంత యెడమయినను ఉన్నది. కాని ప్రతి పరిశ్రామికుడును, తన పరిశ్రమ మూలలుతిరిగి జయపురాజబాటను చేరువరకును సాధారణముగా నెన్నియో శ్రమలు పడవలశియుండుననియు పరిశ్రామికలాభములు ఒక ని

విషయములో రావనియు బాగుగ నెరుగవలయును. ఇట్టివాడు పనిచేయుటకే మొదలుపెట్టిన యెడల ధైర్యముతో పనిచేసి మొదటికష్టములు కడచువరకును తగినంత మూలధనమునుం చుకొనవలయును.

పదునొకండవ ప్రకరణము.

ముగింపు (Conclusion.)

ఇంతవరకును చెప్పుచుండిన మాటల నింతటితో విరమించి పరిశ్రామికారంభులకు కొన్ని సలహాల నిత్తము.

తయారైనపదార్థము మంచిదిగానుండుటయే గాక ప్రజలకు దానిని చూపించునపుడు కంటికింపుగానుండునట్లు చేయుట మొట్టమొదట గమనించవలసిన యంశము. ఇట్లు చేయనియెడల కొనువారికి నమ్మకము కలుగదు. పదార్థము యెంతనాణ్యమైనదైనను పరిసరములు బాగుండనియెడల దాని నాణ్యము అంతగా రాణింపదు. పాతమశిగుడ్డయందు కట్టినను బంగారునందు పొదిగినను వజ్రము వజ్రముగానేయుండును కాని సామాన్యజనులు బంగారునందు పొదగబడినపుడే దానిని అభిలషింతురు. ఇదేవిధముగా మన గ్రామవాశియొక్క సార్డిను చేపలు (చూ. పుట 184) అచ్చువేసినముద్రగలిగి ఒకే విధముగానుండు డబ్బీలలో నింపినయెడల, వానియందు ప్రజలకెక్కువనమ్మకము కలుగును కాని చిత్తమువచ్చినట్లు ఒకమారు పాతజున్ను డబ్బీలయందును ఒకసారి వెన్నడబ్బీలయందును వేసినయెడల నమ్మకమింతైనను కలుగదు. ఇట్లు చెప్పుటకు కారణమున్నది. 1903 1904 వ సంవత్సరపు చెన్నపురి ప్రదర్శనమున మచ్చుకుగాను తేబడిన అరటిపిండి సీసాలమీద అమెరికాదేశమున చే

యబడినమందు గుళిగెలని పేరుండినది. అందుచేత చూపరులకంత శ్రద్ధలేక పోయినది. అటుగాక అరటిపిండియని పోతవేయబడిన బుడ్లువాడినయెడల యెంతబాగుగనుండును. ఇట్టిగాజుబుడ్లధర యెక్కువకదా? అవును ఇండియాయందు గాజుసామాను మ్యానుఫాక్చరగువరకు గాజుబుడ్లధర యెక్కువగనుండుట నిస్సందేహము కాన గాజుపరిశ్రమ యెంతత్వరగా అభివృద్ధియయినయెడల భారతీయపరిశ్రమలకు అంతమేలు కలుగును. కాని అంతవరకు మరొకపేరుండు బుడ్లలో వేయక సాదాబుడ్లనుకొని వానిపైన అచ్చుపేరుగల చీటీల నంటించి తగరపు రేకుమూతలు వేయుటమంచిది. దీనికి ఖర్చు అంతయెక్కువ కాదు. సరుకులను కొనువారికివి ఇంపుగా కనబడును. హైందవ ఫరములందుకొన్ని ఈ యంశమునిప్పటికే గ్రహించియున్నవని చెప్పుట కెంతయు సంతసమగుచున్నది. ఇందుకుదాహరణముగా చెన్నపట్టణపు ప్రదర్శనమునకువచ్చిన సొగసైన పరిమిళపు బుడ్లను సబ్బుబిళ్ళల పెట్టెలను చెప్పవచ్చును. నివారణాశక్తి యెట్లుండినను ఆయుర్వేదౌషధములు చూపరుల కంటికింపుగానుండినవి.

రెండవది ప్రకటనావిషయము. ఇది ప్రకటనలకాలముగనుక ఇవిలేనిదే యేదియు జయప్రదముగా జరుగదు. ప్రకటనలు వేయుటకు కర్చుయెక్కువగుట నిశ్చయమెగాని తగినజాగ్రతతో ప్రకటనలు వేయించినయెడల మంచిలాభమునచ్చును. దీనిసాహాయ్యము లేకనే జయముగాంచిన పరిశ్రామికుల పేరుగాని వర్తకులపేరుగాని చెప్పుట దుస్తరము. ప్రకటనలకొరకు చూచి చూచి కర్చుపెట్టుట కష్టముగా కనబడును. కాని దానివ

లని లాభము అధికమయినను కంటికగుపడదు. మనదేశీయులు ప్రకటనలయందు అంతగా వ్యయముచేయువారుకారు. ఈ సంగతి ఏపత్రికాధిపతి యైనను అడుగవచ్చును. ఆంగ్లహైందవ వార్తాపత్రికలందు ఒకరిద్దరు సొమ్ములవర్తకుల ప్రకటనలుతప్ప ఇతర హైందవ ప్రకటనలేవియుండుటలేదు. హైందవవార్తాపత్రికలందు పైసొమ్ములవర్తకుల ప్రకటనలుతప్ప మిగిలినవన్నియు రహస్యౌషధ ప్రకటనలై యుండును. ఈ ప్రకటనావిముఖత మనయందుండుట విచారకరము. ఎందుకనిన తానేపనిచేసినా నని పరిశ్రామికుడు వెల్లడిచేసిననేగాని పరిశ్రమస్థాపించుటవల్ల లాభములేదు. కాబట్టి ప్రకటనలు అత్యావశ్యకములు ప్రకటనలు వేయుటయందు పొగడివ్రాయుటమంచిది. న్యాయమైనది. వానిని ఇంపుగావేయించుట ఉత్తమము. చాతుర్యమనుపేరున హేయమగుభాషలో ప్రకటించుట తప్పు. ఇందువలన మర్యాదస్థులగు గ్రాహకులు దూరులగుదురు. కావున ప్రకటనలు వేయుటయందు నేర్పు కొంచెముండవలయును. కాన నే ప్రకటనలు వేయుటయందు సమర్థతగలవారికి మంచిజీతముల నేర్పరచి ఖాయముగా కంపెనీలయందుంచుకొందురు. క్రొత్త క్రొత్త ప్రకటనలు నిరంతరము తయారుచేయుచు కడవరకు చదివినపుడు ప్రకటనలోకిదిగు చిత్ర చిత్రకథలను కల్పించుచుండుటయే వీరిపని.

(3) పరిశ్రమ జయప్రదమగుటకు ముఖ్యావశ్యకము. పరిశ్రామికునకుండవలసిన ఉత్సాహయుతమగు నమ్మకము. ఒకపరిశ్రమ బహుశా జయప్రదముగా జరుగవచ్చును అని అనుకొని ఒక ప్రయత్నముచేసి చూతమనువాడు యెప్పటికిని జయ

ముపొందువాడుకాడు. జయప్రదముగా పరిశ్రమను నడుపువానికి తన పరిశ్రమ కొనసాగునను గట్టినమ్మకముండవలయును. లేనియెడల చేయవలసిన ప్రయత్నములు జరుగకముందే వాడు పరిశ్రమను ఆపివేయును. పరిశ్రామికునకు నిజమైనయుత్సాహములేక అయితే అయినది పోతే పోయినది అని పనిచేయువాడు ఆపరిశ్రమ నెన్నటికిని తుదముట్టింపజాలడు. పరిశ్రామికుడు రాత్రింబగళ్ళు తన పరిశ్రమనే తలచుచుండవలయును. అట్టివారికొక సమయమున మారుపేరులు వచ్చుటయుకూడ కలదు. ఇందు కుదాహరణముగా చాటర్టనుగారి ఉత్సాహమువల్ల నేర్పడిన మనదేశపు అల్యూమినపరిశ్రమాకథను చెప్పెదము. 1890 వ సంవత్సరమున పెరియారుచెరువు కట్టకట్టుచున్నపుడు, అల్యూమినపు పరిశ్రమమునకు మనదేశము నందెడమున్నదని తలచి, ఆచెరువులోని నీటిలోకొంతభాగము వరిపొలములకు పారుటకు ముందు, కోరండము (Mineral ఖనిజవిశేషము)నుండిఅల్యూమినమను లోహమును తయారుచేయు యంత్రములను త్రిప్పుట కుపయోగించుట మంచిదని దొరతనమువారికి చాటర్టనుగారు సలహానిచ్చిరి. కాని ఇతర ఇంజనీర్లు వారిసలహాతో నేకీభవించనట్లు దొరతనమువారికి తెలిపిరి. ఇంతటితో చాటర్టనుగారికి అల్యూమినపు పరిశ్రమయందు నమ్మకముపోయినదికాదు. 1896 సంవత్సరమునందు మధుర టెక్నికల్ ఇన్‌స్టిట్యూటునందు విదేశపు లోహమునుండి పాత్రసామగ్రి చేయించి చూతమని విద్యాశాఖాధికారికి (Director of Public Instruction) మనవిచేసిరికాని వారేమియు చేయరైరి. ఇంతటితో చాటర్టనుగారు నిరుత్సాహులు కాక వారుశలవుమీ

ద ఇగ్లండునకు వెళ్ళినపుడు అల్యూమినము సరఫరాచేయు కంపెనీయొక్క కార్యదర్శిని దర్శించగా వారు ఒకటన్ను లోహము నిచ్చి ఇండియాయందు ప్రయోగము చేసిచూడమనిరి. ఇతడు ఇండియాకు వచ్చినతరువాత తానధ్యక్షుడుగానుండు మదరాసు కళావిద్యాలయమునందు (School of arts) ప్రయోగములు చేసి చూడ ననుజ్ఞ యిమ్మని డైరెక్టరుగారిని ప్రార్థించిరి. లాభనష్టములు దొరతనమువారికి పూచీలేని షరతుమీద డైరెక్టరుగారొప్పుకొనిరి. ధననష్టమునకైనను జంకక చాటర్టనుగారు ఈ యుద్యమమును పూని జయప్రదముగా కార్యము నెరవేర్చుట చూచి 1898 వ సంవత్సరమున తమ ఖర్చుక్రిందనే ఈ పరిశ్రమయందు వ్యాపారముచేయుమని దొరతనమువారు అనుమతి నిచ్చిరి. ఇంతవరకును చాటర్టనుగారికీ పరిశ్రమయందున్న గట్టినమ్మకము పనిచేసినది. అల్యూమినపు సామానులు చేయగలిగిరికాని వానిని కొనువారు లేకుండిరి. దీనివలన లాభము వచ్చుటకు ఉత్సాహ మావశ్యకమాయెను. ఆకాలమున మనదేశమునందు అల్యూమినపుపాత్రలు వాడుకలోనుండలేదు. వాని గుణాగుణము లెవ్వరికిని తెలియకుండెను. పైగా క్రొత్తలోహమగుటచేత జనులు దానిని వాడుటకు వెరచుచుండిరి. ఇట్టిస్థితియందు పరిశ్రామిక దీక్షగలవారగు చాటర్టనుగారు కరపత్రముల నచ్చువేయించుచు, ప్రసంగముల చేయుచు, అల్యూమినపుపాత్రలను ప్రదర్శించుచు అల్యూమినపు దేవతయో యన (Apostle of aluminium) దేశమునంతయు తిరుగుచు నచ్చిరి. దీనివల్ల పరిశ్రమ వృద్ధియయ్యెను. లాభము బాగుగవచ్చెను, పరిశ్రమ స్థిరపడినతోడనే ఇండియను అల్యూమినముకంపెనీకి పరిశ్రమ నప్పగించిరి. ఇప్పుడది యొక క్రొత్త పరిశ్రమ మైనది.

చాటర్టనుగారింతటితో తృప్తినొందక మరియొక పరిశ్రమయందు శ్రద్ధవహించిరి. ఇదియె క్రోము ట్యానింగు పరిశ్రమ. క్రోముపదనుచేయు పరిశ్రమయని యర్థము. (తోళ్ళకుసాధారణముగా తొగరుచెక్క తంగేడుచెక్క మొదలగువాటితో పదునుచేయుదురు. అటుచేయుటకుబదులు రసాయనపదార్థములచే పదునుచేయుటకు క్రోముట్యానింగని అందురు. దీనిని క్రోముపదును పరిశ్రమ యందుము.) దీనివల్ల తోలు అంతగా రద్దుపోదు. చర్మము మృదువుగనుండును. నీటనానినను యెండినప్పుడు చర్మమునకు బిరుసెక్కదు. పైగా యెక్కువకాలము మన్నును. ఈ పరిశ్రమవిషయము అధికప్రయాస పడి దానిని జయప్రదముగానడిపినవారు చాటర్టన్‌దొరగారే.

ఇట్లుండగా 1911 వ సంవత్సరమున ప్రొవిన్షియల్ గవర్నమెంటువారు, దొరతనమువారి సొమ్ము ఖర్చుపెట్టి క్రొత్త పరిశ్రమల కల్పించుటగాని ఉన్నవానిని అభివృద్ధిచేయుటగాని తగదని ఉత్తరువువచ్చెను. ఈ ఉత్తరువును రద్దుపరుపుమని ప్రజలు పెద్ద మహాజరు పంపుకున్నారు. ఇది రద్దుపడనియెడల హైందవపరిశ్రామికత్వమున కొక గొప్పసాహాయ్యము పోయినదగును. కాని ఒకవిధముగా ఈయుత్తరువు మంచిదనియే చెప్పవచ్చును. దేశక్షేమమునకు కేవలము దొరతనమువారే పూచీదారులు కారనియు, జనులుకూడ కొంత శ్రమావ్యయములకు పమకట్టవలయుననియు, నమ్మకముగ తెలుపుడుచేయుచు. దేశ

ముయొక్క క్షేమమునకు ప్రజలస్వప్రయత్నములే ముఖ్యములని యీయుత్తరువు మనకు నొక్కి చెప్పుచున్నది.

పరిశ్రామికుడు ఉత్సాహముగలవాడుగా నుండుటయేగాక జనరంజకుడుగా కూడనుండవలయును. ప్రతిమనుజుడును ఇరుగుపొరుగువారలతోను తనతో పనిగలవారితోను సఖ్యముగానుండుట మంచిదే. కాని వ్యాపారము చేయువానికిది మిక్కిలి యావశ్యకమైనది. ఇది లేనియెడల వ్యాపారమునకు భంగముకలిగించినవాడగును. ప్రతిపనికిని జనసన్మానము ఆవశ్యకము. అదిలేని పరిశ్రామికుడు క్రొత్తగావచ్చు పదార్థములలో దేనికిని అమ్మకము తేజాలడు. ఇందుకుదాహరణముగా నొక వృత్తాంతము చెప్పెదము. నాటకప్రపంచమునందు మంచి దిట్టమైన నాటకుడుండెను. ఇతడు రంగముమీద నుండునప్పుడు అత్యద్భుతముగ నటించువాడు కాని వెలుపలనుండునపుడు చాకచక్యములేక మూగవానివలె నుండుటచేత, ఇతడంత జనప్రియుడు కాడయ్యెను. "నాకు జనప్రియత్వము సంపాదించుకొను శక్తిలేదు. ఆ కారణముచేత నాటకపాత్రముల నిచ్చునపుడు మంచిపాత్రముల నితరులకిచ్చి నన్ను త్రోసివేయుచుందురు. మొదటినాటక రాత్రులందు నాకు స్నేహబృందము లేకపోవుటచేత నానటనకు అభినందించి చప్పట్లు కొట్టువారు లేరైరి. నాకు ఆప్తులగు విమర్శకులు లేకుండుటచేత వార్తాపత్రికలందు పొగడ్తఁ బొందనైతిని" అని ఇతడు చెప్పుచుండెను. "సర్ హెన్రి ఇర్వింగుగారి ప్రఖ్యాతి అతడు నాటకరంగముమీద చూపిన నైపుణ్యమువల్ల వచ్చినది కాదనియు అందుకు కారణము చూచువారియందనేకులు స్నేహితులుండులయనియు" ఇతడు చెప్పుచుండెను. కాని ఇందతిశయోక్తియుండినను జనప్రియత్వమును గురించి చేసిన రిమార్కులయందు కొంత సత్యమున్నది. జనప్రియత్వమువల్ల నాటకుడేప్రకారము మంచి పాత్రములను సంపాదించుకొనునో అదేవిధముగా వ్యాపారస్థుడుకూడ గ్రాహకుల సంపాదించుకొనును.

ప్రతివిషయమునందును ఎట్టి చిన్న వ్యాపారమునందైనను నిక్కచ్చిగా ఋజుమార్గముననే నడుచుట అత్యావశ్యకమని వేరుగా చెప్పపనిలేదు. ఋజుమార్గమున నడుచుట మంచిది (Honesty is the best policy) అను సుభాషితమునందు ఋజుమార్గము (Honesty) ఎక్కువ గౌరవస్థలమున నుంచబడినది. ఇది నిజము కాదు. వ్యాపారవిషయమునందుకూడ ఋజుమార్గమే మంచిపద్ధతియని చెప్పక తప్పదు. జనప్రియత్వముకంటె గురుత్వము (esteem) ఎక్కువముఖ్యమైనది. ఏ తెలివితేటలుగల వ్యాపారస్థునందరు గౌరవింతురో, ఎవనిమాటలు పథ్యముగా నామోదింతురో, నీచమునకెవడు లొంగడని జనులు నమ్ముదురో, అట్టివానికే బేరము బాగుగా తగులును. ఈ కాలమునందు వ్యాపారవిషయమున మోసమే యెక్కువ కనబడుచున్నదిగాని న్యాయప్రవర్తన మంతగాలేదు. వ్యాపారపు కుయుక్తులు (Tricks of the trade) మెండగుచున్నవి. మోసపుచ్చు ప్రయత్నములు అధికములైనవి కాన నిట్టికాలమునందు న్యాయప్రవర్తనముగలవాడని పేరుపొందినవాడు ముందుకు వచ్చుటకు యెక్కువ ఆస్పదమున్నది.

మొదటి ప్రకరణమునందు వాణిజ్యమందలి దేశాభిమానమునుగూర్చి ముచ్చటించితిమి. దీనివిషయమై మరియొక సంగతి

చెప్పవలసియున్నది. మనదేశపు కంపెనీలు యూరోపియనుల పేరుపెట్టుకొని ప్రకటనలు చేయుటయందు దేశాభిమానమేమియు కనపడదు. ఈ వాడుక నింద్యమైనదనియే చెప్పవలయును. ఇది మనదేశ పరిశ్రమలకు విరోధముగా పనిచేయును. మనదేశీయులు యూరోపియనుల పేరుపెట్టుకొనినయెడల యెక్కువ నమ్మకము కలుగునని తలచి ఈ కుయుక్తి కొడిగట్టుచున్నారు. ఎక్కడనో కొన్ని ఫరములు మాత్రము బాగుపడినవికాని సాధారణముగా నీకుయుక్తి పారుటలేదు. గుర్తుబల్లమీద 'మెకంజీ అండు కంపెనీ' అను పేరుండి గల్లా పెట్టెవద్ద రామస్వామి కూర్చొని వ్యాపారముచేయుచుండుట మనదేశవాణిజ్యమునకు హానికరముగాని సుకరముకాదు. ఫరములు బాగుపడుట దొంగపేరువల్ల కాదు. సరుకులు మంచివిగానుండుట వలననేయని యెరుగవలయును. తెలియనివారిమీద మోసము కొంతపనిచేసినను చేయవచ్చునుగాని యూరోపియనుల పేరుండినమాత్రముననే వ్యాపారము నిలువజాలదు. జయప్రదముగా జరిగిన స్వదేశఫరములకు విదేశనామములుండుటచేత వారి జయము దేశమునకు లభించినదికాదు. ఏదియెట్లుండినను జయాపజయములమాట అటుండగా ఈ మోసకృత్యమువల్ల హైందవనామము మన వ్యాపారమునకు తగదని వెల్లడిచేసినట్టగుచున్నది. కాన ఇది మన దేశమునకు అపకీర్తికారణమగుచున్నది. ఇట్టి కుయుక్తులకు ఆత్మగౌరవముగల భారతీయుడెప్పటికిని ఆస్పదమియ్యకూడదు. మనదేశపు పరిశ్రమికులును వర్తకులును తమవిషయమునను తమ గ్రాహకుల విష

యమునను న్యాయప్రవర్తన గలవారైనయెడల మనదేశపు పేరు వినినంతనే ప్రపంచమునందంతటను అధికమైన నమ్మకము కలిగించుకాలము తప్పకవచ్చును.

ఇంతటితో విరమింతము. "దేశపు పరిశ్రామికత్వము" మిక్కిలి గొప్పవిషయము. దీనినిగురించి పెద్ద యుద్గ్రంథములు వ్రాయవచ్చునుకాని మనదేశముయొక్క స్వభావసంపదాతిశయకారణముచేత దీనినిగురించి విస్తరించి వ్రాయుట యనావశ్యకము. అపరమితముగనుండు మనదేశ స్వభావసంపద అభివృద్ధినొందుననుట కేమియు సందేహములేదు. ఇప్పటికే కొందరు దేశీయులు దీని నభివృద్ధిచేయ నెత్నించుచున్నారనుట యొక సంతోష కారణము.

ఇట్టి స్వభావసంపద నభివృద్ధిచేయు మహాకార్యమునందు ప్రతిభారతీయుడును స్వయముగానో పరకీయముగానో పనిచేయవలయునని సలహానిచ్చుటయే ఈ చిన్న పుస్తకముయొక్క ముఖ్యోద్దేశము. బిరుదులువహించి దివ్యభవనమునందుండు రాజుమొదలు పూరియింటనుండు గ్రామతలారివరకును అందరు దేశపరిశ్రామికాభివృద్ధియందు వారి వారికుచితమగు సాయముచేయవచ్చును. కావున ప్రతిభారతీయుడును తన దేశమాతకు తానేమిసాహాయ్యము చేయగలడో యని ప్రశ్నించుకొనవలయును. ఒక పరిశ్రమ క్రొత్తగస్థాపించిగాని ఉన్నదానిని అభివృద్ధిచేసిగాని దేశమాతకు సాయముచేయుట సర్వోత్తమము. ఇట్లుచేయుట ప్రతివానికిని సాధ్యముకాదు కాని ఇతరులచే నేర్పాటుచేయబడిన పరిశ్రమలయందు తనశక్తికి వంచనలేకుండ కొద్దిగనో గొప్పగనో భాగములు పుచ్చుకొనుట యుత్తమము.

ఇట్లనుటచేత నిరుపయోగముగా ధనమును దానముచేయుమని చెప్పుటలేదు. దీనివిషయమై ఒక కాసైనను ఊరక నియ్యనక్కరలేదు. తనకు లాభమునిచ్చి తన దేశసంపద లెక్కువచేయు కార్యములందు తన ధనములో కొంత పెట్టుబడి పెట్టుట ఎంతయో మేలుచేసినట్లగును. మనదేశము పూర్వము మంచిస్థితియందుండెననుట నిర్వివాదాంశము. ఇప్పుడు దీనదశయందుండుట విచారకరము. ఈ దీనదశకు కారణము మొత్తముమీద జనుల లోపమనియే చెప్పవలయును.

మన దేశమాతకిప్పుడు (ఇనుపదశ) పరిశ్రామికదశ పట్టినది. కాబట్టి ఈమె బిడ్డలమగు మనము కాలానుగుణ్యముగా ప్రవర్తింప నేర్చుకొని మన దేశమాతను ఉన్నతదశకు తెచ్చుచు ఆ యౌన్నత్యమునందు మనముకూడ భాగస్తులమగుట మనకును మన దేశమాతకును బ్రిటిష్ సామ్రాజ్యమునకును మిక్కిలి శ్రేయస్కరము. బ్రిటిష్ పరిపాలనకిది యొక ఘనగౌరవము.



PRESS OPINIONS

—o—

దేశమాత. 27-11-1912.

రాజమహేంద్రవరము వీరేశలింగము పాఠశాలా ప్రధానోపాధ్యాయులగు మ. రా. శ్రీ. ముడియం సీతారామారావు పంతులుగారు తెనుగున సులభశైలితో నీ గ్రంథమును రచియించి మా కార్యస్థానమున కొక ప్రతి నంపిరి. ఈ గ్రంథము మే మామూలాగ్రముగ జదివితిమి. ఇందు భూమి స్థితిగతులు, గాయు సంచార ప్రచారములు సూర్యచంద్రగ్రహణ కారణములు మొదలగు ననేక విషయములు విపులముగ సహేతుకముగ వ్రాయబడినవి. ప్రకృతి శాస్త్రము లన్నిటిలో భౌతిక భూగోళశాస్త్రము చదువుటకును వినుటకును మిక్కిలి యింపుగా నుండును. మనల భరియించుచున్న భూమియొక్కయు మనము పీల్చుచున్న గాలి యొక్కయు మనకు వెలుతురు నిచ్చుచున్న సూర్యచంద్రులయొక్కయు సకలజంతు జీవనాధారమైన వర్షముయొక్కయు తత్వముల నాను పూర్వికగ నెఱుంగుట మనుష్యునకు ప్రథమ కర్తవ్యము. ఈ విషయమై యట్టి నిశ్చలజ్ఞానము సంపాదించుటకై సీతారామారావుగారి పుస్తకము మిక్కిలి యుపయోగించుచున్నది. తెనుగువారందరు గ్రంథమును తప్పక చదువవలయును. జన్మమధ్యమం దెప్పుడు కని విని యెరుంగని మహాద్భుతములు మన మీ గ్రంథమును చదువుట వలన గ్రహింపగలము. ఆయా పదార్థముల భిన్నస్థితుల తెలియజేయుటకై యిందు బొమ్మలు విశేషముగా జేర్పబడి యున్నవి. సర్వవిధములచేత నీ గ్రంథము మిక్కిలి యుపయోగకరమైనది. బాలక బాలికా పాఠశాలల యధికారు లీ గ్రంథమును ప్రతి ప్రాథమిక పాఠశాలయొక్క గ్రంథ భాండాగారమునందు నుండునట్లు చేయవలయుననియు పాఠశాలలలో జదువనివారు తీరికగ నున్నపుడే గ్రంథమును తప్పక చదువుకొని జ్ఞానమును సంపాదించుకొనవలసినదనియు సలహా నిచ్చుచున్నాము. దీనివెల అట్టబైండు రు 1-8-0 లు, కాలికో బైండు రు 1-12-0 లు.

బొమ్మల భూగోళము.

ఇదియును ముడియం సీతారామారావుగారి చేతనే రచియింపబడినది, చిన్న బిడ్డలకు భూగోళము నేర్పుటకై యిది మిక్కిలి యుపయోగమైన

పుస్తకము. ఇది ప్రతిపాఠశాలలో బఠనీయ గ్రంథముగ నుండునట్లు చేయుట సమంజసమని పాఠశాలాధికారుల హెచ్చరించుచున్నాము. దీనివెల **4 అణాలు.** పాఠశాలలలోని ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులచేత తప్పక చదివింతురేని లాభము కలుగును.

శశిలేఖ *Friday, 17th May, 1912.*

బొమ్మల భూగోళము.

రాజమహేంద్రవరము వీరేశలింగము హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు మ. రా. రా. శ్రీ. ముడియం సీతారామారావు, బి. ఎ. ఎల్. టి. యీ చిన్న గ్రంథము వ్రాసి దీని రావుబహదర్ కందుకూరి వీరేశలింగం పంతులవారికి అంకిత మిచ్చిరి. పసిబాలురకు యీ శాస్త్రమును నేర్పుటలో మొదట వారి గ్రామము, పిదప తాలూకా, అటుపైని జిల్లా, పిమ్మట ఇండియా, తుదకు ప్రపంచముతో సంబంధించిన విషయములను నేర్పుటను వాడుక అయిన బాలుర కన్నులకు గోచరించని యితర ఖండములలో గల పదార్థముల విషయమును బొమ్మలు పటములు మొదలగు వాని సాహాయ్యమువల్లనే బోధ చేయవలసియుండును. కనుకనే సీతారామారావుగారు యీ గ్రంథమును ఈ రీతిగ రచించిరి. దీనిలో **28** మంచి బొమ్మలు గలవు: న్యూయార్కులో వీథి, గిని యిల్లు, నీటిలోని యిల్లు, నది పుట్టుక స్థలము, ఒంటె, వోయసిస్సు, జాన్సీవద్ద యేనుగులుండు చోటు, ఎర్రఇండియనులు, అగ్నిపర్వతము, కైబర్ కనుమ, కొండమీద యినుపదారి, మొదలగు వాని దెలుపు బొమ్మలు గలవు. వీనితో సంబంధించిన సంగతులు బాలురకు సుబోధక మగునట్లు వ్రాయబడినవి. కనుక చిన్న పాఠశాలల బాలురకు యీ శాస్త్రమును నేర్పుటలో నీ పుస్తకము బాగుగ సహాయము చేయునని నమ్ముచున్నాము. దీని ధర **అణాలు 4.** రాజమంద్రిలో గ్రంథకర్తగారికి వ్రాసి దీని దెప్పించుకొనవచ్చును. బి. ఎ. పరీక్ష యిచ్చిన పండితులు యిట్టి మంచి పుస్తకములు వ్రాసి క్రింది తరగతుల బాలురకు, ఉపాధ్యాయులకు సహాయము చేయుచుండవలయునని కోరుచున్నాము.

BOOKS by M. SITARAMARAU, B. A., L. T.,

Headmaster, Viresalingam High School,

RAJAHMUNDRY.

రాజమండ్రిలో ముడియం సీతారామరావు బి. ఏ. ఎల్. టి. గారివద్ద నెలకు దొరకు నూతన గ్రంథములు.

(1) భౌతికభూగోళశాస్త్రము.
108 పటములు, 82 చిత్రపటములు (1914 విజ్ఞానచంద్రికా పరిషత్పరీక్షకు పఠనీయ గ్రంథములలో నొకటి). } కాలికో 1—12—0; అట్టలు 1—8—0

(2) బొమ్మల భూగోళము. 0—4—0

N. B. డైరెక్టర్ గారిచే బోర్డు స్కూళ్ళకు సయితము అప్రూవ్ (approve) చేయబడినవి.

ప్రపంచభూగోళము.

(3) భాగము I ఇండియా 206 పుటలు. 0—8—0

4 [illegible] యూరోపా 157 పుటలు. 0—6—0

(5) భాగము III ఆఫ్రికా, అమెరికా, ఆస్ట్రేలియా, 200 పుటలు. 0—8—0

(6) పరిశ్రామిక హిందూదేశము. 1914 ఫిబ్రవరి నెలలో గా తయారగును. } 0—8—0

*

PRESS OPINIONS

———:x:———

TELUGU GEOGRAPHY.

Madras Mail. 30-7-1913.

Mr. SitaramaRau of Rajahmundry, has added another volume to his interesting publications on Geography, which have already become popular with school children. The latest book is entitled 'Regional Geography of the World' the first part of which is devoted to India. The treatment of the book is thoroughly interesting and rational. The first portion of the book gives an account of Physical Geography, in which he explains such phenomena as, tides, ocean currents, volcanoes, etc. There is a great deal of information compiled in this book not ordinarily met with in geographical publications in the vernacular. The author has digested in it several standard works on the subject of Physical Geography and has given in a small compass much valuable information. The Geography of India is thoroughly exhaustive and quite up to date. He has made use of the latest issue of the Imperial Gazeteer and the statistical report for census and other information. The book is replete with illustrations which however would have been made more attractive had they been better executed. The language of the book is claimed to be simple; a claim which is thoroughly justified. A special feature of the book is that at the end of every chapter are given a series of questions to test the knowledge of the students in the

subject matter of that chapter. Mr. SitaramaRau's efforts deserve encouragement from school authorities in the Telugu Districts. The book is printed at Scape & Co's Press, Cocanada and priced at annas 8.

ప్రపంచభూగోళశాస్త్రము.

మా పట్టణమందలి ము. గా. శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారి మధ్యమపాఠశాలా ప్రధానోపాధ్యాయులగు మ. రా. శ్రీ ముడియం సీతారామారావు, బి. ఏ., ఎల్. టి. గారిచే వ్రాయబడిన ప్రపంచభూగోళమను గ్రంథపు మొదటిభాగము మాకార్యస్థాన మలంకరించినది. ఈ గ్రంథమందు ప్రథమమున జ్యోతిషభూగోళభాగము బాలురకు సయితము తెలియునట్లు మిక్కిలి చక్కని సులభశైలిని వ్రాయబడినది. మనమనుదినము గనుచుండెడు ప్రకృతివిలక్షణములకు గల కారణము లెవ్వియో, వానివలన గలుగు ఫలితార్థమెట్టిదియో తెలియనివారు విద్యావంతులందు గూడ గలరనుట యతిశయోక్తిగాదు. ఒక కుమారుడు తన తండ్రిని నాయనా! ఈ మహాసముద్ర ప్రవాహములు, అగ్నిపర్వతములు, శీతోష్ణస్థితిగతులు యేల గలుగుచున్నవి? యిందువలన గలుగు లాభమేమి? యని యడుగునెడల నాతనికి తృప్తికరముగ ప్రత్యుత్తర మీయగలవా రెందరుందురో విచారించునెడల నట్టివారు మిక్కిలి తక్కువగనుందురని తలపోయవలసి యుండును. మనము కాపురమున్న యీ భూమండలమునకు గ్రహములలో పెద్దగ్రహమగు సూర్యునితోను, ఉపగ్రహమగు చంద్రునితోను గల సంబంధ బాంధవ్యముల గూర్చియు, నీ రెండుగ్రహములవలన నీభూమండల జలరాసులందు, శీతోష్ణస్థితిగతులందు గలుగుచున్న మార్పుల గూర్చియు, మఱియు నగ్నిపర్వతములు, మేఘములు, వర్షములు మున్నగు ఇతరవిషయముల గూర్చియు సీతారామారావుగారి గ్రంథమున సహేతుకముగ ఛాయాపటములతో గూడ బాలురకు, వృద్ధులకుగూడ తెలియునట్లు మిక్కిలి మనోహరముగ వ్రాసియుండుటచే నిది బాలురకు మాత్రమేగాక యింగ్లీషుభాషాజ్ఞానమంతగ లేని యుపాధ్యాయులకును తదితరులకును గూడనత్యంతోపయోగముగ నుండగలదని భావించుచున్నాము. భూగోళ సంబంధ

ముగు. జ్యోతిషసిద్ధాంతముల గూర్చి సవిస్తరముగ వ్రాసినమీదట నీ గ్రంథకర్త ఆ సిద్ధాంతముల మన హిందూదేశమున కనువర్తింపజేయుచు నిచ్చట నేయేమార్పు లేకారణమున గలుగుచున్నవో తెలుపుటయేగాక, ఈ దేశమందలి యున్నతపర్వతములు, శిఖరములు, మహానదులు, గొప్ప మైదానములు, పీఠభూములు మున్నగువాని చారిత్రమును, ఆయా దేశభాగముల నివసించు ప్రజలు, వారి పంటలు, పరిశ్రమలు, భాగ్యభోగ్యములు మున్నగు విషయములను పురాణేతిహాసయుక్తముగ హృదయానందకరముగ, చదువువారికి, వినువారికిగూడ నుత్సాహముబుట్టునట్లు వర్ణించెను. దీనిజదువుటవలన ప్రజల పీడించు కొన్ని మూఢవిశ్వాసములు నశించి ప్రపంచజ్ఞానము కలుగగలదు. ఈ గ్రంథము యింగ్లీషుభాషాగ్రంథ సహాయమున వ్రాయబడినది. సర్వజనమాదరణీయముగనీ గ్రంథము ఆంధ్రమండలమందలి స్త్రీపురుషులెల్లరు పఠించదగినదనియు దొరతనమువారి యొక్కయు, తదితరులయొక్కయు పాఠశాలయందు పఠనీయగ్రంథముగ నుంచదగినదనియు మా నిశ్చితాభిప్రాయము. ఇది మంచి కాగితములమీద ఛాయాపటములతోగూడ ముద్రించబడిన 206 పేజీల గ్రంథము. దీని వెల రు 0-8-0 లు. వలయువారు గ్రంథకర్తకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

(దేశమాత.)

రాజమహేంద్రవరమునందలి వీరేశలింగము హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు, ముడియం సీతారామారావు, బి. ఏ. ఎల్. టి. గారు ప్రపంచభూగోళమును రచియించి మూడుభాగములుగ బ్రచురించి [illegible] యుల వందనపాత్రులైరి. ఇట్టిగ్రంథమిదివరకు తెలుగున బ్రచురింపబడలేదు. ఈ గ్రంథములయందు ప్రపంచమందుగల పట్టణములు, నదులు, కొండలు, దేశములేకాక, సూర్య చంద్ర నక్షత్రములు, వాని గోళకలు, వానికి భూమికిని గల సంబంధములు సుబోధకముగునటుల ప్రతిమలతో వేశి చూపియున్నారు.

ఈ గ్రంథములందు ఆంగ్లేయభాషయందు వినియోగపరచబడిన సాంకేతికపదములకు తెలుగుపదముల గల్పించి యుపయోగించుటయేకాక చదువరులకు సులభముగా తెలియునటుల ప్రత్యేకపట్టికలగ బ్రచురించిరి. ఆంధ్రభాషావాఙ్మయ ప్రోత్సాహకుల కత్యంత సహాయకారి.

ఈ గ్రంథరచనలో వీరవలంబించిన పద్ధతిగూడ బహుబాగుగనున్నది. చదివినవారికే దానిస్వారస్యము తెలియునుగాని వ్రాయబూనిన నెంతనివ్రాయగలము. ఈ గ్రంథపు మూడుభాగములను జదివి జీర్ణించికొనినచో ప్రపంచస్థితియంతయు కర్ణగోచరమేకాక చక్షుర్గోచరముగూడ నైనట్లగును. "కూపమండూక న్యాయము" కాక దేశమెంతికలదో, నేయేస్థితులలో నున్నదో కొంత చరిత్రాంశములతో కూడ సుబోధమగును.

ప్రథమభాగమున భూమియొక్క చలనము, ఊహారేఖలు, చంద్రుడు, పాటుపోటులు, మహాసముద్ర ప్రవాహములు, అగ్నిపర్వతములు, ఉష్ణగుండములు, శీతోష్ణవాయుపద్ధతులు, మున్నగు వివిధాంశములను, హిందూదేశవిషయములను, రెండవభాగమందు ఆశియా, యూరోపా ఖండములగూర్చియు, మూడవభాగమందు, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆఫ్రికా ఆస్ట్రేలియా విషయములను బ్రచురించిరి. ప్రతిభాగమునకు, 8 అణాలు ఖరీదు నిర్ణయించిరి. గ్రంథస్థమగు విషయములతో బోల్చి చూచిన వెల యతిసులభమని తలచుచున్నాము. విద్యార్థులేకాక ప్రపంచజ్ఞానసంపాదనాపేక్ష కలవారెల్లరు చదువదగినదియని మా నిశ్చితాభిప్రాయము.

(దేశాభిమాని.)

ఇదివరకు (1) భౌతిక భూగోళశాస్త్రము (2) బొమ్మలభూగోళము అను మంచిపుస్తకములు వ్రాసి తెనుగుజిల్లాల బాలురకు విశేషముగ మేలొనరించిన మ. రా. శ్రీ ముడియం సీతారామరావు బి.ఏ., ఎల్.టి., గారు యిప్పుడు ప్రపంచభూగోళమును తెనుగులో వ్రాయుటకు ప్రారంభించి, మొదటిభాగముగ ఇండియాను వ్రాసిరి. ఈ గ్రంథమును వ్రాయుటలో శ్రీరావుగారు విశేషముగ శ్రద్ధపుచ్చుకొనిరనుటకు గురుతులు పెక్కులు దృశ్యములగుచున్నవి. పాఠశాలలలో జదువు బాలురకేకాక ఒక్కొక పురుషునికి భూగోళశాస్త్రజ్ఞానము అవసరముగనే యుండును. లేనివాడు, మనగ్రామము, మనపట్టణము, మనరాజధాని, లేదా, మనఇండియా మాత్రమే ప్రపంచమనుదురభిమానము గలిగియుండును. ఈరీతిగ సంకుచితమైన బుద్ధిగలవారికి ఈశ్వరసృష్టిలోగల రహస్యములు, లోకానుభవము అలవడుటకు వీలుపడదు. ఈచిన్న

పుస్తకములో నానావిషయములను బోధించుటకు 22 మంచిప్రతిమలను నిమిడ్చియున్నారు. ఒకప్రతిమను జూచినంతమాత్రముననే విషయము అనాయాసముగ మనసుకెక్కును. ఇండియావిషయిక భూగోళ పుస్తకములను నెన్నింటినో చూచితిమి. ఈగ్రంథములో గల యిన్ని గొప్పయంశములు నే గ్రంథములోను జూచినటుల మాకు జ్ఞాపకములేదు. శ్రీరావుగారు భూగోళశాస్త్రమును బాగుగనభ్యసించి, యీగొప్పపాండిత్యము బాలురకు వినియోగపడుటకై యీగ్రంథమును వ్రాసి లోకోపకారులైరి. డిగ్రీపరీక్షలిచ్చినవారు, వారు నేర్చిన నవీనశాస్త్రరహస్యముల నీరీతిగ, దేశభాషలద్వారా మనప్రజలకు దెలుపుచుండవలయునని కోరుచున్నాము. యం. సీతారామరావుగారు రాజమండ్రిలో శ్రీ వీరేశలింగముపంతులుగారి హైస్కూలులో హెడ్‌మాస్టరుగనుండి అపుడపుడు అవకాశము గలిగించుకొని యిట్టిగ్రంథముల వ్రాసి లోకోపకారులగుచుండుట కెంతయు సంతోషించితిమి. దీని ధర అణాలు 8. గ్రంథకర్తగారికి వ్రాసి దీని బడయవచ్చును.

(శశిరేఖ.)

ఈ పురమందలి వీరేశలింగం హైస్కూలునందు ప్రధానోపాధ్యాయులగు మ. రా. శ్రీ ముడియం సీతారామారావుగారిచే వ్రాయబడిన ప్రపంచభూగోళము మాకు చేరినది. ఇది ప్రథమమున ప్రపంచమంతటను సంబంధించిన అగ్నిపర్వతములు, సముద్రప్రవాహములు మొదలగువాని ఉత్పత్తిని గురించి వ్రాసిరి, సముద్రమునకు గలుగు పాటుపోటులు మొదలగువానికి కారణములు గూడ వివరింపబడినవి. ఇంతేకాక యిండియాలోని మత భాషా జన సంఖ్యలు వేర్వేరుపట్టికలమూలమున తెలుపబడినవి. మిగిలిన భాగములు గూడ వ్రాయుటకై యీగ్రంథకర్తగారు కెల్లరును ప్రోత్సాహము గావింతురని నమ్ముచున్నాము. దీనివెల రు0 8-0. కావలసినవారు గ్రంథకర్తగారికి వ్రాసుకొనవలెను. కొన్నికొన్నిచోట్ల సులభముగా గ్రాహ్యమగుటకు పటములుగూడఁ జేర్చబడినవి.

(ఆంధ్రకేసరి.)

పై గ్రంథముయొక్క ద్వితీయ భాగమునుగూర్చి యిదివరకు దెలిపియున్నాము. దానిమూడవభాగముకూడ మాకార్యస్థానము నలంకరించినది. ఇది హితకారిణిస్కూలు ప్రధానోపాధ్యాయులగు ముడియం సీతారామరావుగారు, బి. ఏ. ఎల్. టి. చే రచియింపబడినది. ఇందు అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండములనుగూర్చి విపులముగా వ్రాయబడినది. ఆయాఖండములయొక్క భూనదీ పర్వత శీతోష్ణస్థితిమొదలైనవి చక్కగ వర్ణింపబడినవి. భౌతికవిషయములం గూర్చియు, వర్షపాతములు, సముద్రతీరములు ఎక్కడెక్కడ యే యే రీతినుండెనో తెలిసికొనుట కీగ్రంథము మిగుల యుపయోగకారియగునని నమ్మవచ్చును. ఏయేకాలములందు శీతోష్ణస్థితి యెట్లుండునో, యేప్రదేశములందు జనసంఖ్య యెట్లుండునో పటములమూలమున నిందు దెలుపబడినవి. ఆయాఖండములందు చిత్రవిచిత్ర వృక్షములు, జంతువులు మొదలగు వానిని గూర్చి కూడ యిందువ్రాయబడినది. ఆ యా ఖండములం గూర్చి భౌతిక విషయములం జదివిన మిగుల లాభకారి యగుననుటకు సందియములేదు. విదేశ స్వదేశములం గూర్చిన సంగతులను దెలియగోరినవారుండరు. ఇట్టిగ్రంథ మిదివరకు తెనుగులో రచియింపబడినదని తలంచము. ఇట్టి మంచిగ్రంథమును రచియించినందునకు యాంధ్రులందఱును గ్రంథకర్తగారికి కృతజ్ఞులై యుందురని నమ్ముచున్నారము. ఈ గ్రంథాదియందు మనచక్రవర్తి చక్రవర్తినుల పటముగూడ జేర్పబడియున్నవి. దీనివెల రు 0-8-0 లు. వలయువారు గ్రంథకర్తగారికి రాజమండ్రి వ్రాసిన బడయగలరు.

(ఆంధ్రకేసరి.)

రాజమహేంద్రవరం వీరేశలింగం హైస్కూలులో ప్రధానోపాధ్యాయులగు మ॥ రా॥ శ్రీ॥ముడియం సీతారామరావు, బి. ఏ. ఎల్. టి గారిచే రచియింపబడిన పైగ్రంథముయొక్క రెండుమూడు భాగములు నవీనముగా బయలువెడలినవి. ఇందు మొదటిదానియందు ఆశియా, యిరోపాలనుగూర్చిన వివిధవిషయములును, రెండవదానియందు అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాలనుగురించిన విషయానేకములునుసమగ్రముగా వివరింపబడినవి. ప్రతిభాగములోను, నాయాదేశములకు సంబంధించిన నదులు, పర్వతములు. వనములు

ఖనిజములు, శీతోష్ణస్థితులు, పంటలు, వృత్తులు, జాతులు, మతములు, ఇతర ములు, ఎగుమతి దిగుమతులు, జనసంఖ్య మొదలగు విషయములు సులభ శైలిని యున్నికగా చెప్పింపబడినవి. ఇట్టి సద్గ్రంథముల పఠనమువలన విద్యార్థులకు ప్రపంచజ్ఞానమభివృద్ధియై తీరును. విద్యాశాఖవారిట్టి గ్రంథములకు ప్రోత్సాహమొసంగవలసియున్నది. ఇందు 2వ భాగమందు 157 పుటలును, 3వ భాగమునందు 200 పుటలును కలవు. వెలయుకూడ సరసముగా నున్నది.

ii వ. భాగము వెల రు 0–6–0 లు

iii వ, భాగము వెల 0–8–0 లు

వలయువారు గ్రంథకర్తగారిపేర వ్రాయునగును. (భారతమాత)

ప్రపంచభూగోళము.

రాజమహేంద్రవరములో ఎం. సీతారామరావు బి. ఏ. ఎల్. టి. గారిచే బోధకమగు సులభశైలిలో వచనమున రచింపబడినది. సందర్భానుసారముగ పటములుకూడ ముద్రింపబడినవి. భూగోళశాస్త్ర జ్ఞానము వరకును ముఖ్యావశ్యకమని వేరుగ వ్రాయనవసరములేదు. సూర్య చంద్రగ్రహణ కారణములు, ఋతువులు, శీతోష్ణస్థితిగతులు, వివిధ దేశ విభాగములు రాజ్యపాలనము వాణిజ్యవ్యాపారములు, ప్రయాణసాధనములు మొదలగు వివిధ రాజకీయ జ్యౌతిష, భౌతికవిషయములు కరతలామలకముగ వివరింపబడియున్నవి. భౌతిక విషయముల దెలిపి లోకజ్ఞానమును కలుగజేయుటకు సాధనభూతమగునిట్టి గ్రంథము కేవలము పాఠశాలలలో చదువుకొను బాల బాలికలకు మాత్రమే గాక తదితరులకు స్త్రీలకు నిమ్న జాతులకును మిక్కిలి యుపయుక్తము. (ఆంధ్రపత్రిక). . 12-11-1913 పుట 7.

I read the Pictorial Geography completely and portions of the Telugu Physical Geography – both with much interest. I have no doubt that they will well serve the purpose for which they are intended.

The Physical Geography is evidently an elaborate work dealing with details necessary for the proper understanding of the subject. The Telugus must welcome it, supplying as it does a keen-felt want in their literature. You have done a service to the teachers of the Telugu Districts in general and in particular to those who have only a limited knowledge of the English language.

I shall be glad to recommend them for use by the teachers of the Primary and the L. S. Departments of my school.

Wishing your useful publications an encouraging sale and wide circulation

I am, Yours sincerely,

Pithapuram.
10-9-1912.

(Sd.) K. NARASIMHAM,
Headmaster,
R. Ch. High School.

I have gone through portions of your Physical Geography and consider the book a very useful one. The Scientific terminology in Telugu is liable to change until it takes a final shape.

(Sd.) J. RAMAYYA PANTULU, B.A., B.L.,

Madras. *Presidency Magistrate.*

I have carefully gone through your manual of Physical Geography in Telugu and find that it supplies a felt want. This book is written in easy and intelligible style and should be found useful to pupils and teachers in the Telugu districts.

(Sd.) V. NARASIMHARAYUDU, B.A., L.T.,

Govt. Training School, Rajahmundry. — *Ag. Vice-Principal,*

I must thank you for placing in my hands a book which is written on quite modern lines and gives a striking idea of the enormous advancement we have been able to effect in the art of teaching. The illustrations are neat and carefully done and the lessons are easy and clear—just what they ought to be. I do hope your book will be properly appreciated by the teachers in the lower schools.

Govt. College, Mysore. (Sd.) C. RAMALINGAREDDY, M. A., *Professor of History.*

రామాయణ కథలు.

We have received a copy of Stories from Ramayaṅa in Telugu by Mr. M. Sitarama Rau, B. A., L. T., which is priced three annas and six pies. The book is in an easy style and may be used by boys and girls so that they may understand what Ramayanam is.—(*The Hindu*, 7-4-14).

The book is well written and should be very useful for children.

Ananda Baug, Vepery, 2-4-14. (Sd.) I. RAMAYYA PANTULU, *Presidency Magistrate*

END OF
TITLE